



భాగవతము


విచారణ

భాగవత సార ముక్తావళి









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in




అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రానుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీభాగవతసారముక్తావళి.

గ్రంథకర్త:
చిత్పురముకటుమంచి పురనివాసులగు
నార్త్తార్కాడు డిస్ట్రిక్టుకోర్టు ప్లీడరును
శ్రీ భారతసార రత్నావళి కృతికర్తయును నగు
సుబ్రహ్మణ్య రెడ్డి.

ప్రకాశకులు:
వేంకట్రాం అండ్ కో., బెజవాడ.

బెజవాడ:
ఆంధ్ర గ్రంథాలయ ముద్రాక్షరశాలయందు
క. కోదండరామయ్యచే
ముద్రింపఁబడియె.

ప్రభవాబ్దము.
1927.

విషయసూచిక

శ్రీ రామ జయము.

శ్రీ

భాగవతసారముక్తావళి

1 శా॥ శ్రీకైవల్యపదంబుఁ జేరుటకునై ♦ చింతించెదన్ లోకర
[1]క్షైకారంభకు భక్తపాలనకళా♦సంరంభకున్ దానవో
ద్రేక స్తంభకుఁ గేళి[2]లోల విలస ♦ ద్దృగ్జాలసంభూత నా
నాకంజాత భవాండకుంభకు మహా♦నందాంగనా డింభకున్॥
ప్రి. 1

2 మ॥ హరికింబట్టపురాణి పున్నెములప్రోవి ♦ వర్థంపుఁ బెన్నిక్క చం
దురుతోఁబుట్టువు భారతీగిరిసుత ♦ ల్తోనాడు పూఁబోడి తా
మరలం దుండెడు ముద్దరాలు జగము♦ల్మన్నించునిల్లాలు భా
సురతన్ లేములు వాపుతల్లి సిరియి♦చ్చున్ నిత్యకల్యాణముల్॥
ప్రి. 11

3 ఉ॥ వ్రాలినభక్తి మ్రొక్కెద న♦వారిత తాండవ కేళికిన్ దయా
శాలికి శూలికిన్ శిఖరి♦జాముఖపద్మ మయూఖమాలికిన్
బాలశశాంకమౌళికిఁ గ♦పాలికి మన్మథ గర్వపర్వతో
న్మూలికి నారదాదిముని ♦ ముఖ్య మనస్సరసీరుహాళికిన్॥ ప్రి. 2

4 ఉ॥ అమ్మలగన్న యమ్మ ముగు♦రమ్మల మూలపుటమ్మ చాల పె
ద్దమ్మ సురారులమ్మ కడు♦పాఱడిపుచ్చినయమ్మ నిన్ను లో

---

1 రక్షాకారంభకు 2 కేళి లాలస.

11 మ॥ లలితస్కంధము కృష్ణమూలము శుకా•లాపాభిరామంబు మం
జులతాశోభితము స్సువర్ణ సుమన•స్సుజ్ఞేయము స్సుందరో
జ్జ్వలవృత్తంబు మహాఫలంబు విమల•వ్యాసాల వాలంబు నై
వెలయు న్భాగవతాఖ్యకల్పతరు వు•ర్విస్సద్ద్విజశ్రేయమై॥ ప్ర. 22

12 ఆ॥వె॥ వేదకల్పవృక్ష • విగళితమై శుక
ముఖ సుధాద్రవమున • మొనసియున్న
భాగవతపురాణ • ఫలరసాస్వాదన
పదవిఁ గనుఁడు రసిక•భావవిదులు॥ ప్ర. 37

13 ఉ॥ ఎయ్యది కర్మబంధముల•నెల్ల హరించు విభూతికారణం
బెయ్యది, సన్మునీంద్రులకు • నెల్లఁ గవిత్వ సమాశ్రయంబు, ము
న్నెయ్యది సర్వమంత్రముల • నేలినదెయ్యది, మోక్షలక్ష్మి రూ
పెయ్యది, దానిఁబల్కెద సు•హృద్యము భాగవతార్థమంత్రముల్॥
ప. 14

14 సీ॥ శ్రీమంతమై ముని•శ్రేష్ఠకృతంబైన
భాగవతంబు స•ద్భక్తితోడ
వినఁగోరువారల • విమలచిత్తంబులఁ
జెచ్చెర నీశుండు • సిక్కుఁగాక
యితర శాస్త్రంబుల • నీశుండు సిక్కునే
మంచివారలకు ని•ర్మత్సరులకుఁ
గపటనిర్ముక్తులై • కాంక్ష సేయక[1]యును
దగిలియుండుట మహా•తత్త్వబుద్ధిఁ
గీ॥ బరఁగ నధ్యాత్మికాది తా•పత్రయంబు
నడఁచు పరమార్థభూతమై • యధికసుఖద
మై సమస్తంబు గాకయు • [2]నగుచు నుండు
వస్తు వెఱుఁగంగఁ దగు భాగ•వతమునందు॥ ప్ర. 36

15 క॥ ఏకథలయందు బుణ్య
శ్లోకుఁడు హరి సెప్పఁబడును • సూరిజనముచే

1 యుండు 2 నయ్యు నుండు.

నమ్మిన వేల్పు[1]టమ్మల ♦ మనంబుల నుండెడియమ్మ దుర్గ మా
యమ్మ కృపాబ్ధి యీవుత మ♦హత్త్వ కవిత్వ పటుత్వసంపదల్.
ప్రి. 10

5 ఉ॥ ఆతతసేవఁ జేసెద స♦మస్త చరాచర భూతసృష్టి వి
జ్ఞాతకు భారతీహృదయ♦ సౌఖ్యవిధాతకు వేదరాశి ని
ర్ణేతకు దేవతా నికర♦నేతకుఁ గల్మషజేతకు న్నత
త్రాతకు ధాతకు న్నిఖిల♦తాపసలోక శుభప్రదాతకున్॥ ప్రి. 3

6 ఉ॥ క్షోణి[2]తలంబు నెన్నుదురు ♦ సోఁకఁగ మ్రొక్కి నుతింతు సైకత
శ్రోణికిఁ జంచరీకచయ♦సుందరవేణికి రక్షితామర
శ్రేణికిఁ దోయజాత భవ♦చిత్తవశీకరణైకవాణికిన్
వాణికి నక్షదామ శుక♦వారిజపుస్తకరమ్యపాణికిన్॥ ప్రి. 6

7 ఉ॥ ఆదర మొప్ప మ్రొక్కిడుదు ♦ నద్రిసుతాహృదయానురాగ సం
పాదికి దోషభేదికిఁ బ్ర♦సన్న వినోదికి విఘ్నవల్లికా
చ్ఛేదికి మంజువాదికి న♦శేషజగజ్జన నందవేదికిన్
మోదకఖాదికిన్ సమద ♦ మూషకసాదికి సుప్రసాదికిన్॥ ప్రి. 5

8 క॥ వ్యాసుని భగవత్పద సం
వాసుని నాగమ పురాణ ♦ వరవిష్ణుకథా
వాసుని నిర్మల కవితా
భ్యాసుని పదపద్మయుగము ♦ భావింతు మదిన్॥ ప. 10

9 మ॥ సముఁడై యెవ్వఁడు ముక్తకర్మచయుఁడై ♦ సన్యాసియై యొంటిఁబో
వ[3]మహాప్రీతి నో హో కుమారయనుచున్ ♦ వ్యాసుండుసీరంగవృ
క్షములుం దన్మయతం బ్రతిధ్వనులు స♦క్కంజేసె మున్నట్టి భూ
తమయుం గొల్చెద బాదరాయణిఁ దపో♦ధన్యాగ్రణిన్ ధీమణిన్.
ప్రి. 55

10 క॥ నారాయణునకు నరునకు
భారతికిని మ్రొక్కి వ్యాసు ♦ పదములకు నమ
స్కారముసేసి వచింతు ను
దారగ్రంథంబు దళిత♦తనుబంధంబున్॥ ప్రి. ప57

---

1 టన్నుల 2 తలంబునన్ నుదుట 3 మహాప్రీతి,

జగదుత్పత్తి ప్రకరణము.

౧. మాయ.

1 సీ॥ ఒక్కఁడై నిత్యుఁడై • యెక్కుడుఁ గడలేక
సొరిది జన్మాదుల • శూన్యుఁ డగుచు
సర్వంబునం దుండి • సర్వంబు దనయందు
నుండంగ సర్వాశ్ర•యుం డనంగ
సూక్ష్మమై స్థూలమై • సూక్ష్మాధికములకు
సామ్యమై స్వప్రకా•శమున వెలిఁగి
యఖిలంబుఁ జూచుచు • నఖిల ప్రభావుఁడై
యఖిలంబు దనయందు • నడఁచికొనుచు
గీ॥ నాత్మమాయాగుణంబుల • నాత్మమయము
గాఁగ విశ్వంబుఁ దనసృష్టి • [1]ఘనతఁ జెందఁ
జేయుచుండును సర్వసం•జీవనుండు
రమణ విశ్వాత్ముఁడయిన నా•రాయణుండు.। ష. 465

2 క॥ వనజాక్ష యోగమాయా
జనితం బగు విశ్వజనన • సంస్థాన వినా
శనముల తెఱఁ [2]గెఱిఁగింపుదు
ననఘా విష్ణునిమహత్త్వ • మభివర్ణింతున్॥ తృ. 198

3 క॥ అగుణుం డగుపరమేశుఁడు
జగములఁ గల్పించుకొఱకు • జతురత మాయా
సగుణుం డగుఁ గావున హరి
భగవంతుం డనఁగఁ బరఁగె • భవ్యచరిత్రా॥ ద్వి. 101

4 సీ॥ అరయంగ నేమిటి • యందు నీవిశ్వంబు
విదితమైయుండు నీ•విశ్వమందు
నేది ప్రకాశించు • నెప్పుడు నిట్టి స్వ
యంజ్యోతి నిత్యంబు • నవ్యయంబు

---

1 ఘటనఁబొంద 2 గెఱిఁగించుచు.

నాకథలు పుణ్యకథ లని
యాకర్ణింపుదురు పెద్ద • లతిహర్షముచే॥ అ. 21

16 మ॥ హరినామస్తుతి సేయు కావ్యము సు • వర్ణాంభోజహంసావళీ
సురుచిభ్రాజిత మైనమానస సర • స్స్ఫూర్తిన్ వెలుంగొందు శ్రీ
హరినామస్తుతి లేనికావ్యము విచి • త్రార్థాన్వితంబయ్యు శ్రీ
కర మైయుండద యోగ్యదుర్మలినవ • త్కాకోలగర్తాకృతిన్॥ ప్ర.96

17 మ॥ అపశబ్దంబులఁగూడియున్ హరిచరి • త్రాలాపముల్ సర్వపా
పపరిత్యాగము సేయుఁగావున హరిన్ • భావించుచున్ బాడుచున్
జపముల్ సేయుచు వీనులన్ వినుచు న • శ్రాంతంబుఁగీర్తించుచున్
దపసుల్ సాధులు ధన్యులౌదురుగదా • తత్త్వజ్ఞ చింతింపుమా॥ ప్ర.97

18 తరల॥ సతతము స్మరసీరుహోదర • సత్కథామృత పూరమున్
శ్రుతిపుటాంజలిచేత నిమ్ముల • జుఱ్ఱియుం దనివోదు భా
రతకథామిష మూని విష్ణు బ • రాశరప్రియసూతి స
న్నుతినుతించినచోట సన్ముని • నాథ నామది నుబ్బుదున్॥ తృ. 186

19 ఉ॥ అన్యకథానులాపము ల • హర్నిశము న్వినునట్టి సత్క్రియా
శూన్యములైన కర్ణముల • సూరిజనస్తుత సర్వలోక స
న్మాన్యములై తనర్చు హరి • మంగళదివ్యకథామృతంబు సౌ
జన్యతఁ గ్రోలుమయ్య బుధ • సత్తమ యే వివరించి చెప్పెదన్॥
ద్వి. 115

20 చ॥ క్రమమున మింటికైఁ యెగయుఁ • గాక విహంగము మింటిదైన పా
రము గననేర్చునే హరి ప • రాక్రమ మోపినయంతగాక స
ర్వము వివరింప నెవ్వఁడు [1]ప్ర • వర్తకుఁ డర్యములార! నాదు చి
త్తమునకు నెంతఁ గానఁబడెఁ • దప్పక చెప్పెద మీకు నంతయున్॥
ప్రి. ప452

(1) ప్రవర్తకుఁడా మనసులార బుద్ధి

పరమాత్ముఁ డభవుం డు • పదేష్ట యయ్యు వ
స్త్వంతర పరిశూన్యుఁ • డగుటఁజేసి
గీ॥ దేష్టగాకుండు మాయాప్ర • ధానశక్తి
నతుల చిచ్ఛక్తిగలవాఁడు • నగుచుఁ దన్ను
లేనివానిగ జిత్తంబు • లోనఁ దలఁచి
దేష్టయగు తనభువన ని • ర్మాణవాంఛ॥ తృ. 199
7 తే॥గీ॥ బుద్ధిఁదోఁచిన నమ్మహా • పురుషవరుఁడు
గార్యకారణ రూపమై • ఘనతకెక్కి
భూరిమాయాభిధాన వి • స్ఫురితశక్తి
వినుతికెక్కినయట్టి య • విద్యయందు॥ తృ. 200
8 క॥ పురుషాకృతి నాత్మాంశ
స్ఫురణముగలశక్తి నిలిపి • పురుషోత్తము డీ
శ్వరుఁ డభవుం డజుఁడు నిజో
దరసంస్థితవిశ్వ మపుడు • దగఁ బుట్టించెన్॥ తృ॥ 201
9 సీ॥ ధృతిఁబూని కాలచో • దితము నవ్యక్తంబు
ప్రకృతియు ననువేళ్ల • బరఁగు మాయ
వలన మహత్తత్వ • మెలమిఁబుట్టించె మా
యాంశకాలాది గు • ణాత్మకంబు
నైన మహత్తత్వ • మచ్యుత దృగ్గోచ
రమగుచు విశ్వని • ర్మాణవాంఛ
నందుటజేసి రూ • పాంతరంబునఁ బొంది
నట్టి మహత్తత్వ • మందు నోలిఁ
గీ॥ గార్యకారణ కర్తృత్వ • కత్వమైన
మహిత భూతేంద్రియక మనో • మయ మనంగ
దగు నహంకారతత్త్వము • త్పన్నమయ్యెఁ
గోరి సత్వరజస్తమో • గుణక మగుచు॥ తృ. 202
10 సీ॥ చతురాత్మ సత్వర • జస్తమోగుణములు
వరుస జనించెను • వానివలన
మహా దహంకారత • న్మాత్రి నభోమరు
దనలజలావని • ముని సుపర్వ!

నాకాశమునుఁ బోలి • యవిరళవ్యాపక
మగు నాత్మతత్త్వంబు • నధికమహిమఁ
దనరు పరబ్రహ్మ•మగు ననిపల్కి యి
ట్లనియె నవిక్రియుం• డైనవాఁడు

గీ॥ నెవ్వఁ డాతఁడు దనయందు • నెపుడు నాత్మ
కార్యకరణసమర్థంబు • గాని భేద
బుద్ధిజనకంబు నాదగు • భూరిమాయ
జేసి విశ్వంబు నత్యంబు• గా సృజించె॥ చ. 720

5 సీ॥ అమ్మాయచేత నీ• యఖిలంబు [1]సృజియించి
పాలించి పొలియించి • పరమపురుషుఁ
డనఘాత్మ! దేశకా•లావస్థలందును
నితరులయందు న•హీనమైన
జ్ఞానస్వభావంబుఁ • బూని యాప్రకృతితో
నెబ్భంగిఁ గలసెఁ దా • నేకమయ్యుఁ
గోరి సమస్త శ•రీరంబు లందును
జీవరూపమున వ•సించియున్న

గీ॥ [2]జీవునకు దుర్భరక్లేశ • సిద్ధి యెట్టి
గర్మమున సంభవించెను • గడఁగి నాదు
చిత్త మజ్ఞానదుర్గమ•స్థితిఁ గలంగి
యధికఖేదంబు నొందెడు • ననఘచరిత!॥ తృ. 234

6 సీ॥ సకల జీవులకెల్లఁ • బ్రకటదేహము నాత్మ
నాథుండు పరుడు నా•నావిధైక
మ త్స్యపలక్షణ • మహితుండు నగు భగ
వంతుండు సృష్టిపూ•ర్వంబునందు
నాత్మీయమాయ ల•యంబు నొందిన విశ్వ
గర్భుఁడై తాన యొ•క్కటి వెలుంగు

---

1 ద్రుఁచిన శశ్వత్రృకాకుఁ డీశ్వరుఁడుపచుఁడు, ననఘాత్మ (2) జీవుని దగు విభూతి ప్రసిద్ధిలేమి.

14 చ॥ పురుషుఁడు నిద్రవోఁ గలలఁ • బొందు సమస్తసుఖంబు లాత్మసం
హరణ శిరోవిఖండనము • లాదిగ జీవునికిం బ్రబోధమం
దరయఁగఁ దోఁచుచున్న గతి • నాది బరేశుఁడు బంధనాదుల
న్నొరయక తక్కు టెట్లనుచు • బుద్ధిని సంశయ మందె దేనియున్.
తృ. 239

15 చ॥ లలితవిలోల నిర్మల జ • లప్రతిబింబిత పూర్ణచంద్రమం
డలము దదంబుచాలనవి • డంబన హేతువు నొందియు న్స్వయ
త్తలమునఁ గంప మొందని వి • ధంబున సర్వ శరీరధర్మము
ల్గలిగి రమించు నీశునకుఁ • గల్గఁగ నేరవు కర్మబంధముల్॥ తృ. 241

16 వ॥ కావున జీవునకు నవిద్యామహిమం జేసి కర్మబంధనాదికంబు సం
ప్రాప్తం బగుం గాని సర్వభూతాంతర్యామి యైన ఈశ్వరునకుం
బ్రాప్తంబు గానేరదని వెండియు॥ తృ. 242

17 చ॥ వినుము వితర్క[1]వాదములు • విష్ణుని ఫుల్లసరోజపత్రనే
త్రుని ఘనమాయ నెప్పుడు వి • రోధము సేయుఁ బరేశు నిత్యశో
భనయుతు బంధనాదిక వి • పద్దశలన్గ్రపణత్వ [2]మెప్పుడే
ననయము బొంద లేవు విభుఁ • డాద్యుఁ డనంతుఁడు నిత్యుఁడౌట చేన్॥
తృ. 237

18 మ॥ భువనశ్రేణి నమోఘలీలుఁడగుచున్ • బుట్టించు రక్షించు సం
తవిధిం జేయు మునుంగ డందు బహుభూ • తవ్రాతమం దాత్మ తం
త్రవిహారస్థితుఁడై షడింద్రియ సమ • స్త ప్రీతియున్ దవ్వులన్.
దివిభంగిం గొనుచిక్క డింద్రియములన్ • ద్రిప్పన్ నిబంధించుచున్
ప్ర. 69

19 క॥ తెఱఁ గొప్ప నఖిలవిశ్వము
పురుషోత్తము [3]దేహమందుఁ • బుట్టుం బెరుఁగున్
విరతిం బొందుచు నుండుం
గరమర్థిన్ భూతభావి • కాలములందున్॥ తృ. 344

20 తే॥గీ॥ మెఱయ యంత్రమయం బైన • మృగము భంగి
దారు నిర్మిత మైనట్టి • తరణిపోల్కి

---

1 వాక్యములు 2 భావము స్ననము. 3 మాయచేత

భూతగణాత్మక ◆ స్ఫురణ నీవిశ్వంబు
భిన్న రూపమున సు◆త్పన్నమయ్యె
దేవ! యీగతి భవ◆దీయ మాయనుజేసి
రూఢిఁ జతుర్విధ◆రూపమైన

గీ॥ పురము నాత్మాంశమునఁ జెందు ◆ పురుషుఁ డింద్రి
యములచే విషయసుఖము లనుభవించు
మహిని మధుమక్షికాకృత ◆ మధువుఁబోలి
యతనిఁ బురవర్తియగు జీవు ◆ డండ్రు మఱియు॥ చ. 723

11 సీ॥ జనసుత సత్త్వర◆జస్తమో గుణమయ
మైన ప్రాకృత కార్య ◆ మగు శరీర
గతుఁడయ్యుఁ బురుషుండు ◆ గడఁగి ప్రాకృతములు
నగు సుఖదుఃఖమో◆హములవలన
గర మనురక్తుండు ◆ గాఁడు వికారవి
హీనుఁడు ద్రిగుణ ర◆హితుఁడు నగుచు
బలసి నిర్మలజల◆ప్రతిబింబితుండైన
దినకరు భంగి వ◆ర్తించునట్టి

గీ॥ యాత్మ ప్రకృతిగుణంబుల◆యందు దగులు
వడి యహంకార మూఢుఁడై ◆ తొడరి యేనుఁ
గడఁగి నిఖిలంబునకు నెల్ల ◆ గర్తనని ప్ర
సంగవశతను బ్రకృతి దో◆షములఁ బొందు॥ తృ. 904

12 క॥ సురతిర్యఙ్మనుజ స్థా
వరరూపము లగుచుఁ గర్మ◆వాసనచేత
న్వరమైన మిశ్రయోనులఁ
దిరముగ జనియించి సంసృ◆తిం గైకొని తాఁ॥ తృ. 905

13 క॥ పూని చరింపుచు విషయ
ధ్యానంబునఁ జేసి స్వాప్న◆కార్థాగమనం
థానమురీతి ననత్పథ
మానసుఁడగుచున్ భ్రమించు ◆ మతిలోలుండై॥ తృ. ప.906

27 సీ॥ హరియందు నాకాశ ♦ మాకాశమున వాయు
వనిలంబువలన హు♦తాశనుండు
హవ్యవాహునందు ♦ నంబువు లుదకంబు
వలన వసుంధర ♦ గలిగె ధాత్రి
వలన బహుప్రజా♦వళి యుద్భవంబయ్యె
నింతకు మూలమై ♦ యెసఁగునట్టి
నారాయణుఁడు చిదా♦నందస్వరూపకుఁ
డవ్యయుఁ డజుఁడు న♦నంతుఁ డాద్యుఁ
గీ॥ డాదిమధ్యాంతశూన్యుం డ♦నాదినిధనుఁ
డతనివలనను సంభూత ♦ మైనయట్టి
సృష్టి హేతుప్రకార మీ♦క్షించి తెలియఁ
జాలరెంతటి మునులైన ♦ జనవరేణ్య!॥ ద్వి. 280

28 మ॥ ధరణీశోత్తమ! భూతసృష్టి నిటు సం♦స్థాపించి రక్షించు నా
హరికర్తృత్వము [1]నొల్లఁ డాత్మగత మా♦యారోపితంజేసి తా
నిరవద్యుండునిరంజనుండుపరుఁడున్ ♦ నిష్కించనుం డాద్యుఁడున్
నిరపేక్షుండును నిష్కళంకుఁడగుచున్ ♦ నిత్యత్వముంబొం దెడిన్॥
ద్వి. 282

29 తే॥గీ॥ మహిమ దీపింపఁ గాలక♦ర్మస్వభావ
శక్తిసంయుక్తుఁడగు పరే♦శ్వరుని భూరి
యోగమాయావిజృంభణో♦ద్యోగ మెవ్వఁ
డెఱిఁగి నుతియింపఁగానోపు ♦ నిద్ధచరిత!॥ తృ. 222

30 గీ॥ ఈశ్వరుండు విష్ణుఁ ♦ డెవ్వేళ నెవ్వని
నేమి సేయుఁ బురుషుఁ ♦ డేమి యెఱుఁగు
నతనిమాయలకు మ♦హాత్ములు విద్వాంసు
లడఁగియుండుచుందు♦రంధు లగుచు॥ ప్ర. 212

31 క॥ నీమాయఁ దెలియువారలె
తామరసాసన సురేంద్ర ♦ తాపసులైనన్

1 నొల్లకాత్మ.

శక్రి! యె[1]ఱుఁగుము నిలభూత•జాలమెల్ల
[2]దళితపంకేరుహాక్షు తం•త్రింబుగాఁగ॥ ష. 416

21 క॥ ధరణిఁ జరాచరభూతము
లరయఁగ జనియించి యందె • యడఁగినపగిదిన్
హరిచేఁ బుట్టినవిశ్వము
హరియందె లయంబు నొందు • నది యెట్లన్నన్॥ చ. 957

22 క॥ పెనుపగు వర్షాకాలం
బున దిననాయకుని వలనఁ • బొడమిన సలిలం
బనయముఁ గ్రమ్మఱ గ్రీష్మం
బున సూర్యునియందు[3] డిందు•పోలికె మఱియున్॥ చ 956

23 క॥ భూతగణంబులచేతనె
భూతగణంబులను మేఘ•పుంజంబుల ని
ర్ధూతముగఁ జేయు ననిలుని
భాతినిఁ జరియింపఁజేసి • పౌరుష మొప్పన్॥ చ. 725

24 గీ॥ రూఢిఁ దత్తత్క్రియాలబ్ధ • రూపుఁడవును
సుమహితస్ఫుర దమిత తే•జుఁడవు చండ
వేగుఁడవు నయి ఘనభుజా•విపులమహిమ
విశ్వసంహార మర్థిఁ గా•వింతు వీశ॥ చ. 726

25 మ॥ అనఘా! యొక్కఁడవయ్యు నాత్మకృతమా•యాజాతసత్త్వాది శ
క్తి నికాయస్థితి నీజగజ్జనన వృ•ద్ధి క్షోభ హేతు ప్రభా
వ నిరూఢిం దగు దూర్ణనాభిగతి వి•శ్వస్తుత్య! సర్వేశ! నీ
ఘనలీలామహిమార్ణవంబుఁ గడవం•గా వచ్చునే యేరికిన్॥
తృ. 756

26 క॥ తనమాయ లేక పరునకు
ఘనునకు నీశ్వరున కాత్మ•కర్తకు హరికిన్
జనములకుఁ గర్మములకును
మనుజేశ్వర! కారణంబు • మఱియును గలదే?॥ న. 728

1 యెఱుఁగవు యాభూత 2 ధవళ 3 జెందు.

సరస్వంకఘోర్మి భీ•షణవార్ధి నడుమను
ఫణిరాజ భోగత•ల్పంబునందు
యోగనిద్రారతి•నుండంగ నొకకొంత
కాలంబు చనఁగ మే • ల్కనినవేళ

గీ॥ నలఘు భవదీయ నాభి తో•యజమువలనఁ
గడఁగి మఃల్లోకముల సోప•కరణములుగఁ
బుట్టఁజేసితి వతుల వి•భూతి మెఱసి
పుండరీకాక్ష! సంతత • భువనరక్ష॥ తృ: 310

36 సీ॥ పంకజోదర! నీ వ•పారకరుణ్ణుండవు
భవదీయ [1]కర్మాబ్ధి • పార మరయ
నెఱిఁగెద నని మది•నిశ్చయించినవాఁడు
పరికింపఁగా మతి • భ్రష్టుగాక
విజ్ఞానియే చూడ•విశ్వంబు నీయోగ
మాయా పయోనిధి • మగ్నమౌటఁ
దెలిసియుఁ దమబుద్ధిఁ • దెలియని మూఢుల
నేమన నఖిల లో•కేశ్వరేశ!

గీ॥ దాసజనకోటి కతిసౌఖ్య • దాయకములు
వితతకరుణా సుధాతరం•గితము లైన
నీకటాక్షేక్షణములచే • నెఱయ మమ్ముఁ
జూచి సుఖులను జేయవే • సుభగచరిత॥ తృ ·438

37 మ॥ మది నూహింపఁగ యోగివర్యులు భవ • న్మాయాలతాబద్ధులై
యిదమిత్థం బనలేరు [2]తామసధృతి • న్నేపారు మాబోటి దు
ర్మదులేరీతి నెఱుంగ బోలుదురు స•మ్యగ్జ్ఞానధీయుక్తి నీ
పదము ల్చేరెడితోవఁజూపి భవరూ•పం బుద్ధరింపవే॥చ.1148

38 మ॥ అరవిందోదర తావకీన ఘనమా•యామోహిత స్వాంతులై
పరమంబైన భవన్మహామహిమను • న్పాటించి కానంగ నో
పరు బ్రహ్మాది[3]శరీరు లజ్ఞులయి యో • పద్మాక్ష!భక్తారిసం
హరణాలోకన!నన్నుఁగావఁదగు ని• త్యానందసంధాయివై॥చ.177

---

1 కర్మములో పార మెఱయిద 2 తామసులమై యేపారు 3 శరీరధారులను సూ.

ధీమంతులు నిజభక్తి సు
థామాధుర్యమునఁ బొదలు ♦ ధన్యులుదక్కన్॥ ద. 631

32 మ॥ బలభిన్ముఖ్య దిశాధినాథవరులున్ ♦ ఫాలాక్షబ్రహ్మాదులున్
జలజాతాక్షపురందరాది సురలున్ ♦ జర్చించి నీమాయలన్
దెలియన్ లేరఁట నావశంబతెలియన్[1] ♦ దీనార్తి నిర్మూలయు
జ్జ్వలతేజోవిభవాతిసన్నుత గదా♦చక్రాంబుజాద్యంకితా॥ ద్వా.36

33 తే॥గీ॥ జగము రక్షింప జీవులఁ♦జంప మనుపఁ
గర్తవై సర్వమయుఁడవై ♦ కానుపింతు
వెచట నీమాయఁ దెలియంగ ♦ నెవ్వఁడోపు
విశ్వసన్నుత! విశ్వేశ! ♦ వేదరూప॥ ద్వా. 35

34 సీ॥ అదిగాన నిజరూప ♦ మనరాదు కలవంటి
దై బహువిధదుఃఖ♦మై విహీన
సంజ్ఞానమైయున్న ♦జగము సత్సుఖబోధ
తనుఁడవై తుదిలేక ♦ [2]తనరు దీవు
మాయచేఁ బుట్టుచు ♦ మనుచు లేకుండుచు
నున్నచందంబున ♦ నుండుచుందు
వొకఁడవాత్మఁడవిత♦రోపాధిశూన్యుండ
వాద్యుండ వమృతుండ ♦ వక్షరుండ

గీ॥ వద్వయుండవు స్వ♦యంజ్యోతి వాపూర్ణుఁ
డవు పురాణపురుషుఁ♦డవు నితాంత
సౌఖ్యనిధివి నిత్య ♦ సత్యమూర్తివి నిరం
జనుఁడ వీవు తలఁపఁ ♦ జను నె నిన్ను? ద. 568

35 సీ॥ తిలకొని పంచభూ ♦ త ప్రవర్తకమైన
భూరిమాయాగుణ ♦ స్ఫురణఁ జిక్క
వడక లోకంబులు ♦ భవదీయ జఠరంబు
లో నిల్పి ఘనసమా♦లోల చటుల

---

1 దీనార్తి మందార యా| జ్వలపంకేరుహలోచనానతిలసచ్చక్రాదిశంఖాంకితా.
2 తనరునీదు

వగుచుఁ జెలువొందు నీచర♦ణాంబుజాత
యుగళములు మామనంబులఁ ♦ దగులనీవె? ద. 1074

46 క॥ జనన స్థితి విలయంబుల
కనయంబును హేతుభూత ♦ మగు మాయాలీ
లనుఁ జెంది నటన [1]సలిపెడు
ననఘాత్మక! నీకొనర్తు ♦ నభివందనముల్॥ త్రై. 304

47 ఉ॥ ఏపరమేశ్వరున్ జగము ♦ లిన్నిటిఁ గప్పినమాయఁ గప్పఁగా
నోపక పారతంత్ర్యమున ♦ నుండు మహాత్మక! యిట్టి నీకు ను
ద్దీపితభద్రమూర్తికి సు♦ధీజనరక్షణవర్తికిం దనూ
తాపమువాయ మ్రొక్కెద ను♦దారతపోధనచక్రవర్తికిన్॥ద.959

48 మ॥ పరుఁడై యీశ్వరుఁడై మహామహిముఁడై♦ప్రాదుర్భవస్థానసం
హారణక్రీడనుఁడై త్రిశక్తియుతుఁడై ♦ యంతర్గత జ్యోతియై
పరమేష్ఠి ప్రముఖామరాధిపులకున్ ♦ భావింపరాకుండు దు
స్తరమార్గంబునఁ దేజరిల్లుహరికిం♦దత్వార్థినై మ్రొక్కెదన్॥ద్వి.68

49 ఉ॥ భూరిమదీయ మోహతమ♦ముం బెడఁబాప సమర్థు లన్యులె
వ్వారలు నీవకాక నిర♦వద్య నిరంజన నిర్వికార సం
సారలతాలవిత్ర బుధ♦సత్తమ సర్వశరణ్య ధర్మవి
స్తారక సర్వలోక శుభ♦దాయక నిత్యవిభూతినాయకా॥ త్రై.870

౨ కాలము

1 సీ॥ ఆద్యంత శూన్యంబు ♦ [2]నద్వయంబై తగు
తత్వమింతకు నుపా♦దానమగుట
గుణవిషయములు నై ♦ కొని కాలమును మహ
దాది భూతములు ద♦న్నాశ్రయింప

1 సలిపితివనఘా. 2 నద్వయంబై

39 చ॥ హరి భవదీయమాయ నన • యంబును జెందిన నేము నిచ్చలుఀ
గరమనురక్తి[1] నేడి తుద • గా భవకర్మలమై ధరిత్రిపైఀ
దిరుగుదు మంతదాఁక భవ • దీయజనంబులతోడి సంగతి
స్థిరమతిజన్మజన్మముల • కు న్నమకూరఁగఁ జేయుమాధవా॥ చ. 928

40 క॥ హరిదాసుల మిత్రత్వము
మురరిపుకథ లెన్నికొనుచు • మోదము తోడన్
భరితాశ్రుపులకితుండై
పురుషుఁడు హరిమాయఁ గెల్చు • భూపవరేణ్యా॥ ఏ. 55

41 క॥ వనజాక్షుమహిమ నిత్యము
వినుతించుచు నొరులు వొగడ • వినుచు న్మదిలో
ననుమోదించుచు నుండెడు
జనములు [2]దన్మాయవశతఁ • జనరు నరేంద్రా! ద్వి. 217

42 మ॥ అనఘా వీరల నెన్న నేమిటికిఁ ది • ర్యగ్జంతుసంతాన ప
క్షి నిశాటాటవికాఘజీవనివహ • స్త్రీశూద్రహూణాదులై
నను నారాయణ భక్తియోగ మహిమా • నందాత్ములై రేని వా
రనయంబుఀ దరియింతు రవ్విభుని మా • యావైభవాంభోనిధిఀ
ద్వి. 207

43 చ॥ ఇతరముమాని తన్ను మది • నెంతయు నమ్మి భజించువారి నా
శ్రితజన సేవితాంఘ్రి సర • సీరుహుఁడైన సరోజనాభుఁ డం
చితదయతోడ నిష్కపట • చిత్తమునం గరుణించు నట్టివా
రతులఁ దురంతమై తనరు • నవ్విభుమాయఁ దరింతు రెప్పుడుఀ॥
ద్వి. 204

44 ఉ॥ ఇంచుక మాయలేక మది • నెప్పుడు బాయని భక్తితోడ వ
ర్తించుచు నెవ్వఁడేని హరి • దివ్యపదాంబుజ గంధరాశి సే
వించునతం డెఱుంగు నర • వింద భవాదులకైన దుర్లభో
దంచితమైనయాహరియు • దారమహాద్భుతకర్మమార్గముల్॥ ప్ర71

45 తే॥గీ॥ ఘోరసంసార సాగరో • త్తారణంబు
ధీయుతజ్ఞానయోగవ్యా • ధ్యేయవస్తు

1 నేఁటి 2 దన్మాయా.

5 ఉ॥ వాయువశంబులై యెగసి • వారిధరంబులుమింటఁగూడుచుం
బాయుచునుండుకైవడిఁ బ్ర•పంచము సర్వము గాలతంత్రమై
పాయుచుఁగూడుచుండు నొక•భంగిఁ జరింపదు కాలమన్నియుం
జేయుచునుండుఁ గాలము వి•చిత్రము దుస్తరమెట్టివారికిన్॥
ప్ర. 210

6 క॥ కాలము ప్రబలులకును బలి
గాలాత్ముం డీశ్వరుం డ• గణ్యుఁడు జనుల
న్గాలవశులఁగాఁ జేయును
గాలముగడువంగలేరు • ఘనులెవ్వారున్॥ ద. 1646

7 క. లోక జనస్థితి లయములు
గైకొని చేయుదువు త్రిగుణ • కలితుఁడవై కా
లాకారమున నమోఘ
శ్రీకలితుఁడవగుచు నిచ్చఁ•జెందక యీశా॥ ద. 685

8 క॥ చతురత నీతిరీతినేలియు
మతిమోహము విడువలేక • మానవనాథు
ల్సతతము దమకీకాలం
బతిచంచలమగుట నెఱుఁగ•రయ్య మహాత్మా॥ ద్వా. 5

9 గీ॥ ఈ జగంబేలు తొల్లిటి • రాజవరులు
కాలవశమున నాయువు • ల్గోలుపోయి
నామమాత్రావశిష్టులై•నారు గాన
[1] నుంపవలవదు మమతను • బెంపుతోడ॥ ద్వా. 17

10 క॥ బాలాజనశాలాధన
లీలావనముఖ్య విభవ • లీనమనీషా
[2]లాలసులగు మానవులను
గాలము వంచించు దురవ•గాహము సుమతీ॥ ప్ర. 808

11 మత్త॥ చూడనీజగమంతయు న్వెసఁ•జుట్టిపట్టుక లీల నే
జోడులేక రయంబునం[3]గుడి • చుట్టినట్టి స్వతంత్రముం

---

1 చెప్పవలదు మమతను నెచ్చటన్నపాల 2 లోలాపలమానసులను 3 నుడి

గాలానురూపంబుఁ • గైకొని యీశుండు
దనలీలకై తనుఁ • దా సృజించెఁ
గర మొప్ప నఖిలలో•కములందుఁ దానుండు
దనలోన నఖిలంబు • దనరఁ జుండు

గీ॥ గాన విశ్వమ్మునకుఁ గార్య•కారణములు
దాన యమ్మహా•పురుషుని • తనువువలనఁ
బాసి విశ్వంబు వెలిరైపు • భాస మొందె
మానితాచార! యీవర్త • మానసృష్టి॥ తృ. 343

2 సీ॥ దీపింపఁ గాలస్వ•రూపుఁడైనట్టి ప
ద్మాత్ముఁ డనంతుఁ డ•నాదిపురుషుఁ
డఖిలవిశ్వాత్మకుఁ • డగునీశునకుఁ బర
మాణ్వాదియుగపరా•ర్థాంత మగుచు
జరఁగు నీకాలంబు • చర్చింప నొక్కని
మేషకాలంబయి• మెలఁగుచుండుఁ
గాన నీశ్వరునకుఁ • గర్తగాజాల ది
క్కాలంబు విను మది• గాక దేవ

గీ॥ మందిరార్థాది కర్మాభి•మానశీలు
రైనవారికి నాశ్రియం • బగుటఁ జేసి
యరయ హరి దద్గుణవ్యతి•కరుఁడు గానఁ
గాల మమ్మేటి కెన్నఁడుఁ • గర్తగాదు॥ తృ. 363

3 వ॥ మఱియు షోడశవికార యుక్తంబై పృథివ్యాది పంచభూతపరి[1]
వృతంబును దశావరణంబులం గలిగి పంచాశత్కోటి విస్తీర్ణంబై
బ్రహ్మాండకోశంబు దనర్చుచుండు॥ తృ. 364

4 చ॥ హరిపరమాణురూపమున • నందువసించి విరాజమానుఁడై
సరి వెలుగొందు నిమ్మల న•సంఖ్యములైన మహాండకోశముల్
నెరిదనయందుడింద నవ•నీరజనేత్రుఁ డనంతుఁ డాద్యుఁ డ
క్షరుఁడు పరాపరుం డఖిల • కారణకారణుఁ డప్రమేయుఁడై॥
తృ. 365

---

1 పరివృతంబై

ములఁబొందుదురు[1]గాన ♦ నలయక గురుఁడైన
వాఁడు మాయామోహ ♦ వశుఁడు నెంత
జడుఁడునైనట్టి యా ♦ జంతువునందును
దయగల్గి మిక్కిలి ♦ ధర్మబుద్ధి

గీ॥ గన్నులున్నవాఁడు ♦ గాననివానికిఁ
దెరువుఁ జూపినట్లు ♦ తెలియఁబలికి
యతులమగుచు దివ్య ♦ మైన యామోక్షమా
ర్గంబుఁ జూపవలయు ♦ గమ్మణతోడ॥ ప్ర. 71

2 సీ॥ పావకశిఖలచే ♦ భాండంబు దాఁ దప్త
మగు దప్తఘటముచే ♦ నందునున్న
జలము దపించు నా ♦ జలముచేఁ దండులం
బులు దప్తమొంది య♦ప్పుడు విశిష్ట
మైన యన్నంబగు ♦ నాచందమునను దా
దేహేంద్రియంబులఁ ♦ దెలివితోడ
నాశ్రయించుకయున్న ♦ యట్టిజీవునకు దే
హంబునఁ బ్రాణేంద్రి ♦ యాదికమున

గీ॥ జరుగుచుండు నిట్లు ♦ సంసారఘట[2]వృత్తి
దుండునైనరాజు ♦ దుష్టమైన
కర్మములకుఁబాసి ♦ కంజాక్షుపదసేవఁ
జేసెనేని భవము ♦ జెందకుండు॥ ప్ర. ఆ 147

3 క॥ హరి నరులకెల్లఁ బూజ్యుఁడు
హరిలీలామనుజుఁడును గు♦ణాతీతుండై
పరగిన భవకర్మంబులఁ
బొరయండఁట హరికిఁ గర్మ♦ములు లీల లగున్॥ త్రి. 74

4 క॥ విను జీవుని చిత్తము దా
ఘనభవబంధాపవర్గ♦కారణ మది నే

(1) గానమనుకొని (2) ♦త్తి రక్షకుఁడునైనరాజుదుష్ట

గూడియుండిన కాలచక్రముఁ • గోరిచూడనివారి కే
జాడఁగల్గును గర్మసంగతిఁ • జారుమోక్షపదం బిలన్॥ ష. 236

12 క॥ ఎందునుగాలము నిజమని
పండతనంబునను బుద్ధిఁ • బాయకఘనులై
యెందాఁక బుద్ధినెగడెడి
నందాఁక జరింపవలయు • నాత్మబలమునన్॥ ద. 36

13 సీ॥ దేవ జగన్మయ • దేవేశ జగదీశ
కాల[1]జగదూప్రక• స్వరూప
యఖిలభూతములకు • నాత్మహేతువునైన యాది
యీశ్వరుఁ డవా • ద్యంతములకు
మధ్యంబు[2]బయలును • మఱి లోపలయు లేక
పూర్ణమై యమృతమై • భూరిసత్య
మానందచిన్మాత్ర • మవికారమాద్యమ
నన్యమశోకంబు •[3]నఖిలగుణము
గీ॥ సంభవస్థితిలయముల • సంగరహిత
మైనబ్రహ్మంబు నీవని • యంఘ్రియుగము
నుభయసంగవిసృష్టులై • యున్నమునులు
గోరి కైవల్యకాములై • కొల్తురెపుడు॥ అ. 388

14 వ॥ పురుషాధీశ! భవత్పదాబ్జయుగళీ • పూజాదికర్మక్రియా
పరతం జెందని మూఢచిత్తునిఁ బశు•ప్రాయు న్మనుష్యాధము
న్జగయు న్నంతము నొందఁజేయు నతిద•క్షుం బైనకాలంబు ద
గ్గురు కాలాత్ముఁడవైననీకుమదిసం•తోషంబునన్మ్రొక్కెదన్॥ తృ. 307

3. కర్మము.

1 సీ॥ జనులెల్ల నర్థవాం•ఛలఁజేసి యత్యంత
మూఢులై యైహికం•బులు మనంబు
లందులఁ గోరుదు • రల్పసౌఖ్యములకు
నన్యోన్యవైరంబు • లంది దుఃఖ

(1) జగద్వ్యాపక (2) బహియును (3) నగుణమఖిల

దివిరి కామాశయుండైన • దేహి యెప్పు
[1]డున్నతోన్నత పదవుల • నొందుచుండు॥ చ. 858

10 సీ॥ తివిరి యప్పురుషుండు • దేహంబునను జేసి
యనయంబుఁ బెక్కు దే•హాంతరముల
నంగీకరించుచు • నది విసర్జించుచు
సుఖదుఃఖ భయమోహ • శోకములను
[2]బురుషుండు దద్దేహ • మునను పొందుచునుండు
నదియెట్టులన్నను • నగ్రభాగ
తృణమాది మఱి పూర్వ•తృణపరిత్యాగంబు
గావించు తృణజలూ•కయును బోలి
గీ॥ జీవుఁ డవని గొంత • జీవించి మ్రియమాణుఁ
డగుచునుండ దేహ•మర్థిఁ జెంది
కాని పూర్వమైన•కాయంబు విడువఁడు
గాన మనమె జన్మ•కారణంబు॥ చ. 890

11 తరల॥ నరవరోత్తమ! యట్లుగాన మ•నంబె జీవులకెల్ల సం
సరణకారణ మట్టికర్మ వ•శంబు న్సకలేంద్రియా
చరణుఁడౌట నవిద్యగల్గును • సంతతంబు నవిద్యచేఁ
బరగుట న్బహు దేహకర్మ ని•బంధము ల్గలుగుం జుమీ॥ చ.891

12 చ॥ గొనకొని యిట్టిదుఃఖముల•కుం బ్రతికారము మానవేంద్ర! క
ల్గిన వినుతప్రతిక్రియ న•శించనవృత్తి జనుండు మస్తకం
బున నిడు మోఁపు మూఁపునను•బూనినఁదద్భరదుఃఖమాత్మ బా
యనిగతి జీవుఁడుం ద్రివిధ•మైతగు దుఃఖముఁ బాయఁ డెన్నఁడున్.
చ. 861

13 చ॥ సుమహిత శుద్ధసత్త్వగుణ•శోభితము న్సరసీరుహోదరో
త్తమ గుణచింతనాపరము • ధన్యమునైన మనంబునందు భూ
రమణసుధాంశునందును మ•రాగమున న్దివిఁ దోఁచు రాహు చం
దమునను గోచరంబగు ను•దారత నీ యఖిలప్రపంచముల్॥
చ. 888

---

1 డున్న తానతిపదవుల 2 పొలుపొందు తద్దేహములనె.

చిన త్రిగుణాసక్తం బయి
నను సంసృతిబంధకారణంబగు మరియుఁ॥ తృ. 878

5 గీ॥ కోరి కర్మంబు నడపెడు • వారికెల్లఁ
గలితశుభములు నశుభము • ల్గలుగుచుండు
నరయఁగా దేహి గుణసంగి • యైనయపుడె
పూని కర్మంబు సేయక • మానరాదు॥ ష. 86

6 క॥ కర్మములు మేలు [1]నిచ్చెడు
కర్మంబులు కీడు నిచ్చు • కర్తలు దమకున్
కర్మములు బ్రహ్మకైనను
గర్మగుఁడై పరులఁ దడవఁగా నేమిటికిన్॥ ద. 32

7 క॥ పురుషుఁడు నిజప్రకాశతఁ
బరఁగియు నలఘుఁడు పరుండు • భగవంతుండున్
గురుఁ డగు నయ్యాత్మను దగఁ
బరువడి నెఱుఁగంగలేక • ప్రకృతిగుణములన్॥ చ.856

8 క॥ విను మెపుడు దగులనప్పుడు
నొనరంగ గుణాభిమానియును గర్మవశుం
డనఁదగు నాపురుషుఁడు దా
ఘనమగు త్రైగుణ్య కర్మ • కలితుండగుచున్॥ చ. 857

9 సీ॥ శృతినొప్పుచున్న సాత్త్విక కర్మమునను బ్ర
కాశభూయిష్ట లోకముల భూరి
రాజస ప్రకట కర్మమున దుఃఖోదర్క
లోలక్రియాయాస • లోకములను
గైకొని తామస • కర్మంబునను దమ
శ్శోక మోహోత్కట • లోకములను
[2]బొందుచుఁ బుంస్త్రీన పుంసక మూర్తుల
దేవతిర్యఙ్మర్త్య • భావములను
గీ॥ గలుగుఁ గర్మానుగుణములు • గాఁగ జగతిఁ
బుట్టిచచ్చుచుఁ గ్రమ్మఱఁ బుట్టునట్లు

1 మేలునిచ్చును 2 గడఁక బొందుచుఁ త్రిలింగస్వరూపమును

[1]శరకుశస్తంబక• జాలంబు హరిదతోయ
ములు గ్రోలుగతిఁ గ్రమం•బున హరించు
నీరీతి నంతర్వి•చార సామర్థ్యంబు
నపహృతంబైన పూ•ర్వాపరాను
గీ॥ మేయసంధానురూపసం•స్మృతి నశించు
నది నశించిన విజ్ఞాన • మంతఁ దొలఁగు
నట్టివిజ్ఞాననాశంబు • నార్యజనులు
స్వాత్మ కది సకలాపహ్న•వం బటండ్రు। చ. 623

20 క॥ ఎందాఁక నాత్మ దేహము
నుండెడు నందాక కర్మ•యోగము లటపైఁ
జెందవు మాయాయోగ
స్పందితులై రిత్తజాలిఁ • బడ నేమిటికిన్॥ స. 54

21 ఆ॥ వె॥ అరయఁ గర్మరూప • మగు నవిద్యాజన్య
మైన హృదయబంధ•నాది లతల
నపరిమిత్తయోగ • మను[2]మహాసురియచేఁ
ద్రెంపవలయు నంతఁ•దెంపుతోడ॥ ప్రి. 69

22 ఆ॥వె॥ ఒనర నిట్లు యోగ•యుక్తుండు గురుఁడైన
[3]భూపుఁడైన శిష్య•పుత్రవరుల
యోగమతులఁ జేయ•నొప్పుగావలయును
గర్మపరులఁజేయఁ • గాదు కాదు॥ పం. 70

23 క॥ కర్మము కర్మముచేతను
నిర్మూలముగాదు తెలియ•నేరక తానే
కర్మముఁ జేసినఁ దత్ప్రతి
కర్మం బొనరింపవలయు • కలుషవిదూరా॥ ష, 48

24 సీ॥ సంసార మిది బుద్ధి•సాధ్యము గుణకర్తృ
గణబద్ధ మజ్ఞాన • కారణంబు
కలవంటి దింతియ•కాని నిక్కముగాదు
సర్వార్థములు మన•స్సంభవములు

---

(1) శరకుశాదిస్తంభజాలంబు (పా) శకుశకులీరాదిజాలఁబు
(2) మహాచ్ఛురికచే (3) నరకులైన శివ్యవరుల నెల్ల

14 క॥ కామక్రోధాదులు దా
భూమీశ్వర! కర్మబంధములు మఱియును జే
తోమూలములగుటను దా
నీమహిలో మనము నమ్మ రెప్పుడు పెద్దల్॥ ప్ర 86

15 క॥ ఒత్తిగొనుచు రానీఁ జన
దెత్తినరోగముల రిపుల నింద్రియముల ను
త్పత్తిసమయములఁ జెఱుపక
మెత్తనగా రాదు రాదు మీఁద జయంబుల్॥ ద.167

16 ఉ॥ కావునఁ గాలకింకరవికారము గానకమున్న మృత్యుదు
[1]ర్భావన చిత్తముం జెడుగు పాటుగఁ జేయకమున్న మేనిలోఁ
జీవము వెల్గుచుండి తన చెల్వముఁ దప్పకమున్న మున్న గాఁ
బావనచిత్తుఁడై యఘముఁ బాయుఁ దెలంగొనరింపఁగాఁ దగున్॥
ష. 44

17 చ॥ తపమున బ్రహ్మచర్యమున దానములన్ శమసద్దమంబులన్
జపముల సత్యశౌచముల సన్నియమాదియమంబులన్ గృపా
నిపుణులు ధర్మవర్తనులు నిక్కము హృత్తనువాక్యజంబుఁ బా
పపుగుదిఁ ద్రుంతు రగ్నిశతపర్వవనంబుల నేర్చుకైవడిన్॥ ష.50

18 ఆ॥ వె॥ జలఘటాదులందుఁ జంద్రసూర్యాదులుఁ
గానఁబడుచు గాలిఁ గదలుభంగి
నాత్మకర్మ నిర్మితాంగంబులను బ్రాణి
గదలుచుండు రాగ కలితుఁడగుచు॥ ద 31

19 సీ॥ భువి విషయాకృష్ట భూతంబులైన యిం
ద్రియముల చేతను దివిరి మనము
దగవిషయాసక్తిఁ దగిలి యాంతరమైన
మహితవిచార సామర్థ్యమెల్ల

---

[1] భావము చిత్తముం బెగడు పాటుగఁ జేంపక. బెగడు (పా) చెడగు

29 సీ॥ వసుమతీనాథ! యెవ్వాని పాదపద్మ ప
లాశవిలాస సల్లలితభక్తి
సంస్మరణంబుచే • సజ్జనప్రకరంబు
ఘనకర్మసంచయ • గ్రథితమగు న
హంకార మను హృద • యగ్రంథిఁ[1] జేరరు
వివరింప నిట్లు ని • ర్విషయాత్ములు
వహి నిరుద్ధేంద్రియ • మార్గులు నైనట్టి
యతులకుఁ జేరంగ • నలవిగాని

గీ॥ యట్టిపరమేశుఁ గేశవు • నాదిపురుషు
వాసుదేవుని భువనపా • వన చరిత్రు
నర్థిశరణంబుగాఁ దత్ప • దాంబుజములు
భక్తి సేవింపు గుణసాంద్ర! • పార్థివేంద్ర!॥ చ. 629

30 వ॥ అనఘా! మాధవ! నీవు మానవలెనె క • ర్మారంభివై యుండియున్
విను తత్కర్మఫలంబుఁ బొంద వితరు • విశ్వంబున న్ఖ్యాతికై
యనయంబు న్భజియించు నిందర [2]గరం • బర్థి న్నినుం జేరఁ గై
కొన వేమందుము నీచరిత్రమునకు • న్గోవింద! పద్మోదరా!॥
చ. 185

31 మ॥ తమి లోఁబుట్టు నవిద్యఁ గప్పికొనఁగ • న్దన్మూలసంసార వి
భ్రములై కొందఱు దేలుచున్ గలఁచుచున్ • బల్వెంట లెంబైనయో
గమునందే పరమేశుఁ గొల్చి ఘనులై • కైవల్య సంప్రాప్తులై
ప్రమదంబందెదు రట్టినీవు గరుణన్ • బాలింపు మమ్మీశ్వరా!॥
అ. 728

32 శా॥ ఏవేళం గృపఁజూచు నెన్నఁడు హరి • స్వీతింతునం చాత్మఁదై
నీవెంట న్బడి తొంటికర్మచయము • న్నిర్మూలముం జేయుచు
న్నీవాఁడై తనువాఙ్మనోగతుల ని • న్సేవించు విజ్ఞాని వో
కైవల్యాధిప! ఆత్మ నుద్ధవడి దాఁ • గైకొన్న వాఁ డీశ్వరా!॥ ద. 556

33 చ॥ భరితనిదాఘతప్తుఁడగు • పాంథుఁడు శీతలవారిఁ గ్రుంకి దు
ష్కర మగుతాపముం దొరఁగు • కైవడి సంసరణోగ్రతాపము

---

1 చెంతుర 2 మిమున్నర్థి న్నినుం

స్వప్న జాగరములు ♦ సమములు గుణశూన్యుఁ
డగుపరమునికి గు♦ణాశ్రయమున
భవవినాశంబులు ♦ పాటిల్లిన ట్లుండు
పట్టిచూచిన లేవు♦ బాలులార

గీ॥ కడఁగి త్రిగుణాత్మకము లైన♦కర్మములకు
జనకమై వచ్చు నజ్ఞాన ♦ సముదయమును
ఘనతరజ్ఞానవహ్ని చేఁ ♦ గాల్చి పుచ్చి
కర్మవిరహితులై హరిఁ♦గనుట మేలు॥ స. 238

25 క॥ పాలింపుము శేముషి ను
న్మూలింపుము కర్మబంధ♦ముల సమదృష్టిం
జాలింపుము సంసారముఁ
గీలింపుము హృదయమందుఁ♦ గేశవభక్తిన్॥ స. 268

26 మ॥ [1]అరుదానభ్రితమఃప్రభల్మను నభం♦బం దొప్పఁగాఁ దోఁచి[2]యు
న్మరలం జూడఁగ నందె లేనిగతి బ్ర♦హ్మంబందు నీశక్తులన్
బరికింపన్ ద్రిగుణప్రవాహమున ను♦త్పన్నంబులై క్రమ్మఱన్
విరతిం బొందుచునుండుఁ గావున హరి♦న్విష్ణున్ భజింపందగున్॥
చ. 958

27 చ॥ విను మదిగాన భూవర య♦విద్య లయించుటకై రమాపతి
న్ఘనజననస్థితిప్రళయ♦కారణభూతునిఁ బద్మపత్రలో
చనుఁ బరమేశు నీశ్వరుని♦సర్వజగంబు తదాత్మకంబుగాఁ
గనుఁగొనుచుం దదీయ పద♦కంజము లర్థి భజింపు మెప్పుడున్॥
చ. 892

28 చ॥ ఘనపురుషార్థభూత మనఁ♦గాఁదగు నాత్మకు నే నిమిత్తమై
యొనరదనర్థహేతువన♦నూల్కొను సంసృతి సంభవించి న
ట్లనయముఁ దన్నిమిత్త పరి♦హారక మర్థి జగద్గురుండు నా
దనరిన వాసుదేవపద♦తామరసస్ఫుటభక్తి యారయన్॥ చ.865

1 అరయున్నభ్రతమః ప్రకాశల 2 క్రమ్మఱనీయుండ

౨ సంసార ప్రకరణము

౧ సాంసారిక ధర్మాధర్మము.

1 సీ॥ భూపాలకోత్తమ! భూతహితుండు సు
జ్ఞానస్వరూపకుఁ డైనయట్టి
ప్రాణికి దేహ సంబంధ మెట్లగుననన్న
మహిమోప్ప నీశ్వర మాయ లేక
కలుగదు [1]నిద్రవోఁ గలలోనఁ దోఁచిన
దేహబంధంబుల తెఱఁగు[2]కరణి
హరియోగమాయామహత్వంబునం బొంచ
భౌతిక దేహ సంబంధుఁ డగుచు

గీ॥ సత్త్వమాయాగుణంబుల సాత్మ[3]లోన
బాల్యకౌమార యౌవన భావములను
నరసుపర్వాదిమూర్తులఁ బొరసియేను
నాయ దిదియను సంసార మాయఁ దగిలె। ద్వి. 225

2 చ॥ ధన పశు పుత్ర మిత్ర వనితా గృహ కారణభూతమైన యీ
తనువున నున్న జీవుఁడు ప్రపంచపడి యట్టిశరీరమెత్తి తా
ననుగతమైన కర్మఫలమందక పోవఁగరాదు మున్ను వ్రాఁ
కిన భువిదూరిన దిశ[4]లకేగిన నెచ్చటనైన డాఁగినన్॥ తృ. 1011

3 సీ॥ పద్మలోచన! కృష్ణ! భక్తాభయప్రద!
వినుము సంసారాగ్ని వేచుచున్న
జనులసంసారంబు సంహరింపగ నీవు
దక్క నన్యులు లేరు దలఁచిచూడ

---

1 నిద్రపోఁగల 2 విధము 3 [illegible] 4 [illegible], స్వర్గాది

స్వైరవృత్తిఁ బాయుచుండుదురు • నిన్ను భజించుమహాత్మకుల్ జరా
మరణమనోగుణంబులఁ గ్రమంబునఁ బాయుట సెప్పనేటికిన్॥
ద. 1209

84 క॥ మంగళహారికీర్తిమహా
గంగామృత మించుకైనఁ • గర్ణాంజలుల
న్సంగతముసేసి [1]త్రావఁ దొ
లంగును కర్మంబు లా[2]వి•లంబగుచు నృపా॥ న.782

85 క॥ లీలం బ్రాకృత పూరుష
కాలాదికనిఖిలమగు జ•గంబులకెల్లన్
మాలిన్యనివారకమగు
నీ లలితకథాసుధాబ్ధి•నిం గ్రుంకి తగన్॥ ద. 1208

86 చ॥ హరిభవదుఃఖభీషణ ద•వానలదగ్ధ తృషార్తమన్మనో
ద్విరదము [3]శోభితంబును బ•విత్రము నైన భవత్కథాసుధా
సరి దవగాహనంబునను • సంసృతి తాపముఁబాసి క్రమ్మఱన్
దిరుగుదు బ్రహ్మముం గనిన•ధీరునిభంగిఁ బయోరుహోదరా॥
చ. 187

1 శని 2 ప్రవిమ•లంబగుచున్నృపా. 3 శోభనంబును

గీ॥ రంధ్రములు తొమ్మిదియుఁ గోటరములు ప్రాణ
పత్రదశకంబు జీవేశ! పక్షియుగము
గలుగు సంసారవృక్షంబు గలుగఁజేయఁ
గావ నడఁగింప రాజ వొక్కరుఁడ వీవ॥ ద. 91

6 క॥ నీకుం గ్రీడార్థములగు
లోకంబులఁ జూచి పరులు లోకులు కుమతు
ల్లోకాధీశుల మందురు
లోకములకు రాజ వీవ లోకస్తుత్యా!॥ అ. 660

7 ఆ॥వె॥ కడిది వేదనలకుఁ గారణంబైయుండు
గుఱుతులేని నరక కూపరాశి
పాలుగాక నరుఁడు బ్రతికెడుమార్గంబు
పరమపుణ్య! తెలియ బలుకుమయ్య॥ ష. 41

8 ఆ॥వె॥ జంతుజాలములకు శ్రద్ధలు త్రిగుణాత్మ
కములుగాన హరికర్మగతుల
తారతమ్యములును దగిలి యిన్నియు వివి
ధంబు లగుచు సంతతంబునుండు॥ పం. 129

9 క॥ కర్మమునఁ బుట్టు జంతువు
కర్మమునన్ వృద్ధిఁబొందుఁ గర్మమునఁ జెడున్
గర్మమె జనులకు దేవత
కర్మము సుఖదుఃఖములకుఁ గారణ మధిపా॥ ద. 886

10 ఆ॥వె॥ ప్రకృతి గామకర్మపరవశులై యుచ్చ
నీచగతులఁ బొంది నేలయ భ్రమసి
తిరుగుచున్న జనము తెలియనేరదు నిజ
గతివిశేష మీజగంబునందు॥ ద. 962

11 సీ॥ మెనితోడన బుట్టు మృత్యువు జనులకు
నెల్లి నేఁడైన నూఱేండ్లకైన
జెల్లంబు మృత్యువు దేహంబు పంచత
నొందఁ గర్మానుగుంబై శరీరి

సాక్షాత్కరించిన • సర్వేశ్వరుండవు
[1]ప్రకృతిపరుండవు • పరమపురుష
నీవ ప్రబోధముచేత • నీమాయనంతయు
నడతువు నిశ్శ్రేయ • సాత్మయందు
గీ॥ మాయయందుమునింగి • మనువారలకుఁ గృపఁ
జేసి ధర్మముఖ్య • చిహ్నమైన
శుభము సేయుచుందు • సుజనుల నవనిలోఁ
గావఁబుట్టుదువు జ•గన్నివాస!॥ ప్ర. 147

4 సీ॥ అమర తిర్యఙ్మను•ష్యాది చేతనయోను
లందు నాత్మేచ్ఛచేఁ • జెందినట్టి
కమనీయ శుభమూర్తి • గలవాఁడవై ధర్మ
సేతు వనంగఁ బ్ర•ఖ్యాతినొంది
విషయసుఖంబుల • విడిచి సంతతనిజా
నందానుభవము•న్నతిఁ దనర్తు
వదిగానఁ బురుషో•త్తమాఖ్యఁ జెన్నొందుదు
వట్టి నిన్నెప్పుడు • నభినుతింతు
గీ॥ నర్థి భవదీయపాదంబు • లాశ్రయింతు
మహితభక్తిని నీకు న•మస్కరింతు
భక్తజనపోష పరితోష • పరమపురుష
ప్రవిమలాకార సంసార•భయ విదూర!॥ ష్ణు. 809

5 సీ॥ ప్రకృతియొక్కటి పాదు • ఫలములు సుఖదుఃఖ
ములురెండు గుణములు • మూఁడువేళ్లు
దగురసంబులు నాల్గు • ధర్మార్థముఖరంబు
లెఱిఁగెడివిధము లై • దింద్రియంబు
లాఱు స్వభావంబు • లాశోకమోహాదు
లూర్మ్యులు ధాతువు•లొక్కయేడు
నై పొరలెనిమిది • ప్రంగలు భూతంబు
లైదు బుద్ధియు మనో•హంకృతులును

1 ప్రకృతికి సర్వాధి ప్రభుడ వాడవై పురుషుండ వీవ ప్రబోధంబుచే మాయనడతువు.

క్షమలును హరిభక్తియు హ
ర్షము నిజలక్షణము లగ్ర•జాతికి నధిపా! ॥ స. 412

17 ఉ॥ శౌర్యము దానశీలముఁ బ్ర•సాదము నాత్మజయంబుఁ దేజము
న్ధైర్యము దేశభక్తియును• ధర్మము నర్థముఁ గామము న్బుధా
చార్య ముకుంద సేవలును • సత్కృతియుం బరితోషణంబు స
ద్వీర్యము రక్షణంబుఁ బృథి•వీవర శేఖర! రాజచిహ్నముల్ ॥
స. 418

18 క॥ ధర్మార్థకామవాంఛయు
నిర్మలగురుదేవ విప్ర • నివహార్చనము
ల్నిర్మదభావము ప్రమదము
శర్మకరత్వములు వైశ్య • జనలక్షణముల్ ॥ స. 414

19 ఉ॥ స్తేయము లేనివృత్తియు శు•చిత్వము సన్నుతియు న్ద్విజేశుల
న్మాయలు లేక డాయుటయు•మంత్రముఁ జెప్పక పంచయజ్ఞము
ల్సేయుటయుం ధరాసురుల•సేవయు గోవులరక్షణంబు న
న్యాయము లేమియు న్మనుజ•నాథ యెఱుంగుము శూద్రధర్మముల్ ॥
స. 415

20 సీ॥ నిలయము వాటించి • నిర్మలదేహయై
శృంగార మేపారఁ • జేయవలయు
సత్యప్రియాలాప • చతురయై ప్రాణేశు
చిత్తంబు ప్రేమ రం•జింపవలయు
దాక్షిణ్యసంతోష • ధర్మమేధాదుల
దైవత మని ప్రియుఁ•దలఁపవలయు
నాథుఁ డేపద్ధతి•నడుచు నాపద్ధతి
నడిచి సద్బంధుల • నడుపవలయు

గీ॥ మార్దవమునఁ బతికి • మజ్జన భోజన
శయన పాన రతులఁ•జరుపవలయు
విభుఁడు పతితుఁడైన • వెలఁది పాతివ్రత్య
మహిమఁ బుణ్యుఁ జేసి • మనుపవలయు ॥ స. 416

మారుదేహముఁ జొచ్చి • మఱి తొంటిదేహంబుఁ
బాయును దనపూర్వ•భాగమెత్తి
చేతొంటిపైఁ బెట్టి • వెనుక భాగంబెత్తు
గమనించు తృణజలూ•కయును బోలె

గీ|| వెంటవచ్చు కర్మ•వినరంబు మును మేలు
కన్నవేళ నరుఁడు•గన్న విన్న
తలఁపఁబడిన కార్య•తంత్రంబు కలలోన
బాడితోడఁ గానఁ•బడినయట్లు|| ద. 29

12 క|| తనతొంటి కర్మరాశికి
ననుచరమై బహువికార•మై మనము వడిం
జను నింద్రియముల తెరువులఁ
దనువులు పెక్కైనఁ జెడవు • తనకర్మంబుల్|| ద. 30

13 ఆ||వె|| ధర్మవంతులెల్లఁ • దప్పక స్వర్గంబు
నందు భోగసమితిఁ • బొందుచుందు
రెలమిఁ బుణ్యపాప•ముల శేషములవల్లఁ
బుట్టుచుందు రవని • పుణ్యచరిత ! || షం. 161

14 క|| ప్రకృతమునఁ దా నొనర్చిన
సుకృతము దుష్కృతము నెంతఁ•జూడఁగ నంతే
1వికృతిఁగని యనుభవించు
న్సుకృతమతి! దత్ఫలంబు • నతి నిపుణుండై || ష. 87

15 మ|| ఎనయన్ క్షుత్పరిపీడ గుంది శునకం•బింటింటికిం బోవఁ బూ
నినఁ దద్దైవికమైన దండహతిగా•నీ కాక చౌర్యాన్నమై
వనుగానీ తగఁబొందుచందమున నె•న్నన్ దైవయోగంబు పెం
పునఁ బ్రీజీవుఁడు దాప్రియాప్రియములం•బొందున్ ద్రిలోకంబులన్ 4
చ. 360

16 క|| దమమును శౌచము దపమును
శమమును మార్దవముఁ గృపయు • సత్యజ్ఞాన

1 వికృతగతి

యశము లేదు నిర్భయానందమును లేదు
జారుఁ జేరఁ జనదు ♦ చారుముఖికి॥ ద 981

26 క॥ నడుపడికొలఁగాకున్నను
బడుగైనఁ గురూపియైనఁ ♦ బామరుఁడైనన్
జడుఁడైన రోగియైనను
విడుచుటమర్యాదగాదు ♦ విభు నంగనకున్॥ ద. 982

27 క॥ పనుపకఁ జేయుదు రధికులు
పనిచిన మధ్యములు పొందు♦పరతురు తండ్రు
ల్పనిచెప్పి కోరిపనిచిన
పనిశము మాఱాడు పుత్రు ♦ లధములు తండ్రీ॥ ద. 559

28 క॥ చెల్లుబడి గలిగి యెవ్వఁడు
తల్లికి దండ్రికిని దేహ♦ధనములు వృత్తుల్
చెల్లింపఁ దట్టికష్టుఁడు
ప్రల్లదుఁ డామీఁద నాత్మ♦పలలాశియగున్॥ ద. 1894

29 క॥ జననీజనకుల వృద్ధులఁ
దనయుల గురువిప్రసాధు ♦ దారాదుల నే
జనుఁడు ఘనుఁడయ్యుఁ బోవక
వనరును జీవన్మృతుండు ♦ వాఁడు ధరిత్రిన్॥ ద. 1895

30 క॥ దుష్టజన నిగ్రహంబును
శిష్టజనానుగ్రహంబు ♦ సేయఁగ నృపులన్
సృష్టినిధించెఁ బురాణ
దృష్టలు సెప్పుదురు పురుష♦ధర్మము సాధ్వీ॥ ప్ర. 424

31 క॥ సాధువులగు జంతువులకు
బాధలుగావించు ఖలుల ♦ భంజింపని రా
జాధము నాయుస్స్వర్గ
శ్రీధనములు వీటిపోవు ♦ సిద్ధముతల్లీ॥ ప్ర. 428

32 ఆ॥వె॥ హరుఁడు గళమునందు ♦ హాలాహలము పెట్టఁ
గప్పుగలిగి తొడవు ♦ కరణినొప్పె

21 క॥ ఉపవాసంబును వ్రతములు
దపములు వేయేల? భర్తృదైవత మని ని
ష్కపటతఁ గొల్చిన సాధ్వికి
నృపవర! దుర్లభము లేదు నిఖిలజగములన్॥ స. 418

22 క॥ పతిసన్మానము వడసిన
సతులకు నభిమత పదార్థ సంసిద్ధియు నా
ర్జితయశముఁ గలిగి లోక
స్తుతమై చెలువారుచుండు జువ్వె మహాత్మా॥ తృ. 455

23 క॥ తరుణి తనప్రాణవల్లభు
హరిభావముగా భజించి యతఁడును దాను
న్నిరికైవడి వర్తించును
హరిలోకమునందు సంతతానందమునన్॥ స. 417

24 చ॥ [1]ఇలువరిసున్న జేసి హృదయేశుల [2]సిగ్గులజంపి యుత్తమా
మల నెఱి ఖుంచి సోదరులమానము నూరలువుచ్చి తల్లిదం
డ్రుల రుచిమాన్చి బంధులకు రోతయొనర్చుచు జారవాంఛల
న్వలతురె సత్కులాంగనలు వత్తురె లోకులుచూచి మెత్తురే॥
ద. 980

25 సీ॥ ప్రాణేశుఁ డెఱిఁగిన ప్రాణంబునకుఁ దెగు
దండించు నెఱిఁగిన ధరణివిభుఁడు
మాను మెఱింగిన మనువెల్లఁ జెడిపోవుఁ
దలవరి యెఱిగినఁ దగులు సేయుఁ
దలిదండ్రు లెఱిఁగినఁ దలలెత్తకుండుదు
రేరా లెఱింగిన నెత్తిపొడుచు
నాత్మజు లెఱిఁగిన నాదరింపరు చూచి
బంధువు లెఱిఁగిన బహిరొనర్తు

గీ॥ రితరు లెఱిఁగిరేని యెంతయుఁ జుల్కగాఁ
జూతు రిందు నందు సుఖము లేదు

1ఇలువడి 2 సిగ్గులఁబుచ్చి

39 క॥ పరహితము సేయ నెవ్వఁడు
పరమహితుండగును భూత • పంచకమునకుం
బరహితమె పరమధర్మము
పరహితునకు నెదురులేదు • పర్వేందుముఖీ॥ అ. 236

40 ఉ॥ తప్పక [1]నర్భకావళికిఁ • దల్లియుఁ దండ్రియు నేత్రపఙ్క్తికిన్
ఱెప్పలునాతికిం [2]బతిన • రేందు్రఁడు లోకులకెల్ల నర్థికి
న్నొప్ప గృహస్థు మూఢులకు • నుత్తము[3]లెన్నఁగ వీరుబంధువు
లుమ్మప్పునఁగావలేని కడు • మూర్ఖులు[4]సుమ్మి సమస్తబంధువుల్॥
ష. 200

41 చ॥ దయయును సత్యమున్విడిచి • ధర్మముమాని యశంబుమాని శ్రీ
జయములఁ బాఱఁదోలి పురు • షత్వముగానక లోకనిందితా
హ్వాయుఁడగువాని చావునకు • నార్యులుగుందుదురే సృగాలము
ల్ప్రియమునననంటునే శవము • ఁబ్రేలక చేరునె కంక గృధ్రముల్॥
ష. 393

42 క॥ భూమికి ధనధాన్యములకు
భామలకును మానములకుఁ • బ్రాభవమునకుం
గామించి మీఁదుగానరు
శ్రీమదమున మానఘనులు • చెనఁకుదురౌరులన్॥ ద. 1780

43 క॥ దురితముఁ దలఁపరు గానరు
జరుగుదు రెటకైన నిమిష • సౌఖ్యంబులకై
పరవనితా సక్తులకును
బరధనరక్తులకు నిహముఁ • బరముం గలదే॥ న. 310

44 క॥ వాపి నెఱుంగని క్రూరుని
జీవన్మృతుఁడనుచు నింద • సేయుదు రతఁడు
న్నోవును నరకమునకు డు
ంఖవముతో బ్రతుకు టొక్క • బ్రతుకే తలఁపన్॥ ద. 11

---

1 రెమ్మిల్ల బాలలకు 2 బతియు ఱేఁడు ప్రజావళి 3 లెన్న సమస్త 4 కాదునిజాల సుట్టమా ల్

సాధురక్షణంబ • సజ్జనులకు నెన్న
భూషణంబుగాదె • భూవరేంద్ర॥ అ. 248

33 క॥ [1]అలుగరు కలఁగరు సాధులు
మిళితములై పరులవలన • మేలుం గీడున్
నెలకొనిన నైననాత్మకు
నొలయవు సుఖదుఃఖ చయము•[2]లుగ్రము లగుచున్॥ ప్ర.487

34 క॥ అతిథిజనంబుల భక్తిన్
సతతముఁ బూజించి యుచిత•సత్కారము లు
న్నతినడుపు సుజనులును శా
శ్వత కీర్తులు ధరణిఁ బడయుఁ • జాలుదు రనఘా॥ ష. 720

35 ఆ॥వె॥ అన్నమైనఁ దోయ•మైన ద్రవ్యంబైన
శాకమైనఁ దనకు • జరుగుకొలఁది
యతిథి జనుల కడ్డ•మాడక యిడలేని
[3]లేనివారు పుడమి• లేనివారు॥ అ. 467

36 క॥ మానుష దేహము గలుగుట
భూనాయక దుర్లభంబు • పుట్టినమీఁద
న్దానము పరోపకారము
భూనుతకీర్తియును వలదె • పురుషున కెందున్॥ న. 248

37 క॥ శరణమనివచ్చు జంతువుఁ
గరుణంగనువిచ్చి చూచి • కాచినఁ బుణ్యం
బరయఁగ నధికంబని మున్
[4]కరమెుఱఁగించెను మునీంద్ర • గణములు ప్రేమన్॥ పం. 103

38 క॥ ప్రాణేచ్ఛ వచ్చిచొచ్చిన
ప్రాణుల రక్షింపవలయుఁ • బ్రభువుల కెల్లన్
బ్రాణులకిత్తురు సాధులు
ప్రాణంబులు నిమిషభంగు•రములని మగువా॥ అ. 285

---

1 చెలఁగరు తలఁగరు 2 యుగ్మము 3 లేమవారుకలిగి 4 సేవింగించిరి సన్మునీంద్రులెల్లం బ్రేమన్,

52 క॥ కాలంబెడగని పాపము
మూలముఁ జెఱుపంగవలయు • మును[1]రోగముఁ లన్
దేలినదోషము నెఱుఁగుచు
వాలాయము దానినడఁచు • వైద్యునిభంగిన్॥ ష. 45

53 క॥ హితముగల కుడుపు మఱి రు
గ్వితతులఁ బొడమంగ నీని • విధమున నతి స
ద్వ్రతుఁడైనవాఁడు [2]నిర్మల
మతిచే నఘరాశి నెల్ల • మట్టము సేయున్॥ ష. 49

54 మ॥ చెలియే మృత్యువు చుట్టమే యముడు సం• సేవార్థులే కింకరు
ల్నిలలంజేసెనె బ్రహ్మ దన్ను దృఢమే • జీవంబు నో చెల్లరే
చలితంబౌట నెఱుంగ రీ కపట సం• సారంబు నిక్కంబుగా
దలఁచు న్మూర్ఖుఁడు సత్యదానకరుణా • ధర్మాది నిర్ముక్తుఁడై.
భా. 651

55 క॥ పరికింపఁగ దేహం బ
స్థిరమని నిజబుద్ధిఁ దలఁచి • చిరతరకీర్తి
స్ఫురణన్ బ్రస్తుతికెక్కని
పురుషుఁడు జీవన్మృతుండు • భూరివివేకా॥ ద. 721

56 క॥ ధర్మము సత్యముఁ గీర్తియు
నిర్మలదయ విష్ణుభక్తి • నిరుపమ ఘన స
త్కర్మ మహింసా వ్రతమును
నర్మిలిగలవారె పుణ్యు• లవనీనాథా॥ ద్వా. 16

57 క॥ తాలిమి మనకును ధర్మము
తాలిమి [3]మూలంబు మనకు • ధన్యత్వమునం
దాలిమి గలపని యోగము చేటిం
చును బ్రహ్మపదము • నెల్ల న్మనలన్॥ న. 462

---

1 దేహాదులన్ దేలినరోగము 2 తాలిమి కలిమిని సత్త్వంబుతోడను గల్పించు వృత్తి 3 మూలమగు సద్వృత్తి యుక్తులకున్.

45 క॥ రక్షణము లేక సాధుఁడు
రక్షితుఁడగు సమతఁజేసి • రాయిడులందుఁ
రక్షణము వేయుగలిగిన
శిక్షితుఁడగు ఖలుఁడు పాప•చిత్తుండగుటన్॥ న. 277

46 క॥ భూతముల కెగ్గుఁజేసిన
భూతంబులు నీకు నెగ్గు• పుట్టించు పృథా
భూతమగు మనికియొల్లను
భూతద్రోహికిని శుభము•పొంద దధీశా॥ ద. 1389

47 క॥ పరపుత్ర కళత్రంబులఁ
బరికింపక యపహరించు • పాపాత్ముఁడు దు
ష్కర పాశబద్ధుఁడై యమ
పురుషులచే నధిక బాధఁ • బొందుచు నుండున్॥ పం. 185

48 క॥ కావునఁ బరులకు హింసలు
గావింపఁగవలదు తనకుఁ • గల్యాణముగా
భావించి పరులనొంచినఁ
బోవునె తత్ఫలము పిదపఁ•బొందక యున్నే॥ ద. 88

49 క॥ అనఘా! యీ దుఃఖమునకుఁ
బని లే దన్యులకు నొలయ • బలవంతంబై
తనపూర్వజన్మ దుష్కృత
ఘనకర్మము వెంటనంటఁ•గా నెవ్వలనన్॥ చ. 229

50 గీ॥ సభకుఁ బోవఁ జనదు • సభవారి దోషంబు
నెఱిఁగి యూరకున్న • నెఱుఁగకున్న
నెఱిఁగి యుండియైన • నిట్టట్టు పలికినఁ
బ్రాజ్ఞుడైనఁ బొందుఁ • బాపచయము॥ ద. 1860

51 క॥ [1]ధర్మేతర వర్తనులును
దుర్మంత్రులునైన జనుల•దురితములొందు
న్మర్మములు గలఁచి కల్మష
కర్ములరోగములు నొందు•గా పడి విప్రా॥ న. 174

1 ధర్మేతరులు నష్టర్ములు దుష్ట ప్రవృత్తులు.

౨ సంసార విముక్తిమార్గము

1 సీ॥ నలినాక్ష! వినుభవ • న్మాయావశంబున
దేహంబుదాల్చి త • ద్దేహమందు
[1]నాత్మయహమ్మమ • యను నభిమానియై
పుత్రజాయా గృహ • క్షేత్రబంధు
ధనపశుముఖవస్తు • తతుల సంయోగ వి
యోగదుఃఖంబుల • నొందుచుండు
ఘృణివిహీనుఁడు నస • ద్విషయాతిలాలసుఁ
డతిదుష్టమతియు నై • నట్టివాఁడు
గీ॥ దవిలి భవదీయగుణసత్క • థావిలోలుఁ
డయ్యెనేనియు [2]నాత్మ మో • హంబువలనఁ
బాసివర్తించు విజ్ఞాన • పరతఁదగిలి
చిరదయాకార! యిందిరా • చిత్తచోర!॥ చ. 204

2 మ॥ మిము సద్భక్తిభజింపనొల్ల కిల దు • ర్మేధ న్ప్రవర్తించు నీ
చమతివ్రాతము నేర్పునం బసులఁ బా • శశ్రేణి బంధించుచం
దమున న్బెక్కుగునామరూపములచే • త న్వారి బంధించి దు
ర్గమసంసారపయోధిఁ ద్రోతువు [3]దర • త్కంజాత పత్రేక్షణా!॥
ద. 1222

3 క॥ వినుమీ సంసారం బను
వననిధిలో మునిఁగి కర్మ • వాంఛలచే వే
దనఁ బొందెడువానికి వి
జ్ఞానగుణవర్ణనము దేవ • సుమ్ము మునీంద్రా! ప్ర. 181

4 మ॥ వనజాతాక్ష! భవత్పదాబ్జయుగ సే • వాసక్తు లైనట్టి య
జ్జనము ల్మృత్యుశిరంబుఁదన్ని ఘనసం • సారాంబుధిఁ దాఁటి పా
వను లై లోకములం బునీతములుగా • వర్తించుచు న్నిత్యశో
భన మై యొప్పెడి ముక్తిఁబొందుదురు శుం • భద్వైభవోపేతు లై॥
ద. 1221

---

(1) నాత్మనహమ్మమేత్యభిమాని (2) నాత్మ (3) దళత్కంజాత

58 క॥ క్షమఁ గలిగిన సిరిగలుగును
క్షమగలిగిన వాణిగలుగు ♦ సౌఖ్యము లెల్లన్
క్షమగలుగ [1]ముక్తిగలుగును
క్షమగలిగిన మెచ్చుశౌరి ♦ సదయుఁడు తండ్రీ॥ న. 463

59 క॥ అతనికిఁ దలపోయ హితా
హితులును సన్మాన్యులును వి♦హీనులు నతిగ
ర్హితులును లేరీశుఁడు సమ
మతియును నిఖిలైక భూత♦మయుఁడై యుండన్॥ తృ. 465

60 క॥ కర్మములకుఁ దగుఫలములు
కర్మాదుల నిడఁగ రాజు♦గాని సదా ని
ష్కర్ముఁడగు నీశ్వరుండును
గర్మవిహీనునికి రాజు♦గాఁడు మహాత్మా॥ ద. 887

61 సీ॥ పరధన పరదార ♦ పరదూషణాదులఁ
బరవస్తుచింతఁ బోఁ♦బరిహరించి
ముదిమి చేరోగము ♦ లుదయింప కటమున్న
దనువుచంచలతను ♦దగలకుండ
బుద్ధిసంచలతఁ బెం♦పొందలక యటమున్న
శ్లేష్మంబు గళమునఁ ♦ జేరకుండ
శక్తియుక్తులు మది♦[2]చేవదీయకమున్న
భక్తిభావనచేతఁ ♦ బ్రోద్ధుఁ దగుచు

గీ॥ దైత్యభంజను దివ్యపా♦దారవింద
భజన నిజభక్తి భావనఁ ♦ బ్రాజ్ఞుఁడగుచు
నవ్యయానందమును బొందు♦నను దినంబు
నతఁడు గర్మవిముక్తుఁడౌ ♦ నసఘచరిత॥ ష. 94

1 తోన 2 సన్నగిల్లక

ఆ॥ వె॥ పశుకళత్రపుత్ర • బాంధవ దేహాది
సంఘమెల్లఁ దనకు • సత్యమనుచుఁ
గాపురములు సేసి • కడపటఁ జత్తురు
కనియుఁ గాన రంత్య • కాలసరణి॥ ద్వి. 8

9 సీ॥ ధరణీశ! మాయచే • తను దాఁటఁగారాని
పనమునఁ బట్టంగఁ • బద్ధజీవుఁ
డెలమిమై గుణకర్మ • ములఁ జేయుచును లాభ
మాసించి [1]తిరిగెను • నన్యనాడ్క
ఫల మపేక్షింపుచుఁ • బాయక జీవుండు
సంసారగహన సం • చారి యగుచు
ననవరతము నుండు • నామహావనమందుఁ
గామలోభాది త • స్కరులు గూడి

తే॥ గీ॥ ధరణి నిజితేంద్రియుండు కాని • నరునిఁబట్టి
ధర్మ మానియెడి మాంసము • ధనము నెల్ల
నరసి గొనిపోవుచుండును • ననుదినంబుఁ
గాన సంసారమందు నా • కాంక్ష వలదు॥ పం. 162

10 సీ॥ రథము మేనెల్ల సా • రథి బుద్ధి యింద్రియ
గణము గుఱ్ఱములు వ • ర్గములు మనసు
ప్రాణాదిదశవిధ • పవనంబు లిరుసు ధ
ర్మాధర్మగతులు చ • క్రాంగకములు
బహుళతరంబైన • బంధంబు చిత్తంబు
శబ్దాదికములు [2]సం • చార భూమ
లభిమాన సంయుతుం • డైన జీవుఁడు రథి
ఘనతర ప్రణవంబు • కార్ముకంబు

తే॥ గీ॥ శుద్ధజీవుండు బాణంబు • [3]శుభగమైన
బ్రహ్మ మంచితలక్ష్యంబు • పరులు రాఁగ
భయమదద్వేష శోకలో • భ ప్రమోహ
మానమత్సర ముఖములు • మానవేంద్ర॥ స. 464

---

(1) తిరుగు బేహారి (2) సంసార (3) శుభదమైన

5 మ॥ అవివేకానుగత స్వకార్యజలవే•లాకీర్ణమై మిత్రబం
ధు వధూపుత్ర జలగ్రహోగ్రయుతమై • దుర్గాంత సంసారదు
ర్భరపాథోధిఁ దరించువారె హరిసం•బంధక్రియాలోలభా
గవతానుగ్రహ నావ లేనియధము•ల్గారుణ్యసంధాయకా!॥ తృ. 183

6 మ॥ వరగోవిందకథాసుధారస మహా•[1]వర్షోరు ధారా పరం
పరలం గాక బుధేంద్రచంద్ర యితరో•పాయానురక్తిం బ్రవి
స్తరదుర్గాంత దురంత దుస్సహజను•స్సంభావితానేకదు
స్తరగంభీరకఠోరకల్మషకన•ద్దావానలం బాయునే!॥ ప్ర. 49

7 సీ॥ శోకదావాగ్ని శి•ఖాకులితంబు పృ
థుక్లేశ ఘనదుర్గ • దుర్గమంబు
దండధర క్రూర • కుండలిక్లిష్టంబు
పాపకర్మ వ్యాఘ్ర • పరివృతంబు
గురుసుఖదుఃఖ కా•కోల పూరితగర్త
మగుచు ననాశ్రయ • మైనయట్టి
సంసారమార్గ సం•చారులై మృగతృష్ణి
కలఁబోలు విషయ సం•గము నహమ్మ
గీ॥ మేతి హేతుక దేహని•కేతనములు
ననుమహాభారవహులైన • యట్టిమూఢ
జనము లేనాఁటమీపదా•బ్జములు గానఁ
జాలువారలు భక్తప్ర•సన్న దేవ॥ చ. 49

8 సీ॥ క్షితిప! నీప్రశ్నంబు • [2]శ్రేష్ఠతమంబగు
నాత్మవిదుల్మెత్తు • రఖిలశుభద
మాకర్మనీయాదుల • లయుత సంఖ్యలుగల
[3]వందుముఖ్యంబిది • యఖిలవరము
గృహములలోనెల్ల • గృహమేధు లగునరు
లాత్మ[4]తత్త్వము లేశ • మైన నెఱుఁగ
రంగనారతుల నిం•ద్రాసక్తిఁ జనురాత్రి
వోవుఁ గుటుంబార్థ•బుద్ధి నహము

(1) వర్షోక్తి (2) శిష్టంబునుంచిది యాత్మ (3) వందులలోపల నిది యఖిలతరము
(4) తత్త్వములునింతైన

16 గీ॥ అల్పధనుఁడు విశ్రమస్థానములఁ దృప్తిఁ
బొంద కొరుల ధనముఁ • బొందఁగోరి
యరిగి వారివలన • నవమానములఁ బొంది
యధికమైన దుఃఖమనుభవించు॥ పం. 170

17 గీ॥ అంతఁ గొందఱెల్ల • నన్యోన్యవిత్తాది
వినిమయమున గడుఁ బ్రవృద్ధమైన
వైరములనుబొంది • పోరాటమొందుదు
రాత్మచింత లేక • యనుదినంబు॥ పం. 171

18 తరల॥ మలసి సంసృతిఘోరకానన • మందిరంబులనెల్లనుం
జెలఁగి గుల్మలతాతృణాదుల • చేతగహ్వరమైన ని
శ్చల నికుంజములందు దుర్జన • సంజ్ఞలంగల మక్షికం
బుల నిరోధము దన్ను సోఁకినఁ • బొందు[1]చుండు విపద్దశన్॥
పం. 164

19 ఆ॥వె॥ మఱియు నొక్కచోట • మత్తుఁడై పవనర
జోహతాత్ముఁడగుచుఁ • జూపు దప్పి
దిక్కెఱుంగ కొంటి • దిశకేఁగు పురుషుని
కరణిఁ దిరుగు నరుఁడు • నరవరేణ్య॥ పం. 168

20 క॥ ధరణీనాథులు తమతమ
వరవనితా మందిరముల • వసియించుచు గో
ఖరమార్జాలములగతిన్
స్థిరబద్ధులగుదురు నిన్నుఁ • దెలియని కతనన్॥ ద. 259

21 ఆ॥వె॥ సకల దిశలు గెలిచి • సములు వర్ణింపంగఁ
జారుపీఠమెక్కి • సార్వభౌముఁ
డైన సతులగృహము • లందుఁ గ్రీడాసక్తి
వృత్తినుండు నిన్ను • వెదకలేఁడు॥ ద. 1668

22 క॥ నరపతుల మహిమ నంతయు
నగగాధిపుఁడైన నుడువ • నోపఁడు ధాత్రిం

(1) దుర్ద[illegible]

11 వ॥ ఇట్లు మనుష్యశరీర రూపంబైన రథంబు దనవశంబు చేసి కొని మహాభాగవత చరణకమలసేవా నిశితంబైన విజ్ఞాన ఖడ్గంబు ధరియించి శ్రీమన్నారాయణ కరుణావలోకన బలంబున రాగాది శత్రు నిర్మూలనంబు గావించి ప్రణవబాణాసనంబున శుద్ధజీవశరం బనుసం ధించి బ్రహ్మమని యెడి గుఱియందుఁ [1]బడ నేసిన నహంకార రథికుండు రథికత్వంబు మాని నిజానందంబున నుండనలయు. అట్టివిశేషంబు సంభ వింపని సమయంబున బహిర్ముఖంబులైన యింద్రియ ఘోటకంబులు బుద్ధిసారథి సహితంబులై స్వాభిమాన రథికుని ప్రమత్తత్వంబు దెలిసి ప్రవృత్తిమార్గంబు నొందించి విషయ శత్రు మధ్యంబునం గూల్చు॥
స. 465

12 ఆ॥వె॥ విషయశత్రులెల్ల • విక్రాంతితోడ సా
రథిసమేతుఁడైన • రథికుఁబట్టి
యుగ్రతిమిరమృత్యు • యుతమగు సంసార
కూపమధ్యమందుఁ • గూల్తు రథిప॥ స. 466

13 కం॥ అరయఁగ సంసారాటవిఁ
దరలక యాపుత్రమిత్ర • దారాదు లనం
[2]బరఁగిన సృగాల వృకములు
పరువడి నరబస్తములను • భక్షించు వడిన్॥ పం. 163

14 ఆ॥వె॥ బహుకుటుంబి యగుచు • బహుధనాపేక్షల
నెండమావులఁ గని • యేఁగు మృగము
కరణిఁ భ్రమఁజేసి • పరువులు వాఱుచు
నొక్కచోట నిలువ • కుండు నెపుడు॥ పం. 167

15 ఆ॥వె॥ మరిగి కాననమునఁ • గొఱవిదయ్యముఁ గాంచి
యగ్నిగోరి వెంట • నరుగుమాడ్కిఁ
గాంచనంబుగోరి • కలవారియింట్లఁ బం
చలను దిరుగు నరుఁడు • చలనమంది॥ పం. 166

---

(1) బడవేసిన. (2) బరగుచునుండెడు, బరగెడు మాయికమృగములు, పరువడి మాఁపునిబట్టి భక్షించు.

27 క॥ విను మింద్రియ పరవశుఁడై
మునుకొని తత్కూటధర్మ • ములఁ గల దుఃఖం
బనయము సుఖరూపంబుగ
మనమునఁ దలపోసి తదభి • మానుం డగుచున్॥ తృ. 978

28 క॥ సతతము దమ తమ సంసా
రితమగు నర్థములచేత • ధృతిఁ బరులకుఁ గు
త్సితమతి హింసలు సేయుచు
నతిమూఢ మనస్కుఁ డగుచు • నాత్మజనములన్॥ తృ. 979

29 తే॥గీ॥ప్రాని రక్షింపుచును వారి • భుక్తశేష
మనుభవింపుచు నంత జీ • వనము దొఱఁ
కడఁగి మఱిమఱి యపవర్గ • కాముఁ డగుచు
సత్త్వమెడలి కుటుంబపో • షణమునందు॥ తృ॥ 980

30 సీ॥ బలిమి చాలక మంద • భాగ్యుఁడై కుమతియై
వ్రాని యప్పుడు క్రియా • హీనుఁ డగుచు
దవిలి వృథాప్రయ • త్నంబులు సేయుచు
మూఢుఁడై కార్పణ్య • మునఁ జరించు
నట్టి యకించనుఁ • డగువానిఁ జూచి త
ద్దారసుతాదు లా • త్మజులను వీఁడు
గడు నశక్తుఁడు పోష • ణఁగాఁ జాలఁ డితఁడని
యొగ్గింతు రర్థిఁ గృ • షీవలుండు
తే॥గీ॥ బడుగు ముసలెద్దు రోసిన • పగిది నంత
నతఁడు నే వెంటలను సుఖం • బుం దలేక
[1]తాను పోషించుజనులు దం • డనరితిఁ బ్రోవ
[2]బ్రతుకు ముదిమియు మిక్కిలి • బాధపడుచు॥ తృ. 981

31 క॥ వెడరూపుఁదాల్చి బాంధవు
లడలఁగ నిర్యాణమునకు • నభిముఖుఁడై యు
ల్లోడలఁగఁ జాలక కునకము
వడువునఁ గుడుచుచును కొంకు • వడవడ వడకన్॥ తృ. 982

(1) గోరిరితిని వారల ... (2) బ్రదుకుచు ...

చిరకాలమేలి యుండే
పరువడి నడఁగుదురు వారు • భ్రాంతులు నగుచున్॥ ద్వా. 6

23 ఆవె॥ మఱియు నీగృహస్థ • మార్గంబునం దెల్ల
విషయములనుబొంది • విశ్వమెల్ల
గడఁకతోడ నిట్లు • గంధర్వ[1]లోకంబుఁ
గాఁ దలంచి మిగుల • మోదమందు॥ పం. 165

24 సీ॥ పూని యనిత్యంబు • లైన గృహక్షేత్ర
పశుధన సుత వధూ • బాంధవాది
వివిధవస్తువులను • ధ్రువముగా మది
నమ్మి పరలు దుర్మతియగు • వాఁడు జంతు
సంఘాతమగు దేహ • సంబంధముననిల్చి
యర్థి నైరయ్యరోగాను • లందుఁ బొరఁగ
ననుగమించును వాని • యందు విరక్తుఁడు
గాక[2]యుండును నర • కస్థుఁడైన

గీ॥ దేహి యాత్మీయదేహంబు • దివిరి వదల
లేక తన కది పరమసౌ • ఖ్యాకరంబు
గాఁగ వర్తించు నదియును • గాక యతఁడు
దేవమాయా విమోహిత • భావుఁడగుచు॥ తృ 975

25 క॥ ఘనముగఁ [3]బుత్రవధూ పశు
ధన గృహ రక్షణమునందుఁ • దత్తత్క్రియల
న్మనమునఁ దలపోయుచు దిన
దినమున్ దందహ్యమాన • దేహుం డగుచున్॥ తృ. 976

26 క॥ అతిమూఢహృదయుఁ డగుచు దు
రిత కర్మారంభమునఁ • జరింపుచు ధరణిం
గృతగోప్య భాషణములను
[4]సుతలాలన భాషణములఁ • జొక్కుచు మఱియున్॥ తృ 977

(1) నగరంబు (2) చరింపదుర్గతికుఁడైన (3) తనయవధూ (4) [illegible]

35 సీ॥ పడఁతియే మును భుజింపక భుజింపదు నేను
నిద్రపోవక మఱి నిద్రపోదు
నేను నీళ్ళాడక నీళ్లాడ నొల్లదు
పదరియేఁ గోపింప భయమునొందు
[1]భర్జించుటకు మాఱు బలుకగ వారయోడు
బుద్ధిహీనుఁడనైన బుద్ధిఁజెప్పు
లలిమీఱ నిట్టి కళత్రంబుతో నేను
గడఁగి దేహాంతరగతుఁడ నైన

గీ॥ ననయమును దాను బతిప్రణయగుటఁ జేసి
యాత్మశోచని యగుచు గృహస్థధర్మ
మాచరించుచు నుండునో యనుగమనము
సేయునో యని మనమునఁ జింతనొందె॥ చ॥ 825

36 వ॥ అంత మరణావస్థం బొందుసమయంబున నతిభయంకరా
కారులు నరభనేత్రులు నగు యమదూతలిద్దఱు దనముందర నిలిచినఁ
జూచి త్రస్త హృదయుండై శకృన్మూత్రంబులు విడుచుచు యమ
పాశ(ంబులచే, గళంబున) బద్ధుండై శరీరంబువలన నిర్గమించి యాత
నాశరీరంబు నవలంబించి (బలాత్కారంబున) దీర్ఘంబై దుర్గమంబగు
మార్గంబును బొంది (రాజ)భటులచే నీయమానుండగుచు దండనంబున
కభిముఖుండై చను [2]నపరాధి చందంబునఁ జనుచుండె॥ తృ. 984

37 చ॥ అనయము మూర్ఛనొందు శునకావళి చేతను భక్ష్యమాణుఁడై
యనుపమ కాలకింకర భయంకర తర్జన గర్జనంబుల
న్మన మనుగలంగ చేసేసు చేయు న్నతుఁ గంపమునొందఁగాఁ బురా
తన భవపాపకర్మ సము దాయముఁ జిత్తమునలోఁ దలంచుచుం గ్రీ॥
తృ. 985

38 సీ॥ అనుపమతృష్ణ లంత వ్యథలఁ జేయ
జంఝానిలజ్వాల జ్వలన చండ
భానుప్రదీప్తి తప్తంబైన వాలుకా
మార్గాను గతతప్య మానగాత్రుఁ

(1) భర్జించినను (2) భటుని.

32 సీ॥ అతిరోగ పీడితుం • డై మందమగు జఠ
రాగ్ని చే మిగుల న • ల్పాశియగుచు
మెఱసి వాయువుచేత • మీఁదికి నెగసిన
కన్నులు కఫమునఁ • గప్పబడిన
నాళంబులును గంఠ • నాళంబునను ఘుర
ఘురమను శబ్దంబు • [1]లురుఁగ బంధు
జనుల మధ్యంబున • శయనించు బహువిధ
ములఁ దన్నుఁ బిలువంగఁ • బలుకలేక
తే॥గీ॥ చటులతర కాలపాశవ • శంగ తాత్ముఁ
డగుచు బిడ్డలఁ బెండ్లాము • నరసిపోవుచు
[2]చింతవికలము లైన హృ • షీకములును
గలిగి విజ్ఞానమును బాసి • కష్టుఁ డగుచు॥ తృ. 988

33 సీ॥ అటుల చాల ఘురఘుర • మనుశబ్ద మడఁకంగ
మనమున జింతాని • మగ్నుఁడగుచుఁ
గొడుకులఁ గోడండ్రఁ • గూతుల నల్లుండ్రి
మనుమల నాప్తుల • ననుచరాళి
ననయంబు నల్పమా • త్రవశిష్టం బైన
గృహకోశనివహాప • రిచ్ఛదముల
మసలు నహంకార • మమకారములఁ జేసి
మతిహీనుఁడగుచు నె • మ్మనములోన
గీ॥ గణఁకఁ దలఁచుచు విప్రయో • గమునఁ దాను
గటకటా యిట్లు పరలోక • గతుఁడనైన
నిట్టి భార్య యనాథయై • యీకుమార
వరుల నేరీతిఁ బోవుచునో • [3]యవని ననుచు. చ. 824

34 క॥ తనపుత్రులు దనతనయులు
ననయముఁ దా జనినయెడ ని • రాశ్రయులగుచున్
వననిధి మధ్యంబున నవి
సిన కలముం బోలి యెట్లు • జీవించెదరో॥ చ. 821

(1) దొరయగా (2) చిత్తము వికలమైన. (3) యారటయనుచు.

43 సీ॥ కంటిరే మనవారు • ఘనులు గృహస్థులై
విషలులై గైకొన్న • వెట్టితనము
భద్రార్థులైయుండి • పాయరు సంసార
పద్ధతి నూరక • పట్టువడిరి
కలయోనులందెల్ల • గర్భాద్యవస్థలఁ
బురుషుండు దేహియై • పుట్టుచుండుఁ
దన్నెఱుంగఁడు కర్మ•తంత్రుఁడై కడపట
ముట్టఁడు భవశత • ములకునైన

గీ॥ దీనశుభము లేదు•దివ్యకీర్తియు లేదు
జగతిఁ బుట్టిపుట్టి • చచ్చి చచ్చి
పొరల నేల మనకు • బుట్టనిచావని
త్రోవ వెదకికొనుట • దొడ్డబుద్ధి॥ న. 214

44 శా॥హాలాపాన విజృంభమాణ మదగ•ర్వాతీత దేహోల్లాస
ద్బాలాలోకన శృంఖలానిచయ సం•బద్ధాత్ములై లేశము
న్వేలానిస్సరణంబుఁ గానక మహా•విద్వాంసుఁడుంగామినీ
హేలాకృష్ట కురంగశాబకముగుణ• హీనస్థితి న్వొంట్రే॥ న. 216

45 క॥ మోహితుఁడై వసుకాంతా
వాహినిలోఁ జిక్కి కూ్రర•వశుఁడై [1]యెవ్వం
డూహాపోహ లెఱుంగక
దేహము నలగంగఁజేయు • దీనతనొందుణ॥ ఏ. 99

46 క॥ ఘుండన హాటక దళు వే
దండాశ్వ వధూ దుకూల•ధాన్యాదులు పె
క్కుండియు నాశాపాశము
నిడింపఁగ లేవు [2]జగతి•నిజమిదిసుమ్మీ॥ న. 581

47 శా॥ఆశాపాశముదాఁగడున్నిడుపు లే•దంతంబు రాజేంద్ర వా
రాశిప్రావృతమేదినీ వలయ సా•మ్రాజ్యంబు చేకూడియుం

(1) మనుజుం (2) గడమయుచుమీ

డై వీఁపు గశలచే ♦ నడవంగ వికలాంగుఁ
డగుచు మార్గమునందు ♦ నచట నచటఁ
జాల మూర్ఛిల్లి యా♦శ్రయ శూన్యుఁడగు నీళ్ల
మునుఁగుచు లేచుచు ♦ మొనసి పాప

గీ॥ రూపమగు తమములచే ని♦రూఢుఁ డగుచు
వెలయఁ దొంబది తొమ్మిది♦వేల యోజ
నముల దూరంబుగల యమ ♦ నగరమునకుఁ
బూని యమభటుల్గొంపోవఁ ♦ బోవునంత॥ తృ. 986

39 వ॥ ఇట్లు మహా పాపాత్ముండైనవాఁడు మహార్తత్రియ కాలంబునను సామాన్యదోషియగువాఁడు [1]ద్విమహార్తంబున నేగి యాతనం బొందునందు॥ తృ. 987

40 క॥ పట్టుదురు కొఱవులను వడిఁ
బెట్టుదు రసిపత్రికలను ♦ బెనుమంటల యం
దొట్టుదు రొడళ్లు నలియ
న్మొట్టుదు రప్పాపచిత్తు ♦ మత్తుం బెలుచన్॥ తృ. 988

41 ఉ॥ ముంతురు తప్తతోయముల ♦ మొత్తుదు రుగ్రగదాసిధారలన్
ద్రెంతురు పొట్టప్రేవులు వ♦ధింతురు మీఁద నిభేంద్రపఙ్క్తిఁ జొ
ప్పింతురు ఘోరభంగిఁ గఱ♦పింతురు పాములచేత బిట్టు ద్రొ
బ్బింతురు మీఁద గుండ్లఁ దిని♦పింతురు దేహముఁ గోసికండలున్॥
తృ. 989

42 వ॥ మఱియుఁ గుటుంబ పోషణంబునఁ గుక్షింభరుండగుచు నధర్మపరుండై భూత ద్రోహంబున నతిపాపుండై నిరయంబునుం బొంది నిజధనంబులు గోలుపడి మొఱవెట్టు నాపన్నుని చందంబునఁ బర[2]స్పర సంబంధంబునఁ గల్పింపబడినఁ దమిస్రాంధతామిస్ర రౌరవాదులగు నరకంబులంబడి తీవ్రంబులైన బహు యాతనల ననుభవించి క్షీణ పాపుండై పునర్నరత్వంబునుం బొందునని చెప్పి వెండియు నిట్లనియె॥
తృ. 990

(1) మహార్తద్వయంబున (2) జరయుంబగు తమిస్రాంధంబున.

52 క॥ పలుకులు మధురసధారలు
దలఁపులు నానాప్రకార • దావానలము
ల్చెలిములు సాలావృకములు
చెలువల నమ్ముకటలు వేద•సిద్ధాంతములే॥ అ. 310

53 ఉ॥ దారలయందుఁ బుత్రధన • ధాన్యములందు ననేకభంగులం
గూరిమిచేయు మర్త్యుఁ డతి•ఘోరవియోగజ దుఃఖమగ్నుఁడై
నేరుపుదక్కి చిక్కువడి • నీతివివేక విహీనుఁడై మనో
భారముతోఁ గపోతపతి•భంగి నిజంబుగఁబోవు నష్టమై॥ ఏ. 95

54 మ॥ చెలులుం దండ్రులుఁ దల్లులాత్మజులు సం•సేవ్యు ల్సతు ల్వారు ని
ర్మల గేహంబులటంచుఁగూర్తురుమహా•మాయాగుణభ్రాంతులై
కలలోఁ దోఁచిన యర్థము ల్నిజములే • కర్మాను బంధంబులం
గలుగు న్సంగములేక మానుఁ బిదపన్ • గర్మాంత కాలంబునన్॥
స. 55

55 చ॥ మృతియును జీవనంబు నివి•మేదినిలోపల జీవకోటికిన్
సతతము సంభవించు సహ•జంబిది చోర హుతాశసర్ప సం
హతులను దప్పి యాఁకటను • బంచతనొందెడు నట్టిజీవుఁడు[1]న్
వెతలను బూర్వకర్మ భవ•వేదన లొందుచుఁగుందు నెప్పుడున్॥
ద్వా. 27

56 గీ॥ బాంధవజ్ఞాతి సుతులును • బగతు లాత్మ
వరు లుదాసీన మధ్యస్థ•వర్గములును
సరవిఁ గనుచుండు రొక్కొక్క • జన్మమునను
నెఱయఁ బ్రాణికి నొకవావి • నిజముగలదె॥ ప. 468

57 క॥ గజతురగాది శ్రీలను
నిజమని నమ్మంగరాదు • నిత్యమును హరిన్
గజిబిజిలేక తలంచిన
సుజనులకును సతనియందుఁ • జొరఁగావచ్చున్॥ ద్వా. 7

58 క॥ తరుణీ పుత్ర ధనాదుల
మరిగి మహారాజ్యవిభవ • మదమత్తుఁడనై

(1) దాపదలనుగుంది పూర్వమగు పాపఫలంబు భుజించు నెప్పుడున్.

గాసిం బొందిరిగాక వైన్యగయ భూ॰కాంతాదులు స్వర్గకా
మాశ న్బాయఁగనేర్చిరే మును నిజా॰శాంతంబులం జూచిరే॥
అ. 579

48 క॥ కడలే దాశాలతకును
గడఁజూడఁగఁగానరాదు ♦ కడఁగనిరేని
న్నడుమ బడుచున సంసారము
కడఁగందురు తత్త్వవిదులు ♦ గమలదళాక్షీ॥ స. 580

49 క॥ వెంగలి విత్తము [1]తిరుగక
సంగజులీలలను ముక్తి॰నాశించు సతం
డంగనలతోడ విడువని
సంగడములు వదలవలయు ♦ జలజాతముఖీ!॥ స. 584

50 సీ॥ లలిసుమనో వాటి॰కలయందు నల్పప్ర
సూనమకరందగం॰ధాను మోద
సంచారితము మృగీ॰సహితముఁ దన్నివే
శిత చిత్తమును మధు॰వ్రతనినాద
మేదుర శ్రవణాను ♦ మోదితమును బురో
భాగ చరన్నిజ ♦ ప్రాణహారి
దీపిత వృకగణా ♦ ధిష్ఠితమును లుబ్ధ
కక్రూరఘనసాయ॰కప్రభిన్న

గీ॥ పృష్ఠభాగమునై మనం॰బునను మృత్యు
భీతివాటింప నొందు ద॰ప్పింప వెరవు
గాన కడవిఁజరించు మృ॰గంబు పగిది
భూవరోత్తమ! వినుమయ్య ♦ పురుషుఁడెపుడు॥ చ. 880

51 క॥ [2]వెడవిలుతు కేళిఁ జిగు[illegible]
కడిదపువేటునకులోంగి ♦ యతిమోహితుఁడై
విడువక సతులం దగిలెడు
జడునకు నెక్కడి విబుద్ధి ♦ చాతుర్యంబుల్॥ స. 570

---

(1) తిరుగుచుఁ గంగాశై చెడకముక్తి కాంక్షించు (2) వెడవింటివాని

63 క॥ ఘటకుడ్య సన్నిభంబగు
చటుల కళేబరముఁ జొచ్చి • జనపతినంచు
న్నటు చతురంగంబులతో
నిటునటుఁ దిరుగుదును నిన్ను • నెఱుఁగమి సీతా॥ ద.1660

64 క॥ నరవర సంజ్ఞతమై రథ
కరిసేవితమైన యొడలు • కాలగతి శిఖి
కర మృగ భక్షితమై దు
స్తరవిట్క్రిమి భస్మ సంగ • తంబగు సీతా॥ ద. 1662

65 మ॥ అతిమోహాకలితంబు సాంద్ర మమతా • హంకార మూలంబు సం
తత నానా సుఖదుఃఖపీడిత మని • త్యం బిట్టి దేహంబు సం
కృతి నాకేటికి మీనజీవనముభం • గిం భీతిబాహుళ్యమం
చితరుల్ పెద్దలు దీనిఁ జేకొనరు స • ర్వేశు స్మదింగొల్చెదన్॥
న. 369

66 చ॥ పరగుచునున్న దుర్వ్యసన • భాజనమై ఘనదుఃఖమూలమై
యరయఁగ బెక్కుతూట్లుగల • దై క్రిమిసంభవమైనయట్టి దు
స్తరబహుగర్భవాసముల • సంగతిమాన్పుటకై భజించెద
న్సరసిజనాభ భూరిభవ • సాగర తారక పాదపద్మముల్॥ తృ.1003

67 మ॥ కలలం బోలెడి పుత్రమిత్ర వనితా • గారాది సంయోగము
[1]జ్జ్వలవాంఛారతి యెంచమాపులకు నా • సల్పేయు చందంబున
న్దలఁతు న్నుచ్ఛ్యములంచు మూఢుఁడ వృ • థాతత్త్వజ్ఞుడ న్నాకు నీ
విలసత్పద్మపదంబుచూపి కరుణ • న్వీక్షింపు లక్ష్మీపతీ॥ ద. 1283

68 మ॥ అరవిందాక్షు పదారవింద మకరం • దాసక్తులైనట్టి స
త్పురుష శ్రేష్ఠులవృత్తము ల్వినక దు • ర్బుద్ధి [2]న్విలంఘించి దు
ర్నరవార్తాకథన ప్రపంచములు గ • ర్ణప్రాప్తముల్ సేసి వా
సరముల్ వ్యర్థతఁ ద్రోచుచుండ జన దీ • సంసారమోహంబునన్
ప్ర. 392

---

(1) జలధారల పరసెండ (2) విడంబించి

సరతను లుబ్ధుఁడనగు నా
కరయఁగ బహుకాల మిాశ ♦ యాఅడిబోయెఁ॥ ద 1659

59 క॥ ముదిసెను దంతావళియును
ముదిసెను కేశములు దనువు ♦ ముదిసెం దనకుఁ
ముదియనివి రెండు చిక్కెను
బ్రదికెడి తీపియును విషయ ♦ పత్షస్పృహాయుఁ॥ న 579

60 సీ॥ కామహర్షాది సంకలితమై చిత్తంబు
భవదీయ చింతన ♦ పదవిసొరదు
మధురాది రసముల ♦ మరిగి చొక్కుచు జిహ్వ
నీవర్ణనమునకు ♦ నిగుడనీదు
సుందరీ ముఖములఁ ♦ జూడఁగోరెడిచూడ్కి
దావకా కృతులపైఁ ♦ దగులుపడదు
వివిధ దుర్భాషలు ♦ వినఁగోరు వీనులు
వినవు యుష్మత్కథా ♦ విరచనములు
గీ॥ ఘ్రాణమురువడిఁ దిరుగు దుర్గంధములకుఁ
దనివు గొలుపదు వైష్ణవధర్మములకు
నడఁగియుండవు కర్మేంద్రియములు పురుషుఁ
గలఁచు సవతులు గృహమేధిఁ ♦ గలఁచునట్లు॥ స. 363

61 క॥ నీమాయఁజిక్కి పురుష
శ్రీమూర్తిగ జనము నిన్ను ♦ సేవింపదు వి
త్తామయ గృహగతమై సుఖ
తామసమై కామవంచితంబై యీశా॥ ద. 1657

62 చ॥ కడపటిసేత నైహిక సుఖంబులఁ గోల్పడి జీర్ణతగ్రొక్కి వెం
బడిఁబడి యొండమావులఁ [1]బిపాసులునై సలిలాసఁడాయుచు
న్నడుమ మనుజుల్భవాబ్ధి దరిఁజేరఁగలేక నశింతు రట్టి యీ
యిడుమలఁ బొందఁజాలము రమేశ త్రిలోకశరణ్య!మాధవా॥
ద. 752

(1) మావులను బాలకులై.

సర్వాంకషాఘౌఘ • జలరాసు లింకునే
హరిమనీషా బడ•బాగ్ని లేక
ఘనవిపద్గాఢాంధ•కారంబు లడఁగునే
పద్మాక్షనుతిరవి•ప్రభలు లేక
గీ॥ నిరుపమా పునరావృత్తి • నిష్కళంక
ముక్తినిధిఁ గానవచ్చునే • ముఖ్యమైన
శార్ఙ్గ కోదండ చింతనాం•జనము లేక
తామరసగర్భునకునైన • దానవేంద్ర॥ స. 171

74 శా॥ శోధింపంబడె సర్వశాస్త్రములు ర•క్షోనాథ వేద్యోక్తికి
న్గాథ ల్మాధవశేముషీతరణి సాం•గత్యంబునం గాక దు
ర్మేధం దాఁటఁగవచ్చునే సుతవధూ • మీనోగ్రవాంఛామద
క్రోధోల్లోల విశాల సంసృతి మహా•ఘోరామితాంభోనిధిన్॥
స. 183

75 క॥ ఉరు సంసార పయోనిధి
తరణంబులుఁ బాపపుంజ•నాశనంబులు శ్రీ
కరణంబులు ముక్తిసమా
చరణంబులు బాలకృష్ణ • సంస్మరణంబుల్॥ ద. 246

76 క॥ భవములను మందు చిత్త
శ్రవణానందము ముముక్షు • జనపదము హరి
స్తవము పశుఘ్నుఁడు దక్కను
జెవులకు దనివయ్యె ననెడి • చెనఁటియుఁ గలఁడే॥ ద. 5

77 తరల॥ హరి నెఱుంగక నింటిలో బహు•హాయనంబులు మత్తుఁడై
పొరలుచుండెడి వెఱ్ఱి ముక్తికిఁ • బోవనేర్చునె వాఁడు సం
సరణముం బెడఁబాయఁ డెన్నఁడు • సత్యమా హరినామ సం
స్మరణ మొక్కముహూర్త మాత్రము • చాలు ముక్తిద మహా
నృపా॥ ద్వి. 8

78 ఆ॥వె॥ దనుజ భుజగ యక్ష• దైత్యమృగాభీర
సుందరీ విహంగ • శూద్ర శబరు

69 మ॥ హరిఁ జింతింపక మత్తుఁడై విషయ చిం♦తాయత్తుఁడై చిక్కి వా
సరము [1]ల్లోఁ(?)చెడువాఁడు గింకరగదా♦ సంతాడి తోరస్కుఁడై
ధరణీశోత్తము దండ[2]భృన్నిలయ స♦ద్వారోప కంఠాగ్రివై
తరణీ వహ్ని శిఖాపరంపరలచే ♦ దగ్ధుండు గాకుండునే॥ ద్వి.24

70 క॥ ఏనరుఁడే నొకనిమిషం
బైన వృథావాదగతిని♦హరిపదకమల
ధ్యానా నందుఁడు గాఁడే
నా నరునకు నాయు వల్ప♦మగుః మునినాథా! తృ. 194.

71 ఉ॥ అచ్చపుఁ జీకటింబడి గృ♦హావ్రతులై విషయ[3]ప్రమత్తులై
చచ్చుచుఁ బుట్టుచు న్మఱలఁ♦జర్విత చర్వణులైనవారికిం
జెచ్చెరఁబుట్టునే పరులు♦ సెప్పిననైన నిజేచ్ఛనైన నే
మిచ్చిననైనఁ గానలకు ♦నేగిననైన హరిప్రబోధముల్॥ స.181

72 సీ॥ వాసుదేవశ్లోక ♦ వార్తలాలించుచుఁ
గాల మేపుణ్యుండు♦గడుపుచుండు
నతని యాయువుదక్క♦నన్యులయాయువు
నుదయాస్తమయముల ♦ నుగ్రకరుఁడు
వంచించి గొనిపోవు ♦ వాఁడది యెఱుఁగక
జీవింతుఁ బెక్కేండ్లు ♦ సిద్ధమనుచు
నంగనాపుత్ర గేహారామవిత్తాది
సంసారహేతుక ♦ సంగసుఖముఁ

గీ॥ దగిలి వర్తింపఁ గాలము ♦ తఱినెఱింగి
దండధరకింకరులు వచ్చి ♦ తాడనములు
సేసికొనిపోవఁ బుణ్యంబు ♦ సేయనైతిఁ
బాపరతినైతి నని బిట్టు♦ పలవరించు॥ ద్వి. 47

73 సీ॥ సంసార జీమూత ♦ సంఘుంబు విచ్చునే
చక్రిదాస్య ప్రభం♦జనము లేక
తాపత్రయాభీల ♦ దావాగ్ను లాఱునే
విష్ణుసేవామృత ♦ వృష్టి లేక

(1) బ్రొద్దు(?)చెడు (2) భృన్నికసన (3) ప్రవిష్టులై.

లోకనముల బోషింతును
నా కాశ్రితరక్షణములు • నైసర్గికముల్॥ ద. 1489

85 క॥ వాదములు వేయునేటికి
వేదోక్తవిధిం జరించు • విబుధుఁడు గృహమం
దాదరమున నారాయణ
పాదంబులఁ గొలిచి ముక్తిపదమున కేఁగుఁ॥ స. 470

లైనఁ బాపజీవు♦లైన ముక్తికిఁ బోదు
రఖిలజగము విష్ణుఁ♦డనుచుఁ దలఁచి॥ స. 245

79 చ॥ అనుపమ బ్రహ్మవాదులగు ♦ సంచితయోగి జనానుగీయమా
న నిజకథాసముత్సుకుఁ డ♦నందగు నేను మదీయులంద నూ
తనముగ నుందుఁ గావున ను♦దారత వారికి నీగృహావళుల్
ఘనభవ బంధహేతువులు♦గా విదియంతయు నిక్క మారయన్॥
ష. 914

80 చ॥ అరయ గృహస్థులయ్యును మ♦దర్పిత కర్మలు నస్మదీయ సుం
దరచరితామృత శ్రవణ ♦ తత్పరమానస యాతయాములు
న్నరసగుణాఢ్యులై తనరు ♦ సాధుల కీ గృహము ల్దలంప దు
ష్కరభవ బంధహేతువులు ♦ గావు నృపాత్మజులార యెన్నఁ
డున్॥ చ. 912

81 చ॥ విను మదిగాక యీభువి ది♦విం బలుమారు జరించు నాత్మ దా
ధనపశుపుత్ర మిత్ర వని♦తా [1]తతిపై దగులంబుమాని స
న్ననఘుని విశ్వతోముఖు న♦నన్యగతి న్భజియించె నేని వా
నిని ఘనమృత్యురూప భవ♦నీరధి నేఁ దరియింపఁజేయుదున్॥
తృ. 886

82 క॥ తమతమ ధర్మము తప్పక
సములైనను నమ్మితిరుగు ♦ సభ్యులకును బం
ధము నను జూచిన విరియును
గమలాప్తుఁడు వొడమ విరియు ♦ ఘనతమము క్రియన్॥ ద 411

83 గీ॥ తనువు మనువు విడిచి ♦ తనయులఁ జుట్టాల
నాలివిడిచి సంప♦దాలివిడిచి
నన్నె కాని యన్య♦మెన్నఁడు నెఱుఁగని
వారి విడువ నెట్టి ♦ వారినైన॥ స. 121

84 క॥ లౌకికమొల్లక నన్నా
లోకించు ప్రపన్నులకును ♦ లోఁబడి కరుణా

---

(1) రతిపై.

పురములలో నుండి ♦ పురుషభావంబున
దీపించు [1]నెపుడు న♦దీనవృత్తిఁ
బంచభూతములను ♦ బదునాకొండింద్రియ
ములను బ్రకాశించి ♦ భూరిమహిమ
షోడశాత్మకుఁడన ♦ శోభిల్లి జీవత్వ
[2]నిత్య వినోదంబు ♦ నెఱపుచుండు
నట్టిభగవంతుఁ డవ్యయుఁ ♦ డచ్యుతుండు
మానసోదిత వాక్పుష్ప♦మాలికలను
మంజునవరసమకరంద ♦ మహిమ పుట్ట
శిష్టహృద్భావలీలలఁ ♦ జేయుఁగాత॥ ద్వి. 68

5 సీ॥ అనఘు యేకోదక ♦ మై యున్న వేళ నం
తర్నిరుద్ధానల ♦ దారువితతి
భాతిఁ జిచ్ఛక్తి స♦మేతుఁడై కపట ని
ద్రాలోలుఁడగుచు ని♦మీలితాత్ముఁ
డైననారాయణుం ♦ డంబుమధ్యమున భా
సుర సుధాఫేన పాం♦డురశరీర
రుచులు సహస్రశి♦రోరత్నరుచులతోఁ
జెలిమిసేయఁగ నొప్పు ♦ శేషభోగ
తల్పమున బవ్వళించి య♦నల్పతత్వ
దీప్తిఁజెన్నొందఁగా నద్వి♦తీయుఁ డగుచు
[3]నభినుతుండయ్యుఁ గోర్కుల ♦ యందుఁ బాసి
ప్రవిమలాకృతి నానంద ♦ భరితుఁ డగుచు॥ తృ. 273

6 తే॥గీ॥ యోగమాయా విదూరుఁడై ♦ యుగసహస్ర
కాలపర్యంత మఖిలలో♦కములు మ్రింగి
పేర్చి మఱికాల శక్త్యుప♦బృంహితమున
సమత సృష్టిక్రియాకలా♦పములఁ దగిలి॥ తృ. 274

---

(1) నెప్పుడుంధీనవృత్తిం (2) నృత్త (3) నభిరతుండ

౩. సగుణ ప్రకరణము.

౧ సగుణ తత్త్వము.

1 చ॥ ఎఱిఁగినవాఁడు గర్మచయ • మెల్లను మాని హరిస్వరూపముం
నెఱయ నెఱుంగుఁ దాను మది • నేరుపుఁజూపు గుణానురక్తుఁడై
తెఱకువలేక గ్రుమ్మఱుచు • దేహధనాద్యభిలాష యుక్తుఁడై
యెఱుఁగనివానికిం దెలియ • నీశ్వరలీల లెఱుంగఁ జెప్పుమా॥
ప్రి. 99

2 క॥ అగుణునకు [1]నిర్వికారికి
జగదవనోద్భవ వినాశ • సత్కర్మములుం
దగులీల లెట్లు లాతఁడు
సగుణుండై యుండు టెట్లు • సౌజన్యనిధీ! తృ. 232

3 సీ॥ ఈశుండు హరి విష్ణుఁ • డీ[2]విశ్వమంతయుఁ
బుట్టించు రక్షించుఁ • బొలియఁజూచు
బహుశక్తి యుతుఁడగు • భగవంతుఁ డవ్యయుఁ
డాది నేశక్తుల • నాశ్రయించి
బ్రహ్మశర్వాది రూ • పముల వినోదించెఁ
గ్రమమునవో యేక • కాలమునవో
ప్రకృతిగుణంబులఁ • బట్టిగ్రహించుట
నేకత్వమునసుండు • నీశ్వరుండు
భిన్నమూర్తియగుచుఁ • బెక్కువిధంబుల
నేలయుండు నతని • కేమివచ్చె
నుండకున్నఁ దాప • సోత్తమ! తెలుపవే
వేడ్కతోడ [3]నాకు • వేదవేద్య॥ ద్వి. 56

4 సీ॥ పూర్ణుఁడయ్యును మహా • భూత పంచక యోగ
మున మేనులను బుర • ములు సృజించి

(1) నీశ్వరునకు (2) విశ్వమీరీతి (3) సర్వవేది నీవు

మాయువు దేహంబు • ననుపమలక్ష్మియు
వసుధయు దివముఁ ది్రవర్గములను
వైదికజ్ఞానయుక్తియు • వైరిజయము
నిస్తుఁగొలువని నరులకు • నెఱయఁ గలదె
వినుతమందార గుణహార • వేదసార
ప్రణుతవత్సల పద్మాక్ష • పరమపురుష॥ అ. 486

13 క॥ సరసిజనాభ భవత్పద
సరసీరుహ మాశ్రయించు • జను లతిసౌఖ్య
స్ఫురణం బొలుపారుచు భువిఁ
జరియింపరె భక్తపారిజాత! మురారీ! ద. 1077

14 చ॥ సరసగతి న్మునీంద్రులు ప్రసన్నశరీర హృషీకమానస
స్ఫురణగలప్పుఁ డవ్విభుని • భూరికళాకలిత[1]స్వరూప మా
దరమిడి చూతు రెప్పుడుఁ గుతర్క తమోహతిచేత నజ్ఞతన్
బొరసినయప్పు డవ్విభుని • మూర్తిఁ గనుంగొనలేరు నారదా!
ద్వి. 118

15 మ॥ పరయోగీంద్రులు యోగమార్గముల భావంబందు నే నీమనో
హరరూపంబుఁ దలంచి యే గుణగణధ్యానంబుఁ గావింతు ర
ప్పురుషశ్రేష్ఠ పరిగ్రహంబునకునై • పొల్పారఁ దద్ధ్యానగో
చరమూర్తి న్ధరియింతుగాదె పరమోత్సాహుండవై నాథవా!
తృ. 299

16 సీ॥ పరమాత్మ! మర్త్య సుపర్వ తిర్యఙ్మృగ
దితిజ సరీసృప • ద్విజగణాది
సంవ్యాప్తమును సద • సద్విశేషంబును
గైకొని మహదాది • కారణంబు
నైన విరాడ్విగ్రహంబు నే నెఱుఁగుదుఁ
గాని తక్కిన సుమంగళము నైన
సంతత సుమహితైశ్వర్యరూపంబును
భూరిశబ్దాది వ్యాపార శూన్య

---

(1) స్వరూపమును

7 కం॥ నరలోక విడంబనమున
హరి పరమపురుషుం డమాన•వాకృతితో ని
ద్ధరఁ బుట్టి యాత్మమాయా
స్ఫురణన్ మోహింపఁజేయు • భూజనకోటిన్॥ తృ. 69

8 కం॥ ఎప్పుడు ధర్మక్షయమగు
నెప్పుడు పాపంబు లొదవు • నీలోకములో
నప్పుడు విశ్వేశుఁడు హరి
దప్పక విభుఁడయ్యుఁ దన్నుఁ • దా సృజియించున్॥ ద. 726

9 కం॥ దుష్టజన నిగ్రహంబును
శిష్టపరిపాలనంబు • సేయన్ హరిదా
సృష్టి నవతార మొందెను
స్రష్టృముఖానేక దివిజ•సంఘము వొగడన్॥ ఏ. 80

10 మ॥ సకలస్థావర జంగమ ప్రతతికిన్ • స్ఫురింపఁ దా నాథుఁడై
యకలంకశ్రుతిగర్భుఁడుం [1]బరుఁడు స•ర్వాద్యుండు నీశుండు నే
వక యోగీంద్రకుమార సిద్ధముని దే•వశ్రేణి యోగప్రవ
ర్తకమై తన్నుఁ భజింపఁ జూపు సగుణ•బ్రహ్మంబు లీలాగతిన్॥
తృ. 1019

11 కం॥ నిగమస్తుత! లక్ష్మీపతి!
జగదంతర్యామి వగుచు • సర్గములెల్ల
న్దగు భవదైశ్వర్యంబున
నగణితసౌఖ్యానుభవము • నందింతుగదే॥ తృ. 811

12 సీ॥ యజ్ఞేశ విశ్వంభ•రాచ్యుత శ్రవణమం
గళనామధేయ లో•కస్వరూప
యాపన్న భక్తజ•నార్తినిఖండనా
దీనలోకాధార • తీర్థపాద
విశ్వోద్భవస్థితి•విలయ కారణభూత
[2]సంతతానంద శ•శ్వద్విలాస

(1) పరముఁడు నైనట్టి యీశుండు (2) సంతతైశ్వర్య

19 సీ॥ గృహమందు వర్తించు • గృహమేధులగువారు
మహిత ధర్మార్థకా•మములకొఱకు
సంప్రీతులగుచుఁ ద•త్సాధనానుష్ఠాన
నిరతులై వేదని•ర్ణీతభూరి
భగవత్స్వధర్మ త•ద్భక్తిపరాఙ్ముఖు
లై దేవగణముల • ననుదినంబు
భజియింపుచును భక్తిఁ • బైతృకకర్మము
ల్సేయుచు నెప్పుడు • శిష్టచరితు
లగుచుఁ దగ దేవ పితృ సుప్ర • తాధ్యులయిన
కామ్యచిత్తులు ధూమాది • గతులఁ జంద్ర
లోకములఁ జెంది పుణ్యంబు • [1]లోపమయిన
మరలి వత్తురు భువికి జ•న్మంబు నొంద॥ తృ. 1013

20 ఉ॥ పూని యనేకజన్మములఁ•బొంది తుదిం దనపుణ్యకర్మ సం
తానము పేర్మిగర్మవసు•ధాస్థలిఁబుట్టి పరిపూర్ణదేహుఁడై
మానవుఁడై గృహేచ్ఛఁబడు•మందుఁ డజంబు తృణాభిలాషియై
కానకపోయి నూతఁబడు•కైవడి నీపదభక్తిహీనుఁడై॥ ద. 1658

21 తే॥గీ॥ చేతులారంగ శివునిఁ బూ•జింపఁడేని
నోరునొవ్వంగ హరికీర్తి • నుడువఁడేని
దయయు సత్యంబు లోనుగాఁ • దలపఁడేని
గలుగనేటికిఁ దల్లుల • కడుపుచేటు॥ ప్ర. 14

22 క॥ శ్రితధనకులకర్మసము
న్నత మదములఁజేసి సజ్జ•నప్రతతికి నం
తత మెగ్గొనరించుచును గు
మతు లర్థింజేయు పూజ•మతి గొనఁ డెందున్॥ ద. 961

23 ఆ॥వె॥ నిన్ను ననుసరింప • నేరని కుజనులు
పవనపూర్ణచర్మ • భస్త్రిసమితి
వోలెఁ జేయుచుందు • రుచ్ఛ్వాసనంబులు
బలసి యాత్మభేద•భజను లగుచు॥ ద. 1213

---

(1) లుప్తమయిన

మయిన బ్రహ్మస్వరూపమే • నాత్మ నెఱుఁగఁ
బ్రవిమలాకార సంసార•భయవిదూర
పరమమునిగేయ సంతత • భాగధేయ
నళినసేత్ర రమాలల•నాకళత్ర॥ చ. 287

* 17 సీ॥ తవిలి పదార్థ భే•దగ్రాహకములైన
చక్షురింద్రియముల • సరవిఁజూడఁ
గలుగు నీ రూపంబు • గడఁగి మాయాశ్రయం
బగు నసద్వ్యతిరిక్త•మగుచు మఱియు
జ్ఞానార్థకారణ•సత్త్వాది గుణముల
కాశ్రయభూతమై • యలరుచున్న
నిరుపమాకారంబు • నీకు విలక్షణ
మైయుండు ననుచు నే • నాత్మఁదలఁతు
నిర్వికార నిరంజన • నిష్కళంక
నిరతిశయ నిష్క్రియారంభ • నిర్మలాత్మ
విశ్వసంబోధ్య నిరవద్య • వేదవేద్య
ప్రవిమలానంద సంసార • భవవిదూర॥ చ.పు౧౮౮

18 సీ॥ నళినాక్ష సత్త్వగు•ణంబు నీగాత్రంబు
గాదేని విజ్ఞాన•కలితమగుచు
నజ్ఞాన భేదనం•బగుటెట్లు గుణముల
యందును వెలుగు నీ • వనుమతింపఁ
బడుదువు సత్త్వరూ•పంబు సేవింపంగ
సాక్షాత్కరింతువు • సాక్షివగుచు
వాఙ్మనంబులకు న•వ్వలనైన మార్గంబు
గలుగు నీ గుణజన్మ • కర్మరహిత
గీ॥ మైన రూపును పేరు న•త్యనఘబుద్ధు
లెఱుఁగుదురు నిన్నుఁగొల్వ నూ•హించుకొనుచు
వినుచుఁ దలఁచుచుఁ బొగడుచు • వెలయువాఁడు
భవము నొందఁడు నీపాద•భక్తుఁడగుచు॥ ద. 97

* ఈపద్యము నాలుగవ స్కంధమునఁ గాన రాదు.

మానక యెపుడు సా•మాన్యాధిక ద్రవ్య
సమితిచే మత్పదా•ర్చన మొనర్ప
గీ॥ నర్థి నాచిత్తమున ముదం • బందకుండు
ననుచు నెఱిగించి మఱియు ని • ట్లనియెఁ గరుణఁ
గలిత సద్గుణ జటిలుఁ డ•క్కపిలుఁ డెలమిఁ
దల్లితోడ గుణవతీమ•తల్లితోడ॥ తృ. ప 965

30 చ॥ అనిశము సర్వభూత హృద•యాంబుజవర్తి యనం దనర్చు నీ
శు నను నవజ్ఞఁజేసి మను•జుండొగి మత్ప్రతిమార్చనావిడం
బనమున మూఢుఁడై యుచిత•భక్తిని నన్ను భజింపఁడేని య
మ్మనుజుఁడు భస్మకుండమున•మానక వ్రేల్చిన యట్టివాఁడగుఁ॥
తృ. ప 964

31 క॥ జీవావలిఁ గల్పించుచు
జీవావలిలోనఁ దగవ•సించుచుఁ బ్రియ వ
స్త్వావళిలోపల బ్రియవ
స్త్వావలినైయుండు నన్ను • ననిశముఁ బ్రీతిఁ॥ తృ. ప 330

32 చ॥ అనుపమ పాపకర్మ పరి•హారముకై భజనీయుఁడైన శో
భనచరితుం డితం డనుచు • భావమునం దలపోసి భక్తిచే
ననితరయోగ్యత న్భగవ•దర్పణబుద్ధి నొనర్చి కర్మము
ల్జనహితకారియై నెగడ • సాత్త్వికయోగ మనంగఁ జొప్పడుఁ॥
తృ. ప 955

33 క॥ సాధుల హృదయము నాయది
సాధుల హృదయంబు నేను • జగముల నెల్లన్
సాధుల నేన యెఱుంగుదు
సాధు లెఱుంగుదురు నాదు•చరితము విప్రా!॥ న. ప 123

34 క॥ నా తేజము సాధులలో
నాతతమైయుండు వారి • నలఁచు జనులకున్
హేతిక్రియ భీతి నిచ్చును
జేతోమోదంబు చెఱచు • సిద్ధముసుమ్మా॥ న. ప. 125

24 ఉ॥ రాజస తామసాత్ములకు • రాదుగదా నినుఁ గాన నవ్యయం
కేజదళాయతాక్ష! ముని•గేయ! పవిత్రచరిత్ర! విస్ఫుర
ద్రాజకళా ధరాజసుర•రాజ ముఖామరమౌళిరత్నవి
భ్రాజిత పాదపీఠ! భవ•బంధవిమోచన! పద్మలోచనా!
ద. 1147

25 క॥ సత్త్వేతరగుణపాశ వ
శత్వంబునఁ బొంద వీరు • జలజాక్షు సదై
కత్వంబు గాననోపరు
సత్త్వప్రాధాన్యు లితర•జనులకు సరియే? ష. 171

26 తే॥గీ॥ సతత హింసాతిదంభ మా•త్సర్యరోష
తమములను జేయుచును భేద•దర్శియగుచుఁ
బరఁగ నాయందుఁ గావించు • భక్తిఁ దలఁపఁ
దామసంబనఁ దగువాఁడు • తామసుండు॥ తృ. 953

27 క॥ ఘనవిషయప్రావీణ్యము
లను మహదైశ్వర్య[1] యశము • లను బూజాద్య
ర్థ్యాని నను నర్థి భజించుట
చను రాజసయోగమనఁగ • సౌజన్యనిధీ! తృ. 954

28 క॥ దళమైనఁ బుష్పమైనను
ఫలమైనను సలిలమైనఁ • బాయని భక్తి
న్గొలిచిన జను లర్పించిన
నెలమి సుచిరాన్నముగనె • యేను భుజింతున్॥ ద. 1010

29 సీ॥ అబ్జాక్షి! నిఖిలభూ • తాంతరాత్ముఁడనైన
నాయందు భూతగ•ణంబునందు
నతిభేదదృష్టి మా•యావృతులై సతతంబు
బాయక వైరాను•బంధ నిరతు
లగు వారి మనములఁ • దగులదు శాంతి యె
న్నఁటికైన నేను నా • కుటిల జనుల

---

(1) సుమహైశ్వర్య

గీ॥ మానితా పునరావృత్తి • మార్గమందున
ప్రవిమలానంద తేజో వి• రాజమాన
దివ్యపదమున సుఖియించు • ధీరమతులు
మఱలిరారెన్నటికి జ•న్మములఁ బొంద॥ తృ. ప. 1017

39 సీ॥ అట్టి సర్వేశ్వరుఁ • డయ్యాయి కాలంబు
లందును దద్గుణ • వ్యతికరమున
జనియించుచుండు నీ•చాద్భున ఋషి దేవ
గణములు దమతమ • కర్మ నిర్మి
తైశ్వర్యపారమే•ష్ఠ్యము లొందు పురుషత్వ
మొంది యయ్యధికార•ములు వహించి
వర్తించి క్రమ్మఱ • వత్తురు మఱికొంద
ఱారూఢ కర్మాను•సారమైన

గీ॥ మనములను జాలఁగలిగి ధ•ర్మములయందు
శ్రద్ధతోఁగూడి యప్రతి•షిద్ధమైన
నిత్యనైమిత్తికాచార • నిపుణులగుచుఁ ।
దగి రజోగుణకలిత చి• త్తమును గలిగి॥ తృ॥ ప. 1020

40 వ॥ సకాములై యింద్రియజయంబు లేక పితృగణంబుల నెల్లప్పుడు
పూజించుచు గృహంబులయందు వర్తించి హరి పరాఙ్ముఖులగు
వారు త్రైవర్గికపురుషు లని చెప్పంబడుదురు. తృ॥ 1021

41 చ॥ అలవడ ధూమమార్గగతు•లై పితృలోకముఁ బొంది పుణ్యముం
బొలిసినవారు దొంటి తమ • పుత్రులకుందగదాము పుట్టి వి
హ్వాలమతి గర్భగోళ పత•నాది పరేతధరా [1] క్రియాంతమై
వెలసిన కర్మమిం దనుభ•వింతురుగావున నీవు భామినీ॥ తృ॥ 1023

42 క॥ విను సర్వభావములఁ బర
ముని ననఘు ననంతు నీశు • పురుషోత్తము న
[2]న్మనమున భజియింపుము ముద
మునఁ బునరావృత్తిలేని • ముక్తి లభించున్॥ తృ॥ ప 1024

(1) గతాంతమై (2) న్ననయము

35 సీ॥ నిత్యనైమిత్తిక • నిజధర్మమున గురు
శ్రద్ధా గరిష్ఠతఁ • జతుర పాంచ
రాత్రోక్త హరిసమా•రాధనక్రియలను
నిష్కామనంబున • నెఱి మదీయ
విగ్రహాదర్శన • వినుతిపూజావంద
న ధ్యాన సంశ్రవ•ణములఁ గర్మ
సంగిగాకుండుట • సజ్జనప్రకరాభి
మానంబు నొందుట • హీనులందుఁ

గీ॥ జాల ననుకంప సేయుట • సములయందు
మైత్రినెరపుట యమనియ•మక్రియాది
యైన యోగంబుచేత నా•ధ్యాత్మికాధి
భౌతికాదులఁ దెలియుట • పలుకుటయును॥ తృ. ప 959

36 క॥ హరిగుణ మంగళకీర్తన
పరుఁడై తగ నార్జవమున • భగవత్పరుల
న్గర మనురక్తి భజించుట
నిరహంకారమున నుంట • నిశ్చలుఁ డగుటన్॥ తృ. ప 961

37 క॥ ఇవి మొదలు గాఁగఁ గలుగు భ
గవదుద్దేశస్వధర్మ • కలితుండై వీ
ని వలన బరిశుద్ధగతిం
దవిలిన మదిగలుగు పుణ్య•తముఁ డెయ్యెడలన్॥ తృ. ప. 962

38 సీ॥ మఱియు నహంకార • మమకారశూన్యులై
యర్థి వర్తింపుచు • నర్చిరాది
మార్గ గతుండును • మహనీయ చరితుండు
విశ్వతోముఖుఁడును • విమలయశుఁడు
జగ దుద్భవస్థాన • సంహార కారణుం
డవ్యయుఁ డజుఁడు ప•రాపరుండు
పురుషోత్తముఁడు నవ • పుండరీకాక్షుండు
నైన సర్వేశ్వరు•నందుఁ జొంది

శ్వేశ్వరా ! మేలుకుప్ప నిను • నెప్పుడుఁ గోరి భజించువాఁడెపో
శాశ్వతలక్ష్మిమృత్యుజయ•సౌఖ్యయుతుండభయుండు మాధవా॥
ద॥ ప. 127

62 క॥ భువనములు సేయఁ గావఁగ
నవతీర్ణుఁడ వైతి కాదె • యఖిలేశ్వర ! యో
గివరేణ్య విశ్వమంగళ !
కవినన్నుత ! వాసుదేవ ! • కల్యాణనిధీ ! ద॥ ప. 407

63 క॥ అభవుఁడ వయ్యును జగతిం
బ్రభవించుట లీలగాక • భవమొందుట యే
ప్రభువులకుం బ్రభుఁడవు మము
సభయాత్ముల నరసి కావఁ • జను నార్తి హరా ! ద॥ ప. 652

64 ఆ॥ ఆర్తజనుల మమ్ము • నరసి రక్షించు మ
హాత్మ ! భక్తజనభ•యాపహరణ !
నిన్ను మది నుతించి • నీకు మ్రొక్కెదము నీ
చరణయుగము మాకు • శరణ మనఘ ! ద॥ ప. 648

65 క॥ అనయమును భువనరక్షణ
మునకై స్వేచ్ఛాను రూప•మునఁ బుట్టెడి వి
ష్ణుని భయవిరహితమగు పద
వనజయుగం బర్థిఁ గొల్తు • వారని భక్తిన్ ॥ త్రై॥ ప. 993

66 చ॥ హరిభవదీయతత్త్వము సు•సంచిత భక్తి నెఱుంగ నేను, నా
సరసిజసంభవాదులును • జాలరు సత్త్వగుణాశ్రయుండవు
న్బరుఁడవు నిర్గుణుండవును బ్ర•హ్మము [1]నైన భగునీకు నందఱు
న్గరము చతుర్విధార్థ ఫల•కాంక్షుల మ్రొక్కెద రాదరింపుమా॥
చ॥ ప. 195

67 ఆ॥ దుర్గమంబు లైన • స్వర్గాది ఫలములఁ
బుట్టఁజేయఁ జాలు • నట్టి గుణము

1 మున్నగునీకు నెప్డునిం | దరమా

తనువు లెన్నియైనఁ దాల్చి • లోకములకు
సేమ మెల్ల ప్రొద్దు • సేయు దీవు॥ ద॥ ప. 93

56 క॥ నీమాయచేత విశ్వము
వేమాఱు సృజింతు వనుచు • విష్ణుఁడ వనుచున్
ధీమంతులు గుణపదవిని
నేమంబున సగుణుఁడైన • నినుఁగాంతు రొగిన్ అ॥ ప 166

57 క॥ నిను నాలు గాశ్రమంబుల
జనములు సేవింప నఖిల • జనముల సత్త్వం
బును శుద్ధంబును శ్రేయం
బును నగు గాత్రంబు నీవు • పొందుదువు హరీ! ద॥ ప. 96

58 క॥ పరికింపఁగ వే మనుజుఁడు
హరిపదమునఁ బొందఁజేయు • నట్టి వివేక
స్ఫురణముఁ దనర్చువానికిఁ
బరువడి నిలఁ బొందరాని • పదముం గలదే! చ॥ ప. 663

59 ఉ॥ పుట్టువు లేని నీకభవ! • పుట్టుట క్రీడయె కాక పుట్టుటే
యెట్టనుడున్ భవాది దశ • లెల్లను [1] జీవమునందె విద్యఁదాఁ
బుట్టుచు నుండుఁగాని నినుఁ • బుట్టి నదంబలేఁ బొంతనుండియుం
జుట్టఁగలేదు తత్క్రియలఁ • జొక్కని యొక్కటి [2] వాదపీశ్వరా!
ద॥ ప. 99

60 మ॥ ఒక్కవేళను సూక్ష్మరూపము • నొందు దీ వణుమాత్రమై
యొక్కవేళను స్థూలరూపము • నొందు దంతయు నీవయై
పెక్కురూపులు దాల్తు నీదగు • పెంపు మాకు నుతింపఁగా
నక్కజంబగుచున్న దేమన • నంబుజాక్ష రమాపతీ॥ ఏ॥ ప. 16

61 ఉ॥ విశ్వములీలఁ ద్రిప్పుదు న• విద్యకుఁ జుట్టమవైన నీకు నా
శాశ్వతమైన కాల మిది • సర్వము వేడబమందు రట్టి వి

---

1 జీవులయందె. 2 గంటి మీశ్వరా

పారఁగ నందుచు నుందురు
ధీరజనో త్తములనంగ • దివిజారి హరా! ద॥ ప. 1212

71 వ॥ శబ్ద స్పర్శ రూప రస గంధంబు లనియెడు గుణంబులచేతం బరిగ్ర
హింపఁబడిన మంగళ సుందర విగ్రహుండవై యజ్ఞానాంధకార నివార
కంబైన రూపంబుఁ గైకొని భవదీయులైన సేవకులకు ననుభావ్యంబవైతి.
భవత్పాదారవింద మకరంద రసాస్వాద లోలాత్ములైన యోగీంద్రుల
కైనను భవన్మార్గంబు స్ఫుటంబుగాఁ దట్లగుటంజేసి యీమనుజ పశువు
లకు దుర్విభావ్యంబగుట యేమి చెప్ప; నట్టి యీశ్వరుండవైన నీకు నిచ్ఛా
స్వతంత్రం బదియును నాకధికంబు గావున నిన్నే నే ననుసరింతు. దేవా!
నీ వకించనుండ వై లేని బలిభోక్తలైన బ్రహ్మేంద్రాదు లెవ్వనికొఱకు
బలిసమర్పణంబు సేసిరి? నీవు సమస్తపురుషార్థ మయుండవనియును, ఫల
స్వరూపివనియును, నీయందలి ప్రేమాతిశయంబులంజేసి విజ్ఞాన దీపాం
కురంబున నిరస్త సమస్త దోషాంధకారులై యిహసౌఖ్యంబులు విడిచి,
భవదీయ దాస సంగమంబె కోరుచుందు; రట్లు సేయనేరక నిజాధికా
రాంధకారమగ్నులై భవత్తత్వంబు దెలిసి బలిప్రక్షేపణంబులు సేయం
జాలక మూఢులై సంసారచక్రంబునం బరిభ్రమింతు; రదియునుం గాక॥
ద. 249

72 గీ॥ వర మునీంద్రయోగి•వర సుర కోటిచే
వర్ణిత ప్రభావ • వైభవంబు
గలిగి యఖిలచేత•నులకు విజ్ఞాన ప్ర
దుండ వగుదు వభవ! • దురితదూర! ద. ప. 250

73 క॥ జనములు నిను సేవింపని
దినములు వ్యర్థంబులగుచుఁ • దిరుగుచునుండున్
దనువులు నిలుకడ కావఁట
వనములలో నున్ననైన • వనరుహనాభా! ఏ. ప. 14

74 సీ॥ వలనొప్పఁ దను నను•వర్తించు నిందిరా
కామినీమణిఁ దదా•కాంక్షు లగుచు

గలిగి మెలఁగుచున్న • ఘనుఁడవై నట్టి నీ
కరయ మ్రొక్కువార • మాది పురుష ! ష ॥ప. 335

68 సీ॥ దేవాదిదేవ ! యీ • దృశ్య రూపంబగు
సుమహిత విశ్వంబుఁ • జూచు ప్రత్య
గాత్మ భూతుండవైనట్టి • నీవు నసత్ప్ర
కాశ [1]రూపంబులై • గలుగు మామ
కేంద్రియంబులచేత • నీశ్వర ! నీమాయ
నొందించి పంచభూ•తోప లక్షి
తంబగు దేహి వి•ధంబునఁ గానంగఁ
బడుదువుగాని యే•ర్పడిన శుద్ధ
తే॥ గీ॥ సత్త్వగుణ యుక్తమైన భా • స్వత్స్వరూప
ధరుఁడవై కానబడవుగా • పరమపురుష !
యవ్యయానంద ! గోవింద ! •యట్లుగాన
యెనయ మాజీవనము లేక • నేమిగలవు ! చ॥ ప. 191

69 సీ॥ అనయంబు దేహి ని•త్యానిత్య సద్వల
క్షణమునఁ బంచకో•శ వ్యవస్థ
లను వృద్ధిఁ బొరయుచు • నందులోపల నన్న
[2]ప్రాణాదిబుద్ధి వి•జ్ఞానమయము
లను చతుష్కోశంబు • లవ్వల వెలుఁగొందు
నానంద మయుఁడవు • గాన దేవ !
సురుచిర స్వప్రకా•శుండవు నీపరి
గ్రహము గల్గుట జేసి • కాదె ప్రకృతి
తే॥ గీ॥ మహదహంకార పంచత •న్మాత్రగగన
పవన తేజోంబు భూ భూత • పంచకాది
కలితతత్త్వంబు బ్రహ్మాండ • కార్య కరణ
మందు నెపుడు సమర్థంబు • లగుటఁజేసి॥ ద॥ ప 1211

70 క॥ కోరి శరీరులు భవదను।
సారంబున నిహపరైక • సౌఖ్యంబులఁ బొం ।

---

1 రూపమైపరగు. 2 ప్రాణాన్న

77 క॥ దురితవినాశక పదపం
కరుహ భవత్కీర్తి తీర్థ•కణచయ బాహ్యాం
తరనేకధూతకల్మష
పురుషులు ధరమీఁదఁ దీర్థ•భూతులుగారే?   చ. ప. 716

78 ఉ॥ ఈవిధమాత్మలం దెలిసి • యెప్పుడు సజ్జనసంఘముల్ జగ
త్పావనమైన నీగుణ క•థామృత మాత్మలఁ గ్రోలి సర్వతీ
ర్థావళిఁ గ్రుంకినట్టి ఫల • మందుదురంచు సమస్త వేదము
ల్వావిరిఁ బల్కుఁ గావునను• వారలు ధన్యులు మాన్యులుత్తముల్॥
తృ. ప. 1038

79 మ॥ హరినామాంకిత సత్కథామృత రస • వ్యాలోలుఁడైనట్టి స
త్పురుష శ్రేష్ఠుఁడ సత్కథాలవణవా•ఃపూరంబుఁ దాఁ గ్రోలునే
వరమందార మరందపాన కుతుక•స్వాంతద్విరేఫంబు స
త్వరమై పోవునె చేతివేములకుఁ ద•ద్గంధానుమోదాత్మమై॥
తృ. ప. 224

80 మ॥ వినరింపన్ హరి యజ్ఞమూర్తిఁ బరమున్ • విష్ణున్ హృషీకేశుఁ గే
శవుఁ బద్మాక్షుఁ గుఱించి జన్మములు శ•శ్వచ్ఛక్తిఁ గావింపు మా
ధవుఁ డాత్మన్బరితోష మొందు నతఁడు • న్సత్ప్రీతిఁ గైకొన్న లో
కవితానంబులు తుష్టినొందు ననఘా • కావింపుమా యజ్ఞముల్॥
తృ. ప. 400

81 మ॥ కమలాధీశ్వరుఁ బూజసేయుట సమ•గ్ర ప్రీతిఁ బ్రాణోపహా
రము సర్వేంద్రియ తృప్తిహేతువును స•ర్వత్మోజ మూలాభిషే
కము శాఖాభుజపుష్టిదంబునగు రే•ఖన్సర్వదేవార్చన
క్రమమై యొప్పు ధ[illegible]రేణ్యసుతులా•రా బుద్ధినూహించినన్॥
చ. ప. 954

82 క॥ సువ్యక్త[1]తంత్రరూపకుఁ
డవ్యక్తుఁ డనంతుఁ డభవుఁ[2]•డచ్యుతుఁడీశుం
డవ్యయుఁ డగుహరి సురగుణ
సేవ్యుఁడు క్రతుఫలదుఁడగుటఁ•జేసిరి మఖముల్॥ తృ. ప. 100

---

(1) మంత్రరూపకు (2) డాద్యుండీశుం

భృతి ననువర్తించు ♦ దేవేంద్ర ముఖ్యుల
[1]నైన నెవ్వఁడు చూడఁ ♦ డాత్మ నట్టి
నిత్యస్వతంత్రుని ♦ నిజభక్త [2]వరదుని
దీనవత్సల గుణా♦ధీశు నజునిఁ
బురుషోత్తముని జగ♦ద్భరితు సర్వేశ్వరు
నారాయణునిఁ జిదా♦నందమయుని

గీ॥ నజితు నచ్యుతుఁ బుండరీ♦కాయతాక్షుఁ
దవిలి సేవింపకుండు నే ♦ ధరఁ గృతజ్ఞుఁ
డైనపురుషుండు సమ్మోది ♦ తాత్ముఁ డగుచుఁ
జారునుతులార! రాజకు♦మారులార! చ. ప. 963

75 సీ॥ అనఘాత్మ! మఱి భవ♦దవతార గుణకర్మ
ఘనవిడంబన హేతు♦కంబులయిన
రమణీయమగు దాశ♦రథి వసుదేవకు
మారాది దివ్యనా♦మంబు లోలి
వెలయంగ మనుజులు ♦ వివశాత్ములై యవ
సానకాలంబున ♦ సంస్మరించి
జన్మ జన్మాంతర ♦ సంచిత దురితంబుఁ
బాసి కైవల్యసం♦ప్రాప్తులగుదు

గీ॥ రట్టి దివ్యావతారంబు ♦ లవతరించు
నజుఁడవగు నీకు మ్రొక్కెద ♦ ననఘచరిత!
చిరశుభాకార! నిత్య ల♦క్ష్మీవిహార!
భక్తమందార! దుర్భర ♦ భవవిదూర! తృ. ప. 805

76 ఆ॥ వె॥ పుణ్యభూము లరుగు ♦ పుణ్యతీర్థంబులఁ
గ్రుంకు పుణ్యజనులఁ ♦ గోరి చూచు
పుణ్యకథల వినును ♦ భూపాలపుత్రిక!
మేలుగలుగు [3]నట్టి ♦ మేరగలదు॥ న. ప. 198

1 నేననువర్ణింపకెవ్వఁడాత్మ. 2 వరదుఁడు దీనవత్సలుఁడును నైనయట్టి. 3 వింటి.

౪. నిర్గుణ ప్రకరణము.

౧. జ్ఞానబోధ.

1 వ॥ వినుండు సకల జన్మంబులందును ధర్మార్థాచరణ కారణంబయిన మానుషజన్మంబు దుర్లభం; బందుఁ బురుషత్వంబు దుర్గమం; బదియు శతవర్ష పరిమితంబయిన జీవిత కాలంబున నియతంబైయుండు; నందు సగ మంధకారబంధురంబయి రాత్రిరూపంబున నిద్రాది వ్యవహారంబుల నిరర్థకంబై చను; జిక్కిన పంచాశద్వత్సరంబులందును [1]బాల్య యౌవన కౌమార కైశోర వయోవిశేషంబుల వింశతి హాయనంబులు గడచుచుఁ; గడమ ముప్పదియబ్దంబులు నింద్రియంబులచేతఁ బట్టువడి దురవగాహంబులైన కామ క్రోధ లోభ మోహ మద మత్సరంబు లను పాశంబులఁ గట్టువడి విడివడ సమర్థుండుగాక ప్రాణంబుల కంటె మధురాయమానయైన తృష్ణను లోనై భృత్య తస్కర వణిక్కర్మంబులఁ బ్రాణహానియైన నంగీకరించి పరార్థంబుల నర్థించుచు రహస్యసంభోగ చాతుర్య సౌందర్య విశేషంబుల ధైర్య వల్లికాలవిత్రంబులయిన కళత్రంబులను మహనీయమంజుల మధురాలాపంబులు గలిగి వశులయిన శిశువులను శీలవయోరూప ధన్యలగు కన్యలను వినయ వివేక విద్యాలంకారులయిన కుమారులను గాంభిత ఫలప్రదాతలగు భ్రాతలను మమత్వప్రేమ దైన్యజనకులయిన జననీ జనకులను సకల సౌజన్యసింధువులయిన బంధువులను ధనకనక వస్తువాహన సుందరంబులైన మందిరంబులను సుకరంబులైన పశుభృత్య నికరంబులను వంశపరంపరాయత్తంబులయిన విత్తంబులను వర్జింపలేక సంసారంబు నిర్జింప నుపాయంబుఁ గానక తంతుసర్గంబున నిర్గమద్వార శూన్యంబయిన మందిరంబుఁజేరి[2] చిక్కువడి వెడలెడిపాటవంబు చాలక తగులువడు కీటకంబు చందంబున గృహస్థుండు స్వయంకృత కర్మ బద్ధుండయి శిశ్నోదరాది సుఖంబులఁ బరిమత్తుండై నిజకుటుంబ పోషణ పారవశ్యంబున విరక్తి

---

(1) బాల్యకైశోర (2) చుట్టువడి

83 చ॥ మనువులు దేవదానవులు • మానవనాథులు మర్త్య [1]కోటిదా
రనయము వారివారికిఁ బ్రియంబగు దేవతలన్ [2]భజించుచున్
ఘనతరనిష్ఠయజ్ఞములఁ • గైకొని చేసిరి తత్ఫలంబు ల
య్యనుపమమూర్తి యజ్ఞమయుఁడైన రమావరునందుఁ జెందఁగన్॥
ద్వి. ప. 99

84 చ॥ అరయఁగ క్షుద్రభూతహృదయంబులయందు లనంతరూపత్మవై
తిరముగనుండఁ నీవు భవదీయ పదాంబురుహ ద్వయార్చనా
పరమతులైన [3]మాకును శుభప్రదభూరిమనోరథంబు లీ
[4]వరుదుగ నీవె భక్త [5]హృదయప్రమదప్రద ముక్తిదాయకా॥
చ. ప. 924

85 మ॥ భగవంతుం బరమున్ జనార్దనుఁ గృపాపారీణు సర్వాత్మకున్
జగదీశున్ హరి సేవసేయు మతుఁడు న్సాంగత్యముం బొంది నీ
కగు నిష్టార్థము లెల్లనిచ్చు నిఖిలార్థవ్యాప్తిఁ జేకూరెడి
న్భగవత్సేవలఁ బొందరాదె బహుసౌభాగ్యంబులం బ్రేయసీ!
అ. ప. 480

---

(1) కోటియు । న్నవయము (2) గుజించుచున్ (3) మాకున్ (4) కెలు
గా (5) హృదయేప్సితదాయక లోకనాయకా,

3 వ॥ అది గావున గురుశుశ్రూషయు సర్వలాభ సమర్పణంబును సాధుజనసంగంబు నీశ్వరప్రతిమాసమారాధనంబును హరితత్పరత్వంబును వాసుదేవునియందలి ప్రేమయు నారాయణగుణకర్మకథానామ కీర్తనంబును వైకుంఠచరణకమల ధ్యానంబును విశ్వంభర మూర్తి విలోకన పూజనంబులు మొదలైనవి జ్ఞాన వైరాగ్య లాభ సాధనంబులైన భాగవత ధర్మంబులయందు రతిగలిగి సర్వభూతంబుల యందు నీశ్వరుండు భగవంతుం డాత్మ గలండని సన్మానంబు సేయుచుఁ గామక్రోధలోభ మోహమదమత్సరంబులం గెలిచి యింద్రియవర్గంబును బంధించి భక్తి సేయుచుండ నీశ్వరుండైన విష్ణుదేవునియందుగల గతి సిద్ధించు॥ స॥ 239

4 వ॥ కావున విషయంబులఁ జిక్కువడిన రక్కసులకు హరిభజనంబు శక్యంబుగాదు. రమ్యమయ్యును బహుతర ప్రయాసగమ్యమని తలంచితి రేని జెప్పెద సర్వభూతాత్మకుండై సర్వదిక్కాల సిద్ధుండయి బ్రహ్మకడపలఁ గాఁగల చరాచర స్థూలసూక్ష్మజీవసంఘంబులందును నభోవాయు కుంభినీ సలిల తేజంబు లనియెడు మహా భూతంబులందును భూతవికారంబులయిన ఘటపటాదులందును గుణసామ్యంబైన ప్రధానమందును [1] గుణవ్యతిరిక్తంబైన మహత్తత్త్వాదియందును రజస్సత్త్వతమోగుణంబులయందును భగవంతుం డవ్యయుం డీశ్వరుండు పరమాత్మ పరబ్రహ్మమనియెడు వాచకశబ్దంబులం గేవలానుభవానంద స్వరూపకుండు నవికల్పితుండు నిర్దేశ్యుండు ననిర్దేశ్యుండునైన పరమేశ్వరుండు త్రిగుణాత్మకంబైన తనదివ్యమాయచేత నంతర్బహిరీశ్వరుండై వ్యాప్యవ్యాపకరూపంబులం జేసి దృశ్యుండును ద్రష్టయు భోగ్యుండును భోక్తయునై నిర్దేశింపందగి వికల్పితుండై యుండు; దత్కారణంబున నాసురభావంబు విడిచి సర్వభూతంబులందును దయాసుహృద్భావంబులు గర్తవ్యంబులు; [2]దయగలిగిన నధోక్షజుండు సంతసించు; ననంతుం డాద్యుండు హరి సంతసించిన నలభ్యంబెయ్యదియు లేదు జనార్దనచరణ సరసీరుహయుగళస్మరణ సుధారసపాన పరవశుల మైతిమేని మనకు దైవవశంబున నకాంక్షితంబులై సిద్ధించు; ధర్మార్థకామంబులు కాంక్షి

(1) గుణవ్యతికరంబైన (2) దయాసుహృద్భావంబులు

మార్గంబుఁ దెలియనేరక స్వకీయ పరకీయ భిన్నభావంబున నంధకారంబునం బ్రవేశించుఁ; గావునఁ గౌమార సమయంబున మనీషాగరిష్ఠుండై పరమభాగవతధర్మం బనుష్ఠింపవలయు. దుఃఖంబులు వాంఛితంబులుగాక చేకుఱుభంగి సుఖంబులు గాలానుసారంబులై లబ్ధంబు లగుంగావున వృథాప్రయాసంబున నాయుర్వ్యయంబు సేయందగదు. హరిభజనంబున మోక్షంబు సిద్ధించు; విష్ణుండు సర్వభూతంబులకు నాత్మేశ్వరుండు ప్రియుండు. ముముక్షుం డగు దేహికి దేహావసానపర్యంతంబు నారాయణ చరణారవింద సేవనంబు కర్తవ్యంబు. స॥ 213

2 వ॥ కావున రాగాదియుక్త మనస్కుండైనశరీరికి సంసార చక్ర నివర్తకంబైన హరిచింతనంబు బ్రహ్మమందలి నిర్వాణ [1]సుఖంబని బుధులు దెలియుదురు, హరిభజనంబు దుర్గమంబుగాదు. హరి సకలప్రాణి హృదయంబులయందు నంతర్యామియై యాకాశంబుభంగి నుండు. విష యార్జనంబుల నయ్యెడిది లేదు. నిమిషభంగురప్రాణులైన మర్త్యులకు మమతాస్పదంబులు చంచలంబులయిన పుత్రమిత్రకళత్ర పశుభృత్యబల బంధు రాజ్య కోశ మణిమందిర మంత్రి మాతంగ మహీప్రముఖ విభవంబులు నిరర్థకంబులు. యాగప్రముఖ పుణ్యలబ్ధంబులైన స్వర్గాదిలోక భోగంబులు పుణ్యానుభవక్షీణంబులుగాని నిత్యంబులుగావు. నరుండు విద్వాంసుండనని యభిమానించి కర్మంబు లాచరించి యమోఘంబు లయిన విపరీతఫలంబుల నొందు; గర్మంబులు గోరక చేయవలయు; గోరి చేసిన దుఃఖంబులు ప్రాపించుఁ బురుషుండు దేహంబుకొఱకు భోగంబు లపేక్షించు; దేహంబు నిత్యంబుగాదు; తోడరాదు. మృతం బయిన దేహమును శునకాదులు భక్షించు; దేహి కర్మంబు లాచరించు; కర్మబద్ధుండై క్రమ్మఱం గర్మానుకూలంబైన దేహంబుఁ దాల్చు; నజ్ఞానంబునంజేసి పురుషుండు గర్మదేహంబుల విస్తరించు. నజ్ఞాన తంత్రంబులు ధర్మార్థకామంబులు; జ్ఞానలభ్యంబు మోక్షంబు; మోక్ష ప్రదాతయగు హరి సకలభూతంబులకు నాత్మేశ్వరుండుఁ బ్రియుండు; దనచేతనైన మహాభూతంబులతోడ జీవసంజ్ఞితుండైయుండు నిష్కాముండై హృదయగతుండయిన హరిని నిజభక్తిని భజింపవలయు॥ స॥ 241

---

(1) సుఖంబెట్టిదట్టిదని

కార్యసాధనశక్తియైన కాలంబు మాయతోడంగూడ షోడశ వికార యుక్తంబైన సంసార చక్రంబుఁ జేయుచుండు సంసారదావ దహన సంతప్యమానుండనగు నన్ను రక్షింపుము॥ స. 356

6 వ॥ దేవా మునీంద్రులు నిజవిముక్తకాములై విజనస్థలంబులం దపంబులాచరింతురు. కాముకత్వంబు నొల్లకయుండు వారికి నీకంటె నొండు శరణంబు లేదు. [1]నిన్ను సేవించెదం; గొందఱు కాముకులు కరద్వయ కండూతిచేతం దనియని చందంబునఁ దుచ్ఛమైన పశుపక్షి క్రిమికీట సామాన్యంబైన మైథునాది గృహమేధి సుఖంబులం దనియక కడపట నతిదుఃఖవంతులగుదురు. నీప్రసాదంబుగల సుగుణుండు నిష్కాముం డైయుండు. మౌనవ్రత జపతప శ్రుతాధ్యయనంబులును నిజధర్మ వ్యాఖ్యాన విజనస్థల నివాస [2]నియమంబులు మోక్షహేతువులగు; నైన నివి పదియు నింద్రియజయంబు లేనివారికి భోగార్థంబులై [3] విశ్రమించువారికి జీవనోపాయంబులై [4] డాంబికులకు వార్తాకరంబులై యుండు, సఫలంబులు గావు. భక్తిలేక భవదీయ జ్ఞానంబు లేదు. రూపరహితుండవైన నీకు బీజాంకురంబులకైవడి గాగణకార్యంబులైన సదసద్రూపంబులు రెండును బ్రకాశమానంబునగు; నా రెంటియందును భక్తి యోగంబున బుద్ధిమంతులు మథనంబున దారువులందు వహ్నింగని యెడు తెఱంగున నిన్ను బొడగందురు. పంచభూత తన్మాత్రంబులు ప్రాణబుద్ధీంద్రియంబులును మనోహంకారచిత్తంబులును నీవ; సగుణంబును నిర్గుణంబును నీవ; గుణాభిమానులై జన్మమరణంబుల నొందు విబుధు లాద్యంతంబులుగానక నిరుపాధికుండవైన నిన్నెఱుంగరు. తత్త్వజ్ఞులైన విద్వాంసులు వేదాధ్యయనాది వ్యాపారంబులు మాని వేదాంతప్రతిపాద్యుండవగు నిన్ను సమాధి విశేషంబుల నెఱింగి సేవింతు; రది గావున॥

స॥ 366

7 వ॥ వినుము ప్రవాహకారిణియై విషయంబులచేతఁ బూరింపరాని తృష్ణచేతంబడి కర్మంబులఁ బరిభ్రామ్యమాణుండనైన నేను నానావిధ యోనులందుఁ బ్రవేశించుచు వెడలుచు నెట్టకేలకు మనుష్య దేహంబు ధరియించి యందు ధర్మంబున స్వర్గద్వారంబును నధర్మంబున

1 కావున 2 సమాధులును 3 లైయుండు 4 విశ్రమించు

తంబై సిద్ధించు; మోక్షంబననేలఁ ద్రివర్గంబును నాత్మవిద్యయుం దర్క దండనీతి జీవికాదులన్నియు త్రైగుణ్య విషయంబులైన వేదంబులవల నం బ్రతిపాద్యంబులు; నిస్త్రైగుణ్య లక్షణంబునం బరమపురుషుండైన హరికి నాత్మసమర్పణంబు సేయుట మేలు. పరమాత్మ తత్త్వజ్ఞానోద యంబునంజేసి స్వపరభ్రాంతిఁజేయక పురుషుండు యోగావధూతత్వం బున నాత్మవికల్ప భేదంబునం గలలోఁగన్న విశేషంబుభంగిఁ దథ్యం బనక మిథ్యయని తలంచును. స. 217

5 వ॥ దేవా! సకల యోనులందును సుఖవియోగ దుఃఖసం యోగ జనితంబైన శోకానలంబున దందహ్యమానుండనై దుఃఖనివా రకంబు కాని దేహాద్యభిమానంబున మోహితుండనై పరిభ్రమించుచున్న యేను నాకుం బ్రియుండవు, సఖుండవు, పరమదేవతయునైన నీ బ్రహ్మ గీతంబులైన లీలావతారవిశేషంబులఁ బఠియించుచు రాగాది[1]విముక్తుం డనై దుఃఖపుంజంబు లుత్తరించి భవదీయ చరణకమల స్మరణసేవా నిపుణులైన భక్తులంజేరి యుండెద; బాలునిం దల్లిదండ్రులును రోగిని వైద్యదత్తంబైన యౌషధంబును సముద్రంబున మునిఁగెడివాని నావయును దక్కొరులు రక్షింపలేని తెఱంగున సంసారతాప సంతప్య మానుండై నీచేత నుపేక్షితుండైనవాని నుద్ధరింప నిన్నుఁదక్క నన్యుండు సమర్థుండుగాఁడు; జగంబుల నెవ్వం డేమికృత్యంబున * నెవ్వనిచేతం బ్రేరితుండై యేయింద్రియంబులంజేసి యేమిటికొఱకు నెవ్వనికి సం బంధియై యేస్థలంబున నేసమయంబునం దేమిరూపంబున నేగుణంబైన నేపరంబుననైన జనకాది భావంబు నుత్పాదించి పరంబైన బ్రహ్మాది భావంబున రూపాంతరంబునొందించు నట్టివివిధప్రకారంబులన్నీ నీవ. నిత్యముక్తుండవు రక్షకుండవు. నీయంశంబైన పురుషునికి నీ యనుగ్రహం బునఁ గాలంబుచేతంబ్రేరితయై కర్మమయంబును బలయుతంబును ప్రధానలింగంబునునైన మనంబును మాయ సృజించు నవిద్యాన్వీత వికారంబును వేదోక్త కర్మప్రధానంబును సంసార చక్రాత్మకంబైన యీమనమున నిన్ను సేవింపక నియమించి తెరియింప నొక్కండును సమర్థుండు లేడు. విజ్ఞాన నిర్జిత బుద్ధి గుణుండవు. నీవు నీవలన వశీకృత

(1) వినిర్ముక్తుండనై

బు దొంగిలినవాని దండింపక భుజగ మృగ మూషక మర్కట మక్షికా ఖరోష్ట్రంబుల హింసింపక పుత్రుల భంగి నీక్షించుచు, దేశ కాల దైవంబులకొలందిని ధర్మార్థ కామంబులఁ బ్రవర్తించుచు, శునక పతిత చండాలాదులకైన భోజ్యపదార్థంబులు తగినభంగి నిచ్చుచు, నిజవృత్తి లబ్ధంబులగు నశనాదులచేత దేవ ఋషి పితృ భూత మానవుల సంతర్పించుచుఁ బంచమహాయజ్ఞావశేషంబుల నంతర్యామి పురుష యజనంబు నాత్మజీవనోపాయంబును సమర్థించుచు నుండవలయు॥ స॥ 445

9 వ. అదిగావున ధర్మవేదియైనవాఁడు దైవప్రాప్తంబులైన కందమూలాదికంబులచేత నిత్యనైమిత్తిక క్రియలఁ జేయవలయు; నిజధర్మబాధకంబైన ధర్మంబును బరధర్మ ప్రేరితంబైన ధర్మంబు నాభాసధర్మంబును బాషండధర్మంబును గపటధర్మంబును ధర్మజ్ఞుండైనవాఁడు మానవలయు; నైసర్గిక ధర్మంబు దురితశాంతి సమర్థం బగు నిర్ధనుండు ధర్మార్థంబు యాత్రఁ జేయుచునైన ధనంబు గోరవలదు; జీవనోపాయంబునకు నిట్టట్టు దిఱుగక కార్పణ్యంబులేక జీవించు మహాసర్పంబు తెఱంగున సంతోషంబున నాత్మారాముండై యెద్దియుం గోరక బ్రతికెడి సుగుణునికిం గల సుఖంబు కామలోభంబులం దశదిశలం బరిధావనంబుఁ జేయువానికి సిద్ధింపదు. పాదరక్షలు గలవానికిఁ గర్కశకంటకాదులవలన భయంబులేక మెలంగ నలవడుభంగిఁ గామంబులవలన నివృత్తిగలవానికి నెల్లకాలంబును భద్రంబగు; నుపస్థకును జిహ్వాదైన్యంబునకును బురుషుండు గృహపాలక శునకంబుకైవడి సంచరించుచు సంతుష్టిలేక చెడు; సంతోషి గానివిప్రుని విద్యాతపోవిభవ యంశంబులు నిరర్థకంబులగు; నింద్రియలోలత్వంబున విజ్ఞానంబు నశించు; సకల భూలోక భోగంబులు భోగించియు దిగ్విజయంబుఁ జేసియు బుభుక్షాపిపాసలవలనఁ గామపారంబును, హింసవలనఁ గ్రోధపారంబును జేరుటదుర్లభంబు; సంకల్పవర్జనంబునఁ గామంబును, గామవర్జనంబునఁ గ్రోధంబును, నర్థానర్థ దర్శనంబున లోభంబును, నద్వైతానుసంధానంబున భయంబు, నాత్మానాత్మవివేకంబుల శోకమోహంబులును, సాత్త్వికసేవనంబుల దంభంబును, మౌనంబున యోగాంతరాయంబును, శరీరవాంఛలేమి హింసయు హితాచరణంబున భూతజంబైన దుఃఖంబు

శునక సూకరాది తిర్యగ్జంతు యోనిద్వారంబులనొంది క్రమ్మఱ మనుష్యుండై పుట్టునయ్యని వివేకించి సుఖరక్షణ దుఃఖమోక్షణంబుల కొఱకు ధర్మంబులు సేయు దంపతుల వ్యవహారంబుగని సర్వక్రియాని వృత్తిం గలిగిన జీవుండు స్వతంత్రుండై ప్రకాశించునని నిర్ణయించి భోగంబులు మనోరథజాతమాత్రంబులుగాని శాశ్వతంబులుగావని పరీక్షించి నివృత్తుండనై యుద్యోగంబులేక నిద్రించుచుఁ బ్రారబ్ధ భోగంబులనుభవించుచు నుండుదు; నివ్విధంబునఁ దనకు సుఖరూపంబైన పురుషార్థంబుఁ దనయందుఁ గలుగుట యెఱుంగక పురుషుండు శైవాలజాలనిరుద్ధంబులైన శుద్ధజలంబుల విడిచి యెండమావులు జలంబులని పాఱెడు మూఢుని వడువున సత్యంబుగాని ద్వైతంబుఁ జొచ్చి ఘోరసంసార చక్ర పరిభ్రాంతుండై యుండు. దైవ తంత్రంబులైన దేహాదులచేత నాత్మకు సుఖంబును దుఃఖనాశంబును గోరుచు నిరీశుండైన వానిప్రారంభంబులు నిష్ఫలంబులగు; నదియునుంగాక మర్త్యునకు ధనంబు ప్రాప్తంబైన నది దుఃఖకరంబుగాని సుఖకరంబుగాదు. లోభవంతులైన ధనవంతులు నిద్రాహారంబులులేక రాజ చోర యాచక శత్రు మిత్రాది సర్వస్థలంబులందు శంకించుచు దానభోగంబుల మఱచియుండుదురు. ప్రాణార్థవంతులకు భయంబు నిత్యంబు. శోకమోహ భయక్రోధ రాగ శ్రమాదులు వాంఛా మూలంబులు. వాంఛలేకుండవలయు.

స॥ 485

8 వ॥ గృహస్థుండైనవాఁడు వాసుదేవార్పణంబుగా గృహోచిత క్రియలను సంధించుచు మహామునుల సేవించి, వారలవలన నారాయణ దివ్యావతార కథాశ్రవణంబుఁ జేయుచు నర్థ్యైక విహిత కాలంబుల శాంతజనులం గూడి [1]యుండుచు, బుత్రమిత్ర కళత్రాది సంగంబులు గలల వంటివని యెఱుంగుచు లోపల నాసక్తిలేక నక్కుని క్రైవడి వెలుపలఁ బురుషాకారంబు లొనర్చుచుఁ దగులంబులేక విత్తంబులిచ్చి జనక సుత సోదర సఖి జ్ఞాతిజనుల చిత్తంబులు సమ్మతాయత్తంబులు గావించుచు ధనధాన్య నిధాన దైవలబ్ధంబులవలన నభిమానంబు మాని యనుభవించుచు గృహక్షేత్రంబులఁ జొచ్చి యుదరపూరణ మాత్రం

---

1 మెలంగుచు

వసానంబున విలీనదేహుండై వృష్టిద్వారంబునఁ గ్రమంబున నోషధి లతాన్న శుక్లరూపంబులఁ బ్రాపించి భూమియందు జన్మించునది పునర్భవరూపంబైన పితృమార్గంబు; నివృత్తకర్మనిష్ఠుండైనవాఁడు జ్ఞానదీప్తంబులైన యింద్రియంబులందుఁ, గ్రియాయజ్ఞంబుల యజించి యింద్రియంబుల దర్శనాది సంకల్పరూపంబైన మనంబునందు వికారయుక్తంబైన మనంబును, వాక్కునందు విద్యాది లక్షణమైన వాక్కును, వర్ణసముదాయంబు నందును, వర్ణసముదాయంబు నకారాది స్వరత్రయాత్మకంబైన యోంకారంబునందు నోంకారంబును, బిందువందు బిందువును, నాదంబునందు నాదంబును, బ్రాణంబునందు బ్రాణంబును, బ్రహ్మమందు నిలుపవలయు; దేవమార్గంబులైన యుత్తరాయణ శుక్లపక్ష దివా ప్రాహ్ణపూర్ణిమా రాకలవలన సూర్య బ్రహ్మలోకంబులందుఁజేరి భోగావసానంబున స్థూలోపాధినివిశ్వుండై సూక్ష్మంబునందు లయించి సూక్ష్మోపాధియైన తేజసుండై సూక్ష్మంబును గారణంబునందు లయించి కారణోపాధియైన ప్రాజ్ఞుండై కారణంబును సాక్షిస్వరూపంబునందు లయించి తుర్యుండై [1] సాక్షిలయంబునందు శుద్ధాత్ముండై యివ్విధంబున ముక్తుండగును. స॥ 467

12 వ॥ వినుము దేహాదులకుఁ గారణత్వంబున నాదియందు నవధికత్వంబున నంత్యమందును గలుగుచు, బహిరంగంబున భోగ్యంబును, నంతరంగంబున భోక్తయుఁ, బరంబునఁ బరంబును, జ్ఞానంబున జ్ఞేయంబును, వచనంబున వాచ్యమును, [2] బ్రకాశమునఁ బ్రకాశంబునైన వస్తువునకు వేఱొండు లేదు. ప్రతిబింబాదికంబు వస్తుత్వంబునం జేసి వికల్పితంబై తలంపంబడుభంగి నైంద్రియకంబైన సర్వంబును సద్ఘత్వంబున వికల్పితంబై తోఁచుంగాని పరమార్థంబుగాదు. దేహాదికంబులు [3] వినాశ్యంబులు. వానికి హేతువులైన క్షితిప్రముఖంబులు [4] వినాశ్యంబులగుట సిద్ధంబు. పరమాత్మకు నవిద్యచేత నెంతతడవు వికల్పంబుదోఁచు నంతతడవును భ్రమంబు దోఁచు; నవిద్యానివృత్తియైన సర్వంబును మిథ్యయని శాస్త్రవిధి నిషేధంబులు నెఱింగి కలలోపలమేలుఁగన్న తెఱంగులగు. భా

1 సూక్ష్మలయంబుఁదు 2 స్వప్రకాశంబును 3 మిథ్యాత్మకంబులు
4 మిథ్యాత్వంబగుట

ను, సమాధిబలంబున దైవికవ్యథయును, ప్రాణాయామాదికంబున మన్మథవ్యథయును, సాత్త్వికాహారంబుల నిద్రయు, సత్త్వగుణంబున రజస్తమంబులును[1] గురుభజన కుశలుండై శీలంబున జయింపవలయు.

స॥ 456

10 వ॥ వినుము, షడింద్రియంబులలోన నొకటియందు దత్పరులై యిచ్ఛాపూరణ విధానంబులఁ జరితార్థులమైతి మనువారలు ధారణాభ్యాస సమాధియోగంబుల సాధింపలేరు. కృషిప్రముఖంబులు సంసారసాధనంబులుగాని మోక్షసాధనంబులుగావు. కుటుంబ సంగంబునఁ జిత్తవిక్షేపంబగుఁ జిత్తవిజయ ప్రయత్నంబున సన్యసించి సంగంబు వర్జించి మితంబైన భిక్షాన్నంబు భక్షించుచు శుద్ధవివిక్తసమప్రదేశంబున నొక్కచో నాసీనుండై సుస్థిరత్వంబునఁ బ్రణవోచ్చారణంబుఁ జేయుచు రేచక పూరక కుంభకంబులఁ బ్రాణాపానంబుల నిరోధించి కామహతంబైన చిత్తంబు పరిభ్రమణంబు మాని, కామవిసర్జనంబు చేసి మఱలునంతకు నిజనాసాగ్ర నిరీక్షణంబుఁ జేయుచు నివ్విధంబున యోగాభ్యాసంబుఁ జేయువాని చిత్తంబు కాష్ఠరహితంబైన వహ్ని తెఱంగున శాంతిఁజెందు; కామాదులచేత వేధింపంబడక ప్రశాంతసమస్తవృత్తంబైన చిత్తంబు బ్రహ్మసుఖ సమున్మనంబున లీనంబైన మఱియు నెగయనేరదు॥

స॥ 460

11 వ॥ వినుము వైదిక కర్మంబు ప్రవృత్తంబును నివృత్తంబును నని రెండు తెఱంగులయ్యె; నందుఁ బ్రవృత్తంబున బునరావర్తనంబును నివృత్తంబున మోక్షంబును సిద్ధించుఁ; బ్రవృత్తకర్మంబులోన నిష్టాపూర్తంబులన రెండు మార్గంబులు గల; వందు హింసాద్రవ్యమయ కామ్యరూపంబులైన దర్శపూర్ణమాస పశుయాగ వైశ్వదేవ బలిహరణ ప్రముఖంబులైన యాగాదికంబు లిష్టంబులు; దేవతాలయ వనకూపతటాక ప్రముఖంబులు పూర్తంబులు; ప్రవృత్తకర్మంబున దేహంబు విడిచి దేహాంతరారంభంబున దేహి హృదయాగ్రంబున వెలుంగువానితోడ నింద్రియంబులంగూడి భూతసూక్ష్మయుక్తుండై ధూమ దక్షిణాయన కృష్ణపక్షరాత్రిదర్శంబులవలన సోమలోకంబుఁ జేరి భోగా

---

1 సుపశమంబున సత్త్వంబున

నొంది ధనాది ప్రదుండగు భర్తను నాత్మబంధకారణంబగు మృత్యువు నుగ నెఱుంగవలయు. మఱియు జీవోపాధిభూతం బగు లింగదేహంబుచే స్వావాసభూతలోకంబుననుండి లోకాంతరంబు నొందుచుం బ్రారబ్ధ కర్మఫలంబుల ననుభవింపుచు, మఱల కర్మాదులం దాసక్తుండగుచు మృగయుండు గాననంబున ననుకూల సుఖప్రదుండైనను మృగంబునకు మృత్యువగు చందంబున జీవుండు భూతేంద్రియ మనోమయంబైన దేహంబు గలిగియుండు; నట్టి దేహనిరోధం బె మరణంబు; నావిర్భావం బె జన్మంబునుం గాన సకలవస్తు విషయజ్ఞానంబు గలుగుటకు జీవునకు సాధనంబు చక్షురింద్రియంబగు ద్రష్టృదర్శనీయ యోగ్యతా ప్రకారం బున జీవునకు జన్మమరణంబులు లేవు; గావున భయ కార్పణ్యంబులు విడిచి సంభ్రమంబుమాని [1]జీవప్రకారంబు జ్ఞానంబునం దెలిసి ధీరుండై ముక్త సంగుండగుచు యోగవైరాగ్యయుక్తంబైన సమ్యగ్జ్ఞానంబున మాయా విరచితంబైన లోకంబున దేహాదులం దాసక్తి మాని వర్తింపవలయునని చెప్పి వెండియు నిట్లనియె. తృ 1012

15. వ॥ సూర్యోదయాస్తమయంబులం బ్రతిదినంబు నాయువు [2]క్షయంబు నొంద దేహి దేహకళత్రమిత్ర భ్రాతృ మమత్వ పాశాబద్ధుం డై విడివడు నుపాయంబు గానక సంసారాంధకార మగ్నుండై గతాగత కాలంబుల నెఱుంగక దివాంధంబులగు జంతుజాలంబుల భంగి జన్మ జరారోగ విపత్తి మరణంబు లందియు శరీరంబ మేలనుచుం బ్రమోద మోహామదిరాపానమత్తులై విషయాసక్తతం జిక్కి తమ్ముం దా మెఱుంగక యుండి విరక్తిమార్గంబు తెలియక వర్తించుమూఢులగు జనంబుల పొంతలం బోవక, కేవల విష్ణుభక్తి భావంబుగల సద్గురులం బ్రతిదినంబును భజియించి సాత్త్వికంబు భూతదయయును హరికథామృత పానంబును బ్రహ్మచర్యవ్రతంబును విషయంబుల మనంబు చేరకుండుటయు సాధు సంగంబును సజ్జనమైత్రియు వినయసంపత్తియు శుచిత్వంబును తపంబును క్షమయు మౌనవ్రతంబును వేదశాస్త్రాధ్యయన తదర్థానుష్ఠానంబు నహింసయు సుఖదుఃఖాది ద్వంద్వ సహిష్ణుతయు నీశ్వరుని సర్వగతు నిగా భావించుటయు ముముక్షుత్వంబును జనసంగవర్జనంబును వల్క

2 జగత్ప్రకారంబు 2 క్షీణంబు

వాద్వైత క్రియాద్వైత ద్రవ్యాద్వైతంబులు మూడుగల; వందుఁ బటతంతున్యాయంబునఁ గార్యకారణంబు లందు [1]'వస్తు వొక్కటియై యుండు నని యెఱింగి యేకత్వాలోచనంబు చేసి' వికల్పంబు లేదని భావించుట భావాద్వైతంబు; మనోవాక్కాయకృతంబులైన సర్వకర్మంబులను ఫలభేదంబుఁ జేయక పరబ్రహ్మార్పణంబుఁ జేయుట క్రియాద్వైతంబు. పుత్రమిత్రకళత్రాది సర్వప్రాణులకుం దనకును దేహంబునకుం బంచభూతాత్మకత్వంబున భోక్తయొక్కండను పరమార్థత్వంబున నర్థకామంబులయెడ నైక్యదృష్టిఁ జేయుట ద్రవ్యాద్వైతంబు. నేర్పున నాత్మతత్త్వానుభవంబున నద్వైతత్రయంబును విలోకించి వస్తుభేదబుద్ధియు స్వకీయ పరకీయ బుద్ధియు స్వప్నంబులుగాఁ దలంచి మునియైనవాఁడు మౌనవలయు.
స. 469

13 వ॥ వినుము దైవమాయం జేసి దేహాభిమానులైన మానవులకుం బగవాఁడు, బంధుఁడు, నుదాసీనుండు నను మోహంబున సిద్ధంబై యుండు; జలాదులయందుఁ జంద్రసూర్యాదులును, ఘటాదులందు గగనంబును పెక్కండ్రై కానంబడుభంగి దేహధారుల కంతటికి నాత్మ యొక్కండయ్యును బెక్కండ్రై తోఁచు; నాద్యంతంబులుగల యీ దేహంబు ద్రవ్యప్రాణగుణాత్మకంబై యాత్మయందు నవిద్యచేతఁ గల్పితంబై దేహిని సంసారంబునం ద్రిప్పు; సూర్యుండు తటస్థుండై యుండం బ్రకాశమానంబులైన దృష్టిరూపంబులంబోలె నాత్మ తటస్థుండై యుండ దేహేంద్రియంబులు ప్రకాశమానంబులగు; నాత్మకు వేఱొక్కటితోడ సంయోగ వియోగంబులు లేవు; వృద్ధిక్షయంబులు చంద్రకళలకుంగాని చంద్రునికి లేని కైవడి జన్మనాశంబులు దేహంబునకుంగాని యాత్మకుఁ గలుగనేరవు. నిద్రపోయినవాఁ డాత్మను విషయఫలాను[2]భవంబులు సేయించు తెఱంగున నెఱుకలేనివాఁడు నిజము కాని యర్థంబునందు ననుభవము నొందుచుండుఁగావున. ద. 1781

14 వ॥ అట్టి పురుషరూపంబు నొందిన జీవుండు నిరంతర స్త్రీసంగంబుచే విత్తాపత్య గృహాదిప్రదంబగు స్త్రీత్వంబు నొందు; నీక్రమంబున నంగనా రూపుండగు జీవుండును మన్మాయచేఁ బురుషరూపంబు

(1) వస్తువేకత్వాలోచనంబు జేసి 2 భోగంబులు

బులకు ధర్మాధర్మంబులు నిదర్శనంబులు సేయుచుండు; నొక్కనరుండు
నొకక్షణంబును గర్మంబుఁ జేయకుండువాఁడు లేడు. పూర్వసంస్కారం
బులంగల గుణంబులచేతఁ బురుషుం డవశుండవు; గావున బలిమిఁ గర్మం
బులు సేయింపంబడుచుండు; నవ్యక్త నిమిత్తంబు నొంది తదనురూపం
బులైన స్థూలసూక్ష్మ శరీరంబులు మాతాపితృసదృశంబు లగుచుండు;
నిట్టి విపర్యయంబు పురుషునికిఁ బ్రకృతిసంగమంబునం గలుగుచుండు;
నాప్రకృతి పురాణపురుషుండైన యప్పరమేశ్వరుని సేవించినఁ దలంగు
చుండు. ష. 88

17 వ॥ మఱియు ధర్మాధర్మ వాసనాయుక్తంబు విషయాను
రక్తంబునైన చిత్తంబు గుణప్రవాహంబులచేత వికారంబు నొంది దేవ
తిర్యఙ్మనుష్యరూపంబులైన దేహంబులం బుట్టించుచుఁ గాలప్రాప్తం
బులైన సుఖదుఃఖ తదుభయ ఫలంబుల ననుభవించుచు ననవరతంబు జీవు
నికిం బ్రత్యక్షంబగుచు స్థూలసూక్ష్మరూపంబుల నుండు. స్వాంతంబు
గుణరహితంబైన ముక్తికారణంబగు. ఘృతవర్తులుగల దీపంబు సధూమ
శిఖలం బుట్టించు; ఘృతవర్తులు నాశంబునొందిన స్వరూపంబుఁ బొం
దిన తెఱంగున మనంబు గుణకర్మానుబంధంబైన జన్మాదులం బుట్టించు.
గుణ కర్మంబులం బాసెనేనియుం బరతత్వంబు నొందు. జ్ఞానేంద్రి
యంబు లేనును విషయంబులమీఁద దోఁచు. బుద్ధులేను నభిమానంబు
నను నేకాదశ వృత్తులంగూడిన మనంబు జీవునికి నసంఖ్యంబులైన జన్మం
బులం బొందించు. మనోవృత్తుల నతిక్రమించిన జీవుండు పరంజ్యోతియైన
నారాయణస్వరూపంబుగా నెఱుంగును. స్థావరజంగమంబులైనజీవులకుం
బవనుండు ప్రాణంబై యున్న చందంబున నీశ్వరుండు సర్వభూతాంత
ర్యామి యగుచు జీవాత్మస్వరూపంబున నుండు. జీవాత్ముండు జ్ఞానోద
యంబునం జేసి మాయ నెంతకాలంబునం గెలువకుండు నంతకాలంబు
ముక్తసంగుండుగాఁ; డరిషడ్వర్గంబును జయించి పరతత్త్వంబు నెఱింగిన
నీశ్వరుండగుఁ; జిత్తం బెంతకాలంబు విషయాసక్తంబగు నంతతడవు
సంసారచక్రంబునందు సంచరించుం గావున మహావీరుండైనను దనకు
శత్రువైన మనంబున నప్రమత్తుండై యిచ్ఛావిహారంబున జరగనీక
పరమగురుం డైన శ్రీహరిచరణోపాసనాస్త్రంబునం జిత్తంబు గెలిచినం
బరతత్త్వంబు నొందు. పం. 153

లాది ధారణంబును యదృచ్ఛాలాభ సంతుష్టియును వేదాంత శాస్త్రార్థ జిజ్ఞాసత్వంబును దేవతాంతర నిందావర్జనంబును గరణత్రయ శిక్షణంబు ను సత్యవాక్యతయు శమదమాదిగుణ విశిష్టత్వంబును, గృహారామ క్షేత్ర కళత్రపుత్ర విత్తాదుల హరి కర్పణంబు సేయుటయు నితరదర్శన వర్జ నంబు జేయుటయును భాగవతోత్తమధర్మంబు లని చెప్పి యిట్లనియె.
ఏ. 54

16 వ|| మఱియును వినుండు జన్మంబు శాంతఘోర మూఢ గుణంబుల చేతనైనను సుఖదుఃఖగుణంబుల చేతనైనను ధార్మికాది గుణంబులచేతనైనను సకలభూతంబులు త్రివిధ్యంబు నేప్రకారంబు నం బొందు నాప్రకారంబున జన్మాంతరంబునం బొందుచుండు; దేవుం డైన యముండు సర్వజీవాంతర్యామియై ధర్మాధర్మ యుక్తంబైన పూర్వరూపంబుల విశేషరూపంబును చేతం జూచుచుండి వానికను రూపంబులఁ జింతించుచుండు; నవిద్యోపాధిజీవుండు తమోగుణయుక్తుం డై ప్రాచీన కర్మంబులచేత నేర్పడిన వర్తమాన దేహంబు నే నని తలంచుచుండి నష్టజన్మస్మృతిగలవాఁడై పూర్వాపరంబు లెఱుంగం జాలకుండు. మఱియుఁ గర్మేంద్రియంబులచేతఁ గర్మంబులఁ జేయు చుండి, జ్ఞానేంద్రియంబులచేతఁ దమోవిషయంబులైన శబ్దస్పర్శ రూప రసగంధంబుల నెఱుంగుచుండి, పదియాఱవది యైన మనంబుతోఁ గూడి పదియేడవవాఁడగుచుండి, షోడశోపాధ్యంతర్గతుండై యొక్క రుండైన జీవుండు సర్వేంద్రియవిషయ ప్రతిసంధానంబుకొఱకు జ్ఞానేం ద్రియ కర్మేంద్రియ మనోవిషయంబులం బొందుచుండు. షోడశకళలు గలిగి లింగశరీరంబునం బరఁగి గుణత్రయకార్యంబను నిమిత్తంబున హర్ష శోక భయంబుల నిచ్చుచున్న సంసారంబు ధరియించుచుండు. విజిత షడ్వర్గుండైన దేహి కర్మంబులొల్లని బుద్ధి నెఱింగియు వీని గర్మంబులు సేయుచుండి తన సంచారకర్మంబునం జుట్టుకొన్న పసిరికాయ పురువు నుంబోలె నిర్గమోపాయం బెఱుంగక నాశంబు నొందుచుండు. వర్త మాన వసంతాదికాలంబు భూతభావి[1]వసంతకాల యోగ్యంబైన పుష్ప ఫలాదులు తత్కాలజ్ఞాపకంబు నెట్లుసేయు నట్లు భూతభావిజన్మం

1 వసంతాధి

జ్ఞానాపేక్షయుఁ, దపంబు, నిగతేచ్ఛయు, మత్కృత కర్మంబులు మత్కథలు వినుటయు, నన్నె దైవంబుగా నెఱుంగుటయు, నస్మద్గుణకీర్తనంబు, [3] నిర్వైర సామ్యోపశమంబులు, దేహ గేహంబులందు నాత్మబుద్ధి, జిహాసయు, నధ్యాత్మ యోగంబు, నేకాంత సేవయుఁ, [4] బ్రాణేంద్రియాత్మల గెలుచుటయుఁ, గర్తవ్య పరిత్యాగంబు, సచ్ఛ్రద్ధయు, బ్రహ్మచర్యంబుఁ గర్తవ్యకృత్యంబు; లందుల నప్రమత్తుండగుటయు, వాఙ్నియమనంబు, సర్వంబు నన్నుగా దలంచుటయు, జ్ఞానంబు, విజ్ఞాన విజృంభితంబైన యోగంబు ధృత్యుద్యమంబు సాత్వికంబు నాదిగాఁగల తెఱంగుల చేత లింగదేహంబు జయించి దేహి కుశలుండగుచు నుండ వలయు. పం. 68

19 వ॥ మఱియు [1] ననేకవిధ నామరూప నిరూప్యంబగు మనంబునకు దృష్టస్మృతుల నాశనంబువలనఁ గలిగెడు నుపరామంబగు సమాధియందు దేవరజ్ఞానస్వరూపంబునఁ దోఁచు నిర్మలప్రతీతి స్థానుండైన హంసస్వరూపికి నమస్కరింతు. దారువందు నతిగూఢంబైన వీతిహోత్రుని బుద్ధిచేతం బ్రకాశంబు నొందించుభంగి బుద్ధిమంతులు హృదంతరంబున సన్నివేశుండైన పరమపురుషుని [2] నాత్మశక్తిత్రయంబుల చేతం దేజరిల్లం జేయుదు; రట్టిదేవుండు సకలమాయా విచ్ఛేదకంబైన నిర్వాణ సుఖానుభవంబులం గూడి యుచ్చరింపం గొలందికాని శక్తిగల విశ్వరూపి నాకుం బ్రసన్నుండగుం గాక. వాగ్బుద్ధీంద్రియ మానసంబుల చేతం జెప్ప నిట్టిదని రూపింప నలవిగాక యెవ్వని గుణరూపంబుల వర్తించు, నెవ్వండు నిర్గుణుండు, సర్వంబు నెవ్వనివలన నుత్పన్నంబగు, నెవ్వనివలన స్థితిం బొందు, నెవ్వనివలన లయంబగుఁ, బరాపరంబులకుం బరమంబై యనన్యంబై ప్రసిద్ధంబై సర్వవ్యాపకంబై యాదికార

---

3 నిగ్రహాంశాంతంబును గర్మత్యాగేచ్ఛయు. 4 నాత్మజంబును శ్రద్ధయు

1 నామరూపంబుల రూపవిభవంబునకు దృష్టిస్మృతి సంప్రయోగంబువలన నేప్రకారంబున బొందరాక తమందులంగల సుజ్ఞానంబు చేత నౌదిరయుటుంగఁబడుచుండు నట్టి తేజోధామంబైన పరమహంసంబునకు నమస్కరింతు.

2 నాత్మశక్తులైన సమద్రవ్యంబుల చేత నశక్తిత్రయంబు చేతను దేజరిల్లు

8 వ॥ మఱియు సంగనాసక్తులగు కాముకుల సంగంబు నిరయ రూపంబైన సంసారంబగు; మహత్సంగంబు మోక్షద్వారంబగు; నట్టి మహాత్ము లెవ్వరనిన శత్రుమిత్రవివేకంబులేక సమచిత్తులు శాంతు లు క్రోధరహితులు సకలభూతదయాపరులు సాధువులు నగువారలు మహాత్ములనందగుదు; రట్టి మహాత్ములు నాయందలి స్నేహంబె ప్రయోజనంబు గల్గియుండుటంజేసి విషయవార్తా ప్రవృత్తులగు కుజను లందుఁ దమ దేహ గృహ మిత్ర దారాత్మజాదులందుఁ బ్రీతిలేక యుం డుదురు. విషయాసక్తుండైనవాఁడు వ్యర్థకర్మంబులం జేయు; నట్టి దుష్కృ త కర్మంబులం జేయువాఁ డెప్పుడును బాపకర్ముఁడగుచుం గ్లేశదంబగు దేహంబు నొందుచుండుం గావునం బాపమూలంబులైన కామంబులు గోరకుఁ; డజ్ఞానం బెంతకాలంబు లేకయుండు నంతకాలం బాత్మతత్త్వం బెఱుంగం; డాత్మతత్త్వంబెఱుగమింజేసి దేహికి దుఃఖం బధికంబైయుం డు. లింగదేహం బెంతతడవుండు నంతతడవు మనంబు గర్మవశంబై జ్ఞానవం తంబుగాక యవిద్యంబాయకుండు. శరీరంబు గర్మమూలం బగుటవలనఁ గర్మంబులు సేయఁజనదు. వాసుదేవుం డగు నాయందుఁ బ్రీతి యెంత తడవు లేకయుండు నంతతడవు దేహధర్మంబులు బాధించు. విద్వాం సుఁడైనను దేహేంద్రియాదులయందుఁ బ్రీతిఁజేసిన మిథునీభావ సుఖప్రధానంబగు గృహస్థాశ్రమంబు నంగీకరించి స్వరూపస్మృతిశూ న్యుండై మూఢుండగుచు నందు సంసారతాపంబులఁ బొందు. పురు షుఁడు స్త్రీతోడంగూడి యేకీభావంబు నొందుట వారలకు హృదయ గ్రంథియై యుండు; నందు జనునకు గృహక్షేత్ర సుతాప్త విత్తంబు లందు నేను నాయదియని యెడి మోహంబు గలుగు; నట్టి స్త్రీపురుషమిథు నీభావంబుచే సంతానంబు గలుగు; నాసంతానకారణంబున గృహక్షేత్రవి త్తాదుల సంపాదింపంబడు; నందుమోహం బధికంబగుటంజేసి మోక్షమా ర్గంబుదవ్వగు; నిట్లు సంసారంబునం దుండియు మనంబున నెప్పుడు ముక్తి చింతం జేయు నపుడు సంసారంబును బాయు. మోక్షోపాయంబులు పరమగురుఁడునైన నాయందు భక్తిసేయుట, విగతతృష్ణయు, ద్వంద్వతితీ క్షయు [1] సర్వలోకంబులందుల జంతువ్యసనావగతియు, [2] నీశ్వరవిషయిక

---

1 సర్వజంతు వ్యసన నిరీక్షణంబును 2 నీశ్వరదర్శనాపేక్షయు

[1] నిరస్తాశుండనైతి. మూఢుండనైన నాకుఁ బూర్వకాలంబున నారదుం డనుగ్రహించి భగవద్ధర్మంబు దయసేసె; నది నేఁడు నాకు వరదుండ వైన నీకతంబున దృష్టంబయ్యె. ఖద్యోతంబులచేత సూర్యుండు గోచరుండు గానిమాడ్కి జగదాత్మకుండవైన నీమహత్త్వంబు మనుజుల చేత నాచరింపంబడి ప్రసిద్ధంబైనది గాఁ; దుత్పత్తి స్థితిలయకారుండవై భగవంతుండవైన నీకు నమస్కరించెద నని మఱియును. ష. 476

21 వ. దేవా యిట్టి నిన్ను జీవాత్మస్వరూపుండ వనక సకలాత్మలకు నాత్మయైన పరమాత్మస్వరూపకుఁడ వని యెవ్వరెఱుంగుదురు, వారు గదా గురువనియెడు దినకరునివలనఁ బ్రాప్తంబైన యుపనిషదర్థజ్ఞానం బను సునేత్రంబునం జేసి సంసారమిథ్యాసాగరంబు దరించిన చందం బుననుండుదురు. రజ్జువందు రజ్జువని యెఱింగెడి యెఱుక లేకుండ నయ్యె ఱుంగమి నది సర్పరూపంబై తోఁచినపిదప నెఱింగినవారివలన రజ్జువని [2]తెలుపుచుండ సర్పరూపంబు లేకుండు కైవడి, నాత్మ యప్పరమాత్మయ ని యెఱుంగరు. వారి కయ్యెఱుంగమివలన సకలప్రపంచంబులుగలిగి తోఁచు; నాత్మ యప్పరమాత్మ యని యెవ్వరెఱుంగుదురు, వారి కయ్యెఱుకవలనఁ బ్రపంచంబు లేకుండు; నజ్ఞాన సంభావిత నామకంబులైన సంసారబంధ మోక్షంబులు జ్ఞానవిజ్ఞానంబులలోనివి కావు; కావునఁ [3]గమలమిత్రున కహోరాత్రంబులు లేనితెఱంగునఁ బరిపూర్ణజ్ఞానమూర్తి యగు నాత్మ యందు జ్ఞానంబు లేమి, మోక్షంబు లే; దాత్మవైన నిన్ను దేహాదికంబని తలంచియు నాత్మ వెలినుండునంచు మూఢులు మూఢత్వంబున వెదుకు చుందురు. వారి మూఢత్వంబుఁ జెప్పనేల? బుద్ధిమంతులై పరతత్త్వంబు కాని జడంబును నిషేధించుచున్న సత్పురుషులు తమతమ శరీరంబుల యందని న్నరయుచుండు. రది గావున! ద॥ 569

22 వ॥ మఱియు శ్రీహరియాజ్ఞఁ జీవుండు దపోవిద్యలను [4]యోగవీర్యజ్ఞానార్థ ధర్మంబులను దనచేత నొరులచేతఁ దప్పింప సమర్థుం డుగాఁ; డుత్పత్తి [5]నాశంబులకు శోకమోహాభయ సుఖదుఃఖంబులకు నీశ్వరాధీనుండ కాని జీవుండు స్వతంత్రుండు గాఁడు. శ్రీహరివాగ్రూపం

1 నిరస్తాశయమలుండనైతి. 2 యెఱుఁగుచుండ.
3 సవిత్రు. 4 యోగజ్ఞానార్థ. 5 స్థితినాశంబు.

ణంబై యున్న తత్త్వంబు నాశ్రయింతు; నెవ్వని ప్రభావంబు మాటలాడెడు వారలకు వాదంబు సేయువారలకు వివాదస్థలంబులగుచు నప్పటప్పటికి మోహంబు నొందించుచుండు నట్టి యనంతగుణంబుగల మహాత్మునకుం [1] బ్రణామంబు సేయుచు నస్తి నాస్తి యను వస్తుద్వయ నిష్ఠలం గలిగి యొక్కటన గలిగియుండి విరుద్ధ ధర్మంబులుగ నుండు నుపాసనాశాస్త్ర సాంఖ్యశాస్త్రంబులకు సమంబై వీక్షింపఁబడిన పరమంబు నాకు ననుకూలంబగుంగాక. ఎవ్వఁడు జగదనుగ్రహంబుకొఱకు జన్మకర్మంబులచేత నామరూపంబు లెఱుఁగంబడుచుండు నట్టినామరూపంబులు గలిగి తేజరిల్లు ననంతుండైన భగవంతుండు ప్రసన్నుండగుంగాక. ఎవ్వండు జనుల పురాకృత జ్ఞానపదంబులచేత నంతర్గతుండై మేదినిం గలుగు గంధాది గుణంబుల నాశ్రయించిన వాయుభంగి మెలఁగుచుండు నాపరమేశ్వరుండు మదీయ మనోరథంబు సఫలంబు సేయుంగాక. వ. 217

20 వ॥ మఱియు నొకానొకచోట విషయతృష్ణాపరులైన నరపశువులు పరతత్త్వంబవైన నిన్నుమాని యైశ్వర్యకాములై తక్కిన దేవతల భజియింపుదురు. వారిచ్చు సంపదలు రాజకులంబునుంబోలె వారలంగూడి నాశంబునం బొందుచుండు. విషయకాములై నిన్ను సేవింపలేనివారు వేచినవిత్తనంబునుంబోలె దేహాంతరోత్పత్తి నొందకుండుదురు. నిర్గుణుండవై జ్ఞానవిజ్ఞాన రూపంబు నొందియున్న నిన్ను గుణసమేతునిగా నజ్ఞానులు భావింపుదురు. నీభజనం బెరూపుననైన మోక్షంబు ప్రసాదించు. జితమతివైన నీవు భాగవతధర్మం బేప్రకారంబున నిర్ణయించితి వాప్రకారంబున సర్వోత్కృష్టుండవైన నిన్ను సనత్కుమారాదులు మోక్షంబుకొఱకు సేవింపుచున్నారు; ఈభాగవత ధర్మంబునందు జ్ఞానహీనుం డొక్కండును లేఁ; డన్యకామ్యధర్మంబులందు విషమబుద్ధిచేత నేను నీవు నాకు నీకు నని వచియించుచున్న వాఁడు ధర్మనిరతుండై క్షయించుచుండు. స్థావరజంగమప్రాణిసమూహంబునందు సమంబైన భాగవత ధర్మంబుల వర్తించుచున్న మనుజునికి భవద్దర్శనంబువలనఁ బాపంబు క్షయించుట యేమిచిత్రం; బిపుడు భవత్పాదావలోకనంబున

---

1 నతిభక్తిం బ్రణామంబు

చెడక స్వాప్ని కసంసృతి • విడువనట్లు
ద త్త్వవిజ్ఞానమున నవి • ద్యానివృత్తి
ద్వార దేహాదిక నివృత్తి • దగులకున్నఁ
దివుట సంసృతి దాని వ • ర్తింపకుండు ॥ చ॥ 864

2 సీ॥ పాంచభౌతికమైన • భవనంబు దేహంబు
పురుషుండు దీనిలోఁ • బూర్వకర్మ
వశమున నొకవేళ • వర్తించు దీపించుఁ
దటిద్యైన నొకవేళఁ • దలఁగిపోవు
జెడునేని దేహంబు • చెడుఁగాని పురుషుండు
చెడఁ డాతనికి నింత • చేటులేదు
పురుషునికిని దేహ • పుంజంబునకు వేఱు
గాని యేకత్వంబు • గానరాదు

తే॥ గీ॥ దారువుల వెలుంగు • దహనునికై వడిఁ
గాయములఁ జరించు • గాలిభంగి
నాళలీనమైన • నభముచాడ్పున వేఱుఁ
దెలియవలయు దేహి • దేహములకు. స॥ 51

3 క॥ మలమునఁ గ్రిమియును బడుక్రియ
నిలఁబడు నొడ లాత్మగాదు • హేయం బనుచుణ్ ।
దలఁతురు తజ్ఞులు వొగడుదు
రలనత నొడ లాత్మయనుచు • నజ్ఞులిలేశా ! స॥ 462

4 వ॥ విను మూఢుండు శబ్దమయ వేదమార్గంబైన కర్మఫల బోధన ప్రకారంబున వ్యర్థంబులైన స్వర్గాది నానాలోకసుఖంబుల నిచ్ఛయించు! మాయామయమార్గ వాసనామూలంబు సుఖం బని తలంచి నిద్రించువాఁడు గలలు గను తెఱంగునం బరిభ్రమించు! నిరవద్య సుఖ లాభంబుం జెందఁడు. తన్నిమిత్తంబున విద్వాంసుండు నామమాత్రసారం బులగు భోగ్యంబులలోన నెంతటు దేహనిస్పృహంబు సిద్ధించు నంతియకై కొనుచు నప్రమత్తుండై సంసారంబు సుఖమని నిశ్చయింపక యొండు మార్గంబున సిద్ధి గలదని చూచి పరిభ్రమంబు నొందుచుండు.

దిః॥ 20

బులైన శ్రుతులందు గుణత్రయం బనురజ్జువునం బంధింపంబడిన యస్మ దాదులము ముకుదాత్రిటిచేఁ బశువు మనుష్యుల వశంబైన చందంబున నీశ్వరాజ్ఞం బ్రవర్తించుచుందుము. నరుండు సుఖదుఃఖానుభవంబులకు నీశ్వరాధీనుండు. నేత్రంబులు గలవానిచేతఁ దివియంబడిన యంధుండు నుంబోలె నీశ్వరుం డిచ్చిన సుఖదుఃఖంబు లనుభవించుచున్నవారము. స్వప్నంబునం గన్న పదార్థంబు మేల్కాంచి మిథ్యగాఁ దలంచిన కరణి మోక్షార్థియైన సుజ్ఞానవంతుండు ప్రాప్తసుఖదుఃఖంబు లనుభవించుచు దేహారబ్ధకర్మంబులం బాయనొల్లఁడు. వనవాసియైనను జితేంద్రియుండు గాకుండెనేని గామాదిసహితుండగుటం జేసి సంసార బంధంబులు [1]గలుగు. గృహస్థాశ్రమంబందు జితేంద్రియుండై యాత్మజ్ఞానంబుగల పురుషునకు మోక్షంబు సిద్ధించు. శత్రువుల గెలువ నిచ్ఛయించిన పురుషుండు దుర్గంబాశ్రయించి శత్రువుల గెలిచినమాడ్కి మోక్షార్థి యగు నీవు గృహాశ్రయుండవగుచు శ్రీహరి చరణారవిందంబు లను దుర్గంబాశ్రయించి యరిషడ్వర్గంబులం జయించి ముక్తసంగుండవై యీశ్వర కల్పితంబులగు భోగంబుల ననుభవించి ముక్తిం జెందుము.

పం. 11

విరక్తి.

1 సీ॥ నరనాథ! వినుము స్వ • ప్నంబు చందంబున
నజ్ఞానవిలసితం • బగుటఁ జేసి
తివిరి మిథ్యాభూత • దేహాదికమునకు
నరయ నివర్తనా • యాస మేటి
కని యంటివేనియు • నర్థంబు లేకున్న
నర్థినోపాదికం • బైన మనము
వాంఛతో స్వప్నము • వర్తింపఁ బురుషునిఁ
బూని జాగ్రద్బోధ • చే నుపాధి

1 సిద్ధిగలుగు

10 చ॥ నరులకు నేతపంబున న◆నంతసుఖంబులఁ బొందనౌను శ్రీ
కరమతి నాతపంబుఁ దగఁ◆గైకొని చేసిన బ్రహ్మసౌఖ్యముం
దిరముగఁగల్గువృద్ధులను◆ దీనులఁ బ్రోవుఁడు దుష్టవర్తనన్
జరుగుచునుండు కాముకుల◆ సంగతిఁ బోకుఁడు మీఁదఁ మేలగున్॥
షం॥ ప. 67

11 గీ॥ తనయులార వినుఁడు ◆ ధరలోనఁబుట్టిన
పురుషులకును శునక◆ములకు లేని
కష్టములను దెచ్చు ◆ గానఁ గామంబుల
వలన బుద్ధిసేయ◆వలదు మీరు॥ పం॥ ప. 66

12 క॥ కామోపభోగసుఖములు
వేమాఱును బురుషుఁ డనుభ◆వించుచు నున్నం
గామంబు శాంతిబొందదు
ధూమధ్వజుఁ డాజ్యవృష్టిఁ ◆ ద్రంగుడువడునే॥ న॥ ప. 582

13 క॥ ధర శునకభోగ్యమును నిహ
పరదూరమునైన తనువుఁ ◆ బాధేయముగా
నెరి నమ్మి వస్త్రమాల్యా
భరణంబు లలంకరించు ◆ పామరజనులన్॥ తృ॥ ప. 469

14 ఆ॥ వె॥ వివిధకామలోభ ◆ విషయలాలసు మత్తు
నపరిమత్తవృత్తి ◆ నంతకుండ
వైన నీవు వేళ ◆ నరసి త్రుంతువు నప్ప
మొదిగి మూషకంబు ◆ నొడియునట్లు॥ ద॥ ప. 1661

15 క॥ హరిమాయావిరచితమై
తరుణీరూపంబుఁదాల్చి ◆ ధరఁ బర్విన బం
ధురతృణపరివృతకూపము
కరణిఁ నదియు మృత్యురూప◆కంబగు మఱియున్॥
తృ॥ ప. 1019

16 క॥ ధీరతతో మత్పదసర
సీరుహసేవానురక్తి ◆ జెందినవార

5 వ॥ అనఘ! జితేంద్రియస్వరణులయ్యును జంచలమైన మానసం
బను తురంగంబు బోధమహి•తాస్త్రనివేశపుమాలి గ్రాల్చ న
ట్లనఁ గనియుంగఁబట్టను వ•లంచుచు ముక్తి కుపాయలాభమే
యనుమున తెలిసి న్వగల • నొందెదు నాత్మలు వారో తలంపగన్ ॥
ద॥ 1226

6 ఆ॥ వె॥ మానసంబు గట్టి • సుహితభోగంబులు
మాని యింద్రియముల • మదము లడఁచి
తపముఁ జేసి యింద్ర•తయుఁ గోరుఁగాని నీ
యమృతపదముఁ గోరఁ • దక్షుఁడీశ ! ద॥ 1364

7 తే॥ గీ॥ పుత్రదార గృహక్షేత్ర • భూరివిషయ
ఘనసుఖాసక్తుఁడగుచు నే • మనుజుఁడేని
నద్ధి భజియించువాఁడు భ•వాబ్ధిలోనఁ
బొంది యెన్నాళ్ళకును దరిఁ • జేరలేఁడు ॥ ఏ॥ ప. 1228

8 సీ॥ జనయిత్రి సత్యంబు • శౌచంబు దయయును
ధృతియు మౌనంబు బుద్ధియును సిగ్గు
క్షమయును యశమును • శమదమభగములు
మొదలుగాఁగల గుణంబులు నశించు
జనుల కసత్సంగ•మున ననియెఱిగించి
వెండియు నిట్లను వి•నుము మూఢ
హృదయులు శాంతి•విహీనులు దేహాత్మ
బుద్ధులు సంగనా•మోహపాశ
తే॥ గీ॥ బద్ధకేళీమృగంబుల•పగిదిఁ దగిలి
పరవశస్వాంతముల•శోచ్య భావులయిన
వారిసంగతి విడువంగ•వలయునందు
సంగనాసంగమము దోష•మందుగాన॥ తృ ప. 1008

9 క॥ చిరకాలతపమునైనను
హరియింపఁగనోపుఁ జిత్త•మని పెద్దలు న
మ్మరు జారులకును జార్వణి
కరణిని నడరించు మనసు•కామాదులకున్ ॥ పం॥ ప. 85

23 ఉ॥ కర్మవశంబునం జగము • గల్గును పొచ్చునడంగు [1] నన్నచో
గర్మము బుద్ధిఁజూడ జడ • కార్యము గాని ప్రపంచ కల్పనా
కర్మమునందు గర్తయనఁ•గా విలసిల్లఁగఁ జాల దీ జగ
త్కర్మక కార్యకారణము • గావున నీశుఁడు విష్ణుఁ డారయన్.
చ॥ ప. 581

24 ఉ॥ మచ్చిక వీరికెల్ల బహు • మాత్రము చోద్యము దేహి పుట్టుచు
న్జచ్చుచునుండఁ జూచెదరు • చావకమా నెడువారిభంగి నీ
చచ్చినవారి కేడ్చెదరు • చావును నొల్లక డాగవచ్చునే
యెచ్చటఁబుట్టె [1] నచ్చటికి • నేగుట నైజము ప్రాణికోటికిన్॥
స॥ ప. 46

25 ఉ॥ ఏను మృతుండ నౌదునని • యింతభయంబు మనంబులోపల
న్మానుము సంభవంబుగల • మానవకోట్లకుఁ జావు నిత్యమౌ
గాన హరిందలంపు మిఁకఁ • గల్గదు జన్మము నీకు ధాత్రిపై
మానవనాథ! పొందెదవు • మాధవలోక నివాససౌఖ్యముల్.
ద్వా॥ ప. 25

26 తే॥ గీ॥ కానవచ్చిన ఫలములు • గర్మమూల
ము లగుటనుఁజేసి సంసార•ములనుఁ జిత్త
మెపుడు వర్తించుచుండగా •నెఱుఁగలేవు
తత్త్వయోగంబు మిగుల ని•త్యంబటంచు॥ పం॥ ప. 158

27 క॥ చెడు కరులు హరులు ధనములు
చెడుదురు నిజసతులు సుతులు • చెడు చెనటులకున్
జెడక మను నెరసుగుణులకుఁ
జెడని పదార్థములు విష్ణు • సేవా నిరతుల్॥ అ॥ ప. 127

28 క॥ పలుపాటులఁ బడుజనులకు
నిల నొకచో నుండగలదె • యేరుల వెంటన్
గలసి చను మ్రాకులన్నియు
బలువెంటబఁ బోవుగాక • పాయకయున్నే॥ ద॥ ప. 203

1 సందులో 1 నచ్చోటఁదల చేగట

ల్నారీసంగము నిరయ
ద్వారముగా మనములందుఁ • దలవుదు రెందున్॥ తృ॥ ప. 1009

17 గీ॥ రత్నములు హేమములు ననుꞏరాగలీల
నమ్మకంబుల నీవల • నావల ఖున
భంగి నరులందు జీవుండు • పాత్రుఁడగుచు
నెలమిఁ దిరుగుచునుండు దా • నెందుఁజెడదు॥ ష॥ ప. 464

18 క॥ కలుగును వఱి లేకుండును
గల భూతము లెల్ల గాల•కర్మవశములై
నిలువఁడు ప్రకృతిం దద్గుణ
కలితుఁడాగాఁ డాత్మమయు డఁ•గమ్యుఁడు దలపన్॥ న. 50

19 క॥ పతులెవ్వరు సతులెవ్వరు
సుతులెవ్వరు మిత్రశత్రు • సుజనప్రియసం
గతు లెవ్వరు సర్వాత్మక
గతుఁడై గుణసాక్షియైన • ఘనుఁ డొక్కనికిన్॥ ష॥ ప. 466

20 క॥ పరులెవ్వరు దామెవ్వరు
పరికింపఁగ నేకమగుట • భావింపరు త
త్పరమజ్ఞానము లేమిని
బరులును మే మనుచుఁ దోఁచుఁ • బ్రాణుల కెల్లన్॥ స॥ ప. 69

21 క॥ పగతురఁ జెరిచితిననియును
బగతురచేఁ జెడితి ననియు • బాలుఁడు దలచున్
బగచెలుములు లేవాత్మకుఁ
బగచెలుములు కీలుకర్మ • బంధమునుండీ॥ ద॥ ప. 160

22 క॥ ఎవ్వఁడు సృజించుఁ బ్రాణుల
నెవ్వఁడు రక్షించుఁ ద్రుంచు • నెవ్వఁ డనంతుం
డెవ్వఁడు విభుఁ డెవ్వఁడు వాఁ డి
వ్విధమున [1] మనుచు బెనుచు • హేలారతుఁడై॥ స॥ ప. 48

---

1 మనుపుజనుపు

క్రిందింప విభవముల కా
నందింపఁ బ్రకామ వర్త • నంబున నధిపా ॥ న॥ ప. 440

36 సీ॥ అజినవల్కల దుకూ•లాంబరంబులుగట్టి [1]
యొండెఁ గట్టక యొండె • నుండుచుండు
నాందోళికారథ•హయనాగముల నెక్కి
రైన నెక్కకనైన • నరుగుచుండుఁ
గర్పూరచందన • కస్తూరికాలేప
మైన భూరజమైన • నలఁదికొందు
ధర్మశయ్యలనైన • బర్ణశిలాతృణ
భస్మంబులందైన • [2] బడుచునుండు
తే॥ గీ॥ మానయుక్తమైన • మానహీనంబైనఁ
దీయనైన మిగులఁ • దిక్తమైనఁ
గుడుతు సగుణమైన • గుణవర్జితంబైన
నల్పమైనఁ జాల • నధికమైన॥ న॥ ప. 438

37 క॥ లేదని యెవ్వరి నడుగను
రాదని చింతింపఁ బరులు • రప్పించినచోఁ
గాదని యెద్దియు మానను
ఖేదము మోదమును లేక • క్రీడింతు మదిన్ న॥ ప. 439

38 క॥ వ్యాప్తింబొందక యగపడఁ
బ్రాప్తంబగు లేశమైనఁ • బడి వేలనుచుం
దృప్తింజెందని మనుజుఁడు
సప్తద్వీపములనైన • జక్కంబడునే॥ అ॥ ప. 578

39 క॥ దేహము నిత్యము గాదని
మోహముఁ దెగఁగోసి సిద్ధ • ముఁ జీవర్తనుఁడై
గేహము వెలువడు నరుఁడు
త్సాహముతోఁ జెందు ముక్తి • సంపద ననఘా ॥ ప్ర॥ ప. 316

1. యైన గట్టకయైన యుండుచుండు ... 2. బండుచుండు

29 క॥ తన పుత్త్రమిత్త్రముఖరులఁ
దనుపక చూడకయ వారు • దరిగి నశింప
న్మనుచు గృహమేధియాశ్రమ
మునమనుండెడి వానికొక్క • మోదముగలదె॥ ద॥ ప. 205

30 ఆ॥ వె॥ ధనము వీధిఁ బడిన • దైవవశంబున
నుండు, బోవు మూల•నున్ననైన;
యడవి రక్షలేని • యబలుండు వర్ధిల్లు
రక్షితుండు మంది•రమునఁ జచ్చు॥ స॥ ప. 49

31 క॥ జననీ జనకులఁ బాసియు
ఘనవృకముల బాధబడకఁ • గడుబిన్నలమై
మనియెద మెవ్వఁడు గర్భం
బున [1]మనుఁ బోషించె వాఁడె • పోషకుఁ డనిన్॥ స॥ ప. 47

32 క॥ రక్షకులు లేనివారల
రక్షించెద ననుచుఁ జక్రి • రాజై యుండన్
రక్షింపు మనుచు నొకనరు
నక్షముఁ బ్రార్థింపనేల • నాత్మజ్ఞులకున్॥ ద్వి॥ ప. 22

33 క॥ అజగరమును జుంటీగయు
నిజగురువులఁ గాఁదలచి • నిశ్చింతుఁడనై
విజనస్థలిఁ గర్మంబుల
గజిబిజి లేకున్నవాఁడ • గౌరవ వృత్తిన్॥ స॥ ప. 487

34 మ॥ సరఘుల్గూర్చిన తేనె మానవులకు • స్వంప్రాప్తమైనట్లు లో
భగతుల్గూర్చిన విత్తము ల్పరులకుం • బ్రాపించుఁ బ్రాప్తాశియై
తిరుగంబోనిమహోరగంబుబ్రదుకున్ • దీర్ఘాంగమైయుండియున్
[2] జిరకాలంబును వానివర్తనములం • జింతించి యేకాంతినై॥
స॥ ప 436

35 క॥ నిందింప, బరుల నెన్నఁడు
వందింప ననేక పీడ • వచ్చిన మదినా

1. మను 2 జిరకాలంబగు,

తే॥ గీ॥ విషయ సంబంధ జన్యమై • వెలయుసుఖము
వారికి నిరయమందును • వగలు దేవ
భూరిసంసారతాప ని•వారగుణ క
థామృతపూర్ణ యీశ మా • ధవ ముకుంద॥ చ. ప 283

2 సీ॥ యజ్ఞాదికములందు • నామ్నాయములయందుఁ
దఱుచుగాఁ దత్త్వవా • దంబు లేదు
స్వప్నంబు లఁగదుల • సౌఖ్య మాకారంబు
నందుల నిత్యమై • యంత లేని
యట్టిచందమున వే • దాంత వాక్యంబులు
దత్త్వంబు నెఱిగించి • తలఁగుఁగాని
నిత్యంబులై యుండ•నేరవు పురుషుని
చిత్తంబు గుణములఁ • జెంది యెంత

తే॥ గీ॥ కాలముండును మఱి యంత • కాలమందు
నరయ విజ్ఞాన కర్మేంద్రి•యములచేత
మఱిగి ధర్మంబు మఱి యధ•ర్మంబునట్లు
దరిలి పుట్టించుచుండు స•త్యంత మహిమ॥ పం 152

3 క॥ ఏరీతిఁ గడవ నేర్తురు
క్రూరులు బహుదుఃఖ రోగ •కుత్సిత బుద్ధు
ల్నీరసులు నరులు గావున
నారయ సుజ్ఞాన బుద్ధి • నానతియీవే॥ ఏ॥ ప. 40

4 క॥ ఏభక్తి భవద్గుణ పర
మై భవపాప ప్రణాశ • మై ముక్తి శ్రీ
లాభము రయమునఁ జేయునొ
యాభక్తి విధంబుఁ దెలియ • నానతియీవే॥ తృ॥ ప. 876

5 ఉ॥ వేదనధూశిరో మహిత • వీధుల జాల నలంకరించు మీ
పాదసరోజయుగ్మము శు•భస్థితి మాహృదయంబులందు ని
త్యోదిత భక్తిమైఁ దగిలి•యుండు నుపాయమెఱుంగఁ బల్కు దా
మోదర! భక్తదుర్భర మ•హోదధితారణ! సృష్టికారణా!
ధ॥ ప. 763

40 ఆ॥ వె॥ విషయ సక్తులయిన • విబుధాహితులతోడి
మనికివలదు ముక్తి • మార్గవాంఛ
నాదిదేవు విష్ణు • నాశ్రయింపుడు ముక్త
సంగ జనులఁగూడి • శైశవమున॥ స॥ ప. 216

41 మత్తే॥ ఎండమావులవంటి భద్రము • లెల్ల సార్థము లంచు మ
ర్త్యుండు రోగనిధాన దేహము • తో విరక్తుఁడు గాక యు
ద్దండమన్మథ వహ్నినెప్పుడు • దప్తుఁడై యొకనాడుఁ జే
రండు పారము దుష్టసౌఖ్యప • రంపరా క్రమణంబునన్ స॥ ప. 358

42 క॥ విత్తము సంసృతి పటలము
వృత్తము కామాదివైరి • వర్గంబుల నేఁ
డిత్తము చిత్తము హరికినిఁ
జొత్తము నిర్వాణపదము • శుభమగు మనకున్ స॥ ప. 249

42 చ॥ ఎల్లశరీరధారులకు • నిల్లను చీకటినూతిలోపలం
దెల్లక వీరు నే మను మ • తిభ్రమణంబున భిన్నులై ప్రవ
ర్తిల్లక సర్వము న్నతని • దివ్యకళామయమంచు విష్ణునం
దుల్లముఁ జేర్చి తా రడవి • నుండుట మేలు నిశాచరాగ్రణీ॥
స॥ ప. 142

3 భక్తి

1 సీ॥ మహితాత్మ మఱి జన్మ • మరణ ప్రణాశన
హేతు భూతుండవు • నిద్ధకల్ప
తరువవు నగునిన్నుఁ • దగ సేవ్య దేనేమి
పూని సేమాయా వి • మోహితాత్ము
లగుచు ధర్మార్థ [1] కా • మంబులకొఱకుఁ దా
మర్చింపుచుం ద్రిగు • ణాభమైన
కీహాపభోగ్యమై • దీపించు సుఖముల
వెనయంగ మది [2] నిచ్ఛ • యింతు రట్టి

(1) కామాదులకొఱకుఁగా భజియించుచును గుణప్రభవమైన (2) లోన సెంతుర ట్టి

10 క॥ ఇంతయును దథ్యమని మది
నెంతయుఁ దెలియంగలేరు • హీనాత్ములు దు
ర్దాంతతర ఘటిత మాయా
క్రాంతాత్యంత ప్రకాశ • గౌరవ జడులై॥ ష॥ ప. 183

11 క॥ హరిభక్తిచేతఁ గొందఱు
బరిమార్తురు మొదలుముట్ట • పాపంబుల ని
ష్ఠురతర కరముల సూర్యుం
డరుదుగఁ బెనుమంచు పించ • మడఁచిన భంగిన్॥ ష॥ ప. 53

12 ఉ॥ కొందఱు పుణ్యవర్తనులు • గోపకుమారపదారవిందజా
నంద మరందపాన కల • నారత షట్పదచిత్తులౌచు గో
విందపరాయణుల్ విమల • వేషులు దోష మడంతు రాత్మలం
జెందిన భక్తిచేత రవి • చేకొని మంచునడంచు కైవడిన్॥
ష॥ ప. 52

13 మ॥ ఒకనాఁ డెవ్వనిపేరు కర్ణములలో • నొయ్యారమై సోకిన
న్సకలాఘంబులు పల్లటిల్లి తొలఁగు • న్సభ్రాంతితో నట్టి స
త్సుకరు న్మంగళతీర్థపాదు హరి వి • ష్ణు న్దేవదేవేశు దా
నకలంకస్థితి గొల్చు భక్తులకు లే • దడ్డంబు రాజాగ్రణీ! న। 142

14 క॥ జ్ఞానులచే మానులచే
దానులచే యోగసంవి • ధానులచేత
న్బూని నిబద్ధుం డగునే
శ్రీనాథుఁడు భక్తియుతుల • చేతంబోలెన్ ద॥ ప. 391

15 క॥ ఘనదుఃఖ హేతుకర్మం
బును దత్ప్రతికార కర్మ • మును నివియు మాయా
జననము లగుటను బురుషుఁడు
గనుఁ గలలో దోఁచినట్టి • కలచంగమునన్ చ॥ ప. 862

16 క॥ జగదేకనాథుగుణములు
మిగులగ సంస్మరణతోడ • మీఱినభక్తిన్

6 సీ॥ అరయంగ నెవ్వని • కలవిగానట్టి యీ
సలలిత మానుష•జాతిఁ బుట్టి
యాత్మతత్త్వజ్ఞాన • హేతుఁడైన వానికి
గలుగునే యందు సు•ఖం బొకింత
తెలియఁ బ్రవృత్తి ని•వృత్తి మార్గంబుల
2 సుఖదుఃఖ చయముల • సొరది దెలిసి
పనిచెడి సంకల్ప • ఫలమూలమునఁ బాలు
కను సుఖదుఃఖ మో•క్షములకొఱకు

తే॥ గీ॥ దంపతీ క్రియామ•తంబు వర్తింతురు
దాన మోక్షమేలఁ • దక్కియుండు
సఖిల దుఃఖహేతు • వైన యీకర్మంబు
నెఱిఁగి నన్నుఁ దలఁప •రిచ్ఛలోన॥ ష॥ ప. 483

7 క॥ సమధికనిష్ఠం గృతయో
గమున న్నన్యస్త సకల •కర్ముఁడవై మో
హముఁ బాసి భక్తిచే మో
క్షమునకు 2 భజియింపు నను వి•కారరహితుఁడై॥ తృ॥ ప. 861

8 తే॥ గీ॥ వనతటాకోపనయన వి•వాహ దేవ
భవన నిర్మాణ భూమ్యాది • వివిధదాన
జపతపోవ్రత యోగ య•జ్ఞముల ఫలము
మామక స్తవఫలము స•మంబుగావు॥ తృ॥ ప. 329

9 తే॥ గీ॥ ఏది జపియింప నమృతమై • యొసఁగుచుండు
నేది సద్ధర్మ పథమని • 3 యెఱుఁగఁ దగిన
దది యొ సద్భక్తి యోగంబు • 4 నావహించు
మహార్తివంతంబుతో హరి•కీర్తనంబు॥ ష॥ ప. 180

(1) సుఖమును దుఃఖంబు (2) భజియింపు వివిక్తకాననము:దు
(3) యొన్నఁబడున్ (4) నలవరించు

21 మ॥ సముద్రై స్నేహముచే సుతత్త్వమును విశ్వాసంబుచేత స్సఖి
త్వముచాలన్ హితవృత్తిచేతను సుహృత్త్వంబు స్సుమంత్రోపదే
శముచేత న్నిజదేశికుండనఁగ నిచ్చ ల్వ్యాజ్యుఁడౌ నిష్టదై
వమునై వారికి కాలచక్రభయము ల్వారింపుదుం గావునన్
తృ॥ ప. 884

22 క॥ హేయగుణరహితుఁడనఁగల
నాయందలి భక్తిలక్షణముఁ దెలిపితి న
న్యాయక నిర్హేతుకముగఁ
జేయు మదీయ ప్రైతైకచిరతరభక్తిన్ తృ॥ ప. 957

23 శా॥ మనుసుతమద్గుణ శ్రవణమాత్ర లభించినయట్టి భక్తిచే
ననఘుఁడ సర్వశోభన గుణాశ్రయుఁడ స్పరమేశ్వరుండనై
తనరిన నన్నుఁజెందిన యుదాత్త మనోగతు లవ్యయంబులై
వననిధిగామిన్యైన సురవాహినిఁబోలి ఫలించు నిమ్ములన్
తృ॥ ప. 956

24 వ॥ నిష్కామములైన మదీయ భక్తులకు నట్టిభక్తియోగంబు సాలోక్య సార్ష్టి సామీప్య సారూప్య సాయుజ్యంబులకు సాధనంబు గావున మహాత్ములగువారు దమ మనోరథ ఫలదాయకంబులైనను మదీయ సేవావిరహితంబులైన యితర కర్మంబుల నాచరింప నొల్లరు. దీని నాత్యంతిక భక్తియోగంబని చెప్పుదురు. సత్త్వరజస్తమోగుణ విహీనుండైన జనుండు [1] మత్స్వరూపంబుఁ బొందునని చెప్పి మఱియు నిట్లనియె.
తృ॥ ప. 958

25 తే॥ గీ॥ గుణత రానేక కల్యాణగుణ విశిష్టుఁ
డనఁగనొప్పిన ననుఁబొందు నండఁగొనక
పవనవశమునఁ బుష్పాల పరిమళంబు
ఘ్రాణమున నావరించిన కరణి మెఱసి॥ తృ॥ ప. 968

26 ఆ॥ వె॥ నాకు మేలుఁగోరు [2] నాథభక్తుఁడగువాఁడు
భక్తజనులకేను పరమగతియు

(1) మద్బియూనాకారం (2) నాథభక్తులకు గాను

బగలును రాత్రియు సంధ్యలు
దగిలి జితేంద్రియులు నైన • తపసులు ధాత్రిన్ ఏ॥ ప. 33

17 చ॥ అమలినభక్తిఁ గొందఱు మ•హాత్ములు మచ్చరణారవిందయు
గ్మము హృదయంబున న్నిలిపి • కౌతుకులై యితరేతరానులా
పముల మదీయ దివ్యతను • పౌరుషము ల్గొనియాడుచుండి మో
క్షము మదిఁ గోరనొల్ల రని•శంబు మదర్పిత సర్వకర్ములై॥
తృ॥ ప. 879

18-సీ॥ పరికింపఁ గొందఱు • భాగవతోత్తముల్
ఘనతకెక్కిన పురా•తనములైన
జారుప్రసన్న వ•క్త్రారుణ లోచన
ములు గల్గి వరదాన • కలితములుగఁ
దనరు మద్దివ్యావ•తార వైభవములు
మది నొప్పఁ దనురాగ • మహిమఁ జేసి
యనుభవింపుచుఁ దదీ • యాలాపముల సన్ను
తింపుచుఁ దివుటఁ ద•ద్దివ్య విలస

తే॥ గీ॥ దవయవోదార సుందర • నవవిలాస
మందహాస మనోహర • మధురవచన
రచనచే నపహృతమనః •ప్రాణు లగుచు
నెలమి నుందురు నిశ్శ్రేయ•సేచ్ఛలేక॥ తృ॥ ప. 880

19 మ॥ కణక స్వారలు వెండి మోక్ష నిరపే•క్షస్వాంతులైయుండి దా
మణిమాద్యష్ట విభూతిసేవితము ని•త్యానంద సంధాయమున్
గణనాతీతము నప్రమేయము సమ•గ్రశ్రీకము న్సర్వల
[1] క్షణసంయుక్త వికుంఠలోక పదవిం•గైకొందు రత్యున్నతిన్
తృ॥ ప. 881

20 క॥ తనరుదు రప్పుణ్యాత్ములు
జనయిత్రి మదీయ కాల • చక్రగ్రసనం
బును బొందక నిత్యంబగు
ననుపమ సుఖవృత్తినుందు • రది యెట్లనినన్ తృ॥ ప. 888

(1) క్షణయుక్తంబుననైన మోక్షపదవిం

31 క॥ వర్ణాశ్రమధర్మంబుల
నిర్ణయ కర్మములఁ జెడక • నిఖిలజగత్సం
పూర్ణుఁడు హరి యను నాతఁడె
వర్ణింపఁగ భాగవతుఁడు • వసుధాధీశా! ఏ॥ ప. 47

32 తే॥ గీ॥ సర్వభూతమయుండైన • సగసిజాక్షుఁ
డతఁడె తన యాత్మయందుండు • ననెడివాఁడు
శంఖచక్రధరుండంచుఁ•జనెడువాఁడు
భక్తిభావాభిరతుఁడువో • భాగవతుఁడు ఏ॥ ప॥ 46

33 సీ॥ ధరలోన బ్రహ్మంబు • దపమున దానంబు
లను గృహధర్మంబు•లను జలాగ్ని
సోమసూర్యుల చేత • శ్రుతుల చేనైనను
బరమభాగవతుల • పాదసేవఁ
బొందినమాడ్కిని • బొందంగరాదని
పలుకుదు రార్యులు • పరమమునులు
ఘనతపోబాహ్య సౌ•ఖ్యములకు విముఖులు
నై పుణ్యులు హరిగు•ణానువాద

తే॥ గీ॥ మోదితాత్ములు నగు బుధ•పాదసేవ
ననుదినంబును జేసిన • నంతమీఁద
మోక్షమార్గంబునకును బ•ద్ధాత్మునందుఁ
[1] బట్టుపడియుండు నెప్పుడు • పరగబుద్ధి ప. 160

34 మ॥ కమలాధీశ్వర [2] తావకీనవర భక్త • వ్రాత సంసర్గలే
శముతోఁడక్ సరిగాఁ దలంప మెలమిక్ • స్వర్గాపవర్గాది సౌ
ఖ్యములన్న న్వినుమానుషంబు లగు నీ • కామంబులం జెప్పనే
ల [3] మునీంద్రస్తుత పాదపద్మ సుజనా•లాపాను మోదాత్మకా!
చ॥ ప. 929

35 చ॥ హరివిముఖాత్ము లన్య[4] విష•యాదృతచిత్తులఁ బాపవర్తులు
న్నిరయ నిపాత హేతువున • నింద్యచరిత్రములైన దుష్కథా

---

(1) బట్టుబుద్ధి నెపుడు భక్తిగలిగి (2) తావకీన పద. (3) మునిపుస్తుత
(4) విషయాస్పృహాచిత్తులు

భక్తుఁ డొందుఁజనినఁ • బఱతెంతు వెనువెంట
గోవు వెంటఁ దగులు • కోడె భంగి॥ న॥ ప. 119

27 చ॥ చలమున బుద్ధిమంతులగు • సాధులు నాహృదయంబులీల దాం
గిలి కొనిపోవుచుండుదు ర•కిల్బిషభక్తిలతాచయంబులె
న్నిలువఁగఁ బట్టికొట్టుదురు • నేరుపుతో మనగుంభితై నడి
న్వలలకుఁజిక్కి భక్తజన•వత్సలతం జనుచుందుఁ దాపసా॥
న॥ 118

28 క॥ హరిభక్తులతో మాటలు
ధర నెన్నఁడుఁ జెడని పుణ్య•ధనముల మూట
ల్వరముక్తికాంత తేటలు
నరిషడ్వర్గంబు చొరని • [1]యరుగుల కోటల్॥ ప॥ ప 158

29 క॥ భగవద్భక్తులు సుజనులు
దగవెఱఁగి పరోపకార • తాత్పర్య వివే
క గరిష్ఠులై చరింతురు
జగతిం బెంపొంది వృష్ణి•సత్తమ! యెందుఁ॥ ద్వా॥ 166

30 సీ॥ శ్రుత్యంత విశ్రాంత • సత్యానుక్రమణీయ
భగవత్ప్రసంగతుల్ • భాగవతులు
సకలసన్ముఖయోగి•జన సదానందైక
పరమభాగ్యోదయుల్ • భాగవతులు
కృష్ణపదధ్యాన • కేవలామృతపాన
పరిణామయుతులు శ్రీ•భాగవతులు
బహుపాతకానీక • పరిభవ ప్రక్రియా
పరుషాగ్ర్యమూర్తులు • భాగవతులు

తే॥ గీ॥ భావతత్త్వార్థవేదులు • భాగవతులు
బ్రహ్మవాదానువాదులు • భాగవతులు
సిరులు దనరంగ నెన్నఁడుఁ • జేటులేని
పదవినొప్పారువారుపో•భాగవతులు. ష॥ ప. 186

---

1 యరుదగు కోటల్

కానరు విష్ణుంబొందరంట • గందు రకించన వైష్ణవాంఘ్రిసం
స్థాన రజోభిషిక్తులగు • సంహృతకర్ములు దానవేశ్వరా! స॥ 182

40 చ॥ హరిం బరమేశుం గేశవు న •నంతు భజింపంగ ధర్మతత్త్వ ధీ
పరిణతి సాధనంబగు స్వ• భావముం దాల్చిన యట్టి మర్త్యులా
సరసిజనేత్రుమాయను భ్ర•శంబుగ మోహితులై తదంఘ్రిపం
కరుహము లర్థిమైం గొలువం • గానమిం బొంధరు తత్పదంబునుఙ్
తృ॥ ప. 511

41 చ॥ పురుషభవంబునొందుట య•పూర్వముజన్మములందునందు భూ
సురకులమందు బుట్టుటది •చోద్యము లిట్లగుట న్మనుష్యుల
స్థిరమగు కార్య దుర్దశల • చేత నశింపక విష్ణుసేవనా
పరతందనర్చి నిత్యమగు•భవ్యపథంబును బొందుటొప్పదే॥ద్వి॥ 215

42 క॥ అరుదుగ నరహరి భక్తిం
బొరయని యాపురుష సుకృత•పుంజంబులు వే
మరుం బుణ్యుం జేయనేరవు నరవర!
మధుఘటముం బెక్కు • నదులుం బోలెఙ్॥ ష॥ ప. 57

43 చ॥ జగదధినాథుండైన హరి • సంతతలీలల నామరూపముల్
దగిలి మనోవచోగతులం • దార్కికచాతురి యెంతగల్గినఙ్
మిగిలి కుతర్కవాది దగ • [1]మేరలుచేసి యెరుంగనేర్చునే
యగణిత సర్గనక్రమము నజ్ఞుండెటింగి నుతింపనోపునే॥ ప్ర॥ ప. 70

44 క॥ యుక్తిం దలంప భక్త్యుద్వృతి
రిక్తములైనట్టి యితర • దృఢ కర్మంబుల్
ముక్తిదములైన మాపద
భక్తులు దత్కర్మములను • బాటింప రిలఙ్॥ తృ॥ ప. 548

45 సీ॥ చర్చింప నరుల కీ • జన్మకరాత్మయుర్మ
నో వచనంబుల • దేవదేవుం
డఖిల విశ్వాత్మకుం • డైన గోవిందుండు
విలసిల్లు భక్తి సే•వింపంబడిన

(1) మేరలు

నిరతిఁ జరించువారలును ♦ నేరరు పొందఁగ నిందిరామనో
హరచరణారవింద భజ♦నాత్మకు లుండెడు గొంది నారయన్.
తృ॥ ప 509

36 చ॥ వనముల ముక్తసంగు లగు♦వారు నుతింపఁ దనర్తు నీవు గా
వున నిల పుణ్యతీర్థముల ♦ నొప్ప బునీతము సేయఁబూని య
ర్థిని బదచారులై ధరఁ జ♦రించు భవత్పదభక్తసంగమం
బనుపమ భూరి సంసృతిభ♦యస్థుని బుద్ధి రుచింపకుండునే?
చ॥ ప. 931

37 సీ॥ దనుజారి లీలావ♦తారంబులందలి
శౌర్యకర్మంబులు ♦ సద్గుణములు
విని భక్తుఁడగువాఁడు ♦ వేడ్కతోఁ బులకించు
గన్నుల హర్షాశ్రు♦కణము లొలుక
గద్గదస్వరముతోఁ ♦ గమలాక్ష వైకుంఠ
వరద నారాయణ ♦ వాసుదేవ
యనుచు నార్తిలి పాడు ♦ నాడు నాక్రోశించు
నగుఁ జింతనము సేయు ♦ నతి యొనర్చు

తే॥ గీ॥ మఱలుకొనియుండుఁ దనలోన ♦ మాటలాడు
వేల్పు సోకిన పురుషుని ♦ వృత్తిఁ దిరుగు
బంధములు వాసి యజ్ఞాన ♦ పటలిఁ గాల్చి
విష్ణుఁ బ్రాపించు దుది భక్తి♦ విపశుఁడగుచు స॥ ప. 240

38 చ॥ నిరతముఁ దావకీన భజ ♦ నీయపదాబ్జసుగంధ [1] లబ్ధి నె
వ్వరి మదినొందఁగాఁ గలుగు ♦ వారలు దత్ప్రియ మర్త్యదేహము
న్గరముఁ దదీయదారసుత ♦ కామసుహృద్గృహ బంధువర్గము
న్మఱతురు విశ్వతోముఖ ర♦మాహృదయేశ! ముకుంద! మాధవా
చ॥ ప. 286

39 ఉ॥ కానని వాని నూఁతఁగొని ♦ కానని వాఁడు నభీష్టవస్తువు
ల్గానని భంగిఁ గర్మములు ♦ గైకొని కొందఱు కర్మబద్ధులై

(1) ఉబ్బుటెవ్వరికి

50 క॥ పూనిన తద్భక్తి సమీ
హీనగతిం దెలియ నఘ • చిరవైరాగ్య
జ్ఞానజనకమగు భక్తిని
ధానము గోవిందపరక•థాశ్రియ మగుటన్॥ చ॥ ప. 366

51. చ॥ అనుపమభక్తి నెవ్వని ప•దాంబుజమూలము మందిరంబుగా
ననయముఁ బొందువాఁడు నిహి•తాఖిలభూరిమనోమలుండు స
ద్విసుత విరక్తిబోధధృతి • వీర్యవిశేష [1]సమన్వితుండు దా
ననఁదగి భూరిసంసృతి మ•హాత్తర దుఃఖమునందఁ డెన్నఁడున్॥
చ. ప. 578

52. చ॥ నరునకు నాత్మదేహజ గు•ణంబులఁ బాపఁగనోవు పంకజో
దర చరణారవిందమహి•త స్ఫుట భక్తియ యింద్రియంబు లీ
శ్వరవిషయంబులైన మది • సంచిత నిశ్చలతత్త్వమైనచో
సరసిజనేత్రు కీర్తనమె • చాలు విపద్దశలం జయింపగన్॥
తృ॥ ప. 248

53. మ॥ అరిషడ్వర్గ మహోర్మినక్ర నికర •వ్యాకీర్ణ సంసార సా
గర మజ్జోదర [2]కీర్తనాద్యుఁ డుపసాం•గత్వంబునం బాసి తా
మరు దారంగ నఘాపహప్రకటయో•గాది క్రియాయుక్తిచేఁ
దరియింప న్మదిఁగోరువారలకు దు•ర్గాంతంబగున్ గావునన్॥
చ॥ ప. 680

54. శా॥ అంధేందూదయముల్మహాబధిర శం•ఖారావముల్మూక స
ద్గ్రంథాఖ్యాపనము ల్నపుంసక వధూ•కాంక్ష ల్కృతఘ్నావలీ
బంధుత్వంబులు భస్మహవ్యములు లు•బ్ధద్రవ్యముల్ క్రీడ స
ద్గ్రంథంబుల్ హరికీర్తివర్జితుల రి•క్తవ్యర్థ సంచారముల్॥
స॥ ప. 168

55. శా॥ అజ్ఞుల్గొందరు మేము దామనుచు మా•యంజెంది సర్వాత్మకుం
[3]ప్రజ్ఞాలభ్యు వరాన్వయ క్రమముల •న్భాషింపఁగానేరరా

(1) మనీషవంతుఁడున్ (2) కీర్తనాదరణ, (3) లబ్ధ దురన్వయ

నవియపో జన్మ క•ర్మాయుర్మనో వచ
: నములను ధరణి నె•న్నంగఁదగును
వనరుహనాభ సే•వా రహితములైన
జననోపనయన దీ•క్షాకృతంబు
తే॥ గీ॥ లయిన జన్మంబులేల దీ•ర్ఘాయువేల
వేదచోదితమగు కర్మ•వితతియేల
జపతపశ్శ్రుతవాగ్విలా•సంబులేల
మహిత నానావధాన సా•మర్థ్యమేల? చ॥ ప. 952

46 వ॥ మఱియు హరివిరహితంబైన యింద్రియపాటవంబు నిపుణమైన బుద్ధియు బ్రాణాయామాది యోగంబు దేహాది వ్యతిరిక్తాత్మజ్ఞానంబు సన్న్యాసాధ్యయనంబులు దక్షిణ వ్రతవైరాగ్యాది శ్రేయస్సాధనంబులు నేల? సర్వేశ్వరుండు సమస్తశ్రేయస్స్వరూపుండు సమస్తశ్రేయోవధి భూతుండు సర్వభూతావాసుండు సర్వభూతాత్మప్రదుఁడు సర్వభూత ప్రియుండు సర్వవ్యాపకుండును గావున, చ॥ ప. 958

47 చ॥ అకుటిలభక్తిఁ గేశవ స•మర్పణ బుద్ధిఁ గ్రతుక్రియ లొన
ర్పక విపరీతులై యమక•రాసులు దంచి ఫలంబు నంద గా
నక చెడురీతి నూరక ధ•నవ్యయమాటయెకాని మోక్షదా
యక మగుచున్న తత్ఫలము • నందరు విష్ణుపరాఙ్ముఖక్రియల్
తృ॥ ప. 401

48 ఉ॥ కావునఁ గీర్తనీయ గత•కల్మషమంగళ తీర్థకీర్తి ను
శ్రీవిభవప్రశస్త సుచరి•త్రుఁడవైన భవత్పదాబ్జసే
వావిమలాంతరంగ బుధ•వర్గ మనర్గళభంగి నన్యము
న్భావమునం దలంచునె కృ•పాగుణభూషణ పాపశోషణా!
తృ॥ ప. 549

49 మ॥ తనుహృద్భాషలసఖ్యము న్శ్రవణము న్• దాసత్వము న్వందనా
ర్చనము న్సేవయు నాత్మలో నెఱుకయు న్• సంకీర్తన ల్చింతనం
బను నీతొమ్మిది భక్తిమార్గముల స•ర్వాత్ము న్హరి న్నమ్మి స
జ్జనుఁడై యుండుటభద్రమంచుఁదలఁతున్•సత్యంబు దైత్యోత్తమా!
ష॥ ప. 167

స్థితి నొప్పారెడి [1]పాదపద్మయుగళీ • సేవాభిపూజాసమ
ర్పిత ధర్మ్మండగువానిభంగి ననురా•రి! దేవచూడామణీ !
తృ॥ ప. 302

62. క॥ ధీమహిత భవన్మంగళ
నామస్మరణానుకీర్త•నము [2]గలవారల్
శ్రీమంతు లగుదు రగ్ని
ష్టోమాది కృదాళికంటె • శుద్ధులు దలఁపన్॥ తృ॥ ప. 1035

63. మ॥ అమలజ్ఞానసదానధర్మరతిస•త్యక్షాంతి నిర్మత్సర
త్వములన్యజ్ఞతపోనసూయలఁ గడున్ • దర్పించు ధాత్రీసురో
త్తముకంటెన్న శ్వపచుండుముఖ్యుడుమనో•ర్థప్రాణవాక్కర్మము
ల్సమతన్నిన్ను నయించెనేని [3]భగవ•త్సంతోష కుండౌఁ దుదిన్॥
స॥ ప. 351

64 క॥ ధర సాధులు విమలాంతః
కరణులు భగవద్గుణాను•కథనశ్రవణ
స్ఫురితస్వాంతులు ననఘులు
[4]వరధిషణులునైన భాగ•వతజనసభలన్॥ చ॥ ప. 368

65 క॥ సరసౌదారమహాత్మ్య ము
ఖరితములగు మధువిరోధి • కమనీయగుణో
త్కరసురుచిర చరితామృత
పరిపూరితవాహినులను • బరమప్రీతిన్॥ చ॥ 369

66 క॥ మన మలరఁగ శ్రోత్రాంజలు
లను బానముసేయు పుణ్యు•లకు క్షుత్తృష్ణా
ఘనభయ శోకవిమోహము
లనయంబును సోకకుండు •నవనీనాథా! చ॥ ప. 370

67 సీ॥ నీగృహాంగణభూమి •నిటలంబు మోపంగ
మోదించి నిత్యంబు • మ్రొక్కడేని

---

(1) నీపదాబ్జయుగళీ (2) గలహీనల్ (3) నిజవంశశ్రీకరుండౌ దుదిన్
(4) వరమతులున్నయిన భాగవతనిలయములన్

జిజ్ఞాసాపథమందు మూఢులుగదా • చింతింప బ్రహ్మాది వే
దజ్ఞు ల్దత్పరమాత్ము విష్ణు నితరు •ల్దర్శింపఁగా నేర్తురే? స॥ 148

56. మ. తపము న్వంశము తేజముల్ శ్రుతము సౌం•దర్యంబు నుద్యోగము
న్నిపుణత్వంబుఁ బ్రతాపపౌరుషములు•న్నిష్ఠాబల ప్రజ్ఞలున్
జప [1]హోమంబులు చాల • వీశ్వర భవత్సంతుష్టికై దంతియూ
థపు చందంబున భక్తి సేయవలయుం • దాత్పర్య సంయుక్తుఁడై॥
స॥ ప. 350

57. క॥ చాలదు భూదేవత్వము
చాలదు దేవత్వ మధిక • శాంతత్వంబున్
జాలదు హరి మెప్పింప వి
శాలోదర్యములార! భక్తి • చాలినభంగిన్॥ స॥ ప. 244

58. క॥ చిక్కఁడు వ్రతములఁ గ్రతువులఁ
జిక్కఁడు దానముల శౌచ • శీల తపములం
జిక్కఁడు వృత్తిని, భక్తినిఁ
జిక్కినక్రియ నచ్యుతుండు • సిద్ధము సుండీ॥ స॥ ప. 248

59. క॥ దంతిపురనాథ! విను మొక
మంతన మెఱిఁగింతు శమద•మంబులు నంహో
వంతు శుభవంతుఁ జేయవు
కంతునిగురుభక్తి ముక్తి • గలిగించుగతిన్॥ ష॥ ప. 54

60. మ॥ ఉపవాసవ్రతశౌచ శీల మఖ సం•ధ్యోపాస నాగ్ని క్రియా
జపదానాధ్యయనాది కర్మముల మో•క్షప్రాప్తి సేకూర ద
చ్చపుభక్తిన్ హరి బుండరీకనయనున్ • సర్వాతిశాయిన్ రమా
ధిపుఁ బాపఘ్నుఁ బరేశు నచ్యుతుని న•ర్థిన్ గొల్వ లేకుండినన్॥
ద్వా॥ ప. 216

61. మ॥ క్రతుదానోగ్రతపస్సమాధి జపస•త్కర్మాగ్ని హోత్రాఖిల
వ్రతచర్యాదుల నాదరింప వఖిల • వ్యాస్తపారపారాయణ

(1) యాగంబులు,

72 సీ॥ హరికి నర్థముఁ బ్రాణ ♦ మర్పితంబుగనుండు
వాని కైవల్య మె♦వ్వనికిలేదు
వనజలోచను భక్త ♦వరుల సేవించిన
వాని కైవల్య మె♦వ్వనికిలేదు
వైకుంఠ నిర్మల ♦ వ్రతపరుండైనట్టి
వానికైవల్య మె♦వ్వనికిలేదు
నగసిజోదరుకథా♦శ్రవణలోలుండైన
వానికైవల్య మె♦వ్వనికిలేదు

తే॥ గీ॥ లేదు తపముల బ్రహ్మచ♦ర్యాదినియతి
శమదమాదుల సత్య శౌ♦చముల దాన
ధర్మమఖముల సుస్థిర ♦స్థానమైన
వైష్ణవజ్ఞానజనిత ని♦ర్వాణపదము॥ ష॥ ప. 55

73 చ॥ మఱియు సరోరుహోదరుని ♦ మంగళదివ్యకథానులాప ని
ర్భరపరితోష బాష్పకణ ♦బంధురచారుకపోల గద్గద
స్వర పులకీకృతాంగు లగు ♦ వారలు నిస్పృహచిత్తు లత్యహం
కరణవిదూరులుఁ దురు సు♦కర్ములునుండెదు పుణ్యభూములన్॥
తృ॥ ప. 512

74 చ॥ ఎనసిన భక్తియోగమున ♦నే భవదీయ పదాబ్జమొందఁగా
ననయముఁ గోరువాఁడు చటు♦లాగ్రహ భీషణవీర్య శౌర్యత
ర్జనములచే ననూనగతి ♦ సర్వజగంబులు సంహరించు న
య్యనుపముఁడైన కాలునిభ♦యంబునుఁ బొందఁడుసుమ్ము కావు
నన్॥ చ॥ ప. 713

75 చ॥ సరసిజనాభ ! సత్పురుష ♦ సంగ సముంచిత భక్తియోగ వి
స్ఫురణ ననుగ్రహింపఁబడి.♦ శుద్ధము నొందినవాని చిత్తమ
స్థిర [1] బహిరంగముంగనదు ♦ చెందదు భూరితమస్స్వరూప సం
సరణ [2] గుహన్ జిరంబు గనఁ♦జాలు భవన్మహనీయతత్త్వమున్॥
చ॥ ప. 718

---

(1) బహిరర్థమున్ (2) గుహాగతింబు

నీమంగళ స్తవ • నికరవర్ణంబులు
పలుమాఱు నాలుక • బలుకఁడేని
నీయధీనములుగా • నిఖల కృత్యంబులు
ప్రియభావమున సమ•ర్పింపఁడేని
నీపదాంబుజముల •నిర్మలహృదయుఁడై
చింతించి మ్రొక్కఁడు •జిక్కఁడేని
తే॥ గీ॥ నిన్నుఁ జెవులార వినఁడేని •నీకు సేవఁ
జేయరాఁడేని బ్రహ్మంబుఁ • జెందఁగలఁడె
యోగియైనఁ దపోవ్రత •యోగియైన
వేదియైన మహాతత్త్వ •వేదియైన॥ స॥ ప. 367

68 ఉ॥ ఎవ్వరు నీపదాంబుజము •లెప్పుడు గొల్తురు భక్తినిష్ఠులై
యెవ్వరు నిన్నుఁ బ్రేమ నుతి •యింతురు భూరి వివేకశాలురై
యవ్విమలాత్ములందుదు ర •దంచిత శోభన నిత్యసౌఖ్యముల్
నివ్వటిలంగఁ గృష్ణ! నిను •నేర్చి భజించిన రిత్తవోవునే?
దశ॥ ప. 699

69 మ॥ చెలివై చుట్టమవై మనఃస్థితుఁడవై • చిన్మూర్తివై యాత్మవై
వలనై కోర్కెల పంటవై విభుఁడవై •పర్గిల్లు నిన్నొల్లకే
పలువెంటంబడి లోకు లక్కట వృథా • బద్ధాశులై పోయెడి
న్నిలువన్నేర్చునె హేమరాశిఁగనియు•న్నిర్భాగ్యుఁడంభశ్శయా!
అ॥ ప. 783॥

70 క॥ దేహము కారాగేహము
మోహము నిగళంబు రాగ•ముఖరములు రిపు
వ్యూహములు భక్తితో ని
న్నూహింపఁగ నెంతదడవు • నో కమలాక్షా! న॥ ప. 576

71 మ॥ ధరణీశోత్తమ! నీవు గేవల సము •ద్యద్భక్తి ధీయుక్తమై
వరగోవిందపదారవింద యుగ భా •వస్నాన సంధించి దు
స్తరభూరి వ్యసనాకరోల్లసిత దు •ర్దాంతోగ్ర గంభీర సం
సరణాంభోధిఁ దరింపుమయ్య పరమో •త్సాహంబు దీపింపగన్॥
చ॥ ప. 681

82 చ॥ హరిభజనీయమార్గ నియతాత్మకులై భవదీయమూర్తిపై
వరలిన భక్తియుక్తులగు • వారల సంగతిఁ గల్గఁజేయు స
త్పురుష సుసంగతిన్ వ్యసన • దుర్భవసాగర మప్రయత్నత
న్నరస భవత్కథామృత ర•సంబున మత్తుఁడనై తరించెదన్॥
చ॥ ప. 285

83 మ॥ హర పంకేజభవామరాదులు మరీ • చ్యాది ప్రజానాథు లో
యరవిందాక్ష! రమాహృదీశ! భవదీ • యాంశాంశ సంభూతులై
పరగం దావకలీలనై నెగడు నీ • బ్రహ్మాండమున్ దేవ! యీ
శ్వర! నీకే మది భక్తిమొక్కెదము [1]దే • వాధీశ! రక్షింపుమా॥
చ॥ ప. 201

84 సీ॥ సతతంబు నర్థార్థి • జన శిరోలంకార
పదరేణువులుగల • పద్మమనెడు
జలజకింజల్క ని•ష్యంద మరందలో
భాగత భ్రమరనా•యకుని పగిది
ధన్యజనార్పి తో•దంచిత తులసికా
దామంబునకు నిజ • థామమగుచు
భాసిల్లు భవదీయ • పాదారవిందము
ల్లోలసిత భక్తి సే•వించుచుండి

తే॥ గీ॥ కమలనయనకృపావలో•కనము లోలయ
నర్థిఁ [2] బొడఁజూపు భాగవ•తానురక్తిఁ
జేసి భవదీయ మహిమంబు • చిత్రమరయ
చిరశుభాకార! యిందిరా•చిత్తచోర! తృ॥ ప. 574

85 చ॥ అరయఁగ భక్తపాలనము • లైన భవద్గుణజాల మాత్మ సం
స్మరణము సేయ వాక్కు నిను • సన్నుతి చేయ శరీరమెల్లఁ గిం
కర పరివృత్తి సేయ మదిఁ• గాంక్ష యొనర్చెదఁగాని యెల్ల నే
నరిది ధురీణోన్నత స్థలము • నబ్జజుపట్టణ మింద్రభోగమున్
ష॥ ప. 400

---

(1) దేవా దేవచూడామణీ (2) బొడఁజూడవో

76 చ॥ హరిచరణారవిందయుగ♦ళార్చన సన్నుతి భక్తియోగముల్
నిరతము గల్గువారు భవ♦నీరజగర్భుల కందరాని భా
సుర పదమందుఁ జేరుదురు ♦ సూరిజనస్తవనీయ! యట్టి స
త్పురుషుల పూర్వజన్మఫల♦ము న్గణుతింపఁ దరంబె యేరికిన్॥
తృ॥ ప. 244

77 క॥ మురహర! దివసాగమదర
దరవిందదళాక్ష తలఁప ♦ నది [1] యెట్టిదగు
న్నిరవధిక విమలతేజో
పరమూర్తివి నీవ భక్త ♦వత్సల! యొందున్॥ ద॥ ప. 296

78 ఆ॥ వె॥ బాంధవముననైనఁ ♦ బగనైన వగనైనఁ
బ్రీతినైనఁ గామ ♦ భీతినైన
భక్తినైన హరికిఁ ♦ బరతంత్రులై యుండు
జనులె మోక్షమునకుఁ ♦జనుదు రధిప! ద॥ ప. 975

79 తే॥ గీ॥ అరయ నిష్కామధర్ములై ♦నట్టి భక్తు
లందు నీవు ప్రసన్నుండ ♦వైన రీతి
హృదయముల బద్ధకాములై ♦యున్న దేవ
గణములందుఁ బ్రసన్నతఁ ♦గలుగ నీవు॥ తృ॥ ప. 300

80 క॥ అజితుఁడవై భక్తులచే
విజితుఁడవై [2] నాఁడ వెపుడు ♦వేడుక వాడున్
విజితుల నీచేఁ గోర్కుల
భజియింపనివారు నిన్ను ♦బడయుదురె హరీ! ష॥ ప. 472

81 చ॥ హరి నిజదాసకోటికిఁ ద ♦ [3] దాశ్రయులై రమియించునట్టి
సత్పురుషుల కిష్టవస్తు పరి ♦పూర్ణ మనోరథ సిద్ధిగల్గు సు
స్థిరమగుచున్న [4] ముక్తియును ♦ సిద్ధముగాఁ జెలువారునన్న న
స్థిరతర తుచ్ఛసౌఖ్యములు ♦ నేకురుట ల్మరిఁ జెప్పనేటికిన్॥
తృ॥ ప. 442

---

(1) యెట్టిదలే। నిర (2) నైయుంటివిపుడు వేడుకతోడన్ విజితాత్ములగుచుఁ
(3) గుహాశయుడై (4) మోక్షముఅచేతిదిర్ధౌ

3 సీ॥ ఆదిత్య చంద్రాగ్ని • మేదినీ తారాంబు
మారుతాకాశ వా•జ్మనము లోలిఁ
బరికింపఁ దత్తదు•పాసనంబులఁ బూని
తపములచే సము•ర్థములుగావు
సకలార్థ గోచర•జ్ఞానంబుగల మహా
త్మకులు ముహూర్త మా•త్రమున సేవ
జేసి పావనములు • సేయుదు రదియు న
ట్లుండె ధాతుత్రయ•యుక్తమైన

తే॥ గీ॥ కాయమం దాత్మబుద్ధియుఁ •గామినీ కు
మారులందు స్వకీయాభి •మానములను
దివిరి జలమునఁ దీర్థబు•ద్ధియును జేయు
నట్టి మూఢుండు పశుమూర్ఖ •డనఁగ బరఁగు॥ ద॥ 1121

4 వ॥ మఱియును, దేవా! భూలోకంబునందును నిత్యనివాసంబులందును సకల ప్రదేశంబులందును జగదీశ్వరుండవైన నిన్ను నభిమతంబులైన కామరూపంబులు గైకొని వరియింతురు. భవదీయ చరణారవింద మకరందాస్వాదన చాతుర్యభృంగిరైన కామిని యతిహేయంబైన త్వక్ శ్మశ్రురోమనఖకేశంబులచేతఁ గప్పంబడి యంతర్గతంబైన మాంసాస్థిరక్త క్రిమివిట్కఫపిత్త వాతంబుల [1] భీభత్సంబైన నరాధముని మూఢాత్మయై కామించునే యదియునుంగాక. ద॥ ప॥ 256

5 సీ॥ సంసారమార్గ సం•చారుఁడై యధిక ప్ర
యాసంబునను గూర్చు • నర్థములను
వివారింపుచును గొం•ద ఱిహలోకఫలములఁ
గోరి మోక్షంబును • గోర కంతఁ
జెడిపోవుచుందు రె•ప్పుడుగాని యందుకుఁ
గడపటి యోగంబుఁ•గాన లేరు
మానవంతులు నస•మాన శౌర్యులు నగు
వారు మిక్కిలిరైన • వైరబుద్ధి

(1) జీవచ్ఛవంబైన

86 మ॥ ఘనలీలాగుణ చాతురి న్భువనము • ల్గల్పించి రక్షించి భే
దనముం జేయుడు రంతశక్తికి సనం•తజ్యోతికిం జిత్రవీ
ర్యునికి న్నిత్యపవిత్రకర్మునికి నే •నుత్కంఠతో నవ్యయా
త్మునికి న్వందన మాచరించెద గృపా•ముఖ్యప్రసాదార్థినై॥
స॥ ప. 306

౮ నిర్గుణతత్వము

1 సీ॥ నరవర విను జగ•న్నాథునిచారిత్ర
మెఱిగింతు నీమది •కింపు మిగుల
లసదుద్భవస్థితి •లయ కారణంబైన
[1] దేహేంద్రియాదులఁ •దిరముగాఁగఁ
జొనుపు [2] నెప్పుడు పరం •జ్యోతిస్వరూపంబు
జ్వాల లనలునందుఁ • జనని పగిది
నింద్రియంబులు నాత్మ •నెనయవు శబ్దంబు
పొరయక సుషిరంబుఁ •బొందు సత్య
తే గీ॥ మనఁగ సత్వరజస్త • మోమయగుణంబు
మహదహంకార రూపమై •మహిమ వెలయుఁ
జేతనత్వంబు గలదీని • జీవమందు
రిదియ సదసత్స్వరూపమై •యెన్నఁబడును॥ ఏ॥ ప. 67

2 వ॥ దేవా! కర్మమూలంబులైన పాణి పాదంబులు లేనివాఁడవయ్యును స్వతంత్రుండవు. బ్రహ్మాదులు భవత్పరతంత్రులై యుండుదురు. స్థిర చర రూపంబులు గల చేతనకోటికి నీవు సర్వవిధినియంతవు. కావున నీ కృపావలోకనంబు గలవారికి మోక్షంబు కర స్థితంబై యుండు. భవత్కృపావలోకనంబు లేని కష్టాత్ములు నష్టాత్ములై దుర్గతింగూలుదు; రట్టి జీవులు దేవతిర్యఙ్మనుష్యస్థావరాది శరీరంబులు సొచ్చి యణు రూపులైయుందు; రందు నీ వుందువు తదంతరాత్మవగుచు మఱియును.
ద॥ ప. 1223

(1) దేహప్రాణంబులు (2) చొనుపు వస్తువు

యెట్లనిన సర్వార్థనాశంబునకు స్థైర్యంబు నొందించునట్టి యర్థకామాభి ధ్యానంబునం దద్ధేతుకంబైన స్వార్థనాశంబునం బరోక్షాపరోక్ష రూప జ్ఞానంబునం జేసి నశించుం గావున నాత్మాప్రహ్నావంబునకంటె నధికతరం బైన సర్వార్థనాశంబు లేదని వెండియు నిట్లనియె. చ. 624

10 సీ॥ అనఘ! యీసంసార • మతిశయంబునఁ దరి
యింపఁగ మదినిశ్చ•యించువాఁడు
గైకొని ధర్మార్థ • కామమోక్షములకు
నతివిఘాతుక మెద్ది • యట్టిదాని
వలన సంగము సేయ • వలవదు ధర్మాదు
లందు త్రివర్గంబు • నంతకోగ్ర
భయకారియగుటను • బరమమోక్షంబె ము
ఖ్యార్థమై విలసిల్లు • నండ్రు బుధులు

తే॥ గీ॥ భువి గుణవ్యతికరమునఁ • బుట్టినట్టి
యబ్జజాతదులకు నస్మ•దాదులకును
గాలవిధ్వంసితాఖిల • క్రియములు గల్గుఁ
గలుగ దెన్నడు క్షేమంబు • గాన వినుము॥ చ. ప. 625

11 వ॥ కావున మోక్షంబె పరమపురుషార్థంబని చెప్పి వెండియు నిట్లని యె. నరేంద్రా! దేహేంద్రియ ప్రాణేంద్రియ బుద్ధ్యహంకార పరివృ తంబులైన యీస్థావర జంగమంబుల హృదయంబులందు వ్యాపకుండు, ప్రత్యక్షభూతుండు, ప్రత్యగాత్ముండు, భగవంతుండు నైన యీశ్వరుం డంతర్యామిరూపంబునం బ్రకాశింపుచుండు; నది నారాయణుని సద్రూ పంబుగాఁ దెలియుమని వెండియు నిట్లనియె. చ. 626

12 సీ॥ కలలోన జీవుండు • కౌతూహలంబునఁ
బెక్కుదేహంబులఁ • బేరుపడసి
యింద్రియంబుల వెంట • నెల్ల వృత్తంబులు
నీక్షించి మఱి తన్ను • నెఱుఁగుకరణి
నఖిలాంతరాత్మకుఁ • డగు పరమేశ్వరుఁ
డఖిలజీవుల హృదయములనుండి

తే॥ గీ॥ నాహవంబున మడియుదు • రంతెకాని
మోక్షమార్గంబు గానరు • మూఢవృత్తి
ననుచు సంసార గహన వి•హార మెల్లఁ
దెలిపి క్రమ్మఱ ననియె ధా•త్రీసురుండు॥ పం. 172

6 వ॥ మఱియుం గాలచక్ర నియంత్రితుండై చక్రాయుధునిం గొల్వక కాక గృధ్ర బక సమానులైన పాషండ సఖ్యంబునం జేసి వారలచేత వంచితుండై బ్రాహ్మణకులంబునం జేసి శ్రౌతస్మార్త కర్మానుష్ఠాన పరుండై [1] విషయసుఖంబులందుఁ దగులంబడి కాలంబు తుదనెఱుంగక వృక్షంబులుంబోలె నైహికార్థంబులయందుఁ దృష్ణగలిగి మైథున నిమిత్తంబు సుతదారాదులయందు స్నేహంబుసేయుచు పథికుండు మాతంగంబులయందు భయంబున దీర్ఘనిమ్నకూపంబునంబడిన తెఱంగున సంసార మృత్యుగజభయంబున గిరి కంధరప్రాయంబైన యజ్ఞానతమంబునం బడుంగావున మాయచేత సంసారమార్గంబైన రాజభావంబు విడిచి సర్వభూత మైత్రిగలిగి జితేంద్రియుండవై జ్ఞానాసిచే మార్గంబు కడపలఁ గనుమని పలికిన భూపాలుం డిట్లనియె. పం. 173

7 క॥ అక్కటమానుష జన్మం
బెక్కువయైయుండు నెపుడ•భేదమతిం బెం
పెక్కిన యోగి సమాగమ
మక్కజముగఁ గలిగెనేని • యఖిలాత్ములకున్ పం. 174

8 తే॥ గీ॥ అట్టి యపవర్గసాధన•మైన మనుజ
భావ మొందియు విషయసం•బద్ధుఁ డగుచు
వసుధనెవ్వఁడు వర్తించు •వాఁడు ధరణి
ననయ మునిజాత్మ వంచకుఁ•డనఁగఁ బరఁగు॥ చ॥ ప. 66

9 వ॥ అదియునుంగాక 'యాత్మనస్తుకామాయ సర్వం ప్రియం భవతి' యను వేదవచనంబునంజేసి విషయంబులకుం బ్రియతమత్వంబై యాత్మోపాధికంబు నొంది యాత్మాపహ్నవంబునం బాటిల్లు స్వార్థనాశం బెద్దిగలుగు దానికంటె లోకంబున నధికంబైన స్వార్థనాశంబు లేదు; దది

(1) పర్వతంబున భగవదారాధనంబు చేయక

త్తమచరితుం, గృపాకరు, సుదాత్తగుణోన్నతు, నీశ్వరేశుఁ జి
త్తమునఁదలంపుమయ్య జనతాపరిరక్షణ! దుష్టశిక్షణా!

చ॥ ప. 628

18 మ॥ అమరేంద్రాదులఁ గొల్చుభంగి జనుఁ డాయబ్జాక్షు సేవింపఁగా
విమలజ్ఞాన విరక్తి ముక్తులొదవుఁ వేయేల భూనాధ! త
త్కమలాధీశకథాసుధారస నదీ కల్లోలమాలావళీ
భ్రమమెవ్వారికిసైనఁ గర్ణయుగళీ పర్వంబు గాకుండునే ?

ద్వి ప. 40

19 సీ॥ [1]ఉర్వరఁగల రేణువులకన్న దట్టమై
కడునొప్పు జీవ సంఘములుగలవు
ఆజీవములలోన నపయ ధర్మాయత
మతి వసించినవారు మనుజజాతి
యామనుష్యులలోనఁ గామంబు లెడవాసి
మోక్షార్థులగువారు మొదల నరిది
మోక్షమార్గంబాత్మ మూలంబుగానుండు
వారిలో ముక్తులు లేప తరుచు

తే॥ గీ॥ ముక్తులైనట్టి వారిలో యుక్తిఁదలఁప
జాలదుర్లభుఁ డమిత ప్రశాంతిపరుఁడు
పరమసుజ్ఞాన నిరతుండు భద్రగుణుఁడు
రమణ శ్రీవాసుదేవ పరాయణుండు॥

షు॥ ప. 442

20 వ॥ మఱియును సమస్తదేహులకు నాత్మయు (నిమిత్తభూతుండు)నద్వి
తీయుండు, శశ్వత్ప్రకాశుండు, ప్రధానపురుషుండు, స్వతేజోవిధ్వస్త
గుణప్రవాహుండు, మానసబుద్ధి సుఖేచ్ఛాద్వేషాది వికల్పరహితుండు,
సగుణుండు దేహాత్మభ్రమనివృత్త్యుపలభ్యుండు నాదిమధ్యాంత రహి
తుండు నిత్యానందస్వరూపుండు సర్వజ్ఞుండు పరమేశ్వరుండునైన
నారాయణు నభేదబుద్ధింజేసి భజింపుం డతండు సర్వభూతదయాళువులు
నెంతమాత్రంబు సంభవించు నంతమాత్రంబున సంతుష్టచిత్తులు స

(1) భూస్థలిగల రేణువుల

బుద్ధివృత్తులనెల్ల • బోధిరై వీక్షించు
[1] బద్ధుండుగాఁడు ప్రాభవమువలన

తే॥ గీ॥ సత్యుఁ డానంద బహుళ వి•జ్ఞానమూర్తి
యతని సేవింపనగుఁ గాక • యన్యసేవఁ
గలుగనేరవు కైవల్య • గౌరవములు
పాయదెన్నఁడు సంసార•బంధ మధిప! స్క॥ ప. 18

13 చ॥ హరిఁ బరమాత్ము నచ్యుతు న•నంతునిఁ బ్రేమములోఁదలంచి సు
స్థిరత విశోక [2] సౌఖ్యములం • జెందిన ధీనిధు లన్యకృత్యముల్
[3] మరలునఁ జేయనొల్లరు త•లంచిన నట్టిదయౌ సురేంద్రుఁడుం
బరువడి నుయ్యిఁ [4] దవ్వెడు ని • పానఖనిత్రము మానుకైవడిన్॥
ద్వి॥ ప. 211

14 తే॥ గీ॥ అరసి నిర్గుణబ్రహ్మంబు • నాశ్రయించి
విధినిషేధ నివృత్త స•ద్విమలమతులు
సేయుచుందురు హరిగుణ • చింతనములు
మానసంబునఁ దలఁచుచు • మానవేంద్ర॥ ద్వి॥ ప. 6

15 గీ॥ అరయ నెన్నఁడుఁ జేటులే • నట్టి ముక్తి
పత్మిఁగా విూలోకమందు నె•వ్వనికి గలదు
సాధులును బుణ్యశీలురు • సజ్జనులును
హరిపరాయణ తత్పరు•లగుటగాక॥ ష॥ ప. 56

16 ఉ॥ భూవర! యేమహాపురుష • భూషణు నందున నీనమస్త వి
శ్వావళిలీలమై సదస•దాత్మకభావము నొంది భూరి మా
యావిభవంబులం దగి స•మగ్రవివేక విరోధి స్నిగ్ధనా
శీ విషబుద్ధిఁ దోఁపుచు వి•శేష గతిన్వెలుఁగొందు నెప్పుడున్॥
చ॥ ప. 627

17 చ॥ సుమహిత నిత్యముక్త పరి•శుద్ధ విబుద్ధ సుతత్త్వుఁడై యుఁగ
క్రియఁ డభిభూత సత్ప్రకృతి • [5]కర్మకళంకుఁడు నైనయట్టి యు

(1) బంధబద్ధుఁడుగాఁడు ప్రాభవమున (2) రాజ్యముల (3) మఱచియు
(4) దప్రవ్వగా పిపాసితుఁడై జలిలాభిలాష చేఁ (5) కర్మకళంకుఁడును

విస్ఫులింగోల్ముక • విపులధూమములచే
హవ్యవాహనుఁడు వే • ఱైనరీతి
వలనొప్ప దేహంబు • వలన నీ జీవాత్మ
పరికింప భిన్న రూ•పమున నుండుఁ
దవిలి భూతేంద్రియాం•తఃకరణంబుల
బాసిల్లుచున్న • యాప్రకృతిరూప

తే॥ గీ॥ బ్రహ్మమున [1] కాత్మదా బృహ•ద్భావ మగుచు
ద్రష్టయగు బ్రహ్మసంజ్ఞచేఁ • దనరుచుండు
నఖిలభూరి ప్రపంచంబు•లందుఁ దన్నుఁ
దవిలి తనయందు నఖిలభూ•తములఁ గనుచు॥ తృ॥ ప 946

25 సీ॥ వరుసన నన్యభా•వంబులఁజేసి భూ
తావళియందుఁ ద•దాత్మకత్వ
మునఁ జూచు నాత్మీయ•ఘనతరోపాదాన
ములయందుఁ దవిలి యి•మ్ములఁ వెలుఁగు
నిట్టి దివ్యజ్యోతి • యేకమయ్యును బహు
భావంబులనుఁ దోఁచుఁ• బ్రకృతిగతుఁడు
నగుచున్న యాత్మయుఁ • బొగడొందు దేవతి
ర్యఙ్మనుష్య స్థావరాది వివిధ

తే॥ గీ॥ యోనులను భిన్నభావంబు •నొందుటయును
జాలఁగల్గు నిజగుణ వై•షమ్యమునను
భిన్నుఁడై వెల్గు గావునఁ • జెర్చి యదియు
దేహసంబంధియగుచు వ•ర్తింపుచుండు॥ తృ॥ 948

26 క॥ భావింప సదసదాత్మక
మై వెలయుచు దుర్విభావ్య •మగుచు స్వకీయం
బై వర్తింపుచుఁ బ్రకృతిని
భావమునఁ దిరస్కరించు • భవ్యస్ఫూర్తిన్॥ తృ॥ 949

---

(1) కాత్మదాపృథగ్భావ

ర్వేంద్రియోపశాంతులు నగు పురుషులయెడ సంతుష్టుం డగునని వెండి యు నిట్లనియె. చ॥ 659

21 చ॥ చతురత నట్టి యీశ్వరుఁడు ♦ సజ్జనలోక నిరస్తసర్వకా
మిత విమలాంతరంగమున ♦ మిశ్రితభావనఁజేసి సన్నిభా
పితుఁడగుచు న్దయాకర గ♦భీరగుణంబులఁ జాల నొప్పి యా
శ్రితజన పారతంత్ర్యమును ♦ జేకొని పాయకయుండు నిచ్చలుఁ॥
చ॥ ప. 960

22 సీ॥ పురుషుఁడు చరముఁడై ♦ భువి యన్యవిషయ ని
వృత్తమై తగనివ♦ర్తించు చిత్త
వృత్త్యాదులను గల్గి ♦ వెలయుంగ నాత్మీయ
మగు మహిమను నిష్ఠుఁ♦డై లభించు
సుఖదుఃఖముల మన♦స్సునఁ దలంపక యహం
కార ధర్మంబులు♦గాఁ దలంచి
యనయంబు సాక్షాత్కృ♦తాత్మ తత్త్వము గల్గు
నతఁడు జీవన్ముక్తుఁ ♦ డండ్రు ధీరు

తే॥ గీ॥ లతఁడు స్వేచ్ఛందముననుండు ♦ ననిన వినుము
తనశరీరంబు నిలుచుట♦యును జరించు
టయును గూర్చుండుటయు నికే♦మియు నెఱుంగ
కర్థి వర్తించు విను తల్లి ♦ యతఁడు మఱియు॥ తృ॥ ప. 944

23 వ॥ మదిరాపానంబునంజేసి మత్తుండగువాఁడు దనకుఁ బరిధానంబగు నంబరంబు మఱచి వర్తించు చందంబున దనశరీరంబు దైవాధీనంబున నశ్వరంబని తలంచి యాత్మతత్త్వనిష్ఠుండై యుపేక్షించు; నదియుగాక సమాధియోగంబునంజేసి సాక్షాత్కృతాత్మతత్త్వంబుగలవాఁడై స్వాప్నికశరీరంబు చందంబున యావత్కర్మఫలానుభవ పర్యంతంబు పుత్రదార సమేతంబగు ప్రపంచంబు ననుభవించి యటమీఁదఁ బుత్రదారాది సంబంధంబువలనం బాసి వర్తించు. తృ॥ ప. 945

24 సీ॥ సుతదార మిత్రాను♦జులకంటె మర్త్యుండు
భిన్నుఁడై వర్తించు♦చున్న రీతి

అన్యోన్యమగు నవి♦నాభావ సంబంధ
మైన సంగతిఁ బ్రకృ♦త్యాత్మలకును
సతతంబు నన్యోన్య ♦ సంబాధమైయుండు
ప్రకృతి దా నయ్యాత్మ ♦ బాయుటెట్లు
దలపోయ నొకమాటు ♦ తత్త్వబోధముచేత
భవభయంబుల నెల్లఁ ♦ బాయుటెట్లు

తే॥ గీ॥ చచ్చి క్రమ్మఱఁ బుట్టని ♦ జాడ యేది
యిన్నియుఁ దెలియ నానతి ♦ యిచ్చి నన్నుఁ
గరుణ రక్షింపవే దేవ♦గణసుసేవ్య
భక్తలోకానుగంతవ్య ♦ పరమపురుష! తృ॥ ప 913

30 వ॥ అనిన భగవంతుఁ డిట్లనియె; ననివృతంబైన స్వధర్మంబున నిర్మలాంతఃకరణంబునను నిశ్చితంబైన మద్భక్తియోగంబున సత్కథాశ్రవణ సంపాదితంబైన వైరాగ్యంబున దృష్ట ప్రకృతిపురుషయాథాత్మ్యంబగు జ్ఞానంబున బలిష్ఠంబై కామానభిష్వంగంబగు విరక్తివలనఁ దపోయుక్తంబైన యోగంబున సుతీవ్రంబైన చిత్తైకాగ్రితంజేసి పురుషునిదగు ప్రకృతి దందహ్యమానంబై తిరోధానంబును బొందునది యెట్లనిన; యరణిగతంబైన వహ్నిచే నరణి దహింపఁబడు చందంబున జ్ఞానంబునం దత్త్వదర్శనంబునంజేసి నిరంతరంబు దృష్ట [1]దోషయగు ప్రకృతి జీవునిచేత భుక్తభోగయై విడువంబడునని చెప్పి, తృ॥ 914

31 క॥ విను ప్రకృతి నైజమహిమం
బునఁ దనలోనున్న యట్టి ♦ పురుషునకు మహే
శునకు నశుభ విస్ఫురణం
బనయము గావింపజాల ♦ దది యెట్లనినన్॥ తృ॥ 915

32 చ॥ పురుషుఁడు నిద్రవోఁగలలఁ♦బొందు ననర్థకము ప్రబోధమం
దరయఁగ మిథ్యలై పురుషు♦నందు ఘటింపనికైవడి న్బరే
శ్వరునకు నాత్మనాధునకు ♦ సర్వశరీరికిఁ గర్మసాక్షికి
న్బరువడిఁ బొందవెన్నటికి ♦ బ్రాకృత దోషము లంగనామణీ॥
తృ॥ప 916

(1) దోషంబులంగల

27 సీ॥ అనఘ! మునీంద్ర! మ♦హాభాగ! యేను
గర్మాపహతజ్ఞాని ♦నగుచు మోక్ష
మెఱుఁగంగ లేనైతి ♦ నిట్టి నాకిప్పుడు
గడు విమలంబును ♦గర్మబంధ
[1] నాశకంబైన వి♦జ్ఞానోపదేశంబు
గావింపు మతిదయా♦కార కూట
ధర్మంబులగు గేహ ♦తతులందుఁ జెంది జా
యాతనుజాత ధ♦నాధికములు

తే॥ గీ॥ భూరి పురుషార్థములుగాఁగ ♦బుద్ధిఁ దలఁచు
మతివిహీనుండు సంసార♦మార్గములను
దగఁ బరిభ్రామ్యమాణుఁడై ♦ [2] యోగిని మోక్ష
పదము నొందంగఁ జాలఁడు ♦ భవ్యచరిత! చ॥ 739

28 సీ॥ అనువొంద సృష్టి స♦వ్యయముగఁ జేయుచు
బ్రచురప్రవాహ సం♦పతితమైన
నెఱయఁ గూలం బను ♦ నిర్గమస్థానంబు
నందు వేగముగల ♦ క్రిందుమాయ
కడగి యహంకార ♦ గతివశంబునఁ జాల
[3] వివశుఁడై బోధకు ♦ విపరీతమైన
వానికి నీరీతి ♦ పలవంత కర్మప్ర
చారంబులను మీఁదఁ ♦ జక్కనైన

తే॥ గీ॥ జన్మమరణ ముఖ్య♦జాడ్యంబుతోఁ బాసి
యఖిలసౌఖ్యపదవి ♦ నరసి కమ్రి
మార్గమైనయట్టి ♦ మహనీయ ధామంబు
చిత్తమార నెట్లు ♦ చేరఁగలఁడు? ష 232

29 సీ॥ విమలాత్మ యీపృథి♦వికిని గంధమునకు
సలిలంబునకును ర♦సంబునకును

(1) నాశకంబునునగు (2) నొగిలి (3) వివశుఁడై

తే॥ గీ॥ నగుచు మిత్రత్వమునఁ గృపఁ దగిలి యాత్మ
కలిత విజ్ఞానిరై బంధకరములైన
ఘనశరీర పరిగ్రహాత్యంతయందు
నాగ్రహము చేసి వర్తింప నగును మఱియు॥ త్రృ॥ ప 909

37 వ॥ జీవేశ్వర తత్త్వజ్ఞానంబునం జేసి నిష్కృత్తంబైన బుద్ధి తదవస్థానంబు
నుం గలిగి దూరీభూతేతర దర్శనుండై జీవాత్మజ్ఞానంబునం జేసి చక్షురింద్రి
యంబున సూర్యుని దర్శించు చందంబున నాత్మ నాయకుండైన శ్రీమన్నా
రాయణుని దర్శించి నిరుపాధికంబై మిథ్యాభూతంబగు నహంకారంబున
నదూరంబు చేఁ బ్రకాశమానంబగుచుఁ బ్రధాన కారణంబునకు నధిష్ఠా
నంబుఁ గారణంబునకుఁ జక్షువుం బోలి ప్రకాశకంబు సమస్త కార్యకారణా
నుస్యూతంబుఁ బరిపూర్ణంబు సర్వవ్యాపకంబునగు బ్రహ్మంబుఁ బొం
దునని చెప్పి వెండియు నిట్లనియె. త్రృ॥ 910

38 సీ॥ విను మాత్మవేత్తకు విష్ణుస్వరూపంబు
నెఱుఁగంగఁబడు నది యెట్లటన్న
గగనస్థుఁడగు దినకరు కిరణచ్ఛాయ
జలముల గృహకుడ్యజాలకముల
వలనఁ దోఁచినఁ బ్రతిఫలితంబు చేతఁ దా
నూహింపఁబడిన య య్యినునిపగిది
నర్థి మనోబుద్ధ్య హం[1]కారత్రితయ నా
డీప్రకాశము చేత లీల నెఱుఁగ

తే॥ గీ॥ వచ్చు నాత్మస్వరూపంబు వలతిగాఁగఁ
జిత్తమునఁ దోఁచు సంచిత శ్రీఁడనర్పి
యమ్మహామూర్తి సర్వభూతాంత రాత్ముఁ
డగుట నాత్మజ్ఞులకుఁ గాన నగును మఱియు॥ త్రృ॥ ప. 911

39 చ॥ పురుషుఁడు నిద్రబోఁ గలలఁ బొందిన యాత్మసుఖైకహేతువై
పరఁగిన రాజభృత్యజన భావగుణంబులు సంప్రబోధమం

(1) మనసాది (1) కరణత్రయ

33 క॥ గురుమతులు దపసు లంతః
కరణంబుల శుద్ధిసేయ • ఘనతరభక్తిన్
హరియందు సమర్పింతురు
పరమానందమున భిన్న•భవబంధనులై॥ ప్ర॥ప 59

34 సీ॥ అనఘ! సాక్షాత్కార•మగు భక్తియోగాగ్ని
గడఁగి జీవాధార•కమును బద్ధ
భూతాత్మకంబునై • పొలుచు హృద్గ్రంథిని
బూని స్వకారణ•భూతమైన
యరణి దహించు హు•తాశను కైవడి
నిర్దహించినట్లు • నెఱసి దగ్ధ
చిత్తుఁడై ముక్త ని•శ్శేషాత్మగుణుఁడు
[1] సద్ధర్మ్యుఁడునైన య•తండు మిగుల
తే॥ గీ॥ నర్థిబాహ్యంబులైన ఘ•టాదికములు
నాంతరములైన సౌఖ్యదుః•ఖాదికములు
నను విభేదము [2] లాత్మబో•ధకములగుట
నయ్యుపాధి వినాశంబు • నందగలఁడు॥ చ॥ప 619

35 తే॥ గీ॥ పూని మోక్షార్థియగువాఁడు • దీనిఁ దీవ్ర
భక్తియోగంబుచేత వి•రక్తిఁ బొంది
మనము వశముగఁజేసి య•మనియమాది
యోగమార్గక్రియాభ్యాస•యుక్తిఁ జేసి॥ తృ॥ ప 908

36 సీ॥ శ్రద్ధాగరిష్ఠుఁడై • సత్యమైనట్టి మ
ద్భావంబు మత్పాద•సేవనంబు
వర్ణిత మత్కథా•వర్ణనంబును సర్వ
భూత సమత్వ మ•జాతవైర
మును బ్రహ్మచర్యంబు • ఘనమౌనమాదిగాఁ
గల నిజధర్మసం•గతులఁ జేసి
సంతుష్టుఁడును మితా•శనుఁడు నేకాంతియు
మననశీలుఁడు వీత•మత్సరుండు

(1) సహృదయుఁడు (2) లాత్మసాధకములగుట

నుభయమెఱుఁగునట్టి • యుత్తమజ్ఞానంబు
తత్త్వమట్టిదెన • తలఁపు నేను॥ ష॥ ప. 482

44 క॥ పరసుఁడ నగు ననుఁ బొందిన
పురుషులు ఘనశోక మోహ మో•దంబులఁ బొం
దరుగావున [1] నెనయగను ద్రి
పురుషాధీశ్వరుఁడ బ్రహ్మ•భూతుఁడ నగుదున్॥ చ॥ ప. 915

45 క॥ ననుఁ బరమేశు బరంజ్యో
తిని ననఘు ననంతు దేవ•దేవు సకలభూ
త నికాయ గుహాశయు నా
ద్యని నజు నాద్యంతశూన్యు • దురితవిదూరున్॥ తృ॥ ప. 862

46 క॥ తిరముగ భవదీయాంతః
కరణ సరోజాతకర్ణి•కాతలమున సు
స్థిరు జేసి యింద్రియంబుల
నిరసించి మనోంబకమున • నెఱుఁగను మనఘా॥ తృ॥ ప. 863

47 క॥ పంచేంద్రియముల తెరువుల
వంచించి మనంబునందు•వరమతులు ప్రతి
ష్ఠించి వహింతురు నన్నును
మంచివరు స్సుణ్యపతులు • మఱి•గినభంగిన్॥ న॥ ప. 122

48 క॥ ఏకాగ్రచిత్తులును సు
శ్లోకులునై జపముసేయు•చును ఘనతపముం
గైకొని చేసిన మీఁకును
జేకురు మహితేప్సితార్థ•సిద్ధి గడంకన్॥ చ॥ ప. 78

49 సీ॥ అధ్యాత్మతత్పరుం•డగువాఁడు పెక్కు జ
న్మంబులఁ బెక్కు కా•లంబులందు
బ్రహ్మపదప్రాప్తి•పర్యంతమును బుట్టు
సర్వార్థవైరాగ్య•శాలియగుచుఁ

(1) నెనింద్రియు

దరయఁగ మిథ్యయైన గతి • నాంతర బాహ్యగుణప్రభేదము
ల్పరువడిఁ గానకుండు జన•పాలన శీలన నిత్యఖేలనా! చ॥ 621

40 వ॥ మఱియును ద్రష్టయైన యాత్మయు దృశ్యంబైన యింద్రియార్థంబునను వీనికి నహంకారంబు సంబంధ హేతువగుటంజేసి యది యంతఃకరణంబునం గలుగుచుండు. జాగ్రత్స్వప్నంబులయందు నీభేదంబు గనుంగొనుచుండు; నిట్టి యంతఃకరణంబు లేనిదియగు సుషుప్తికాలంబునం బురుషుండు జలదర్పణాది నిమిత్తాభావంబగునప్పుడు బింబ ప్రతిబింబ భేదంబు గనుంగొనని చందంబున దృశ్యభేదంబు గనుంగొనకుండుం గావున నంతఃకరణవిలయంబు నొందిన బాహ్యాంతర భేదంబు గనకుండుట నిశ్చయంబని వెండియు నిట్లనియె. చ॥ 622

41 సీ॥ పూని నారూపంబు • భూతజాలంబులు
భూతపావనుఁడని • పొందుపడఁగ
బ్రహ్మంబు మఱియు శ•బ్దబ్రహ్మమును శాశ్వ
తంబైన తనువులు • దగిలె నాకు
నఖిలలోకంబులు • ననుగతంబై యుండు
లోకంబు నాయందు • జోకఁజెందుఁ
నుభయంబు నాయందు • నభిగతంబయ్యుండు
నది లీనమయ్యె న•యుభయమందు

తే॥ గీ॥ వెలయ నిద్రించువాఁడాత్మ • విశ్వమెల్లఁ
జూచి మేల్కాంచి తానొక్క•చోటు వానిఁ
గా వివేకించు మాడ్కి నీ • జీవదేశ
మాయదిగ నాడి పరమధ•ర్మంబుఁ దెలియ॥ ష॥ ప. 480

42 ఆ॥ వె॥ నిద్రఁబోవువేళ • నిరతుఁడై దేహి దా
నెట్టిగుణముచేత • నింద్రియముల
గడచినట్టి సుఖముఁ • గనునట్టి బ్రహ్మంబు
కడిమి మెఱయ నన్ను • గా నెఱుంగు॥ ష॥ ష. 481

43 ఆ॥ వె॥ స్వప్నమందు నెట్టు • సంచార మొనరించు
మేలుకాంచి దృష్ట • మోలి నెఱుఁగు

నాత్మరూపకుఁడగు • హరికథామృతములు
గర్ణపుటంబులఁ • గాంతుఁ దీరఁ

తే॥ గీ॥ గ్రోలుచుండెడు ధన్యులు • కుటిల బహుళ
విషయమలినీకృతాంగము • ల్వేగవిడిచి
విష్ణుదేవుని చరణార • విందయుగము
కడకుఁ జనుదురు సిద్ధంబు • గౌరవేంద్ర! ద్వి॥ ప. 36

52 సీ॥ దేవ కొందఱు సూక్ష్మ • దృక్కులైనట్టి మ
హాత్మకులు దరస్థుఁ • డైన వహ్ని
గా మదిఁ దలఁతురు • కైకొని మఱికొంద
ఱారుణులను పేర • నమరు ఋషులు
లీల సుషుమ్నా • డీ మార్గగతుఁడవై
హృత్ప్రదేశమునఁ జ • రించుచున్న
రుచిర దేహాకాశ • రూపిగా భావింతు
రట్టి హృత్పద్మంబు • నందు వెడలి

తే॥ గీ॥ వితతమూర్ధన్య [4] నాసికా • గతులనోలి
బ్రహ్మరంధ్రంబుఁ బ్రాపించి • పరమపురుష
సుమహితానందమయ పరం • జ్యోతియైన
యీశు నినుఁ బొంది మఱి పుట్ట • రిల మహీశ! ద॥ 1214

53 సీ॥ అంఘ్రిమూలమున మూ • లాధారచక్రంబుఁ
బీడించి ప్రాణంబు • బిగియఁబట్టి
నాభీతలముఁ జేర్చి • లయముతో మెల్లన
హృత్సరోజము మీఁది • కెగయఁబట్టి
యట మీఁద నురమందు • హత్తించి క్రమ్మఱఁ
దాలు మూలమునకుఁ • దఱిమి నిలిపి
మతముతో భ్రూయుగ్మ • మధ్యముఁ జేర్చి దృ
క్కర్ణనాసాస్య మా • ర్గములు మూసి

---

(4) నాడికా

చూసి నాభక్తులచే నుపదేశింపఁ
బడిన విజ్ఞానసంపత్తిచేతఁ
బరఁగఁ బ్రబుద్ధుఁడై బహువారములు భూరి
మత్ప్రసాద ప్రాప్తి మతిఁ దనర్చు
తే॥ గీ॥ నిజపరిజ్ఞాన విచ్ఛిన్న నిఖిల సంచ
యుండు నిర్ముక్త లింగ దేహుండునగుచు
ననఘ! యోగీంద్ర! హృద్ధ్యేయ మగు మదీయ
దివ్యధామంబు నొందు సందీప్తుఁడగుచు॥ తృ॥ ప. 918

50 సీ॥ అంబ నారాయణుం డఖిల శాస్త్రములను
సమధికానుష్ఠిత సవర తీర్థ
దర్శన జపతపోధ్యయన యోగక్రి
యాదానకర్మంబులఁ గానబడక
యేచిన మనము బాహ్యేంద్రియంబుల గెల్చి
సకల కర్మత్యాగ సరణినొప్పి
తలకొని యాత్మ తత్త్వజ్ఞానమునఁ మించి
యుడుగక వైరాగ్య యుక్తి దనరి
తే॥ గీ॥ మహిత ఫలసంగరహిత ధర్మమున దనరు
నట్టిపురుషుండు దలపోయ నఖిల హేయ
గుణములను బాసి కల్యాణగుణవిశిష్టుఁ
డయిన హరినొందుఁ బరమాత్మ ననఘుఁడగుచు॥
తృ॥ ప. 1026

51 సీ॥ అఖిల భూతములందు నాత్మరూపంబున
నీశుండు హరి యుండు నెల్లప్రొద్దు
[1] బుద్ధ్యాది లక్షణంబులఁ గావఁబడును [2]మ
హాసేవనీయుఁ డహర్నిశంబు
వందనీయుఁడు భక్త [3] వాత్సల్య సంతతి
నియతుఁడై సతతంబు నియతబుద్ధి

(1) బుద్ధివిశేషణంబుల (2) మహాత్సేవనీయు (3) వత్సలుఁడత్యంత

59 మ॥ పంచవింశతి తత్త్వరాశి క•పార దర్పణమయ్యెఁ దాఁ
గొంచమై పురుషుండు తత్వముఁ • గోరి పట్టగ నేర కే
[1]మంచు నెంచుచునుండి హేయకు•మార్గకర్మము సేయఁగా
మంచిలోకము వానికేటికి • మానుగా సముకూరెడిన్॥ ష॥ 234

60 క॥ బంధానుమోక్షణ క్రమ
సంధానైశ్వర్యధుర్య • శాస్త్ర సమగ్ర
గ్రంథంబు మాను చిద్రూ
పాంథునకు సుకర్మగతుల • నగునే శుభముల్॥ ష॥ ప 235

61 తే॥ గీ॥ దాని సంసర్గ గుణములు • దప్పి నడుచుఁ
గుచ్ఛితపు భార్యచేకొన్న • కుమతివోలెఁ
దివిరి సుఖదుఃఖములఁగూడి • తిఱుగు జీవ
రూపమెఱుఁగనివారికిఁ • బ్రాపుగలదె॥ ష॥ ప 233

62 శా॥ తన్నిష్ఠాగతిలేనివానికి నస•త్కర్మ ప్రచారంబుచే
మున్నేమయ్యెడి నాత్మబుద్ధి గుణస•మ్మోహంబురం దోఁచుచు
న్నన్నెల్వెట్టుక వింత బాగుల తఱి•న్వర్తించు దౌర్గుణ్య సం
పన్నస్త్రీయనుబోలె నెల్లగతులం • బ్రఖ్యాతిమై యుండగన్॥
ష॥ ప 231

63 ఆ॥ వె॥ పురుషుఁ డెట్లయేనిఁ • బూని బిలస్వర్గ
గతుఁడువోలె వర్త•కంబు మాను
నట్టి బ్రహ్మ మెఱుఁగు • నయ్యెకు స్వర్భోగ
కర్మగతుల నేమి • కానఁబడును? ష॥ ప 230

64 మ॥ పరికింప న్నిజ [2]భక్తియుక్తి గరిమం • బాటిల్లు పంకేరు హో
దర విన్యస్త సమస్తధర్మముల శాం•తస్వాంతులై సంగముం
బరివర్జించి విశుద్ధ చిత్తులగుచు • న్పంకేజపత్రేక్షణే
తర ధర్మైక నివృత్తులై సతతముగ్ • దైత్యారిఁ జింతింపుచున్॥
తృ॥ ప 1016

(1) మంచుగించుఁ దలంచువారవ (2) వర్ణధర్మ

తే॥ గీ॥ యిచ్ఛ లేని యోగి • యొక్క మహాభాగ్య
మింద్రియానుషంగ • మింత లేక
ప్రాణములను వంచి • బ్రహ్మరంధ్రము చించి
బ్రహ్మమందుఁ గలయుఁ • బౌరనేంద్ర! ద్వి॥ ప 29

54 క॥ కామింపకయును సర్వము
గామించియునైన ముక్తి • గామించి తగన్
లోమించి పరమపురుషుని
నేమించి భజించుఁ దత్త్వ•నిపుణుం డధిపా! ద్వి॥ ప. 39

55 క॥ అనఘు! జితేంద్రియు లున్నమహా•త్ములున్నైన సనందనాదులిం
దనయ మనేక జన్మ సము•పార్జితయోగ సమాధి జేసి యె
వ్వని చరణారవిందములు • వారక భక్తి నెఱుంగుచుందు రా
ఘనుఁ బరమేశు నీశు నవి•కారు నమేయు నజేయు నాద్యునిన్॥
చ॥ ప 299

56 మ॥ భగవంతు న్పురుషోత్తముం హరి గృపా • పాథోధి లక్ష్మీశ్వరు
న్సుగుణభ్రాజితు నచ్యుతుం బరుఁ బరం•జ్యోతి న్బ్రభు న్సర్వభూ
[1]తగణావాసు నధోక్షజు న్నిత్రిజన•త్రాణైక పారీణు నా
జగదాత్ము న్గనుచుందు రార్యులు దప•శ్శక్తి న్స్ఫుటజ్ఞానులై॥
తృ॥ ప 374

57 తే॥ గీ॥ కలఁడు జగదేకసన్నుత • కారణుండు
స్వామి భగవంతుఁ డభవుండు • స్వాశ్రయుండు
పరముఁ డాతనిఁ జూడక • బ్రహ్మకైనఁ
గలుగునే ముక్తిపదము దు•ష్కర్మగతుల॥ ష॥ ప 229

58 తే॥ గీ॥ సారది క్షేత్రజ్ఞుఁడన సతి • సూక్ష్మమంది
యరయ నజ్ఞాన బంధనం • బగుచు లింగ
దేహమున నెద్ది గల దది • దెలియకున్నఁ గలదె
మోక్షంబు దుష్కర్మ•గతుల చేత॥ ష॥ ప 228

(1) తగుహా వాసు

71 చ॥ అభవు నమేయు నవ్యయు న•నంతు ననారతుఁ బూని మేనిలో
నుభయమునై వెలుంగు పురు•షో త్తముఁ గానరు చిత్తకర్మవా
గ్విభవగరిష్ఠులై వెదకి • పీఁఅడి ప్రాణులు సర్వవస్తువు
ల్నుభగతిఁజూడనేర్చి తనుఁ • జూడఁగ నేరని కంటిపోలికన్॥
ష॥ ప 172

72 సీ॥ మతిచిక్కఁబట్టి స•మాధి గౌరవమున
వాసిగాఁ దనకు న•వ్వల వెలుంగు
[1] నినునొక్కనాఁడైన • నెఱుఁగునే యాబ్రహ్మ
మొదలైన మనంబున • నవయవముల
బుట్టి జన్మించిన • భూరి జంతువులందు
హీనులమైన మా • కెఱుఁగవశమె
తమలోన నీవుండఁ • దామెఱుంగరు నిన్ను
గుణములఁ జూతురు • గుణములైనఁ

తే॥ గీ॥ గాన నొకచోటఁ జీకటిఁ • గందు రాత్మ
లందుఁ దెలియరు వేలుపు • లరయఁ బొందు
లరయుదురు దేహధారు ల•త్యంధులగుచు
గడిది నీమాయ నెన్నఁడు • గడువలేక॥ న॥ 213

73 వ॥ మఱియు వివిధకాష్ఠాంతర్గతుండైన వాయుసఖుండు దద్గతదోషంబునం బొరయక నిత్యశుద్ధుండై తర తమ భావంబున వర్తించు చందంబున స్వసంకల్ప కృతంబులైన విచిత్ర శరీరంబులందు నంతర్యామివై ప్రవేశించి తత్తద్విచిత్రయోగ నియతంబైన హేయంబునం బొరయక సకలాత్మకంబై యేకరసంబై బ్రహ్మంబైన నిన్ను నైహికాముష్మిక ఫలసంగమంబు లేక విగత రజో గుణంబులం దగిలి కొందఱు భజియించుచుందురు; రదియునుంగాక దేవా, భవదీయ సంకల్పాధీనంబులైన శరీరంబులం బ్రవేశించియున్న జీవసమూహంబు నీకు శేషభూతంబని తెలిసి కొందఱు భవనివారకంబైన శ్రీమత్త్వచ్చరణారవిందంబులు సేవించి కృతార్థు లగుదురు. మఱియును,
ద॥ 1215

(1) నినుగావఁజొరఁకానోఁడు నిను నెఱుంగునె బ్రహ్మ

65 ఆ॥ వె॥ వితతరాజ్యగరిమ • విడిచి కాననముల
నాత్మలందు మీఁప•దాబ్జయుగము
వలఁతిగాఁగ నిలిపి • వాతాంబుపర్ణాశ
నోగ్రనియతులగుచు • నుందురభవ॥ ద॥ ప 254

66 క॥ ధృతచిత్తుఁడు శాంతుండు ని
యతపరిభాషణుఁడు సుసహి•తాచారుఁడు ప
ర్జిత హరిమంగళ గుణుఁడును
మితవనాృశనుఁడు నగుచు • [1] మెలఁగఁగవలయుఁ॥ చ॥ ప 256

67 ఆ॥ వె॥ పవనము [2] నియమించి • పరిహృతసంగుఁడై
యింద్రియముల గర్వ • మెల్ల మాపి
హరి విశాలరూప • మందుఁ జిత్తము సేర్చి
నిలుప వలయు బుద్ధి • నెఱపి బుధుఁడు॥ ద్వి॥ ప 115

68 క॥ నారాయణరూపామృత
పారావారమునఁ [3] దేలు • భక్తుఁడు దా భూ
దారకర ఖాత కోదక
పూరంబుల నేల తృప్తిఁ • బొందు మహాత్మా! ష॥ ప 424

69 క॥ హరిచరణాంబుజ మకరం
ద రసావేశిత మనఃప్ర•భాసుండగు స
త్పురుషుఁ డొకవేళ విఘ్నము
బొరసినఁ దనపూర్వ మార్గ•మును విడువఁ డిలఁ॥ పం॥ ప 5

70 చ॥ తన కులధర్మము న్విడిచి • దానవవైరిపదారవిందము
ల్పనివడి సేవఁజేసి పరి•పాకము వొందక యొవ్వఁడేనిఁ జ
చ్చిన మఱుమేనసైన నది • సిద్ధి వహించుఁ దదీయసేవఁ బా
సిన కులధర్మగౌరవము • సిద్ధి వహించునె యెన్ని మేనులఁ?
ప్ర॥ ప 100

---

(1) మెలఁగుచు మఱియుఁ (2) లలయించి (3) నొనరుపడు భక్తి యిడే యారిత్త ఖాత

మేమహాత్మ చేత ♦ నెప్పటి మేల్కాంచు
నట్టి నీవుగురుఁడ ♦ వధిప మాకు॥ ఆ॥ ప 734

81 క॥ పెఱవాఁడు గురు డటంచును
గొఱగాని పదంబు సూపఁ ♦గుజనుండును నీ
నెఱతోవ నడువ నేర్చిన
[1]నఱమఱలేనట్టి పదము ♦నందు దయాబ్ధీ॥ ఆ॥ ప 732

82 చ॥ మది నొకయింతమాత్రము సమంబుగఁజేయుచుబాహ్యవర్తనం
గదిసిన యింద్రియంబుల [2] నొ ♦కంతకుఁదెచ్చి మనంబు వాక్కునుం
గుదుపగఁద్రోచి తత్త్వమునఁ♦గూర్చుచు [3]శాశ్వత విగ్రహంబునా
సదయుఁ బ్రశాంతలోకగురు♦సన్నుతిఁజేయఁదొడంగె నిమ్ములన్॥
ష. ప 471

83 ఉ॥ కాలము దేశమున్ గ్రతువుఁ ♦ గర్మముఁగర్తయుభోక్తయున్ జగ
జ్జాలము దైవముస్గురువు♦ సాంఖ్యముమంత్రము యజ్ఞమాహుతు
ల్వేళలు విప్రులున్ జనన ♦వృద్ధి లయంబులు హేతుభూతము
ల్లీలలఁ దానయై తగ వె♦లింగెడి నెక్కటితేజ మీశుఁడున్॥
ద॥ ప 778

84 వ॥ దేవా నీసచ్చరిత్రంబులు గర్ణరసాయనంబులుగా నాకర్ణించుచు నీకుం బూజలొనర్చుచు నీచరణారవిందంబులకు వందనంబులు సేయుచు నీ దివ్యనామసంకీర్తనంబు సేయుచుం దమ శరీరంబు భవదధీనంబులుగా మెలంగు. నిర్మలబోధాత్ములగువారి చిత్తంబులను దర్పణంబులం గానం బడుచుందువు. కర్మవిక్షిప్తచిత్తులైనవారి హృదయంబులనుండియు దూరగుండ వగుదు వని మఱియు నిట్లనియె॥ ద॥ 1196

85 సీ॥ జయజయ హరిదేవ ♦ సకలజంతువులకు
జ్ఞానప్రదుండవు ♦ గాన వారి
వలన దోషంబులు ♦ గలిగిన సుగుణ
సంతానంబుగాఁ బరి♦జ్ఞానశక్తి

---

(1) గఱగొఱలే నట్టిపద మగల్గు (2) వికారమువాన్చి (3) సాత్వత

74 మ॥ అరవిందాక్ష భవత్స్వరూప మిలఁ • బ్రత్యక్షంబునం గాన నె
వ్వారికిం బోలదు శాస్త్రగోచరుఁడవై • వర్తింతు వీసృష్టి మున్
ధర సద్రూపుఁడవైన నీవలన నీ • ధాత్రాద్య మర్త్యుల్జనిం
చిరి నిన్నంతకము న్నెఱుంగఁగలమే • చింతింప నేమచ్యుతా!
ద॥ ప 1219

75 ఉ॥ కొందఱు నీ శరీరము లకుంఠిత భక్తి భవద్వశంబులై
చెందఁగ నీ పదాబ్జములు • సేరి భజించుచుఁ బెత్తునుభ్రాత్ములై
యుందురు కొంద ఱీతనువు • లోలి ధరించి భవత్పదాబ్జము
ల్పొందుఁగఁగొల్వలేక నిలఁ • బుట్టుచుఁజచ్చుచునుందు రవ్యయా॥
ద॥ ప 1217

76 క॥ ఆలింపుము విన్నపమిదె
వేలుపుగమిఱేడ న్నిన్ను • వేడికొనియెద
నాలోని చిక్కుమాన్చి
నీలోనికిఁ గొంచుపొమ్ము • నిఖిలాధీశా॥ అ॥ ప 735

77 క॥ నీ దెసఁ దమ చిత్తము లిడి
యే దెసలం బోకగడుతు • రెఱుక గలుగు వా
రాదూఁడయడుగుక్రియ నీ
పాదంబను నావకతన • భవసాగరమున్॥ ప్ర॥ ప 92

78 క॥ విడిచితి భవబంధంబుల
[1] నడిచితి మాయావి [2] మోహ • మైన తమంబు
న్నొడిచితి నరివర్గంబులఁ
గడిచితి నాజన్మదుఃఖ కర్మార్ణవమున్॥ ష॥ ప 149

79 క॥ రోషిదుర్దిపంబున నను
నీషణముఖ గహ్వరమున • నెగమ్రింగి [3] కడు
ద్వేషమునఁ గోతఁ జేసిన
దోషదయగు నాత్మమాయ • తొలగం గంటిన్॥ ష॥ ప 150

80 ఆ॥ వె॥ నీరరాశిలోన • నిజకర్మబద్ధమై
యుచిత నిద్రఁ బొంది • యున్నలోక

---

1 జడిసి (2) మోహాంధతమసంబున (3) బహ్వేషణాన

మను సుధాంభోనిధి • నవగాహనమునేసి
విశ్రాంతచిత్తులై • వెలయుచుండి
మోక్షంబు బుద్ధి న• పేక్షింప నొల్లరు
మఱియుఁ గొందఱు భవ• చ్చరణ పంక

తే॥ గీ॥ జములుదగిలి పుణ్యో•త్తములైన హంసల
వడువు నొంది భాగ•వతజనముల
నొనరువారు ప్రకట •యోగి జనాప్తమై
నట్టి ముక్తిఁగోర •రాత్మలందు॥ ద॥ ప 1216

89 వ॥ అట్టి నిన్నుం బరమాణు కారణవాదులైన కణ్వగౌతమాదులును బ్రకృతి కారణవాదులైన సాంఖ్యులును దేహాత్మవాదులైన బౌద్ధులును వివిధంబులైన కుతర్కంబులచేతం బరస్పరావ్యాహతంబులైన మతంబులు దమ తమ కుతర్కవాదంబుల సమర్థించుచు నిన్నుం దెలియ లేరు; మహాభాగ్యవంతులైన యోగీంద్రులకు నీవు ప్రత్యక్షంబైన నివి యన్నియు నసత్యంబులని కానవచ్చు; వెండియుఁ గొందఱు సచరాచర వస్తుజాతంబులకు నంతర్యామివై సర్వంబు నీవయగుటం దెలియక యని త్యంబనియును విపరీతబుద్ధిం దెలియుదురుగాని భవదీయ దివ్యతత్త్వం బు నిక్కంబుగఁ దెలియనేరరు. కొందఱు, జగద్భరితుండవుగాన జగ ద్రూపకుండవైన నిన్నుం గటక మకుట కర్ణికాది వివిధభూషణ భేదం బులం గనకంబు నిజస్వరూపంబు విడువక వర్తించు చందంబున జగద్వి కారానుగతుండవయ్యును నిఖిల హేయప్రత్యనీకకల్యాణగుణాత్మకుం డవై యుండుదువని యాత్మవిదులైనవారు దెలియుదు రదియునుం గాక. ద॥ 1220

90 చ॥ గురుపద పంకజాతములు • గొల్వనివారలువో మహాబ్ధి ని
స్తరణముఁ గర్ణధార రహి•తంబగు నావ నను గ్రహించు చే
హరిగతి భూరిదుస్తర భ•వాంబుధిలోన మునుంగుచుందు రం
బురుహదళాక్ష! నిత్య పరి•పూర్ణుఁడవై తనరారు నిన్నొగిన్॥
ద॥ ప 1227

91 సీ॥ జగతిపైఁ గల తీర్థ•సాధనంబులనెల్లఁ
బుణ్యానువర్తన•స్ఫురితులగుచుఁ

ముఖ్య షడ్గుణ పరి•పూర్ణతఁ జేసి పూ
యాత్మ విశిష్టుఁడ • వగుచుఁ గార్య
కారణాత్మకుఁడవై • కడఁగి చరించుచు
నున్న నీయందుఁ బ•రోరుపాతు

తే॥ గీ॥ తివిరి యామ్నాయములు ప్రవ • ర్తించుఁగానఁ
బ్రకట త్రిగుణాత్మకంబైన • ప్రకృతితోడ
యోగమింతయు మాన్పవే •యోగిమాన
సాంబుజాత మధువ్రత •యని నుతించి॥ ద॥ ప 1204

86 సీ॥ పరమవిజ్ఞాన సం•పన్నులై పట్టి యో
గీంద్రులు మహితని• స్తంద్రిగిలఁ
బరిదృశ్యమానమై • భాసిల్లు నిమ్మహీ
పర్వతముఖర ప్ర•పంచ మెల్లఁ
బ్రకట బ్రహ్మస్వరూ•పముగాఁగ దెలి
యుదు రెలమి నీవును జగ•ద్విలయవేళ
నవశిష్టుఁడవుగాన • ననఘ! నీ యందు నీ
విపుల విశ్వోదయ •విలయము లగు

తే॥ గీ॥ ఘటశరావాదులగు మృద్వి•కారములు మృ
దాత్మకంబైన యట్లు ప•రాత్మ యనఘ!
తవిలి కారణరూపంబుఁ • దాల్చి లీలఁ
గడఁగి నీయందు బుద్ధి వా•క్కర్మములను॥ ద॥ ప 1206

87 క॥ అలవడఁ జేయుదు సుందురు
బలుకొని యిలఁ బెట్టఁబడిన •పదవిన్యాసం
బుల పతన కారణములుగ
నలవుల సేవించుచును గృ•తార్థుల రగుచున్॥ ద॥ ప 1207

88 సీ॥ అనఘ దుర్గమమైన • యాత్మ తత్త్వంబుఁ బ్ర
వర్తించుకొఱకు ది•వ్యంబులైన
యంచిత రామకృ•ష్ణాద్యవతారము
ల్ఘటియించియున్న నీ • భవ్యచరిత

తెఱఁగున రక్షింపఁగ నీ
తెఱఁగున బ్రహరింప రుద్రు • తెఱఁగున శ్రీశా! వ॥ ప 565

ఆ॥వె॥ సర్వగతుఁడవయ్యు • సమదర్శనుఁడవయ్యు
నొకట విషమవృత్తి • నుందువరయ
నిచ్ఛ లేనివాని • కీవు భక్తులఁ గోరు
తలఁపు లిత్తు కల్ప•తరువుమాడ్కి॥ అ॥ ప 678

సీ॥ భావించి కొందఱు • బ్రహ్మంబు నీవని
తలపోసి కొందఱు • ధర్మమనియుఁ
జర్చించి కొందఱు • సదసదీశ్వరుఁడని
సరసఁ గొందఱు శ • క్తిసహితుఁడనియు
చింతించి కొందఱు • చిరతరం బవ్యయుఁ
డాత్మతంత్రుఁడు పరుం • డధికుఁడనియు
దొడరి యూహింతురు • తుది నద్వయద్వయ
పద సర్వశిష్ట సం•శ్రయుఁడ వీవు

తే॥గీ॥ తలఁప నొక్కింత వస్తుభే•దంబు గలదె
కంకణాదులు పసిఁడి యొ•క్కటియుఁ గాదె
కడలుపై క్కైన వార్ధి యొ•క్కటియు కాదె
భేదమనుచును నిను విక•ల్పింపవలదు॥ అ॥ ప 389

మ॥త్త॥ పట్టులేక బహుప్రకార వి•పన్నచిత్తుల మైతి మే
మెట్టకేలకు నిన్నుఁ గంటి మ•భీప్సితార్థము వచ్చు పె
న్వెట్టయైన దవానలంబున • నేగు నేనుఁగు మొత్తము
న్నిట్టలేచిన గంగలోపలఁ • నీరుఁ గాంచిన చాడ్పునన్॥ అ॥ 168

క॥ హృదయేశ! నీప్రసన్నత
పదివేలవపాలి లేశ•భాగము కతనం
త్రిదశేంద్రత్వము గలదఁట
తుది నిను మెప్పింప నేది • దొరకదు శ్రీశా! అ॥ ప. 731

ఉ॥ ఒల్లరు నిర్జరేంద్ర పద•మొల్లరు బ్రహ్మపదంబునొందఁగా
నొల్లరు చక్రవర్తి పద•మొల్లరు సర్వరసాధిపత్యము

బోటించు నీయందు ♦ బద్ధమత్సరములు
లేక భక్తామరా♦నోకహంబు
నగు భవత్పాదాబ్జ ♦ యుగళంబు సేవించి
భవపాశముల నెల్లఁ ♦ బాఱఁదోలి
సమమతులై యదృ♦చ్ఛాలాభతుష్టమేరు
సమముగాఁ గైకొని ♦ సాధులగుచు

తే॥ గీ॥ పాదతీర్థంబుగల మహా♦భాగవత జ
నోత్తమోత్తము వైపట్టి ♦ యోగివరుల
వార కెప్పుడు సేవించు♦వాఁడు పొందు
బ్రివిమలానందమయ మోక్ష♦పదము మఱియు॥ వ॥ ప 1229

92 క॥ విశ్వేశ విశ్వభావన
విశ్వాకృతి యోగివంద్య ♦ విను నీచేతన్
శాశ్వతులమైతి మిప్పుడు
శాశ్వతముగ గంటి మధిక♦సౌఖ్యంబు హరీ! ద॥ ప 950

93 సీ॥ విక్రియాశూన్యమై ♦ విషయత్వమును లేని
దగుచు నాత్మాకార♦మై తనర్చు
నంతఃకరణమొక్క ♦ యధికసాక్షాత్కార
విజ్ఞానమునఁబట్టి ♦ వేఱొరులకు
నెఱుఁగంగరానిదై ♦ యేపారియుండుటఁ
జేసి నీనిర్గుణ ♦ శ్రీవిభూతి
బహిరంగవీథులఁ ♦ బాఱక దిరములై
యమలంబులగు నింద్రి♦యముల చేత

తే॥ గీ॥ నెట్టకేలకైన ♦ యెఱుఁగంగ నగుగాని
గుణవిలాసినగుచుఁ ♦ గొమరు మిగుల
నీగుణవ్రజంబు ♦ నేరరాదెఱుఁగంగ
నొక్కమితము లేక ♦ యుంట నీశ! ద॥ ప 554

94 క॥ ఎఱుఁగనివారికిఁ దోఁపవు
నెఱిఁ బ్రకృతిఁ జేరి జగము ♦ నిర్మింపఁగ నా

దే రూపమని శ్రుతు • లెప్పుడు నొడివెడి
యారూపమగుచు నం • ధ్యాత్మదీప
మై బ్రహ్మ రెంకన • యర్థంబు తుది జగం
బులు నశియింపంగ • భూతగణము

ఆ॥ సూక్ష్మభూతమందుఁ • జొరఁగ నాభూతంబు
ప్రకృతిలోనఁ జొరఁగఁ • బ్రకృతి నోయి
వ్యక్తమందుఁ జొరఁగ • వ్యక్తమడంగను
శేషసంజ్ఞ నీవు • చెలువమగుదు॥ వ॥ ప 126

గీ॥ ¹నమ్ముఁగొలిపి యోగ • మాయ నిద్రించెద
వో పరాత్మ భూమ • యోగరాజ
యేతెఱంగు లెన్ని • యెంత యెచ్చోట నీ
పోల లెవ్వఁడెఱుఁగు • నీశ్వరేశ! వే॥ ప 667

క॥ నీలోన లేనిచోద్యము
లేలోకములందుఁ జెప్ప • రీశ్వర నీట
న్నేలన్నింగిని దిక్కుల
నీలో చోద్యంబు లెల్ల • నెగడె మహాత్మా! ద॥ ప 1242

క॥ పరమాణువు మొదలుగఁ గొని
పరమము దుడిగాఁగ మహస్స • పరికీర్తనచే
స్థిరుఁడవు ²త్రిగుణాహసంహృ
సదసత్త్వాద్యంతమధ్య • ³సర్వసుమతివై॥ ష॥ ప 474

క॥ పటుఘననీరంధ్రతమః
పటలపరివృత జగత్త్ర • పంచమునకు నే
త్ర్కటిలోచనమై మహితో
త్కటరుచి వెలుఁగుదువు భాను • కైవడి ననఘా! త్ర॥ ప 869

క॥ పరతత్త్వజ్ఞులు గరుణా
కర నిను సంసార రహితుఁ • గాఁ దలపోయ

---

(1) మంపుఁగొలిపి మోహమాయ గ్రీడింపఁజేసి (2) త్రియీవిదుఁడవై (3) సత్త్వపరగతివై

క్కొల్లరు యోగసిద్ధి మఱి ♦ యొండు భవంబుల నొందనీని నీ
సల్లలితాంఘ్రి రేణువుల ♦ సంగతి నొందిన ధన్యులెవ్వరుఁ॥
ద॥ ప 680

100 మ॥ ఇలమీఁదన్ బ్రతుకేల వేల్పుల వరం ♦ బేలా ధనంబేల చం
చల గంధర్వపురీవిడంబనము లై♦శ్వర్యంబు లేలా జగం
బులఁ బుట్టించు తలంపునం బ్రకృతితోఁ ♦ బొత్తైతు డింబాసి ని
ర్మలమై వాఙ్మనసామితంబగు పర♦బ్రహ్మంబునేఁ జెందెదన్॥
న॥ ప 255

101 క॥ ఇంగలముతోటి సంగతి
బంగారము వన్నెగలుగు ♦ భంగిని నీ సే
వాంగీకృతుల యఘంబులు
భంగంబులఁ బొందు ముక్తి ♦ ప్రాపించు హరీ॥ ఆ॥ ప 730

102 సీ॥ దేవ దుర్జనులకు ♦ భావింప హృదయసం
గతుఁడవై యుండియుఁ ♦ గానఁబడవు
కడఁగి మీదివ్యమం♦గళ విగ్రహంబునఁ
జేసి సమంచితా♦శ్రితుల నెల్లఁ
జేకొని సంప్రీత♦చిత్తులఁగాఁ జేయు
దతిశయ కారుణ్య ♦ మతిఁ దనర్చు
కమలాక్ష సర్వ[1]లో♦కైక నాయక భవ
జనుసరణాభిలా♦షానులాప

తే॥ గీ॥ విదిత దృఢభక్తియోగ ప్ర♦వీణు లగుచు
నర్థిమై వీతరాగులై♦నట్టి యోగి
జన మనఃపంకజాత ని♦షణ్ణమూర్తి
వని యెఱుంగుదు రయ్యజ్ఞని ♦ న్నాత్మవిదులు॥ తృ॥ ప 547

103 సీ॥ అట్టిట్టి దనరాని♦దై మొదలై నిండు
కొన్నదై వెలుఁగుచు ♦ గుణము లేని
దై యొక్క చందంబు ♦ దై కలదై నిర్వి
శేషమై క్రియలేక ♦ చెప్పరాని

(1) లోకపాలాధిప భవదనుదర్శనా

వరల నెవ్వఁడు పూజించు • వాఁడు విడువ
జాలునే పద్మదళనేత్ర • సచ్చరిత్ర॥ చ॥ ప 712

113 సీ॥ విశ్వాత్మ నీయందు • వేఱుగా జీవులఁ
గనఁడెవ్వఁ డటువాని • కంటెఁ బ్రియుఁడు
నీకు లేఁడైనను • నిఖిల విశ్వోద్భవ
స్థితివిలయంబుల • కతన దైవ
సంగత నిర్భిన్న • సత్త్వాదిగుణ విశి
ష్టాత్మీయ మాయచే • నజభవాది
వివిధభేదము నొందు • దువు స్వస్వరూపంబు
నందుండుదువు విని • హత విమోహుఁ
తే॥ గీ॥ డగుచు నుందువు తగ ని న్న • నన్యభక్తి
భృత్యభావంబుఁ దాల్చి సం • ప్రీతిఁ గొల్చు
మమ్ము రక్షింపుమో కృపా • మయ! రమేశ!
పుండరీకాక్ష సంతత • భజనదక్ష! చ॥ ప 193

114 చ॥ మహిఁ దలపోయ నెవ్వని స • మగ్రపరిగ్రహమునఁ బ్లభింప ని
స్పృహామతులై మునీశ్వరులు • మృత్యుభయంబునఁ బాతురట్టి స
న్మహిత వివేకశాలి గుణ • మండను నీకిల నన్యసత్త్వని
గ్రహ మది పుట్టిచోద్యము జ • గత్పరిపాలన, నిత్యశీలనా!
తృ॥ ప 578

115 ఆ॥ వె॥ అన్నమనియందు • నమృతంబు గోవుల
యందు వహ్నిసమిధ • లందు [1] ననరు
యోగవశతఁ బొందు • నోజను బుద్ధిచే
నగుణు నిన్నుఁ గాంతు • [2]రధికగుణులు॥ అ॥ ప 167

116 క॥ మునివరయోగి మానసస్ఫుట
వనజంబుల నెల్లప్రొద్దు • వసియించు భవ
న్మన దివ్యమూర్తి నాలో
చన గోచరమయ్యెఁగాదె • సర్వాత్మహరీ॥ ద॥ ప 1195

(1) సమరు (2) నాస్త్రఘనులు.

న్నరసి నినుఁ గాంచు టెట్లను
గరమరుదే వలఁచి చూడఁ • గమలాధీశా! తృ॥ ప 156

109 చ॥ అరయ సమస్తజీవ హృదయంబులయందు వసించి యేకమై
[1]పరఁగియు నంతరాత్మ పరిభావ సుధర్ముఁడవు న్బరాపరే
శ్వరుఁడవునై తనర్చుచును • సజ్జన దుర్లభమైనయట్టి సు
స్థిరమగు సర్వభూతదయ•చేఁ బొడఁగానఁగ నత్తు వచ్యుతా!
తృ॥ ప 801

110 తే॥ గీ॥ మానిత వ్రతయోగ స•మాధినియతిఁ
జెంది భవదీయ పాదార•విందయుగము
డెందమునఁ జేర్చి శోకంబు•లందుఁ దొలఁగి
సంచరించెద సంచిత • స్థలములందు॥ తృ॥ ప 858

111 ఉ॥ పూని భవత్పదాంబురుహ • పూజలనివాసులమైన మేము మే
ధానిధి నీవిలోకనముఁ •దక్కఁగఁ నన్యమెఱుంగనేర్తుమే
మానిత పారిజాత కుసు•మస్ఫుట నవ్య మరంద [2]లుబ్ధ శో
భానయశాలియైన మధు • పంబు భజించునె యన్యపుష్పముల్॥
చ॥ ప 927

112 సీ॥ ఆత్మకు బరిశుద్ధి • నర్థించువారికి
ధ్యేయవస్తువు భవ•ద్దివ్యమూర్తి
యంచిత స్వర్గరా•జ్యాభిషిక్తునకైన
సమధిక స్పృహణీయ•తముఁడ వీవు
సద్భక్తియుత భక్త • జన సులభుండవు
దుష్టాత్ములకుఁ గడు • దుర్లభుండ
వాత్మదర్శనులకు • నరయఁ గమ్యుండవునై
యర్థి విలసిల్లు • దనఘచరిత
తే॥ గీ॥ యట్టి నిఖిల దురారాధ్య • [3]యోగీశ దేవ
నెఱయ సుజనులకైన వ•ర్ణింపరాదు

(1) పరఁగి సువ్యాప్తిప్రియానుగుణ భాసితధర్మ (2) గంధ (3) యాకు నిన్ను

121 ఉ॥ ప్రాని మనంబులు స్తనువు•భూతములు న్మతి యింద్రియంబులు౯
ప్రాణములు న్వివేకగతి • బాయక సర్వముదంబు నెమ్మెయిం
గానఁగనేర వాగుణని•కాయములం బరికించునట్టి స
ర్వానుగతు న్ననున్సహితు • నాదిను పూరుషు నాశ్రయించెద౯॥
ష. ప. 216

122 ఆ॥వె॥ ఎల్లతనువులందు • నిరవొంది తనతోఁడ
బొందుసేసినట్టి • పొందుకాని
పొందువొందలేఁడు • పురుషుండు [1]గుణము దా
గుణిని బోలునట్టి • గుణి భజింతు॥ ష. ప. 215

123 ఆ॥వె॥ తవిలి గుణముచేతఁ • దత్త్వబుద్ధులచేత
నిగిడి కానరాని • నెలవువాని
మొదలఁ దానకిలిగి • ముక్తిమానావధి
రూపమైనవాని • ప్రార్థుఁ గొందు॥ ష, ప. 2·4

124 తే॥గీ॥ సత్త్వగుణమున సద్భక్తి • సంభవించు
భక్తియుతముగఁ జిత్తంబు • భవ్యమగును
హృదయపద్మంబునం దోలి • నెఱుఁగఁబడిన
యట్టి నీకు నమస్కార • మయ్య వరద! తృ ప. 428

125 తే॥గీ॥ తవిలి శశ్వత్స్వరూప చై•తన్యభూరి
మహిమచేత నపాస్త స•మస్తభేద
మోహుండ వఖిల విజ్ఞాన•మునకు నాశ్ర
యుండవగు నీకు మ్రొక్కెద • నో రమేశ॥ తృ. ప. 308

126 ఉ॥ హంసతురంగముం బరమ•హంసము నంచిత దేవతాకులో
త్తంసము నాగమాంతవిది•త ధ్రువపుణ్య రమావతంసముం
గంస జిఘాంసు నంశమును • గర్బురసూత్రసమావృతాంసము౯
హింస నడంచు [2]బ్రహ్మము న•హీనశుభంబులకై భజించెద౯॥
ష. ప. 3

(1) గుణకర్త గుణము. (2) పజ్జభవు నెల్ల

117 క॥ నాపుణ్యమరయ నెట్టిదొ
యాపుణ్యనిధిం బ్రశాంతు • నచ్యుతు నఖిల
వ్యాపకు బ్రహ్మణ్యుని జ
ద్రూపకుఁ బురుషోత్తముని బరుం గనుఁగొంటిన్॥ ద. ప 1016

118 వ॥ వనజదళాక్ష భక్తజన • వత్సల దేవ భవత్సుతుండు మ
జ్జనకుఁడునైన పంకరుహ • జాతుఁడు మాకు రహస్య మొప్పఁజె
ప్పిన భవదీయమంగళ గభీర పరిగ్రహ విగ్రహంబు మే
మనయముఁజూడఁగంటిమిఁ గృతార్థులమై తగమంటి మీశ్వరా!
త్రృ. ప. 546

119 చ॥ మహిత యశోవిలాస గుణమండన సర్వశరణ్య యింద్రియ
స్పృహలకుఁ గానరాక యతసీకుసుమద్యుతి నొప్పుచున్న మీ
సహజశరీర మిప్పుడు ప్రకాశంబుగఁజూచి మదీయదృక్కు లిం
దహహ కృతార్థత బొరసె • నచ్యుత మొక్కెద మాదరింపవే॥
త్రృ. ప. 558

120 సీ॥ అబ్జాక్ష సకలభూ • తాంతరాత్ముఁడ వనఁ
దనరుచుండెడి నీదు • వర్ణనంబుఁ
దలకొని సుకృత సత్ఫల భరితంబులై
నట్టి యనేక జన్మానుసరణిఁ
బ్రకట యోగక్రియా • భ్యాస నిరూఢులై
నట్టి యోగీశ్వరు • [1]లాత్మఁగోరి
యెంతురు యోగీశ్వ • రేశ్వర యే భవ
త్పాదార[2]విందము • ల్పరఁగనిపుడు

గీ॥ గంటి భవవార్ధిఁ గడువఁగఁ • గంటిమంటిఁ
గడఁగి నాలోచనంబుల • కలిమి నేఁడు
దవిలి సఫలతనొందె మా • ధవ ముకుంద
చిరదయాకార నిత్య లక్ష్మీవిహార॥ త్రృ. ప. 754

(1) లాత్మనిచ్చయించుదు (2) విందపంచర్యం

౫. స్తుతి ప్రకరణము

౧. నారాయణ స్తుతి.

సీ॥ విశ్వజన్మ స్థితి • విలయంబు లెవ్వని
వలన నేర్పడు ననువ ర్తనమున
వ్యావర్తనమునఁ గా•ర్యములం దభిజ్ఞుఁడై
తాన రాజగుచుఁ జి• త్తమునఁజేసి
వేదంబు లజునకు • విదితము ల్గావించె
నెవ్వఁడు బుధులు మో•హింతు రెవ్వ
నికి నెండమావుల • నీఁడగాచాదుల
నన్యోన్యబుద్ధిగా • నడరునట్లు
గీ॥ త్రిగుణ సృష్టియందు • దీపించు సత్యము
భంగిఁ దోఁచునట్టి • ప్రభు నిరస్త
కుహకుఁ డెవ్వఁడతనిఁ • గోరి చింతించెద
[1] ననఘు సత్యుఁ బరుని • ననుదినంబు॥ ప్ర. ప. 34

సీ॥ పావకుం డర్చుల • భానుండు దీప్తుల
నెబ్భంగి నిగుడింతు • రెట్లడంతు
రాక్రియ నాత్మక•రావళిచేత బ్ర
హ్మాదుల వేల్పుల • నఖిలజంతు
గణముల జగముల • ఘననామ రూపభే
దములతో మెఱయించి • తగనడంచు
నెవ్వఁడు మనము బు•ద్ధీంద్రియములు దాన
యై గుణసంప్రవా•హంబుఁ [2]బరవు
గీ॥ స్త్రీనపుంసక పురుషమూ•ర్తియునుగాక
తిర్యగమర నరాది మూ•ర్తియును గాక
కర్మగుణభేద సదసత్ప్ర•కాశిగాక
వెనుక నన్నియుఁ దానగు • విభుఁ దలంతు॥ అ॥ ప. 85

(1) నాద్యంబరుని సత్యు (2) పెరవు

127 శ్లో॥ హంసాయ సత్త్వ నిలయాయ సమాశ్రియాయ
నారాయణాయ నిఖిలాయ నిరాశ్రియాయ
సత్సంగ్రిహాయ సగుణాయ [1]నిరీశ్వరాయ
సంపూర్ణ పుణ్యపతయే హరయే నమస్తే॥ ష. ప. 20

128 తే॥గీ॥ సర్వసత్త్వాయ దేవాయ • సన్నియామ
కాయ బహిరంతరాత్మనే • కారణాత్మ
నే సమస్తార్థ లింగాయ • [2]నిర్గుణాయ
వేధసే జితాత్మకసాధవే నమోస్తు॥ చ. ప. 704

---

(1) అనీశ్వరాయ (2) నిర్వికల్పమేధసేహం కృతాత్మనే.

గవత శ్రేష్ఠుల డాసి శుద్ధతనుల • నల్పాయువులై యుందు రా
యవికారుం బ్రభవిష్ణు నాదు మదిలో•నశ్రాంతము న్మ్రొక్కెదన్॥
ద్వి॥ ప. 63

9 మ॥ తపము ల్సేసిన నోమనో నియతినో • [1] దానవ్రతప్రీతినో
జపమంత్రంబులనో శ్రుతిస్మృతులనో • సద్భక్తినో యెట్లు ల
బ్ధపదుండౌ నని బ్రహ్మరుద్ర ముఖరుల్ • భావింతు రెవ్వాని న
య్యపవర్గాధిపుఁ డాత్మమూర్తి సులభుం•డౌఁగాక నాకెప్పుడున్॥
ద్వి॥ ప. 64

10 మ॥ అణుఁడో కాక కడున్మహావిభవుఁడో•యచ్ఛిన్నుఁడో [2]ఛిన్నుఁడో
గుణియో నిర్గుణియో యటంచు విబుధు • ల్గాంచి భవ త్తత్త్వమా
ర్గణులై యేవిభు పాదపద్మ భజనో•త్కర్షంబుల న్దత్త్వవీ
క్షణముం జేసెదరట్టివిష్ణుఁ బరము • న్సర్వాత్మ సేవించెదన్॥
ద్వి॥ ప. 66

11 సీ॥ సృష్టిచే నెవ్వఁడు • [3] చేతన పడకుండు
సృష్టి యెవ్వనిచేత • చే జనించు
జగములు నిద్రింప • జాగరూకత నుండి
యెవ్వఁడు బ్రహ్మాండ • మెఱుఁగుచుండు
నాత్మకాధారంబు • నఖిలంబు నెవ్వఁడు
నెవ్వని నిజధనం • బింతవట్టు
పొడఁ గానరాకుండుఁ • బొడఁగను నెవ్వఁడు
నెవ్వనిసృష్టికి • నెదురులేదు
తే॥ గీ॥ జననవృద్ధి విలయ • సంగతిఁ జెందక
యెవ్వఁడెడపకుండు • నెల్లయెడలఁ
దనమహత్వసంజ్ఞ • తత్త్వ మెవ్వఁడు దాన
విశ్వరూపుఁడనగఁ • విస్తరించు॥ అ॥ ప. 10

12 క॥ విను వత్స నీవు నన్నడి
గిన ప్రశ్నకు నుత్తరంబు • గేవల పరమం

(1) దానవ్రతావృత్తినో (2) భిన్నుఁడో (3) చేతనకుండును

3 క॥ జననస్థితిలయదూరుని
మునినుతు నిర్వాణసుఖస•ముద్రుని సుగుణుం
దను తనునిఁ బృథులపృథులుని
ననఘుఁడగు మహానుభావు • నభినందింతున్ ॥ | అ ప. 168

4 ఉ॥ మానధనుల్ మహాత్ములు స•మాధి నిరూఢులు యన్ముఖాంబుజ
[1] జ్ఞానమరంద పానమున • [2]జన్మభయంబులబాసి ముక్తులై
లూనతలొందరట్టి ముని•లోక శిఖామణికి న్విశంకటా
జ్ఞానతమోనభోమణికి • సాధుజనాగ్రణి కేనుమ్రొక్కెదన్ ॥
ద్వి. ప. 69

5 ఉ॥ ఏవిభు [3] వందనార్చనము • లే విభుచింతయు [4]నామకీర్తనం
బే విభులీల లద్భుతము • లెవ్వని సంశ్రవణంబు సేయు దో
షావలి బాసి లోకము శు•భాయతవృత్తిఁ జెలంగు నండ్రు నే
నావిభు నాశ్రయించెద న•ఘాఘ ని[5]వృత్తిదు భద్రకీర్తిదున్ ॥
ద్వి॥ ప. 60

6 ఉ॥ ఏపరమేశు పాదయుగ • మెప్పుడుఁ గోరి భజించి నేర్పరు
ల్లోపలి బుద్ధిలో నుభయ • లోకములందుల సక్తిఁ బాసియే
తాపములేక బ్రహ్మగతిఁ • దారుగతశ్రములై చరింతు రే
నాపరమేశు మ్రొక్కెద న•ఘాఘ నివృత్తిదు భద్రకీర్తిదున్ ॥
ద్వి॥ ప. 61

7 చ॥ తపములు చేసిరైన మఱి • దానములెన్నియుఁ జేసిరైన నే
జపములు చేసిరైన ఫల•సంచయ మెవ్వనిఁ జేర్పకున్న హే
యపదములై దురంత విప•దంచితరీతిగ నొప్పుచుండు న
య్యపరిమితున్ భజించెద న•ఘాఘనివృత్తిదు భద్రకీర్తిదున్ ॥
ద్వి॥ ప. 62

8 మ॥ యవన వ్యాళ పుళింద [6] హూణశక కం•కాభీర చండాల సం
భవులుం దక్కిన పాపవర్తనులు నే • భద్రాత్ము సేవించి భా

---

(1) ధ్యాన (2) నాత్మ (3) నామకీర్తనము (4) వందనార్చనం
(5) నివర్తను భద్రకీర్తనున్ (6) హూణఖశ

19 మ॥ కలడంభోధిఁ గలండు గాలిఁ గలఁ డాకాశంబునం గుంభినిం
గలఁడగ్నిన్ దిశలం బగళ్ళ నిశలన్ ఖద్యోతచంద్రాదులం
గలఁడోంకారమునం ద్రిమూర్తులఁ ద్రిలింగవ్యక్తులం దంతటం
గలఁడీశుండు గలండు తండ్రి వెదుకం గా నేల నీ నా యెడన్॥
స॥ ప. 274

20 క॥ మండలములోన భాస్కరుఁ
డుండుచుఁ జగములకు దీప్తి నొసఁగెడి క్రియబ్ర
హ్మాండము లోపల నచ్యుతుఁ
డుండుచు [1] బహిరంతరముల నొగి వెలిగించున్॥ ద్వి॥ ప. 94

21 క॥ ఆతనికిని ప్రియుఁడప్రియుఁ
డే తెఱఁగున లేఁడు నఖిల మెల్లను దానై
భూతముల కాత్మ యగుటయు
భూతప్రియుఁ డొక్కఁ డాదిపురుషుఁడు దన్వీ! ష॥ ప. 502

22 తే॥ గీ॥ ఉర్వి మొదలగు నేడు నొం డొంటికంటె
దశగుణాధిక మయ్యుండుఁ దాన [2] నంద
నాశ మొందెడు నాయంశ కోటులెన్న
నందు నణుమానమగు ననంతాఖ్యుఁ డతఁడు॥ ష॥ ప. 475

23 క॥ పరమ బ్రహ్మమనంగాఁ
బరతత్త్వమనంగఁ బరమపదమనఁగను నీ
శ్వరుఁడనఁ గృష్ణుఁడన జగ
ద్భరితుఁడు నారాయణుండు దావెలుఁగొందున్॥ పా॥ 15

24 క॥ కొందఱు [3] స్వభావమందురు
గొందఱు కర్మంబటంద్రు కొందఱు గాలం
బందురు కొందఱు దైవం
బందురు కొందఱును గామ మంద్రు మహాత్మా॥ చ॥ 357

25 క॥ నారాయణుండు జగదా
ధారుండగు నీశ్వరుండు దలఁప నతనికిన్

1 నావరణగూటి వొపలను దీప్తిన్. 2 వందకోశమును రజాండము.
3 కర్మంబందురు । కొందఱు స్వాభావ్యమంద్రు

బును బ్రహ్మాండం బీ యఖిలం
బునకగు నాధారహేతు • భూతము సుమ్మీ॥ ద్వి. ప. 104

13 ఉ॥ సర్వఫలప్రదాతయును • సర్వశరణ్యుఁడు సర్వశక్తుఁడు
న్సర్వ జగత్ప్రసిద్ధుఁడును • సర్వగతుండగు చక్రపాణి యీ
సర్వశరీరులు న్నిగమ • సంగతిఁజెంది విశీర్యమాణులై
పర్వినచో [1]నభంబుగతి • బ్రహ్మము దాఁ జెడకుండు నెప్పుడున్॥
ద్వి. ప. 212

14 తరల॥ పరమపూరుషుఁ డొక్కఁడాఢ్యుఁడు • పాలనోద్భవ నాశముల్
సొరిదిఁజేయు ముకుంద పద్మజ • శూలి సంజ్ఞలఁ బ్రకృత
స్ఫురిత సత్త్వరజస్తమంబులఁ • బొందునందు శుభస్థితుల్
హరిచరాచరకోటికిచ్చు నఁనంతసత్వ నిరూఢుఁడై॥ ప్ర॥ ప॥ 60

15 క॥ ఆయీశుఁ డనంతుఁడు హరి
నాయకుఁ డీ భువనములకు • నాకున్నీకు
న్నాయకుఁ [2]బ్రాణివ్రజమున
కేయెడలన్ లేదు నీశ్వ • రేతరము సుతా॥ ద్వి॥ ప. 85

16 క॥ హరిమయము విశ్వమంతయు
హరివిశ్వమయుండు సంశ • యము పనిలేదా
హరిమయముగాని ద్రవ్యము
పరమాణువు లేదు వంశ • పావని వింటే॥ ద్వి॥ ప. 17

17 క॥ విశ్వాత్ముఁడు విశ్వేశుఁడు
విశ్వమయుం డఖిలనేత • విష్ణుఁడజుం డీ
విశ్వములోఁ దానుండును
విశ్వముఁ దనలోనఁ జాల • వెలుగుచునుండున్॥ ద్వి॥ ప. 102

18 క॥ ఇందుగలఁ డందు లేఁడని
సందేహమువలదు చక్రి • సర్వోపగతుం
డెందెందు వెదకిచూచిన
నందందే గలఁడు దాన • వాగ్రణి వింటే॥ స॥ ప. 275

---

1 నభంగగతి. 2 బ్రాణివ్రాతము.

32 సీ॥ యోగీశరూపుఁడై • యోగంబుఁ జూపుచు
మౌనిరూపమునఁ గ•ర్మంబుదాల్చి
సర్గంబుజేయుఁ బ్ర•జాపతి రూపుఁడై
ఇంద్రుఁడై దైత్యుల • నేపడంచు
జ్ఞానంబు నెఱిఁగించుఁ • జతురసిద్ధాకృతిఁ
గాలరూపమునఁ బా•కంబుసేయు
నానావిధాకార • నామరూపంబులఁ
గర్మలోచనులకుఁ [1] గానఁబడఁడు

తే॥ గీ॥ చనినరూపములనుఁ • జనురూపముల నింకఁ
జనగనున్న రూప•చయము నతఁడు
వివిధుఁడై యనేక • వృత్తి వెలుంగును
విష్ణుఁడవ్యయుండు • విమలచరిత! ఆ॥ ప. 438

33 సీ॥ సర్వజ్ఞుఁడీశుండు • సర్వాత్ముఁడవ్యయుం
డమలుండు సత్యుం డ•నంతుఁడాఢ్యుఁ
డాత్మరూపంబున • నశ్రాంతమును దన
మాయాప్రవర్తన • మహిమవలన
గుణములఁ గల్పించి • గుణసంగమంబున
లింగశరీరంబు • లీలఁదాల్చి
కంపితజలములో • గదలెడి క్రియఁదోఁచు
పాదపంబులభంగి • భ్రామ్యమాణ

తే॥ గీ॥ చక్షువున ధరిత్రి • చలితయై కానంగఁ
బడినభంగి వికల•భావరహితుఁ
డాత్మమయుఁడు కంపి•తాంతరంగంబున
గదలినట్లుఁ దోఁచుఁ • గదలఁ డతఁడు॥ స॥ ప. 39

34 మ॥ పరమాత్ముం డజుఁ డీజగంబు బ్రతిక•ల్పంబందుఁ గల్పించుచున్
బరిరక్షించుచు ద్రుంచుచున్న యనఘుం• బ్రహ్మాత్ము నిత్యుం జగ

(1) గలఁడు లేఁడు

లేరెందు సములు నధికులు
ధీరోత్తముఁ డతఁడు నద్వితీయుండగుటన్॥ చ॥ 579

26 క॥ తారల నెన్నఁగవచ్చును
భూరేణుల లెక్కపెట్టఁ బోలును ధాత్రి
న్నారాయణ గుణకథనము
లారయ వర్ణింపలేరు హరబ్రహ్మాదుల్॥ ష॥ 61

27 క॥ అతిపాప కర్ములైనను
సతతము నారాయణాఖ్య శబ్దము మదిలో
వితతంబుగఁ బఠియించిన
చతురులఁ గొనియాడఁ గమలసంభవు వశమే? ష॥ 32

28 క॥ కులహీనుఁడు నారాయణ
విలసత్కథనములు దగిలి వినిపించిన ద
త్కులహీనతబాసి మహో
జ్జ్వలకులజత్వము బొందు సన్మునులారా॥ ప్ర॥ ప. 450

29 క॥ ధీరులు నిరపేక్షులు నా
త్మారాములునైన మునులు హరిభజనము ని
ష్కారణము చేయుచుందురు
నారాయణుఁడట్టివాఁడ నవ్య చరిత్రా॥ ప్ర॥ ప. 138

30 ద॥ [1] ఆద్యుండు రక్షకుండు న
నాద్యుఁడు మాన్యుండు లోక సర్గత్రాణాం
తాద్యాదు లొనర్చు నతం
డాద్యంత విధానములకు నర్హుఁడు మనకున్॥ అ॥ ప. 152

31 మ॥ బహుపాదోరుభుజాననేక్షణ శిరః ఫాలశ్రవో యుక్తుఁడై
విహరించున్బహుదేహి దేహగతుఁడై విద్వాంసులూహించి త
ద్బహురూపావయవంబులన్ భువన సంపత్తి న్విచారింతురా
మహనీయాద్భుతమూర్తి యోగిజనహృన్మాన్యుండు మేధానిధీ॥
ద్వి॥ ప. 88

(1) నద్యుండు రక్షణీయుఁడు । సాధ్యుఁడు మాన్యుఁడని లోకసర్గత్రాణావధ్యాదు

87. సీ॥ సత్యవ్రతుని నిత్య ♦ సంప్రాప్తసాధనుఁ
గాలత్రయమునందుఁ ♦ గలుగువాని
భూతంబు లైదును ♦ బుట్టుచోటగువాని
నైదు భూతంబులం ♦ దమరువాని
నైదుభూతంబులు ♦ నడగినపిమ్మటఁ
బరగువానిని సత్య ♦ భాషణంబు
సమదర్శనంబును ♦ జరిపెడువానిని
నిన్నాశ్రయింతుము ♦ నీయధీన
మాయచేత నెఱుక ♦ మానినవారలు
పెక్కుగతుల నిన్ను ♦ జేరుకొందు
రెరుగనేర్చు విబుధు ♦ లేకచిత్తంబున
నిఖిలమూర్తులెల్ల ♦ నీవయందుఁ॥ ద॥ స. 89

88 తే॥ గీ॥ ఉత్తమ శ్లోకుఁడన నెవ్వ ♦ డున్నవాఁడు
నన్నుతుండగు నెవ్వఁడు ♦ సకలదిశల
నట్టి పరమేశ్వరునిఁ జిత్త ♦ మందు నిలిపి
తద్గుణంబులు వర్ణింప ♦ ధరణీనాథ॥ ద్వా॥ స. 19

89. ఉ. ఎవ్వనిచే జనించు జగ ♦ మెవ్వని లోపలనుండు లీనమై
యెవ్వనియందు డిందుఁ బరమేశ్వరుఁ ♦ డెవ్వఁడు మూలకారణం
బెవ్వఁడు నాది మధ్యలయుఁ ♦ డెవ్వఁడు సర్వముదానయైనవాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు ♦ నీశ్వరునే శరణంబు వేడెదన్॥
అ..స. 73

40 క॥ ఒకపరి జగములు వెలినిడి
యొకపరి లోపలికిఁ గొనుచు ♦ నుభయముఁ దానై
సకలార్థ సాక్షియగు న
య్యకలంకుని నాత్మమూలు ♦ నర్థిఁ దలంతున్॥ అ. స. 74

41 క॥ లోకంబులు లోకేశులు
లోకస్థులుఁ దెగినతుది న♦లోకంబగు పెం
జీకటి కవ్వల నెవ్వఁడు
నేకాకృతి వెలుఁగు నతని ♦ నే సేవింతున్॥ అ. స. 75

ద్భరితుఁడైవలు నద్వితీయుని విశు•ద్ధజ్ఞాను సర్వాత్ము నీ
శ్వరు నాద్యంతవిహీను నిర్గుణుని శ•శ్వన్మూర్తిఁ జింతించెదన్॥
ద్వి॥ ప 112.

35. సీ॥ కల్పాంతమున నంధ•కారసంభృతమైన
జగము నెవ్వఁడు దన • సంప్రకాశ
మున వెలిగించుచు • మూఁడుభంగుల రజ
స్సత్త్వతమోగుణ • సహితుఁడగుచు
గల్పించు రక్షించుఁ • గడపటఁ బ్రహరించు
నెవ్వఁడాద్యుఁడు సర్వ • హేతువగుచు
శోభితుండై స్వయం•జ్యోతియై యొక్కట
విలసిల్లు నెవ్వఁడు • విభుత మెరసి
ఆ. వె. సమయమైన మాన•సప్రాణ బుద్ధీంద్రి
యములతోడ నెవ్వఁ • డలఘుమహిమ
నడరునట్టి సచ్చి•దానందమయునకు
మహితభక్తి నే న•మస్కరింతు॥ స॥ ప. 87

36. సీ॥ అంభోజనాభున • కంభోజనేత్రున
[1]కంభోజ నిలయాసమ•న్వితునకు
నంభోజపదున క•నంతశక్తికి వాసు
దేవునకును దేవ•దేవునకును
భక్తులు గోరిన • భంగి నేరూపైన
బొందువానికి నాది • పురుషునకును
నఖిలనిధానమై • యాపూర్ణవిజ్ఞాన
మైనవానికి బర • మాత్మునకును
గీ॥ ధాతఁగన్న మేటి • తండ్రికి నజునికి
నీకువందనంబు • లే నొనర్తు
నిఖిలభూతరూప • నిరుపమ యీశ ప
రాపరాత్మ మహిత • యమితచరిత! ద॥ ప. 202

(1) కంభోజమాలా

తే॥ గీ॥ సరి నసత్యమనెడి • సీడతో వెలుఁగుచు
నుండు నెక్కటికి మ • హోత్తమునకు
నిఖిలకారణునకు • నిష్కారణునకు న
మస్కరింతు నన్ను • మనుచుకొఱకు॥ అ॥ ప 79

46 క॥ యోగాగ్ని దగ్ధకర్ములు
యోగీశ్వరు లేమహాత్ము • నొందెదుఁగక స
ద్యోగ [1] విభాసితమనముల
బాగుగ నీక్షింతురట్టి • పరము భజింతుక్॥ అ॥ ప. 80

47 సీ॥ సర్వాగమామ్నాయ • జలధికి నపవర్గ
మయునికి నుత్తమ • మందిరునకు
సకలగుణారణి • చ్ఛన్న బోధాగ్నికిఁ
దనయంత రాజిల్లు • ధన్యమతికి
గుణలయోద్దీపిత • గురుమానసునకు సం
వర్తిత కర్మని • ర్వర్తితునకు
దెనలేని నాబోటి • పశువుల పాపంబు
లడఁచువానికి నమ • స్తాంతరాత్మఁ
తే॥ గీ॥ దై వెలుంగువాని • కచ్ఛిన్నునకు భగ
వంతునకుఁ [2] దనూజ • వస్తుదేశ
దారనక్తులైన • వారి కందఁగరాని
వాని కాచరింతు • వందనములు॥ అ॥ ప. 81

48 సీ॥ పరధర్మకామార్థ • వర్జితకాములై
విబుధు లెవ్వాని సే•వించి యిష్ట
గతి బొందుదురు చేరి • కాంక్షించువారి క
వ్యయ దేహమిచ్చునె • వ్వాఁడు గరుణ
ముక్తాత్ము లెవ్వని • మునుకొని చింతింతు
రానందవార్థి మ•గ్నాంతరంగు
లేకాంతు లెవ్వని • నేమియుఁ గోరక
భద్రచరిత్రింబుఁ • బాడుచుందు

(1) విభావిత (2) దనూజసుతదేశ (3) నీకు దూరు,

42 క॥ వర్తకుని భంగిఁ జెక్కఁగు
మూర్తులలో నెవ్వఁడాడు ♦ మునులుꠂ దివిజు
ల్గీర్తింప నేరరెవ్వని
వర్తన మెఱుఁగఁ దెలియఁగ రట్టి ♦ వాని నుతింతుꠂ॥ అ॥ ప 76

43 ఆ॥ వె॥ ముక్తసంగులైన ♦ మునులు దిద్భృక్షులు
సర్వభూతహితులు ♦ సాధుచిత్తు
లసదృశ వ్రతాఢ్యు ♦ లై కొల్తు రెవ్వని
దివ్యపదము వాఁడు ♦ దిక్కు నాకు॥ అ॥ ప. 77

44 సీ॥ భవము దోషంబు రూపంబు కర్మంబు నా
హ్వయమును గుణము లెవ్వనికి లేక
జగముల గలిగించు ♦ సమయించు కొఱకునై
నిజమాయ నెవ్వఁ డిన్నియును దాల్చు
[1]నాపరేశునకు ననంత శక్తికి బ్రహ్మ
కిద్ధ రూపికి రూప ♦ హీనునకును
జిత్రచారునకు సాక్షికి నాత్మరుచికిని
బరమాత్మునకుఁ బర ♦ బ్రహ్మమునకు
తే॥ గీ॥ మాటలను నెఱుకల ♦ మనముల నేరంగ
గాని శుచికి సత్వ ♦ గమ్యుఁడగుచు
నిపుణుఁడైనవాని ♦ నిష్కర్మతకు మెచ్చు
వాని కేనొనర్తు ♦ వందనములు॥ అ॥ ప. 78

45 సీ॥ శాంతున కపవర్గ ♦ సౌఖ్య సంవేదికి
నిర్వాణభర్తకు ♦ నిర్విశేషు
నకు ఘోరునకు గూఢు ♦ నకు గుణధర్మికి
సౌమ్యున కధిక విజ్ఞానమయున
కఖిలేంద్రియద్రష్ట ♦ కధ్యక్షునకు బహు
క్షేత్రజ్ఞునకు దయా ♦ సింధు మతికి
మూలప్రకృతి కాత్మ ♦ మూలునకు జితేంద్రి
య జ్ఞాపకునకు దుఃఖాంతకృతికి

(1) [illegible]

53 క॥ వినుదట జీవులమాటలఁ
జనుదట చనరానిచోట్ల • శరణార్థుల కో
యనుదట పిలిచిన సర్వముఁ
గనుదట సందేహమయ్యెఁ • గరుణావార్ధీ! అ॥ ప. 91

54 ఉ॥ ఓ కమలాక్ష! యో వరద • యో ప్రతిపక్ష విపక్షదూర కు
య్యో కవియోగివంద్య సుగు•ణోత్తమ యో శరణాగతామరా
నోకహ యో మునీశ్వర మ•నోహర యో విమలప్రభావ రా
వే కరుణింపవే తలఁప•వే శరణార్థిని నన్నుఁ గావవే! అ॥ ప. 92

55 ఉ॥ ఎక్కడనున్నవాఁడు జగ•దీశ్వరుఁడాత్మమయుండు మాధవుం
డెక్కడికేగి శాంతులు ము•నీశులు భిక్షులు రారు క్రమ్మఱం
దిక్కులు నెల్ల నెక్కడఁ దు•దిం జొర దిక్కగునట్టి దిక్కుకై
మ్రొక్కెద మేము హస్తయుగ•ము ల్ముకుళించి మదీయరక్షకున్॥
స॥ ప. 108

56 సీ॥ చండమై మహిత తీ•క్ష్ణదుస్సహంబై యు
దారమై వెలుఁగొందు • తావకీన
భూరిభాస్వత్తేజ•మునఁ దాపమొందితిఁ
గడుఁగృశించితి నన్నుఁ • గరుణఁజూడు
మితరదేవోపాస్తి•రతిమాని మీపాద
కమలము సేవింతు • విమలబుద్ధి
యెందాఁక మదిఁదోఁప • దందాక నేకదా
ప్రాణులు నిఖిలతా•పమునఁబడుట
తే॥ గీ॥ యవిరళానన్యగతికుల • నరసిప్రోచు
బిరుదుగల నీకు ననుఁ గాచు •టరుదె దేవ
ప్రవిమలాకార సంసార•భయవిదూర
భక్తజనపోష పరితోష • పరమపురుష! ద॥ ప. 431

57 సీ॥ నళినాక్ష మాయాగు•ణవ్యతికరమునఁ
జేసి కార్యంబైన • సృష్టిరూప
మున ప్రకాశించు నీ • ఘనరూప విభవంబు
రూపింప దేహధా•రులకు దుర్వి

తే॥ గీ॥ రామహేశు నాద్యు • నవ్యక్తు నధ్యాత్మ
యోగగమ్యుఁ బూర్ణు • నున్నతాత్ము
బ్రహ్మమైనవానిఁ • బరుని నతీంద్రియు
నీశు [3] స్థూలసూక్ష్ము • నే భజింతు॥ అ॥ ప 88

49 క॥ కలఁ డందురు దీనులయెడఁ
గలఁడందురు పరమయోగి•గణములపాలం
గలఁడందు రన్నిదిశలను
గలఁడు గలం డనెడువాఁడు • గలఁడో లేఁడో! అ॥ ప 86

50 సీ॥ కలుగఁడే నాపాలి • కలిమి సందేహింప
కలిమి లేములు లేక • కలుగువాఁడు
నాకడ్డపడరాఁడె • నలి నసాధువులచే
బడిన సాధుల కడ్డ•పడెడువాఁడు
చూడఁడే నాపాటుఁ • జూపులఁ జూడక
చూచువారల కృపఁ•జూచువాఁడు
లీలతో నామొఱా•లింపఁడే మొఱగుల
మొఱ లెఱుంగుచుఁ దన్ను • మొఱఁగువాఁడు
తే॥ గీ॥ నఖిలరూపులు దనరూప •మైనవాఁడు
[1] నాదిమధ్యాంతములు లేక • నడరువాఁడు
భక్తజనముల దీనుల • పాలివాఁడు
వినఁడె చూడఁడె తలఁపఁడే • వేగరాఁడె! అ॥ ప. 87

51 క॥ విశ్వకరు విశ్వదూరుని
విశ్వాత్ముని విశ్వవేద్యు • విశ్వు నవిశ్వున్
శాశ్వతు నజు బ్రహ్మప్రభు
నీశ్వరునిం బరమపురుషు • నే భజియింతున్॥ అ॥ ప. 88

52 శా॥ లావొక్కింతయు లేదు ధైర్యము విలో•లంబయ్యెఁ బ్రాణంబులున్
ఠావుల్దప్పెను మూర్ఛవచ్చెఁ దనువున్ • డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెఱుఁగ మ•న్నింపందగున్ దీనునిన్
రావే యీశ్వర! కావవే వరద సం•రక్షించు భద్రాత్మకా!॥
అ॥ ప. 90

(1) ప్రథమ మధ్యాంతములు గానఁబడనివాఁడు

నాయుర్నాశంబుఁ జేయుదువు; జ్ఞానవిజ్ఞానమూర్తి; వాద్యంత రహితుండ; వంతరాత్మవు మూఁడుమూర్తులకు మూలంబగు పరమాత్మవు; జీవలోకంబునకు జీవాత్మవు నీవ; సర్వంబును నీవ; నీవుగానిది లేశంబు లేదు. వ్యక్తుండవుగాన పరమాత్మవై పురాణపురుషుండవై యనంతుండవైననీవు ప్రాణేంద్రియ మనోబుద్ధిగుణంబుల నంగీకరించి పరమేష్ఠి పద విశేషంబుననిలిచి స్థూలశరీరంబునం జేసి యింతయుం బ్రపంచింతువు. భగవంతుండవైన నీకు మ్రొక్కెద నని మఱియు నిట్లనియె.

స॥ ప. 88

61 సీ॥ విశ్వంబు నీవయ్యి • విశ్వముఁ జూపుచు
విశ్వంబు సేయుచు • విశ్వమునకు
హేతువవై పంచ• భూత మాత్రేంద్రియ
ములకు మనఃప్రాణ • బుద్ధిచిత్త
ములకెల్ల సాత్మవై • మొనసి గుణంబుల
నావృతమగుచు నీ•జాంశభూత
మగు నాత్మచయమున • కనుభూతి సేయుచు
మూఁడహంకృతులచే • మునుఁగుపడక

తే॥ గీ॥ నెరి ననంతుఁడవై దర్శ•నీయరుచి వి
కారనూత్నుఁడవై నిర్వి•కారమహిమ
దనరి కూటస్థుఁడన సమ•స్తంబు నెఱుఁగు
నీకు మ్రొక్కెద మాలింపు • నిర్మలాత్మ॥ ద॥ ప. 688

62 సీ॥ సుమహిత స్వప్న సు•షుప్తిజాగ్రత లను
మూఁడవస్థలఁ బాసి • వాడి మిగిలి
వెలినుండు లోనుండు • విశ్వమై యుందువు
విశ్వంబు నీయందు • వెలుఁగుచుండు
భవదీయ మహిమచేఁ • బొటిల్లు భువనంబు
లుదయించు నొకవేళ • నుడిగి యడఁగు
సంచితాఖండ సద్•జ్ఞానివై యొప్పుచు
నవిహతయోగ మా•హాత్మ్యఁ దనరి

భావ్యంబు వలపోయ • భగవంతుఁడవునైన
పద్మాక్ష నీస్వరూ•పంబుకంటె
నన్యమొక్కటి నత్య •మై బోధకంబైన
యది లేదు కాన నీ • యతుల దివ్య

తే॥ గీ॥ మైనరూపంబు నాకుఁ బ్ర•త్యక్షమయ్యె
నదియుగాన వివేకోద•యమున జేసి
వరద నీరూప మజ్ఞాన • గురుతమోని
వారకంబయ్యెనాకు శ•శ్వత్ప్రదీప! తృ॥ ప. 295

58 వ॥ దేవా! నిన్ను పురాణపురుషు నధీశ్వరుండైన విష్ణుం బ్రభ విష్ణుంగా నెఱుంగుదు. సర్వభూతంబులకుం బ్రాణప్రతాప ధైర్య బలంబులు నీవ; విశ్వంబునకు సర్గస్థితిలయంబుల నెవ్వరాచరింతురు వారికి సర్గస్థితిలయంబులఁజేయ నీశ్వరుండవు నీవ; యాత్మకుం బరమాత్మవు నీవ యని మఱియును॥ ద॥ ప. 67

59 వ॥ దేవా సకలపురుషాంతర్యామి రూపత్వంబువలన బురుషుం డవ్యయు నపరిచ్ఛిన్నత్వంబువలన మహాత్ముండవయ్యు నాకాశాది భూత సమాశ్రయత్వంబువలన భూతవాసుండవయ్యు భూతమయ త్వంబువలన భూతశబ్ద వాచ్యుండవయ్యుఁ గారణాతీతత్వంబువలనఁ బరమాత్ముండవయ్యు జ్ఞాన విజ్ఞాన పరిపూర్ణత్వంబుగలిగి నిర్గుణ నిర్వి కారంబులవలన బ్రహ్మంబవయ్యు బ్రకృతి ప్రవర్తకత్వంబువలన ననంత శక్తివై యప్రాకృతుండవయ్యు గాలచక్రవర్తకత్వంబువలనఁ గాలుఁడ వయ్యుం గాలశక్తి సమాశ్రయత్వంబువలనం గాలనాభుండవయ్యు సృష్టిజీవన సంహారాది దర్శిత్వంబువలనం గాలావయవసాక్షివయ్యు నొప్పు నీకు నమస్కరించెదము; మఱియును॥ ద- ప. 682

60 వ॥ దేవా నీవు ముఖ్యప్రాణంబగుటం జేసి ప్రజాపతివి; మనో బుద్ధి చిత్తేంద్రియంబులకు నధీశ్వరుండవు; మహాభూతగణంబులకు నాధారభూతుండవు; త్రయీతనువునం గ్రతువులు విస్తరింతువు; సకల విద్యలు నీతనువులు; నర్వార్థసాధకులకు సాధనీయుండవు; నీవ యాత్మ విష్ఠాగరిష్ఠులకు ధ్యేయంబగు నాత్మకాల మయుండవై జనులకు

సర్వమయుఁడవగు నీకును
సర్వేశ్వర లేవు లోను • సంధులు వెలియున్ దII ప. 120

67 తే॥ గీ॥ అవ్యయుండవు సర్వభూ•తాత్మకుఁడవు
సర్వశక్తిధరుండవు • శాశ్వతుఁడవు
విశ్వకరుఁడవు గురుఁడవు • [1] విపులకీర్తి
వైన నిన్ను నుతింప బ్ర•హ్మకును దరమె? దII ప. 594

68 క॥ ఎటిఁగినవార లెఱుంగుదు
రెఱుఁగ స్వహాబ్భాష లేల • నీశ్వర నీ వెం
పెఱుఁగ మనోవాక్కులకున్
గుఱిసేయం గొలఁదిగాదు • గుణరత్ననిధీ! దII ప. 578

69 శా॥ నీ పాదాబ్జము బ్రహ్మపూజ్యముగదా • నీసేవ సంసార సం
తాపధ్వంసినియౌగదా సకల భ•ద్రశ్రేణులం బ్రీతితో
నాపాదింతుగదా ప్రపన్నులకుఁ గా•లాధీశ! కాలంబు ని
ర్వ్యాపారంబు గదయ్య చాలరు నినుఁ•న్వర్ణింప బ్రహ్మాదులున్॥
ప్రII ప. 249

70 క॥ దీనుల నుయ్యాలింపను
దీనుల రక్షింప మేలు •దీవెనఁ బొందన్
దీనావన! నీకొప్పును
దీనపరాధీన! దేవ•దేవ! మహేశా! అII ప. 133

71 తే॥ గీ॥ అబ్జసంభవ! హర! దేవ•తార్చనీయ
భూరి సంసార సాగరో•త్తారణంబు
నవ్యయానంద మోక్షదా•యకము నైన
నీపదధ్యాన మాత్మలో•నిలుపనీవె॥ దII ప. 811

72 సీ॥ స్వర్గాపవర్గ సు•ద్వారాయ సర్వవ
సాత్మనే పరమహం•సాయ[2] ధర్మ
పాలాయ సద్ధిత•ఫలరూపకాయ కృ
ష్ణాయ ధర్మాత్మనే • సర్వశక్తి

---

(1) విమలకీర్తి 2 కర్మ పాకాయ తనితర,

తే॥ గీ॥ దురితదూరులు నిత్యము • క్తులఁ జెంద
నలవియై పెంపు దీపించు • నంబుజాక్ష
ఘనకృపాకర నిఖిలవి • కారదూర
నీకు మ్రొక్కెద సర్వలో • కైకనాథ! ద॥ ప. 1079

63 సీ॥ ఎవ్వని మాయకు • నింతయు మోహించుఁ
జగము యెవ్వని మాయ • దాఁట రాదు
తన మాయ నెవ్వఁ డిం • తయు గెల్చె నెవ్వాఁడు
నెవ్వనిఁ బొడఁగాన • రెట్టిమునులు
సర్వభూతములకు • సమవృత్తి నెవ్వాఁడు
చరియించు నతఁ డెపో • జనితమైన
ధరణిపాదములు చి • త్తము సోముఁ డగ్ని ము
[1] ఖంబును గన్నులు • కమలహితులు
తే॥ గీ॥ చెవులు దిక్కులు రేతంబు • సిద్ధజలము
మూఁడుమూర్తుల పుట్టిల్లు • మొదలి నెలవు
గర్భ మఖిలంబు మూర్ధంబు • గగన మగుచు
మఱి యెవ్వని వాని న • మస్కరింతు॥ అ॥ ప. 155

64 మ॥ ఒకసూర్యుండు సమస్తజీవులకుఁ దా • నొక్కొక్కఁడై తోఁచు పో
లిక నేదేవుఁడు సర్వకాలము మహా • లీల న్నిజోత్పన్న జ
న్యకదంబంబుల హృత్సరోరుహముల • న్నానావిధానూన రూ
పకుఁడై యొప్పుచు నుండు నట్టి హరి నేఁ • బ్రార్థింతు శుద్ధుండనై॥
ప్ర॥ ప. 226

65 ఉ॥ విశ్వభవస్థితి ప్రళయ • వేళలయందు వికారసత్వము
న్విశ్వము నీవ యీ నిఖిల • విశ్వములోలి సృజింతు విందిరా
ధీశ్వర యీశ కేశవ త్రి • యీమయ దివ్యశరీర దేవ నీ
శాశ్వతలీల లిట్టివని • సన్నుతి సేయఁగ మాకు శక్యమే?
తృ॥ ప. 437

66 క॥ సర్వము నీలోనిదిగా
సర్వాత్ముఁడ వాదివస్తు • సంపన్నుఁడవై

(1) ముఖంబు చిత్తము సోమ కమలహితులు

౨. శివ స్తుతి.

1 సీ॥ భూతాత్మ భూతేశ • భూతభావనరూప
దేవ మహాదేవ • దేవవంద్య
యీ లోకములకెల్ల • నీశ్వరుండవు నీవ
బంధ మోక్షములకుఁ • బ్రభుఁడ వీవ
యార్తశరణ్యుండ•వగు గురుండవు నిన్నుఁ
గోరి భజింతురు • కుశలమతులు
సకలసృష్టి స్థితి • సంహారకర్తవై
బ్రహ్మ విష్ణు శివాఖ్యఁ • బరఁగు దీవు
తే॥ గీ॥ పరమగుహ్యమైన • బ్రహ్మంబు సదసత్త
మంబు నీశ శక్తి•మయుఁడ వీవ
శబ్దయోని వీవ • జగదంతరాత్మవు
నీవ ప్రాణ మరయ • నిఖిలమునకు॥ అ॥ ప. 222

2 క॥ నీయంద సంభవించును
నీయంద వసించియుండు • నిఖిల జగంబుల్
నీయందె లయముఁబొందును
నీ యుదరము సర్వభూత•నిలయము రుద్రా॥ అ॥ ప. 224

3 సీ॥ అగ్నిముఖంబు ప•ర పరాత్మక మాత్మ
కాలంబు గతి రత్న•గర్భపదము
శ్వసనంబు నీయూర్పు • రస నజలేశుండు
దిశలు కర్ణంబులు • దివము నాభి
సూర్యుండు గన్నులు • శుక్లంబు సలిలంబు
జఠరంబు [1]జలములు • చదలు శిరము
సర్వౌషధులు రోమ•చయములు శల్యంబు
లద్రులు మానస • మమృతకరుఁడు
తే॥ గీ॥ ఛందములు ధాతువులు ధర్మ•సమితి హృదయ
మాస్యపంచక ముపనిష•దాహ్వయంబు

1 జఃధులు.

యుక్తాయ ఘనసాంఖ్య • యోగీశ్వరాయ హి
రణ్య వీర్యాయ రుద్రాయ శిష్ట
నాథాయ దుష్టవినాశాయ శూన్య ప్ర
వృత్తాయ కర్మణే • మృత్యవే వి

తే॥ గీ॥ రాట్చరీరాయ నిఖిల ధరాయ [1] వాగ్వి
భూతయే నివృతాయ సత్పుణ్య భూరి
వర్చ సేఖిల ధర్మ దేవాయ చాత్మ
నేనిరుద్ధాయ నిభృతాత్మనే నమోస్తు॥ చ॥ ప. 703

78 సీ॥ పంకజనాభాయ • సంకర్షణాయ శాం
తాయ విశ్వ ప్రబోధాయ భూత
సూక్ష్మేంద్రియాత్మనే • సూక్ష్మాయ వాసుదే
వాయ పూర్ణాయ పుణ్యాయ నిర్వి
కారాయ కర్మనిస్తారకాయ త్రియా
పాలాయ త్రైలోక్య పాలకాయ
సోమరూపాయ తేజో బలాఢ్యాయ స్వ
యంజ్యోతిషే దురంతాయ కర్మ

తే॥ గీ॥ సాధనాయ పురాపురుషాయ యజ్ఞ
రేతసే జీవతృప్తాయ • పృథ్వీరూప
కాయ లోకాయ నభసేంతకాయ విశ్వ
యోనయే విష్ణవే జిష్ణవే నమోస్తు॥ చ॥ ప. 702

---

1 భూరి వర్చసే విశ్వదేవాయ వాగ్విభూతయే నివృత్తాయ పరహృషీకేంద్రియాత్మ నేనిరుద్ధాయ నిభృతాత్మనే నమస్తే॥

నాభిగతి విశ్వజనన వి•నాశవృద్ధి
హేతుభూతుండవగుచుందు • వీశ! రుద్ర! చ॥ ప 146

9 క॥ పవన త్తత్వచరాచర
పదనంబగు నిన్నుఁ బొగడ • జలజభవాదుల్
పెదవులు గదలుప వెఱతురు
వదలక నినుఁ బొగడ నెంత•వాఁడను దేవా! అ॥ ప 229

10 క. నీకంటె నొండెఱుంగము
నీకంటెం బరులు గాన•నేరము జగము
ల్నీకంటె నొడయుఁ డెవ్వఁడు
లోకంబుల కెల్ల నిఖిల•లోక స్తుత్యా! అ॥ ప 232

11 సీ॥ అనఘ! లోకంబుల•యందు వర్ణాశ్రమ
సేతువులనఁగఁబ్రఖ్యాతినొంది
బలిసి మహాజన • పరిగృహీతంబులై
యఖిలధర్మార్థ దా•యకములైన
వేదంబులను మది •వృద్ధినొందించుట
కొఱకునై నీవు •దక్షుని నిమి త్త
మాత్రుని జేసి య•మ్మఖ ముఁ గావించితి
వటుగాన శుభమూర్తి •వైన నీవు
తే॥ గీ॥ గడఁగి జనముల మంగళ•కర్ములైన
వారిముక్తి నమంగళా•చారులైన
వారి నరకంబు నొందింతు • భూరిమహిమ
భక్తజనపోష! రాజిత • ఫణివిభూష! చ॥ ప 147

12 సీ॥ వ.జి భేదబుద్ధిఁ గ•ర్మప్రవర్తనముల
మదయుతులై దుష్ట•వ్యాసయులగుచుఁ
బరవిభవాసహ్య • భవమనో వ్యాధులఁ
దగిలి మర్మాత్మ భే•దకములైన
బహుదురుక్తుల చేతఁ •బరులఁబీడించుచు
నుండు మూఢులను దై•వోపహతులఁ

నైన నీరూపు పరతత్త్వ•మై శివాఖ్య
మై స్వయంజ్యోతిరై యొప్పు• నాద్యమగుచు॥ అ॥ ప. 225

4 క॥ కొందఱు కలఁడందురు నినుఁ
గొందఱు లేఁడందు రతఁడు • గుణిగాఁ డనుచు
న్గొందఱు కలఁడని లేఁడని
కొందఱమందుదురు నిన్నుఁ•గూర్చి మహేశా! అ॥ ప. 226

5 సీ॥ తలఁపఁ బ్రాణేంద్రియ • ద్రవ్యగుణ స్వభా
వుఁడవు కాలక్రతు•వ్రులును నీవ
సత్యంబు ధర్మ మ•క్షరము ఋతంబును
నీవ ముఖ్యుండవు •నిఖిలమునకు
ఛందోమయుండవు • సత్త్వరజస్తమః
శ్చక్షుఁడవై యుండు • సర్వరూప
కామపురాధ్వర • కాలగరాదిభూ
త [1]ద్రోహభయముచో • ద్యంబుగాదు
తే॥ గీ॥ లీలలోచన వహ్ని స్ఫు•లింగశిఖల
నంతకాదులఁ గాల్చి•నయట్టి నీకు
రాజఖండావతంస పు•రాణపురుష
దీనరక్షక కరుణాత్మ •దేవదేవ॥ అ॥ ప 227

6 ఆ॥ వె॥ మూఁడుమూర్తులకును • మూఁడులోకములకు
మూఁడుకాలములకు • మూలమగుచు
భేదమగుచు దీన • భేదమై యొప్పారు
బ్రహ్మమనఁగ నీవ •ఫాలనయన! అ॥ ప. 228

7 తే॥ గీ॥ జగములకునెల్ల యోని బీ•జంబులైన
శక్తి శివకారణుండవై • జగతి నిర్వి
కార [2]బ్రహ్మంబనఁగ నిన్నుఁ •గడగి విశ్వ
నాథుఁగా నెఱిఁగెద నామ•నమున నభవ! చ॥ ప 145

8 తే॥ గీ॥ నమత నదిగానఁ దావకా•శంబులైన
శక్తి శివరూపములఁ గ్రీ• డసలు పు దూర్ణ

(1) ద్రోహభయము (2) కారతత్త్వంబనఁగ

16 ఉ॥ శంకర భక్తమానస వ•శంకర దుష్ట మదాసురేంద్రనా
శంకర పాండునీలరుచి • శంకరవర్ణ ని[1]జాంగభోగిరా
ట్కంకణ పార్వతీహృదయ•కైరవ కైరవ మిత్ర యోగిహృ
త్పంకజ పంకజాప్త నిజతాండ•వఖేలన భక్తపాలనా!
దా॥ ప. 815

3. విష్ణు స్తుతి.

1 సీ॥ హరినామకథన దా•వానల జ్వాలలఁ
గాలవే ఘోరాఘ•కాననములు
వైకుంఠదర్శన•వాయు సంఘములచే
దూలఁగవే బహుదుఃఖ•తోయదములు
కమలనాభధ్యాన•కంఠీరవములచేఁ
గూలవే సంతాప•కుంజరములు
నారాయణస్మర•ణ ప్రభాకరదీప్తిఁ
దీరవే షడ్వర్గ • తిమిరతతులు
తే॥ గీ॥ నలిననయనభక్తి•నావచేఁగాక సం
సారజలధి దాఁటి • చనఁగరాదు
వేయునేల మాకు • విష్ణుప్రభావంబుఁ
దెలుపుమయ్య సూత • ధీనమేత॥ ప్ర॥ ప. 50

2 గీ॥ కలసి పురుషమూర్తి • కాలరూపములను
లోకజనుల వెలియు • లోన నుండి
జన్మమృత్యువులను • సంసారముక్తుల
నిచ్చు నతనిచరిత•మెల్లఁ జెపుమ॥ దా॥ ప. 8

3 మ॥ యతచిత్తేంద్రియ మారుచుండ నగుచుక్ • యత్నంబొనర్తుక్షాహరి
ప్రతసంపత్తికిఁ బుణ్యసంపత్తికిఁ జిదా • వాసోన్మభాసక్తికిక్

(1) నిశాంగ.

గాఁ దలపోసి య • క్కపటచిత్తులకు నీ
వంటి సత్పురుషుఁ డే • వలననైన
తే॥ గీ॥ హింసఁ గావింపకుండు సా • ధ్విసిద్ధచరిత
నీలలోహిత వహిత • గుణాలవాల
లోకపాలనకలిత గం • గాకలాప
హర జగన్నుతచారిత్ర • యదియుఁ గాక॥ చ॥ ప 149

13 క॥ లంపటుల నివారింపను
సంపదఁ గృపఁజేయు జయము • సంపాదింపన్
జంపెడివారి [1]వధింపను
సొంపారఁగ నీక చెల్లు • సోమార్ధధరా! అ॥ ప 231

14 సీ॥ దేవ జగన్నాథ • దేవేంద్రవందిత
వితతచారిత్రసం • తత పవిత్ర
హాలాహలాహార • యహిరాజ కేయూర
బాలేందు భూష స • ద్భక్తపోష
సర్వలోకాతీత • సద్గుణ సంఘాత
పార్వతీ హృదయేశ • భవవినాశ
రజతాచలస్థాన • గజచర్మ పరిధాన
సురవైరి విధ్వస్త • శూలహస్త
తే॥ గీ॥ లోకనాయక సద్భక్త • లోకవరద
సురుచిరాకార మునిజన • స్తుతివిహార
భక్తజనమందిరాంగణ • పారిజాత
నిన్ను నెవ్వఁడు నుతిసేయ • నేర్చు? భవ! ద॥ ప 320

15 ఉ॥ నిండుమతిం దలంతు: గమ • నీయ భుజంగమ రాజమండలీ
మండనుఁ జంద్రఖండ పరిమండిత • మస్తకుఁ దార మల్లికా
పాండురవర్ణు జండతరఖండను • హేమగిరీంద్రచారు కో
దండు మహేశు గంధగజ • దానవభంజను భక్తరంజనున్॥
ష॥ ప 2

---

(1) వారింపను

10 క॥ శ్రీనాయక నీ నామము
నానాభవరోగ కర్మ • నాశమునకు వి
న్నాణంబగు నౌషధ మిది
కానరు దుష్టాత్ము లకట • కంజదళాక్షా॥ ఏ. ప. 17

11 క॥ శ్రీవనితాధిపునామ క
థావిముఖుల కిహము పరము • దవ్వై పిదపం
బోవుదురు నరకమునకు
న్నావిరి నే వారిఁ జూచి • వగతు మునీంద్రా॥ తృ॥ ప. 193

12 క॥ ఎఱిఁగినవారం బనుచును
గొఱమాలిన యెఱుక లెఱిఁగి • కొందఱు నీవే
రెఱిఁగియుఁ దలపఁగ నొల్లరు
పఱతు రధోగతుల జాడఁ • బద్మదళాక్షా॥ ద॥ ప. 94

13 క॥ మందునకు మందబుద్ధికి
మందాయువునకు నిరర్థ • మార్గములను గో
విందచరణారవింద మ
రందముగ్రోలఁ దెఱపిలేదు • రాత్రిం బవలున్॥ ప్ర॥ ప. 394

14 మ॥ అమరు ల్రక్కసులుం బ్రయాస[1] బలహే • త్వర్థాభిమానంబుల
న్నములై లబ్ధ[2] వికల్పులైరి సురలు • న్నంశ్రేయసంయుక్తులై
రమరారు ల్బహుదుఃఖముం గనిరి తా • మత్యంత దోర్గర్వులై
కమలాక్షుస్మరణంబు వేఁడని జను • ల్గల్యాణ సంయుక్తులే? అ॥ ప. 326

15 క॥ దానవు లమృతముఁ ద్రావం
బూని పయోరాశిఁ ద్రచ్చి • పొఁగిలినమాడ్కిన్
శ్రీనాథ పరాఙ్ముఖులగు
హీనులు వొందంగఁజాల • రిష్టార్థములన్॥ అ॥ ప. 327

16 క॥ పురుషుఁడు దవిలి చతుర్విధ
పురుషార్థ శ్రేయ మాత్మఁ • బొందెద ననినన్
ధరఁ దత్ప్రాప్తికి హేతువు
హరిపదయుగళంబు దక్క • నన్యము గలదే? చ॥ ప. 245

---

1 బలసత్వార్థ 2 వికల్పులైరి యనుచరల్

యుత నిర్వాణపదానురక్తికి సుఖో • ద్యోగ క్రియాశక్తికిన్
ధృతిఁ బ్రోత్తమ మూర్తికిన్ సకల ధా • త్రీధుర్యసద్భక్తికిన్॥
ష॥ ప. 148

4 క॥ ప్రియురాలివలని వార్తలు
ప్రియజనులకునెల్ల ప్రొద్దు • ప్రియమగు భంగిన్
బ్రియుఁడగు హరిచరిత్రంబులు
ప్రియభక్తుల కెల్లయెడల • బ్రియములుగావే। ద॥ ప. 490

5 చ॥ మృదుగతిఁ బువ్వుతేనియ ర • మించుచుఁ బానముసేయఁ బాపష
[1]ట్పదమునుబోలి యార్త జన • బాంధవు విశ్వ భవ స్థితి వ్యయా
స్పద మహిమావతారుఁడగు • పంకరుహోదరు నిత్యమంగళ
ప్రదగుణ కీర్తనామృతముఁ • బాయక గ్రోలెదఁ జెప్పవే దయన్॥
తృ॥ ప. 195

6 ఆ॥ వె॥ ఏ మహాత్మువలన • నీ [2]విశ్వరూపంబు
గానఁ బడిన బుద్ధి • కంపమయ్యె
నా మహాత్ము విష్ణు • నఖిలలోకాధారు
నార్తు లెల్లఁ బాయ • నాశ్రయింతు॥ ద॥ ప. 346

7 క॥ మందప్రజ్ఞుఁడనై గో
విందుని మురదైత్యహరుని • విష్ణుని బరమా
నందుని నందతనూజుని
మందరధరుఁ జిత్తమందు • మఱతునె యెందున్॥ తృ॥ ప. 97

8 క॥ గజరాజవరదు గుణములు
ద్విజగ త్పావనములగుటఁ • దేటపడంగా
సుజనమనోరంజకముగ
విజితేంద్రియ వినఁగ నాకు • వేడుక పుట్టెన్॥ వ॥ ప 49

9 మ॥ భగవద్దివ్య [3]గుణానువర్ణన సుధా • ప్రాప్త్యైక చిత్తుండనై
బెగడన్నంగరణోగ్ర వైతరణికి • స్నానాత్ములై శ్రావకీ
య గుణస్తోత్ర పరాఙ్ముఖత్వమున మా • యా సౌఖ్య భావంబుల
న్బ్రగతింగావలిమూఢులన్గనిమది • న్శోకింతు సర్వేశ్వరా॥ స॥ ప. 365

---

1 షట్పద విభుపోల్కి. 2 విశ్వమంతయు, 3 గుణానువర్ణన.

ప్రాభవమున మునులు • పారమహంస్యంబు
నొంది తిరిగి రాక•యుందు రెలమి॥ ప్ర॥ ప. 451

22 క॥ అగు సర్వేశుఁ బరాత్పరు
జగదేకప్రభుని పాద•జలజాతంబు
ల్దగిలి భజింతురు సతతము
నిగమోక్తిన్భక్తియోగ • నిపుణాత్మకులై॥ తృ॥ ప. 221

23 క॥ చిత్రంబులు త్రైలోక్య ప
విత్రంబులు భవ లతాల•విత్రంబులు స
న్మిత్రంబులు మునిజన వన
చైత్రంబులు విష్ణుదేవు • చారిత్రంబుల్॥ స॥ ప. 6

24 సీ॥ సంతతంబును గృష్ణ•సంకీర్తనంబులు
వీనుల కింపు•గా వినగవలయు
[1] హరినామకథనంబు • హర్షంబుతోడుతఁ
బాటల నాటలఁ • బనుపవలయు
నారాయణుని దివ్య•నామాక్షరంబులు
హృద్వీథి సతతంబు • నెన్నవలయుఁ
గంజాక్షు లీలలు •గాంతారములనైన
భక్తియుక్తంబుగాఁ • బాడవలయు
తే॥ గీ॥ వెఱ్ఱిమాడ్కిని లీలతో • విశ్వమయుని
నొడువుచును లోకబాహ్యత • నొందవలయు
నింతయును విష్ణుమయ మ•ని యెఱుఁగవలయు
భేద మొనరింప వలవదు • మేదినీశ! ప్ర॥ ప. 44

25 సీ॥ నారాయణుని దివ్య • నామాక్షరములపైఁ
గరుఁగని మనములు • గఠినశిలలు
మురవైరి కథలకు • ముదితాశ్రురోమాంచ
మిళితమై యుండని•మేను మొద్దు

1 హర్షంబుతోడుత హరినామకథనంబు

17 క॥ హరివార్త లెఱుఁగువారికి
హరిపదములు దలఁచువారి • కనవరతంబున్
హరికథలు వినెడువారికి
మరణాగతమోహ సంభ్ర•మము లే దనఘా! పో॥ ప. 439

18 చ॥ వినుతగుణోత్తరుండు [1] నుదు • విక్రముఁడైన హరిన్భజించి త
న్మనన లసత్కథామృతము • మానుగఁ గ్రోలుటమానిదుష్కథ
ల్విని ముదమందుచుందురు వి•వేకవిహీనత నూరపంది యా
త్మను మధు రాజ్యభక్ష్యములు•మానిపురీషము మెక్కచాడ్పునన్॥
తృ॥ ప. 1022

19 క॥ సరసిరుహోదరు మంగళ
చరితామృత మాత్మఁగ్రోలు • జనుఁ డితరకథా
గరళముఁ గ్రోలునె హరిసం
స్మరణము జీవులకు నఖిల•సౌఖ్యద మనఘా॥ తృ॥ ప. 192

20 తే॥ గీ॥ భూరి విజ్ఞాన విదులగు • నారదాది
నిర్మలాత్ములకయిన వ•ర్ణింపరాని
హరికథామృత పానంబు•నందు విసివి
యొల్ల ననువాఁడె పో వెఱ్ఱి•గొల్లఁ డనఘ! తృ॥ ప. 188

21 సీ॥ ఎవ్వని గుణజాల•మెన్న జిహ్వాలు లేక
నళిన గర్భాదు ల•నంతుఁ డండ్రుఁ
గోరెదు విబుధేంద్ర • కోటినాల్లక లక్ష్మి
ప్రార్థించె నెవ్వని•పాదగజము
బ్రహ్మ యెవ్వని పాద•పద్మంబు గడిగిన
జలము ధన్యతఁజేసె • జగమునెల్ల
భగవంతుఁడని యొడి • భద్రశబ్దమునకు
నెవ్వ డర్థాకృతి • నేపు మిగిలె
తే॥ గీ॥ నే మహాత్ము నాశ్ర•యించి శరీరాది
సంగకోటినెల్ల • సంహరించి

1 సురవిక్రముఁడున్నగునట్టి విష్ణుకీర్తన రుచిరామృతంబు ప్రమదంబున
2 కేఁగుచాడ్పునన్

తే॥ గీ॥ హరిపద తులసీద•ళా మోదరతి లేని
ముక్కు పందిముక్కు • మునిచరిత్రి
గరుడగమను భజన • గతిలేని పదములు
పాదపముల పాద•పటల మనఘ॥ ద్వి॥ ప 50

28 సీ॥ బ్రహ్మహత్యానేక • పాపాటవుల కగ్ని
కీలలు హరినామ • కీర్తనములు
గురుతల్పకల్మష • క్రూరసర్పములకుఁ
గేకులు హరినామ • కీర్తనములు
తపనీయచౌర్య సం•తమసంబునకు సూర్య
కిరణము ల్హరినామ • కీర్తనములు
మధుపానకల్బిష • మదనాగ సమితికి
గేసరు ల్హరినామ • కీర్తనములు
తే॥ గీ॥ మహితయోగోగ్రనిత్య స•మాధివిధుల
నలరు బ్రహ్మాది సురలకు • నందరాని
భూరినిర్వాణసామ్రాజ్య • భోగభాగ్య
ఫలనంబులు హరినామ • కీర్తనములు॥ ష॥ ప 118

29 సీ॥ దూర్వాంకురంబుల • దూర్వాంకురశ్యాము
జలజంబులను జారు•జలజనయనుఁ
దులసీదళంబులఁ • దులసికాదామునిఁ
మాల్యంబులను [1] విని•ర్మలచరిత్రు
బత్రంబులను బక్షి•పత్త్రుని గడువన్య
మూలంబులను నాది•మూలు ఘనుని
సంచిత భూర్జత్వ • గాది నిర్మిత వివి
ధాంబరంబులను బీ•తాంబరధరుఁ
తే॥ గీ॥ దనరుభక్తిని మృచ్ఛిలా • దారు రచిత
రూపములయందుఁగాని ని•రూఢమైన
సలిలములయందుఁగాని సు•స్థలములందుఁ
గాని పూజింపవలయు న•క్కమలనాభు॥ చ॥ ప 255

(1) సునైర్మల్యచరిత్రు

చక్రికి మ్రొక్కని ♦ జడుని యౌదల నున్న
కనక కిరీటంబు ♦ గట్టిమోపు
మాధవార్పితముగా ♦ మనని మానవు సిరి
వనదుర్గ చంద్రికా ♦ వైభవంబు
తే॥ గీ॥ కైటభారి భజన ♦ గలిగి యుండనివాఁడు
గాలిలోననుండి ♦ కదలు శవము
కమలనాభు పదముఁ ♦ గననివాని బ్రతుకు
బసిడికాయలోని ♦ ప్రాణి బ్రతుకు॥ ద్వి॥ ప. 51

26 సీ॥ ముక్తికాంతైకాంత ♦ మోహాన కృత్యము
లేకలిమై హరినామ ♦ కీర్తనములు
సత్యలోకానంద ♦ సౌభాగ్యయుక్తము
లేకలిమై హరినామ ♦ కీర్తనములు
మహితనిర్వాణ సా♦మ్రాజ్యాభిషిక్తము
లేకలిమై హరినామ ♦ కీర్తనములు
బహుకాల జనిత త♦పఃఫలసారము
లేకలిమై హరినామ ♦ కీర్తనములు
తే॥ గీ॥ పుణ్యమూలంబు లనపాయ ♦ పోషకంబు
లభిమతార్థంబు లజ్ఞాన ♦ హారణకరము
లాగమాంతోప లబ్ధంబు ♦ లమృతసేవ
లార్తశుభములు హరినామ ♦ కీర్తనములు॥ ష॥ ప 119

27 సీ॥ విష్ణుకీర్తనములు ♦ వినని కర్ణంబులు
గొండల బిలములు ♦ కువలయేశ
చక్రిపద్యంబులు ♦ చదువని జిహ్వలు
కప్పల జిహ్వలు ♦ కౌరవేంద్ర
శ్రీమనోనాథు నీ♦క్షింపని కన్నులు
కేకి పింఛాక్షులు ♦ కీర్తిదయిత
కమలాక్షు పూజకు♦గాని హస్తంబులు
శవము హస్తంబులు ♦ సత్యవచన

83 సీ॥ అలరుజొంపములతో • సభ్రంకషంబులై
బ్రతుకవే వనముల • బాదపములు
ఖాదనమే హానా • కాంక్షల బశువులు
జీవింపవే గ్రామ • సీమలందు
నియతమై యుచ్ఛ్వాస • నిశ్వాస పవనము
ల్ప్రాపించవే చర్మ • భస్త్రికలను
గ్రామసూకర శున • కశ్రేణు లింటింటఁ
దిరుగవే [1] దుర్భాగ్య • దీనవృత్తి
తే॥ గీ॥ నుష్ట్రఖరములు మోయవే • యురుభరముల
బుండరీకాక్షు నెఱుఁగని • పురుషపశువు
లడవులందు నివాసము • లందుఁ బ్రాణ
విషయభరయుక్తితోనుంట • విఫలమధిప! ద్వి. ప 49

84 క॥ మొత్తుదురు గదల మంటల
కెత్తుదు రడ్డంబు దేహ • మింతింతలుగా
నొత్తుదు రసిపత్రికలను
హత్తుదురు కృతాంతభటులు • హరి విరహితులన్॥ ద్వి॥ ప 25

85 సీ॥ మందార మకరంద • మాధుర్యమునఁ దేలు
మధుపంబు వోవునే • మదనములకు
నిర్మల మందాకి • నీ వీచికలఁ దూఁగు
రాయంచ జనునె త • రంగిణులకు
లలితరసాల ప • ల్లవఖాదియై చొక్కు
కోయిల చేరునే • కుటజములకుఁ
బూర్ణేందు చంద్రికా • స్ఫురిత చకోరక
మరుగునే సాంద్రనీ • హారములకు
తే॥ గీ॥ నంబుజోదరు దివ్యపా • దారవింద
చింతనామృతపాన వి • శేషమత్త
చిత్త మేరీతి నితరులఁ జేరనేర్చు?
వినుతగుణశీల! • మాటలు వేయునేల? ప॥ ప 150

---

(1) దుర్భాగ్యదీనవృత్తుచు

30 సీ॥ కమలాక్షునర్చించు • కరములు కరములు
శ్రీనాథువర్ణించు • జిహ్వ జిహ్వ
సురరక్షకునిఁజూచు • చూడ్కులు చూడ్కులు
శేషశాయికి మ్రొక్కు • శిరము శిరము
విష్ణునాకర్ణించు • వీనులు వీనులు
మధువైరి దవిలిన • మనము మనము
భగవంతు వలగొను • పదములు పదములు
పురుషోత్తమునిమీఁది • బుద్ధి బుద్ధి

తే॥ గీ॥ దేవదేవునిఁ జింతించు • దినము దినము
చక్రహస్తుని బ్రకటించు • చదువు చదువు
కుంభినీధవుఁ జెప్పెడి • గురుఁడు గురుఁడు
తండ్రి! హరిఁజేరుమనియెడి•తండ్రి తండ్రి॥ స॥ ప 169

31 చ॥ హరిభజియించు హస్తములు•హస్తము లచ్యుతుఁగోరి మ్రొక్కు త
చ్ఛిరము శిరంబు చక్రధరుఁ • జేరిన చిత్తము చిత్త మిందిరా
వరుఁ గనుదృష్టి దృష్టి ముర•వైరి నుతించిన వాణి వాణి య
క్షరు కథలాను కర్ణములు • గర్ణములై విలసిల్లుఁబో భువిన్॥
ద॥ ప 969

32 సీ॥ కంజాక్షునకుఁగాని•కాయంబు కాయమే
పవనగుంభిత చర్మ•భస్త్రిగాక
వైకుంఠుఁ బొగడని • వక్త్రంబు వక్త్రమే
ఢమఢమధ్వనితోడి • ఢక్కగాక
హరిపూజనము లేని • హస్తంబు హస్తమే
తరుశాఖనిర్మిత • దర్విగాక
కమలేశుఁ జూడని • కన్నులు కన్నులే
తనుకుడ్యజాల రం•ధ్రములుగాక

తే॥ గీ॥ చక్రిచింత లేని • జన్మంబు జన్మమే
తరల సలిల బుద్బు•దంబుగాక
విష్ణుభక్తిలేని •విబుధుండు విబుధుడే
పాదయుగముతోడి • పశువుగాక॥ స॥ ప 17

40 క॥ హరి భగవంతుఁ డనంతుఁడు
గరుణాంబుధి సృష్టి కార్య • కారణ హేతు
స్స్ఫురణుం డవ్విభుకంటెం
బరుఁ డన్యుఁడు లేఁడు • తండ్రి పరికింపంగన్॥ ద్వి॥ ప 105

41 ఉ॥ కారణ కార్య హేతువగు • కంజదళాక్షునికంటె నన్యు లె
వ్వారును లేరు తండ్రి భగ•వంతు ననంతుని విశ్వభావనో
దారుని సద్గుణావళు లు•దాత్తమతి న్గొనియాడకుండినన్
జేరవు చిత్తముల్ ప్రకృతిఁ • జెందని నిర్గుణమైన బ్రహ్మమున్॥
ద్వి॥ ప 218

42 చ॥ హరిపరమాత్ముఁ డీశుఁ డజుఁ•డాఢ్యుఁ డనంతుఁ డనంతమూర్తి సా
గర తనయాహృదీశుఁడు వి•కారవిదూరుఁడు నిత్యమంగళా
కరుఁడు కృపాపయోనిధి య•కల్మషచిత్తుఁడు సర్వశక్తిఁ దా
మరసవిలోచనుఁడు బుధ•మాన్యచరిత్ర పవిత్రుఁ డిమ్ములన్॥
తృ॥ ప 213

43 క॥ కావున పరాత్ముఁ డు మ
హా విభుఁడు విష్ణుఁ డీశుఁ • డాకర్ణింప
న్సేవింప న్వర్ణింప
న్భావింపన్భవ్యుఁ [1] డభవ • భాజికి నధిపా॥ ద్వి॥ ప 4

44 క॥ శశ్వత్ప్రశాంతు నభయుని
విశ్వాత్ముఁ బ్రబోధమాత్రు • విభుసంశుద్ధున్
శాశ్వతు సదసత్స్వరూపు
నీశ్వరుఁ జిత్తమున నిలుపు • మెపుడు మునీంద్రా! ద్వి॥ ప 209

45 క॥ నిరతిశయోజ్జ్వలతేజ
స్స్ఫురణన్దనరారు పరమ•పురుషుని విష్ణుం
బురుషోత్తము వర్ణింపను
సరసిజభవ భవులకైన • శక్యమె చెప్పుమా॥ తృ॥ ప 366

46 క॥ హరిమహిమము దన్నాభీ
సరసిజ సంజాతుఁడైన • చతురాననుఁడు

1 దుభయ భాజికి

36 సీ॥ నీరదాగమమేఘ • నిర్యత్పయఃపాన
చాతకం బేగునే • చౌటిపడెకుఁ
బరిపక్వమాకంద • ఫలరసంబులు గ్రోలు
కీరముల్చనునె దు•త్తూరములకు
ఘనరవాకర్ణనో • త్కలిక మయూరము
ల్గోరునే కఠినఝి•ల్లీరవంబుఁ
కరికుంభపిశిత స • ద్గ్రాస మోదిత సింహ
మరుగునే శునకమాం•సాభిలాషఁ

తే॥ గీ॥ బ్రవిమలాకార భవదీయ • పాదపద్మ
యుగ సమాశ్రయనైపుణో•ద్యోగచిత్త
మన్యు జేరునె తన కుపా•స్యంబుగాఁగ
భక్తమందార! దుర్భవ•భయవిదూర! ద॥ ప 257

37 ఉ॥ కాన సరోజలోచను జ•గత్ స్తవనీయ కథాసుధారసం
బానిన యట్టి [1] జిహ్వ యస • దన్యకథాలవణోదకంబుల
న్పానము సేయఁ జూచునె సు•పక్వమహీజ మరంద [2] పానలా
భానుభవంబునొందు [3] మధు•పంబును బోవునె వేపచెట్లకున్॥
తృ॥ ప 443

38 క॥ విమలమతిఁ దలఁప నెవ్వని
బొమముడిమాత్రమున నిఖిల • భూదేవీ భా
రము వాయునట్టి హరిపద
కమల మరందంబుఁ గ్రోలు • ఘనుఁ డెవ్వాఁడో॥ తృ॥ ప 96

39 మ॥ ఘనలక్ష్మీయుతమై మహా•శుభదమై • కామాది విధ్వంసియై
సనకాదిస్తుతమై నిరంతర తపః•స్సంతప్తపున్నాగ జీ
వనమై యొప్పెడు నీకథామృతము దా•నుం గల్గునే భూరిదా
న నిరూఢత్వము లేనివారలకు మా•నారీమనోహారకా!
ద॥ ప 1047

(1) జిహ్వాయితరాన (2) పానశోభా (3) మధుపమ్ము భుఁడేఁగునె

మూఁడవ నెలనాఁడు • ముద్దులబాలుఁడై
కోపించి శకటంబుఁ • గూలఁదన్నె
నేఁడాది కుఱ్ఱఁడై • యెగసి తృణావర్తు
మెడఁబట్టుకొని కూల్చి • మృతునిఁజేసెఁ
దల్లి వెన్నలకునై • తను ఱోలఁగట్టినఁ
గొమరుఁడై ముద్దులఁ • గూల నీడ్చె
తే॥ గీ॥ బసులఁ గ్రేపులఁగాచుచు • బకునిఁజీరె
వెలఁగతో వత్సదైత్యుని • వ్రేసిచంపె
సబలుఁడై ఖరదైత్యుని • సంహరించె
నితఁడు కేవల మనుజుఁడే • యెంచిచూడ॥ ద॥ ప 932

53 క॥ తెంపరియై రాముని చేఁ
జంపించె ప్రలంబు మ్రింగె • జటుల దవాగ్ని
న్నొంపుచెడ ద్రొక్కె గాళియుఁ
ద్రుంపక కాళింది వెడల • ద్రోలెఁ లీలన్॥ భా॥ ప 938

54 చ॥ సతతము కృష్ణపాద జల•జంబులయందు మనంబు నిల్పు సు
వ్రతులుఁ దదీయశుద్ధ గుణ•రాగులుఁ గాలునియుగ్రపాశ సం
హతుల ధరించు తత్సుభట • శోకములం గలలోనఁ గానరె
గతులను దుష్టకర్మములు • గైకొని వారలఁ జెందనేర్చునే॥
భా॥ ప 58

55 ఉ॥ కాలినచోట గొట్టుపడి • కుందినచోట మహాజ్వరాదులం
బ్రేలినచోట సర్పముఖ•పీడల నందినచోట నార్తులై
త్రూలినచోట విష్ణుభవ•దూరుని బేర్కొని రేని మీఁద న
క్కాలుని యాతనావితతి • గానరు పూనరు దుఃఖశోకముల్॥
భా॥ ప 126

56 క॥ దానవదైత్య భుజంగమ
మానవగంధర్వ సుర స•మాజములో ల
క్ష్మీనాథు చరణకమల
ధ్యానంబున నెవ్వఁడైన • ధన్యతనొందున్॥ భా॥ ప 242

స్మరింపి యెఱుఁగడసిన ని
తర మనుజులఁ జెప్పనేలఁ దత్త్వజ్ఞనిధీ! తృ॥ ప 225

47 తే॥ గీ॥ శ్రుతులు దమలోన విచరించి • చూచి పుండ
రీకలోచను నుత్తమ • శ్లోకచరితు
నమరగణవంద్యమాన పా•దాబ్జయుగళు
వెదకి గనుగొన లేవంద్రు • విమలమతులు॥ తృ॥ ప 226

48 క॥ ఆ దిక్కిజాధీశుఁడు మహా
దాదులు దిక్పతులుఁ బంక•జాసనుఁడు న్నా
రీచయుఁతుడు గనఁజాలని
శ్రీదేవుని పదయుగంబుఁ • జింతింతు మదిన్॥ తృ॥ ప 228

49 గీ॥ పరమునికి వందనము సేతుఁ • బరిఢవించి
మునునవిత థానుభూతికి • మ్రొక్కికొందు
మెఱయ గుణములఁ దేలు ని•మిత్తమాత్ర
బంధుఁడై నట్టివానికిఁ • బ్రణుతి సేతు॥ ష॥ ప 218

50 ఉ॥ ఏపరమేశుచే జగము • లీ సచరాచరకోటితో సము
ద్దీపితమయ్యె నేవిభుని • దివ్యకళాంశజు లబ్జగర్భ గౌ
రీపతి ముఖ్యదేవముని•బృందము లెవ్వఁ డనంతుఁ డచ్యుతుం
డా పురుషోత్తముండు గరు•ణాంబుధి కృష్ణుడువో నరేశ్వరా॥
తృ॥ ప 30

51 మ॥ బలుఁడౌం గృష్ణుఁడు మర్త్యులే వసుమతీ•భారంబు వారింప వా
రలరూపంబుల బుట్టినాఁడు హరి ని•ర్వాణప్రభుండిప్పు[1]డు
జ్వలుఁడై ప్రాణవియోగ కాలమునఁ ద•త్సర్వేశుఁ జింతించు వాఁ
డలఘుశ్రేయముఁ బొందు బ్రహ్మమయుఁడై •యర్థాభుఁడై నిత్యుఁడై॥
ద॥ ప 1450

52 సీ॥ కన్నులు దెఱవని • కడుచిన్ని పాపడై
దానవిఁ జనుబాలు • ద్రావి చంపె

---

(1) దేవ్యఁడుజ్జ్వలుఁడై

లక్ష్మీసమాయుక్త • లలిత వక్షంబున
వైజయంతీ ప్రభ • ల్వన్నెజూప
హాటకరత్న కిరీటకోటి ప్రభ
ల్బాలార్కరుచులతో • మేలమాడ

తే॥ గీ॥ లలిత నీలాభ్రరుచిఁ గుంతలములు దనరఁ
బ్రవిమలాత్మీయ దేహజ • ప్రభసరోజ
భవభవామరముఖ్యుల • ప్రభలు మాప
నఖిలలోకైక గురుఁడు నా • రాయణుండు॥ చ॥ ప 163

64 చ॥ సలలిత శంఖచక్ర జల • జాతగదాశరచాపఖడ్గ ని
ర్మలరుచుల న్సువర్ణరుచి • మన్మణికంకణ ముద్రికా ప్రభా
వలులను దేజరిల్లు భుజ • వర్గ మనర్గళకాంతియుక్తమై
విలసిత కర్ణికార పృథి • వీరుహము న్స్ఫురణించు బిట్టుగన్॥
చ॥ ప 164

65 క॥ పరసోదార సమంచిత
పరహాస విలోకనములఁ • బగ లోకముల
స్ఫురితోషము నొందింపుచుఁ
బరమోత్సవమొప్ప విశ్వ • బంధుండగుచున్॥ చ॥ ప 165

66 చ॥ మరియును రాజహంసరుచి • మద్భ్రమణీకృత తాలవృంత [1]చా
మరములు వీఁగఁగా దివిజ • మానిను లచ్ఛసుధామరీచి [2]వి
స్ఫురణసితాతపత్రరుచి • పుంజము దిక్కులఁ బిక్కటిల్లఁగాఁ
గరివరదుండు వచ్చె శుభ • గస్తుతివర్ణ సుపర్ణయానుఁడై॥
చ॥ ప 166

67 చ॥ కమలదళాక్ష! నీవలవ • గల్గిన ధర్మము దావకావతా
రముల సురక్షితంబగుఁ ది • రంబగు నీశ్వర నిర్వికార త
త్త్వమునఁ దనర్చు నిన్ను రయిఁ • దత్ఫలరూపము తత్ప్రధాన గో
ప్యమునని పల్కుచుందురు కృ • పామయలోచన! పాపమోచనా!
తృ॥ ప 572

---

1 చామరలిటువంకలన్. 2 విస్ఫురిత.

57 క॥ భూషణములు సెప్పులకు బుధ
తోషణము లనేకజన్మ • దురితౌఘవిని
శ్శోషణములు మంగళతర
ఘోషణములు గరుడగమను • గుణభాషణముల్॥
దశ॥ ప 1687

58 క॥ శ్రీపంబులు ఖండిత సం
తాపంబులు కల్మషాంధ • తమస మహోద్య
ద్దీపంబులు పాషండ దు
రాపంబులు విష్ణు వంద•నాలాపంబుల్॥ ప్రథ॥ ప 445

59 క॥ పావనములు దురితలతా
లావనములు నిత్యమంగ•ళ ప్రాభవ సం
జీవనములు లక్ష్మీసం
భావనములు వాసుదేవ•పద సేవనముల్॥ ప్రథ॥ ప 446

60 క॥ శ్రీపతి పదమను నావను
ప్రాపించు భవాబ్ధి వత్స•పదముగ ధీరు
లూహించి దాటి చేరుదు
రాపత్పదరహితులగుచు • నమృత పదంబున్॥ దశ॥ ప 594

61 క॥ కాన భవత్పదపద్మ
ధ్యానంబునఁ గాని శాస్త్ర•తత్వంబులచేఁ
గానరు శ్రుతి సంవేద్యము
నైన భవత్పదము చిన్మ•యాకార హరీ॥ దశ॥ ప 1150

62 గీ॥ జలజనాభ సకల•జగదంతరాత్మవై
నట్టి దేవ నీ ప•దారవింద
యుగళి సానురాగ•యుక్తమై నామది
గలుగునట్లుగాఁగ • దలఁపు మనఘ॥ దశ॥ ప 260

63 సీ॥ మానితశ్యామాయ • మానశరీర దీ
ధితులు నల్దిక్కుల • దీటుకొనఁగఁ
గాంచన మేఖలా•కాంతులతోఁడఁ గా
శేయ చేలద్యుతు • లేలిమి సేయ

న్యస్త పదాంబుజయుగళు న
పాస్త్రాశ్రిత నిఖిల పాపుఁ • బరము ననంతుఁ॥ ద॥ ప 623

73 సీ॥ నవ పద్మలోచను • భవబంధ మోచను
భరిత శుభాకారు • దురితదూరుఁ
గంకణకేయూరుఁ • గాంచన మంజీరు
వివిధ శోభితభూషు • విగతదోషు
బన్నగాంతకవాహు • భక్తమహోత్సాహు
నత చంద్రజూటు సు•న్నత కిరీటు
హరినీలనిభ కాయు • వరపీత కౌశేయుఁ
గటిమాత్రధారు జ•గద్విహారు
తే॥ గీ॥ హార వనమాలికా మహి•తోరువక్షు
శంఖ చక్ర గదా పద్మ • శార్ఙ్గహస్తు
లలిత శ్రీవత్సశోభిత • లక్షణాంగు
సుభగచారిత్రు దేవకీ•సుతుని గాంచి॥ ద॥ ప 747

74 సీ॥ శంపాలతికతోడి • జలదంబు కైవడి
మెఱుఁగు టొల్లియతోడి • మేనివాని
గమనీయ మృదులాన్న • కబళ వేత్రవిషాణ
వేణు చిహ్నంబుల • వెలయువాని
గుంజావినిర్మిత • కుండలంబులవాని
శిఖిపింఛ వేష్టిత • శిరమువాని
వన పుష్పమాలికా•వ్రాతకంఠమువాని
నళిన కోమల చర•ణములవానిఁ
తే॥ గీ॥ గరుణ గడలు కొనిన • కడకంటివాని గో
పాలబాలు భంగిఁ • బరఁగువాని
నగు మొగంబువాని • నను గన్న తండ్రిని
విను భజింతు మ్రొక్కి • నీరజాక్ష! ద॥ ప 549

75 ఉ॥ హరికి నందగోకుల వి•హారికిఁ జక్రసమీరదైత్య సం
హారికి భక్తదుఃఖ పరి•హారికి గోపనితంబినీ మనో

68 మ॥ సతతజ్ఞాన రమాయశోబల మహైశ్వర్యాది యుక్తు జగ
త్పతి యజ్ఞేశు ననంతు నచ్యుతు దళత్పంకేరుహాక్షు శ్రియః
పతి నాద్యంతవికారదూరుఁ గరుణాపాథోనిధిం సాత్వతాం
పతివర్ధిష్ణు సహిష్ణు విష్ణు గుణపిభ్రాజిష్ణు రోచిష్ణునిన్॥
దివ్య॥ ప 238

69 సీ॥ అన్మత్ప్రియస్వామి నచ్యుతుఁ బరుసత్వ
గుణగరిష్ఠుని రజోగుణ విహీను
సురుచిర ద్వారకాపుర సమాశ్రయు వనా
శ్రయు నీలనీరదశ్యామవర్ణు
దర దరవింద సుందరపత్రనేత్రు ల
క్ష్మియుతుఁ బీతకౌశేయవాసు
విలసిత వామాంక విన్యస్త దక్షిణ
చరణారవిందు శశ్వత్ప్రకాశు

తే॥ గీ॥ ఘన చతుర్బాహు సుందరాకారు ధీరుఁ
జెన్ను గలలేత రావిపై వెన్ను మోపి
యున్న వీరాసనాసీను నన్నుఁ గన్న
తండ్రి నానంద పరిపూర్ణు దనుజహరుని॥ తృ॥ ప 146

70 మ॥ పరహంసామృత పూరితాస్య నిజ భక్తత్రాణ పారాయణుం
డరుణాంభోరుహ పత్రలోచనుఁడు [1]శ్రీతాచ్ఛాదనున్ లోకసుం
దరు మంజీరకిరీట కుండలముఖోద్యద్భూషు యోగీశ్వరే
శ్వరు లక్ష్మియుత వక్షుఁ జిన్మయు దయాసాంద్రున్ జతుర్బా
హునిన్॥ దివ్య॥ ప 239

71 క॥ అనుపమగుణ సంపూర్ణుని
ననఘుని సుస్థితుని గతుని నాసీను శయా
నుని భక్త హృద్భవాశయ
ముని సర్వేశ్వరు ననంతు నుత సచ్చరితున్॥ తృ॥ ప 926

72 క॥ అస్తోకచరితు నమిత స
మస్త సుధాహారు వేదమస్తక తల్పవి

(1) శీతావాసుఁ డైలోక్య సుందరుఁ

కన్నులుగాఁగ భూతములఁ • గాంచుచునుండు రమేశ! మాకు ను
దన్నయమూర్తివై గుణగ • ణైయుల సద్గతిజూడఁ జూపవే!
ఆ॥ ప 729

82 క॥ మదిఁ దలపోయఁగ జల బు
ద్బుదములు పుట్టి బుట్టిపోవు • పోలికెగల యీ
త్రిదశాది దేహములలో
వదలక వర్తించు నాత్మ • వర్గము లోలిన్॥ గ. ప 1224

83 ఆ॥ వె॥ ప్రళయవేళ నీవు • భరియింతు వంతకుఁ
గారణంబ వగుట • కమలనాభ
భక్తపారిజాత • భవభూరి తిమిర ది
నేశ! దుష్టదైత్య•నాశ! కృష్ణ! ద॥ ప 1225

84 క॥ తరణంబులు భవజలధికి
హరణంబులు దురితలతల • కాగమముల కా
భరణంబు లార్తజనులకు
శరణంబులు నీ [1] పదాబ్జ • సేవా నిరతుల్॥ పే॥ ప 15

85 క॥ నీ పేరు వినిన నొడివిన
బాపంబులు [2] మాసిపోవుఁ • బద్మాక్ష జగ
ద్దీపక నీదర్శనమున
నేపారదె భక్తజనుల • కిహాపర సుఖముల్ ద॥ ప 662

86 క॥ తారా తుషారశీకర
భూరజములనైన లెక్క • బుధు లిడుదురు భూ
భారావతీర్ణ కరుఁ డగు
నీరమ్యగుణంబులెన్న • నేర రగణ్యా! ద॥ ప 555

87 క॥ వాసవవందితభవ కమ
లాసన దివ్యప్రభావ • భావిని యెపుడున్
నీ సముధికచారిత్ర క
థాసురుచిర గాన మమిత • ధంబై చెల్లున్॥ ద॥ ప 258

---

(1) నీదు దివ్యచరణంబులిలన్ (2) దూరి

హారికి దుష్టసంప దపహారికి ఘోషకుటీ పయోఘృతా
హారికి బాలకగ్రహ మహాసుర దుర్వనితాప్రహారికిన్॥
ప్రు॥ ప 29

76 ఉ॥ శీలికి నీతిశాలికి వశీకృత శూలికి బాణహస్త ని
ర్మూలికి ఘోరనీరద విముక్త శిలాహత గోపగోపికా
పాలికి వర్ణధర్మ పరిపాలికి నర్జున భూజయుగ్మసం
చాలికి మాలికిన్ విపుల చక్రనిరుద్ధ మరీచిమాలికిన్॥
ప్రి॥ ప 30

77 ఉ॥ తుంతకు గాలిమోరగ విశాలఫణావళి నర్తనక్రియా
రంతకు నుల్లసన్ మగధరాజ చతుర్విధ ఘోరవాహినీ
హంతకు నింద్రనందన నియంతకు సర్వచరాచరావళీ
వంతకు నిర్జితేంద్రియ సమంచిత భక్తజనానుగంతకున్॥
ప్రి॥ ప 31

78 ఉ॥ న్యాయికి భూసురేంద్ర మృత నందనదాయికి రుక్మిణీ మన
స్థాయికి భూతసమ్మద విధాయికి సాధుజనానురాగ సం
ధాయికి పీతవస్త్రపరిధాయికి పద్మభవాండభాండ ని
ర్మాయికి గోపికా నివహ మందిరయాయికి శేషశాయికిన్॥
ప్రి॥ ప 32

79 క॥ ముందఱనిల్చి ముకుంద న
నందన మునివినుత నందనందన పరమా
నంద శరదిందు చందన
కుందయశస్సాంద్ర కృష్ణ గోవింద హరీ॥ ద॥ ప 1296

80 మ॥ జ్వరితార్తుండగు రోగి కౌషధమతీ ష్టంబైన చందంబునన్
ధరలో నాతపతప్తదేహి గడు శీతంబైన తోయంబునుం
గరిమం గ్రోలిన రీతి నెంతయు నహంకారాహి దష్టుండనై
పరగు న్నాకును నీవచోమృతము దప్పన్ మందు వేఱున్నదే?
హం॥ ప 155

81 ఉ॥ కన్నులులేనివాఁడు మఱి కాననివానికిఁ ద్రోవఁజూపఁగాఁ
జన్న తెఱంగు మూఢున కసన్మతిఁ దా గురుఁడౌట సూర్యుడే

శ్రీపతి! శరణాగతులం
జేపట్టి నిరోధ ముడుగఁ • జేయుము కృష్ణా! దా॥ ప 651

95 ఆ॥ వె॥ కృష్ణ వాసుదేవ • కేశవ పరమాత్మ
యప్రమేయ వరద • హరి ముకుంద
నిన్నుఁ జూడగంటి • నీకృపఁ గనుగొంటి
సకలసౌఖ్యపదవు • లందగంటి॥ దా॥ ప 477

96 క॥ హవరూపివి హవనేతవు
హవభోక్తవు నిఖిల హవఫలా ధారుఁడవుగా
హవరక్షకుండ వగు నీ
కవితతముగ నుతులొనర్తు • మయ్య ముకుందా! తృ॥ ప 427

97 సీ॥ ఇందీవరశ్యాము • వందిత సుత్రాముఁ
గరుణాలవాలు భా • సురకపోలుఁ
గౌస్తుభాలంకారుఁ • గామితమందారు
సురుచిరలావణ్యు • సురశరణ్యు
హర్యక్షనిభమధ్యు • సకలలోకారాధ్యు
ఘనచక్రహస్తు జ • గత్ప్రశస్తు
ఖగకులాధిపయాను • గాంగేయపరిధానుఁ
బన్నగశయను న • బ్జాత నయను
తే॥ గీ॥ మకరకుండల సద్భాసు • మంజుభాషు
నిరుపమాకారు దుగ్ధసా • గరవిహారు
భూరిగుణసాంద్రు యదుకులాం • భోధిచంద్రు
విష్ణు రోచిష్ణు జిష్ణు స • హిష్ణుఁ గృష్ణు॥ దా॥ ప 979

98 సీ॥ ఆశ్రిత సత్ప్రసా • దాభిముఖుండును
[1] స్నిగ్ధప్రసన్నాన • నేత్రుండు
సురుచిరహాసుండు • సుభ్రూయుగుండును
సుకపోలతలుఁడును • సుందరుండు
హరి నీలసంశోభి • తాంగుండుఁ దరుణుండు
నరుణావలోకనో • ష్ఠాధరుండుఁ

(1) నిద్ధ

88 క॥ జిష్ణు నిశాటవిపాటన
వృష్ణికులాంభోజ సూర్య • విప్రామరగో
వైష్ణవసాగర హిమకర
కృష్ణా! పాషండధర్మ•గృహదావాగ్నీ! ద॥ ప 580

89 ఉ॥ నీవిభవంబు లీజగము • నిండుట యుండుట నాశమొందుట
ల్నీ విమలాంశ జాలములు • నెమ్మి జగంబు సృజించువార లో
దేవ! భవద్గుణాంబుధుల • తీరముఁ గానక యీశ బుద్ధితో
వావిరిఁ జర్చ సేయుదురు • వారికి వారలు దొడ్డవారలై॥
ష॥ ప 478

90 మ॥ నినుఁ జింతింపుచుఁ బాడుచున్ బొగడుచు • న్నీదివ్యచారిత్రము
ల్వినుచుం జాతురుగాక లోకు లితరా • న్వేషంబులం జాతురే
ఘన దుర్ధర్మపరంపరా [1]హరణ దక్షం•బై మహాయోగి వా
గ్వినుతంబైన భవత్పదాబ్జయుగము • న్విశ్వేశ! విశ్వంభరా!
ప్ర॥ ప 197

91 క॥ నీనామస్తుతి శ్వపచుం
డైనను జిహ్వాగ్రమందు • ననుసంధింప
న్వానికినరి భూసురుఁడు
న్గానేరఁడు చిత్రమిది జ•గంబుల వరయన్॥ తృ॥ ప 1037

92 క॥ పురుషోత్తమ నీపదసర
సిరుహము మననామృతాబ్ధి•మేక స్ఫురణ
న్గర మొప్పిన నాచిత్త మి
తరవస్తువులందు వాంఛ • దగులునె యెందున్॥ తృ॥ ప 152

93 క॥ పురుషుం డాద్యుఁడు ప్రకృతికిఁ
బరుఁ డవ్యయుఁ డఖిలభూత • బహిరంత ర్భా
సురుఁడును లోకనియంతుఁడు
బరమేశ్వరుఁడైన నీకుఁ • బ్రణతులగు హరీ! ప్ర॥ ప 186

94 క॥ నీసేవ సేయకుండఁగ
నాపద్మభవాదిసురల • కైనను వశమే

(1) దళన

లలితపీతాంబర ప్రభాలంకృతుండు
హారకేయూర వలయ మంజీరయుతుఁడు॥ చ॥ ప 902

101 క॥ లలితాయతాష్ట భుజమం
డల మధ్యస్ఫురితరుచి విడంబిత లక్ష్మీ
లలనాకాంతిస్ఫూర్తా
కలిత లసద్వైజయంతికా శోభితుఁడున్॥ చ॥ ప 903

102 సీ॥ హారకిరీట కేయూర కంకణ ఘన
భూషితుం డాశ్రితపోషణుండు
లాలిత కాంచీ కలాప శోభిత కటి
మండలుం డంచిత కుండలుండు
మహనీయ కౌస్తుభమణి ఘృణి చారుగ్రై
వేయకుం డానందదాయకుండు
సలలిత ఘనశంఖచక్రగదాపద్మ
హస్తుఁడు భువనప్రశస్తుఁ డజుఁడు

తే॥ గీ॥ గ్రమసౌరభ వనమాలికాధరుండు
హతవిమోహుండు నవ్యపీతాంబరుండు
లలితకాంచన నూపురాలంకృతుండు
నిరతిశయ సద్గుణుఁడు దర్శనీయతముఁడు॥ చ॥ ప 252

103 క॥ సరసమనోనయన నము
త్కరుఁడు సుహృత్పద్మకర్ణికానివసిత వి
స్ఫురదురు నఖమణిశోభిత
చరణసరోజాతుఁ డతులశాంతుఁడు ఘనుఁడున్॥ చ॥ ప 253

104 సీ॥ అవ్యయుఁ డనఘు డనంతశక్తినిఁ బరు
లైనట్టి బ్రహ్మరుద్రామరేంద్ర
వరుల కీశ్వరుఁడైనవాని సర్వాత్మకు
జ్ఞానస్వరూపు సమానరహితు
పరముని జగదుద్భవస్థితి సంహార
హేతుభూతిని హృషీకేశు నభవు

గరుణాసముద్రుండుఁ • బురుషార్థనిధియును
బ్రణతాశ్రియుండు శో • భనకరుండు
తే॥ గీ॥ లలిత శ్రీవత్సలక్షణ • లక్షితుండు
సర్వలోకశరణ్యుండు • సర్వసాక్షి
పురుషలక్షణ యుక్తుండుఁ • బుణ్యశాలి
యసిత మేఘనిభశ్యాముఁ • డవ్యయుండు॥ చ॥ ప 250

99 సీ॥ సజల నీలాంబుద • శ్యామాయ మానాంగు
నాశ్రితావన ముది • తాంతరంగు
సనకాదియోగి హృ • ద్వనజమరాళేంద్రు
ముఖపద్మరుచి జిత • పూర్ణచంద్రు
గమనీయ నిఖిల జ • గద్విత చారిత్రుఁ
బ్రిత్యూషసంఫుల్ల • పద్మనేత్రు
నిందిరాహృదయాగ • విందారుణోల్లాసు
శ్రీకరపీతకా • శేయవాసు
తే॥ గీ॥ హార కుండల కటక కే • యూర మకుట
కంకణాంగద మణి ముద్రి • కా వినూత్న
రత్ననూపుర కాంచీ వి • రాజమాను
భవమహార్ణవశోషు స • ద్భక్తపోషు॥ ద॥ ప 1312

100 సీ॥ ఘనమేరుశృంగ సం • [1]గతమైన మేఘంబు
నెఱి గరుడస్కంధ • నివసితుండు
గమనీయ నిజదేహ • కాంతివిపాటితా
ఖిలాఖిలా శాంత • రాళతముఁడు
సుమహితాష్టాయుధ • సుమనోమునీశ్వర
సేవక పరిజన • సేవితుండు
మండితకాంచన • కుండల రుచిరోప
లాలిత వదనక • పోలతలుఁడు
తే॥ గీ॥ చారునవరత్న దివ్యకో • టీరధరుఁడు
• కౌస్తుభప్రవిలంబ మా • గళగళుండు

(1) సంగతిలిన

తే॥ గీ॥ సకలలోక నమస్కృత • చరణకమలు
భక్తలోక పరిగ్రహ • ప్రకటశీలు
దర్శనీయ మనోరథ • దాయి కీ ర్త
నీయ తీర్థయశో మహా•నీయమూర్తి॥ తృ॥ ప 924

107 మ॥ నిను బ్రహ్మాదులెఱుంగలేరు జడతా•నిష్ఠుండ లోకత్రయా
వనదుర్మానగరిష్ఠుఁడ న్విప్రుల దు•ర్వైద్యుష్య భూయిష్ఠుఁడ
న్వినయ త్యాగ [1]కనిష్ఠుఁడ స్సుజన గ•ర్వశ్రేష్ఠుఁడ న్దేవ నీ
ఘనలీలావిభవంబు పెంపుఁదెలియం•గా నెవ్వఁడన్సర్వగా॥
దా। ప 945

108 శా॥ శ్రీకృష్ణా! యదుభూషణా! నరసఖా! • శృంగార రత్నాకరా!
లోకద్రోహినరేంద్రవంశ దహనా! • లోకేశ్వరా! దేవతా
నీకబ్రాహ్మణ గోగణార్తిహరణా! • నిర్వాణ సంధాయకా!
నీకున్ మ్రొక్కెదఁ ద్రుంపవే భవలత•ల్నిత్యాను కంపానిధీ!
ప్ర॥ ప 200

109 సీ॥ తరణిసుధాకర • [2]కిరణోదరాంచిత
సరసీరుహాత్పల • సద్విలాసుఁ
గంకణనూపుర • గ్రైవేయ ముద్రికా
హార కుండల కిరీ•టాభిరాముఁ
గమనీయ సా • గర కన్యకా కౌస్తుభ
మణిభూషణోద్భాస • మానవక్షు
సలలిత దరహాస • చంద్రికా ధవళిత
చారు దర్పణ వీరా•జ త్కపోలు
తే॥ గీ॥ శంఖచక్రగదా పద్మ • చారుహస్తు
నళికులాలకరుచి భాస్వ•దళికఫలకుఁ
బీతకౌశేయవాసుఁ గృ•పాతరంగి
తస్మితేక్షణుఁ బంకజో•దరుని హరుని। తృ॥ ప 761

110 వ॥ మఱియు శబ్దబ్రహ్మశరీరవంతుండు, సదాత్మకుండు, జ్ఞానైకవేద్యుండు, వైనతేయాంసవిన్యస్తచరణారవిందుండు నైన గోవిం

[1] గరిష్ఠుఁడన్.   [2] కిరణనమంచిత

బ్రహ్మచిహ్నంబులై • పరఁగు సుజ్ఞానశ
క్త్యాదుల నొప్పు బ్ర•హ్మంబు నీవు

తే॥ గీ॥ నజు షడూర్మిరహితు • నిజయోగమాయా వి
మోహితాఖిలాత్ము• ముఖ్యచరితు
మహితతేజు నాది•మధ్యాంతహీనుని
జిన్మయాత్ము నిను భ•జింతుఁ గృష్ణ! ద॥ ప 429

105 సీ॥ దరదరవింద సుం•దరపత్రరుచిరాక్షు
సలలిత శ్రీవత్స•కలితవక్షు
నీలనీరద నీల • నీలోత్పలశ్యాము
నలికులాకులమాలి•కాభిరాము
[1]గౌస్తుభకలిత ము•క్తావళీయుతకంఠు
యోగిమానస పంక•జోపకంఠు
సతత ప్రసన్న స•స్మితవదనాంభోజు
దినకరకోటి సం•దీప్తతేజు

తే॥ గీ॥ సలలితానర్ఘ్య రత్నకుం•డలకిరీట
హారకంకణ కటకకే•యూర ముద్రి
కాతులాకోటిభూషు భ•క్తపరితోషు
గింకిణీయుత మేఖలా•కీర్ణజఘను॥ తృ॥ ప 922

106 సీ॥ కంజాతకింజల్క • [2]పుంజరంజిత పీత
కౌశేయవాసు జ•గన్నివాసు
శత్రుభీకర చక్ర•శంఖగదాపద్మ
విహిత చతుర్బాహు • విగతమోహు
నుత భక్తలోక మ•నోనేత్ర వర్ధిష్ణు
లాలిత సద్గుణా•లంకరిష్ణు
వరకుమారక వయః•పరిపాకు సుశ్లోకు
సుందరాకారు య•శోవిహారు

(1) గౌస్తుభమణిర (2) పుంజవర్ధుని

నిన్నుఁ గానకున్న • నీరజలోచన
యంధతమ సమతుల • మగుదుమయ్య॥ ప్ర॥ ప 254

117 ఆ॥ వె॥ చరణసేవకులకు • సంసారభయమును
బాపి శ్రీకరంబు • పట్టుగలిగి
కామదాయియైన • కరసరోజంబు మా
మస్తకముల నునిచి • మనుపు మీశ! ద॥ ప 1043

118 చ॥ నగుమొగము స్సుమధ్యమును • నల్లనిదేహము లచ్చి కాటప
ట్టగు నురము న్మహాభుజము • లంచిత కుండలకర్ణముల్మదే
భగతియు నీలవేణియుఁ గృ • పారసదృష్టియుఁ గల్గు వెన్నుఁడి
మ్ముగఁ బొడసూపుఁ గాత కను • మూసినయప్పుడు విచ్చునప్పుడున్॥
న॥ ప 734

119 శా॥ శ్రీవత్సాంకిత కౌస్తుభస్ఫురిత ల • క్ష్మీ చారు వక్షస్థల
శ్రీవిభ్రాజితు నీలవర్ణు శుభరా • జీవాక్షుఁ గంజాత భూ
దేవేంద్రాది సమస్తదేవ మకుటో • ద్దీప్తోరు రత్నప్రభా
వ్యావిద్ధాంఘ్రిసరోజు నచ్యుతుఁ గృపా • వాసుం బ్రశంసించెదన్॥
ష॥ ప 1

120 తే॥ గీ॥ అరయ బ్రహ్మాదులెవ్వని • ననునయించి
భక్తియుక్తుల మనమునఁ • బ్రస్తుతింతు
రటని నెవ్వని తల మీఁద • నావగింజఁ
బోలు నావేయుశిరముల • భోగిగొల్తు॥ ష॥ ప 477

121 సీ॥ ఓలిమై యెవ్వని • లీలావినోదము
లజ్జసంరక్షణ • క్షయములకును
హేతువులగుచుండు నెవ్వనిచూపుల
జనియించె సత్త్వర • జస్తమంబు
లెవ్వనిరూపంబు • లేకమై బహువిధం
బులను జగత్తులఁ • బొల్చుచుండు
నెవ్వనినామంబు • లెఱుఁగక తలఁచిన
యంతన దురితంబు • లడఁగుచుండు

దునిం గనుంగొని సంజాతహర్షల హరిబరవశుండు లబ్ధమనోరథుండు
నగుచు సాష్టాంగ దండప్రణామంబు లాచరించి తదనంతరంబ.

తృ॥ 752

111 క॥ ముకుళిత కరకమలుండై
యకుటిల సద్భక్తిఁ బరవ♦శాత్మకుఁడగుచు
స్వకచాంభోరుహ లోచను
నకు నిట్లనియెం బదాన♦నము గనుఁగొనుచున్॥ తృ॥ ప 753

112 శా॥ దేవా! నీచరణ ప్రసాదకణ ల♦బ్ధింగాక లేకున్న నేం
డేవెంటన్ జననీ మహామహిమ నూ♦హింపంగ నెవ్వానికిన్
నీవారై చనువారిలో నొకఁడనై ♦ నిన్గొల్చు భాగ్యంబు నా
కీవే యిప్పటి జన్మమందయిన నేం ♦ డెంతైన నన్నీశ్వరా!

ద॥ ప 570

113 చ॥ కమలదళాక్ష దుఃఖ లయ♦కారణమై తగు తావకీన రూ
పము ననివార్య దుర్భర వి♦పద్దశ దుఃఖము నొందు మాకు నీ
సుమహిత సత్కృపాగరిమ ♦ జూపుటకంటె ననుగ్రహంబు లో
కమునఁ దలంప నొండొకటి ♦ గల్గునె భక్తఫలప్రదాయకా॥

చ॥ ప 922

114 ఉ॥ ఏవిభు పాదపద్మరతు ♦ లెన్నఁడు నెవ్వరు బొందలేని పెం
దోవఁ జరింతు రట్టి బుధ♦తోషక నీవరు దెంచుట స్వప్రమో
దావృతమయ్యెఁ జిత్తము కృ♦తార్థతనొందె మనోరథంబు నీ
సేవఁ బవిత్రభావమును♦జెందె శరీరము నేఁడు మాధవా!

ద॥ ప 958

115 క॥ నీ నగవులు నీచూపులు
నీ నానావిహరణములు ♦ నీ ధ్యానంబు
ల్నీ నర్మాలాపంబులు
మానసమున నాఁటి నేఁడు ♦ మఱుగడవు కృష్ణా॥ ద॥ ప 1048

116 ఆ॥ వె॥ అంధకారవైరి యపరాద్రి ♦ కవ్వల
జనిన సంధ్యమైన ♦ జగముభంగి

జతశృంగోపరిలగ్న మేఘముఁగతిం • జాలంపగె వ్వజ్జనాం
చితహృత్పల్వల [1] లోల భూరమణ లక్ష్మీనాథ దేవోత్తమా!
తృ॥ ప 481

126 చ॥ కలిత వేదశాస్త్రమయ • సౌకరమూర్తిఁ దనర్చుచుఁ రసా
తలముననుండి వెల్వడు నా• దారత మేను విదిర్పఁ దత్సటో
[2] చ్ఛలితములైన బిందువుల • సాధుతపోజన సత్యలోకవా
సులమగు మేము దోఁగి పరి•శుద్ధి వహించితిమయ్య మాధవా!
తృ॥ ప 486

127 క॥ ఘోటకవదనుఁడవై మధు
కైటభులం ద్రుంచి నిగమ • గణములనెల్లం
బాటించి యజునకిచ్చిన
కూటస్థుఁడ వీశ్వరుఁడవు • గోవిందాఖ్యా! క॥ ప 361

128 క॥ రక్షింపుము రక్షింపుము
పేక్షింపక యమిత నిఖిల • బృందారక ఘో
రక్షణదాచర విపనిట
లాక్షు భయాతురుల మమ్ము • నదయు మనంతా! ద॥ ప 592

129 క॥ నీమహిమ లెఱిఁగి పొగడఁగ
నే మొదలివార మఖిల • నేతవు ద్విజగ
క్షేమంకరుఁడవు సుమతివి
తామసులము మమ్ముఁ గావఁ • దగు హలపాణీ! ద॥ ప 590

130 క॥ ఏమిపుడు సేయు సంస్తుతి
నీమహిమ నెఱింగి కాదు • నిరతము పెద్దల్
దామెది యుపదేశింవిరొ
యామతమునఁ బ్రస్తుతింతు • మయ్య మహాత్మా!
పం॥ ప 46

131 మ॥ మను బద్మాసనన ధూర్జటి ప్రముఖ ధీమంతుల్తపోజ్ఞాన స
త్వనిరూఢిం దగు వారు నీమహిమముం • వర్ణింపఁ బారంబెఱుం

(1) కోలాకోడ (2) చ్ఛలితకణంబు బిందువులు సాధుతాపస్త్త ...

తే॥ గీ॥ నట్టి సంకర్షణాఖ్యుండు • నవ్యయుండు
నైన శేషుని వినుతిసే•యంగఁ దరమె
తలఁప నెవ్వరి వాఙ్మనం•బులకు నింక
మూఁడులోకంబులందును • భూతతతికి॥ పం॥ ప 124

122 ఆ॥ వె॥ పతియు నెక్కుగతుల • మూఁబోఁటివారలఁ
బ్రోవఁదలచి శేష•మూర్తి సాత్వి
క స్వభావమొందెఁ • గడఁకతోనట్టి శే
షునకు మ్రొక్కుచుందు • ననుదినంబు॥ పం॥ ప 125

123 మ॥ ప్రళయాంభోనిధిలోన మేన్మఱచి ని•ద్రించెందు వాణీశు మో
ముల వేదంబులుఁగొన్న దైత్యుని మృతిం•బొందించి సత్యవ్రతుం
డలరన్ బ్రహ్మము మాటఁ దానిలిపె స•ర్వార్థాఢ్యుఁడై మీనమై
జలధింగ్రుంకుచుఁ దేలుచున్ మెలఁగు రా•జన్మూర్తికిన్ మ్రొక్కెదన్॥
అ॥ ప 745

124 సీ॥ దేవ జితంజితం• తే పరమేశ్వర
జిత యజ్ఞభావన • శ్రుతిశరీర
కారణసూకరా • కారుండవగు నీకు
నతిభక్తి మ్రొక్కెద•నయ్య వరద
భవదీయ రోమకూ•పములందు లీనంబు
లయ్యుండు నంబుధు•లట్టియధ్వ
రాత్మకమై తన•రారు నీరూపంబు
గానంగరాదు దు•ష్కర్మపరుల

తే॥ గీ॥ కట్టి నీకుఁ బ్రణామంబు • లాచరింతు
నఖిల జగదేక కీర్తిద•యానువర్తి
భవ్యచారిత్ర పంకజ • పత్రనేత్ర
చిరశుభాకార యిందిరా•చిత్తచోర! తృ॥ ప 423

125 మ॥ చతురామ్నాయ వపుర్విశేషధర చం•చత్సూకరాకార నీ
సితదంష్ట్రాగ్రవిలగ్నమైన ధర రా•జిల్లె న్నగాలాద్రిం ద్రా

వినుత నారాయణాచ్యుత • వేదవేద్య
భక్తజనపోష పరితోష • పరమపురుష! వ॥ ప 1187

138 సీ॥ కేశవ సంతత• క్లేశ నాశనుఁడవు
[1]గరుడ సన్మనోవా గ•నోచరుఁడవు
నిర్ధమనోరథ • హేతు [2]భూతోదార
గుణధాముఁడవు సత్త్వ•గుణుఁడ వఖిల
విశ్వప్రభవస్థితి • విలయార్థధృత [3]నిత్య
విపుల మాయాగుణ • విగ్రహుఁడవు
మహితాఖిలేంద్రియ • మార్గ నిరధిగత
మార్గుఁడ వతిశాంత • మానసుఁడవు

తే॥ గీ॥ తవిలి సంసార [4]హారి మే•ధస్కుఁడవును
దేవదేవుఁడవును వాసు•దేవుఁడవును
సర్వభూతనివాసివి • సర్వసాక్షి
వైన నీకు నమస్కార•మయ్య కృష్ణ! వ॥ ప 918

139 ఆ॥ వె॥ వరద పద్మనాభ • హరి కృష్ణ గోవింద
దాస దుఃఖనాశ • వాసుదేవ
యవ్యయాప్రమేయ • యనిశంబు గావింతు
మిందిరేశ నీకు • వందనములు॥ వ॥ ప 749

140 క॥ శ్రీపతియు యజ్ఞపతియుఁ బ్ర
జాపతియును బుద్ధిపతియు • జగదధిపతియున్
భూపతియు యాదవశ్రే
ణీపతియుం గతియునైన • నిపుణు భజింతున్॥ ద్వి॥ ప 65

141 చ॥ వనరుహపత్రలోచన భ•వత్సఖుఁడైన సుధాంశు మౌళితో
డి నిమిషమాత్రసంగతి గ•డించి ప్రణంబును దుశ్చికిత్స్యమౌ

(1) గోచరమనోవాద (2) భూతాధార (3) ధారిత (4) హరణచేత
స్కుఁడవును.

గనివారయ్యేను నోపి నంత వినుతుల్ ♦ గావింతు రట్లాట నే
మః ను నిన్నర్థి నుతింతుమీశ వరదా ♦ [1] బుద్ధ్యాదిమూలంబుగన్!
చ॥ ప 985

132 ఉ॥ వారిజనాభ భక్తజన ♦ వత్సల దుష్టమదాసురేంద్ర సం
హార సరోరుహాసన పు♦రారి ముఖామరవంద్యపాద పం
కేరుహ సర్వలోకప॰♦కీర్తిత దివ్యమహాప్రభావసం
సార విదూర సంతతను♦జాత రమాహృదయేశ మాధవా!
ద॥ ప 647

133 ఉ॥ నీవు యశోదబిడ్డఁడవె ♦ నీరజనేత్ర సమస్త జంతుచే
తోవిదితాత్మ వీశుఁడవు ♦ తొల్లి విరించి దలంచి లోకర
క్షావిధ మాచరింపుమని ♦ సన్నుతిచేయఁగ [2] సత్కులంబున
న్భూ [3] వలయంబుఁగావ నిటు ♦ పుట్టితిగాదె మనోహరాకృతిన్!
ద॥ ప 1042

134 క॥ కంజదళలోచన దానవ
భంజనయోగీంద్ర విమల ♦ భావన సద్బో
ధాంజన దృష్టి నిదర్శన
రంజిత శుభమూర్తి కృష్ణ ♦ [4] రామా వరజా. ద॥ ప 643

135 తే॥ గీ॥ అవ్యయుండ వనంతుండ ♦ వచ్యుతుండ
వాదిమధ్యాంత శూన్యుండ ♦ వఖిల ధృతివి
నిఖిలమందెల్ల వర్తింతు ♦ నీవు దగిలి
నిఖిల మెల్లను నీయంద ♦ నెగడు గృష్ణా! ద॥ ప 442

136 క॥ నారాయణ దామోదర
నీరజదళనేత్ర చక్రి ♦ నిఖిలేశ గదా
ధారణ గోవింద నమ
స్కారము యదుపుత్ర నిత్య♦కల్యాణహరీ! ద॥ ప 49

137 తే॥ గీ॥ కృష్ణ పరమాత్మ యదుకుల♦క్షీరవార్ధి
పూర్ణచంద్రమ దేవకీ♦పుత్ర సుజన

---

(1) బుద్ధ్యాద్యపారంబుగన్ (2) సత్కులంబు (3) వలయంబునను గరుణ
(4) రాజీవాక్ష

148 క॥ బాలిశులమగుచు మిక్కిలి
మేలెఱుఁగని మమ్ము నీదు • మించిన దయచేఁ
బాలించి యిత్తువెప్పుడు
చాలఁగ నిహపరములందు • సకల సుఖంబుల్! పం॥ ప 48

149 క॥ పరమిాయఁదలఁచి మమ్ముం
గరుణించితి కాక నిన్నుఁ • గనుగొనుటకునై
యరసి నుతింపఁగ మాకుం
బరమగునే వరద! నీరజ శ్యామాంగా! పం॥ ప 50

సర్వలఘు సీసము

150 సీ॥ నవనళిన నవసిరుహ నయన యుగ నిజచరణ
గగనచర నది [1] నిఖిల • నిగమవినుత
జలధిజని కుచకలశ • లలిత మృగమద రుచిర
పరిమళిత నిజహృదయ • ధరణిభరణ
దుహిణముఖసుర నికర • విహిత నుతి కలితగుణ
కటిఘటిత రుచిరతర • కనకవసన
భుజగ రిపువరగమన • రజత గిరిపతి వినుత
సతతధృత జపనియమ • సరణిచరిత
తే॥ గీ॥ తిమి కమఠ కిటి నృహరి • [2] సమితబలినిహిత పద
పరశుధర దశవదన • కరవిదళన
మురమథన కలికలుష • [3] ముదపహృతి నిపుణ కరి
వరద ముని మనుజసుర • గరుడవినుత! పే॥ ప 7?

151 ఉ॥ తోయరుహోదరాయ భవ • దుఃఖహరాయ నమోనమః పరే
శాయ సరోజకేసర పిశంగ వినిర్మల [4] దివ్య ధర్మ వ
స్త్రాయ పయోజసన్నిభ ప • దాయ సరోరుహ మాలికాయ కృ
ష్ణాయ పరాపరాయ సుగు • ణాయ సురారిహరాయ వేధసే॥
చ॥ ప 920

(1) జనితనిగళ (2) మదితబలి (3) సముదపహృతి (4) దివ్యవస్త్ర

ననుభవ కష్టరోగమున • కక్కురి వైద్యుడవైన నిన్ను నే
మనయముఁ జూడఁగంటిమి కృతార్థులమై తగమంటి మీశ్వరా!
చ॥ ప 933

142 క॥ పరిపూర్ణుఁడవై యుండియు
మఱువక మాపూజలెల్ల • మన్నింతువు నీ
చరణారవింద సేవయు
ధరఁ బెద్దలు వినిచినటులఁ • దగఁ జేసెదమా॥ పం॥ ప 45

143 ఆ॥ వె॥ ఇపుడు మేము నీకు • నిష్టంబులగు పూజ
లాచరింపకున్న • నైన నధిక
మైన నీకృపాకటాక్ష వీక్షణములఁ
జక్కఁ జూచి తగఁ బ్రసన్నుఁడగుము॥ పం॥ ప 49

144 క॥ కోరినవారల కోర్కులు
నేరుపుతో నిచ్చి మనుప • నీకిఁక నన్యు
ల్నేరరు కరుణాకర నేఁ
గోరెద నీవిచ్చెదేనిఁ • గోరికె లభవా! ష॥ ప 89

145 క॥ [1]నాకును సఖ్యము పుణ్య
శ్లోకులతోఁగాని తత్త్వశూన్యులు సంసా
రైక [2]విమోహులతోడం
గాకుండ నొనర్పుమయ్య • కంజదళాక్షా! ష॥ ప 402

146 క॥ నీపాదకమల సేవయు
నీపాదార్చకులతోడి • నెయ్యమును నితాం
తాపార భూతదయయును
దాపసమందార నాకు • దయసేయఁగదే॥ ద॥ ప 1273

147 శా॥ నీపద్యావళులాలకించు చెవులన్ని న్నాడు వాక్యంబుల
న్నీ పేరం బనిసేయు హస్తయుగము న్నీమూర్తిపై జూపుల
న్నీపాదంబుల పొంత మ్రొక్కు శిరము • న్నీసేవపై జిత్తముల్
న్నీపై బుద్ధులు మాకు నిమ్ము కరుణ • న్నీరేజపత్రేక్షణా!
ద॥ ప 409

(1) మాకే (2) విమోహుల

158 చ॥ అడవుల సంకటస్థలుల • నాజిముఖంబుల నగ్నికీలలం
దెడరులనెల్ల నాకు నుతి • కెక్కఁగ దిక్కగుఁ గాక శ్రీనృసిం
హుఁడు [1] కనకాక్ష రాక్షస వధోగ్రుఁడు విస్ఫురితాట్టహాస వ
క్త్రుఁడు ఘనదంష్ట్రి పావక విధూత దిగంతరుఁ డప్రమేయుఁడై॥
ష॥ ప 303

159 చ॥ అరయఁగ నెల్ల లోకములు • సంకిలి నొంద మహార్ణవంబులో
[2] నారిగి నిమగ్నమైన ధర • నుద్ధతి గొమ్మున నెత్తినట్టియా
కిరిపతి [3] యగ్నికల్పుఁ డురు • ఖేలుఁడు నూర్జిత మేదినీ మనో
హరుఁడు కృపావిధేయుడు సదార్థ్యముల న్ననుగాచుఁగావుతన్॥
ష॥ ప 304

160 క॥ రామ్ముఁడు రాజకులైక వి
రాముఁడు భృగుసత్కులాబ్ధి • రాముఁడు [4] సుగుణ
స్తోముఁడు నను రక్షించును
శ్రీమహితోన్నతుఁడు నద్రి • శిఖరములందున్॥ ష॥ ప 30

161 సీ॥ తాటకి మర్దించి • తపసి జన్నము గాచి
హరు విల్లు విఱిచి ధైర్యమున మెఱసి
ప్రబలులైనట్టి విరాధక బంధోగ్ర
ఖరదూషణాది రాక్షసుల దునిమి
వానరవిభు నేలి • వాలిఁ గూలఁగ నేసి
జలరాశి గర్వంబు • చక్కఁ జేసి
సేతువు బంధించి • చేరి రావణకుంభ
కర్ణాదివీరుల • కడిమిఁ ద్రుంచి
తే॥ గీ॥ యల విభీషణు లంకకు • నధిపుఁ జేసి
భూమిసుతఁ గూడి సాకేత • పురమునందు
రాజ్యసుఖములు గైకొన్న • రామవిభుఁడు
వరుస నను బ్రోచుచుండు ప్రవాసగతుల॥
ష॥ ప 30[illegible]

---

(1) సురశత్రుయూథప (2) మరుతరమగ్న (3) యజ్ఞకర్మ (4) శాంతి

152 ఉ॥ [1]భూరివివేకి తాపహ వి♦భూతిసమేత మహాత్మ దీనర
క్షా రతినొప్పు నీవు చిర♦కాలమున న్సుఖవృత్తి నీరు మా
వారలటంచు బుద్ధి నన♦వద్య దలంచిన యల్పమాత్ర స
త్కారమె చాలుఁగల్గుట ♦ గాకిటు సన్నిధివైతి వీశ్వరా!
చ॥ ప 923

153 తే॥ గీ॥ నిన్నుఁజూడని కన్నులు ♦ నిష్ఫలములు
నిన్ను నొడువని జిహ్వ దా ♦ నీరసంబు
నిన్నుఁ గానని దినములు ♦ నింద్యములగుఁ
గన్నులనుఁజూచి మమ్ము ను ♦ గారవింపు॥ ఏ॥ ప 120

154 క॥ నీమహిఁ దోఁపని యర్థం
బీ మేదినియందుఁగలదె ♦ యీశ్వర భక్త
స్తోమ సురభూజ త్రిజగ
త్క్షేమంకర దీనరక్షఁ ♦ జేయు మురారీ! ద॥ ప 650

155 చ॥ గరుడుని మూఁపుపై పద యు♦గంబు ఘటిల్లగ శంఖచక్ర వ
ర్మరుచిర శార్ఙ్గఖడ్గశర ♦ రాజిత పాశగదాది సాధనోత్కర ని
కరంబు లాత్మకర ♦ కంజములన్ ధరియించు భూతిసం
భరిత మహాష్ట బాహుఁడు కృ♦పామతితో ననుఁగాచుఁగావుతన్॥
ష॥ ప 300

156 ఆ॥ వె॥ [2]ప్రకటమకరవరుణ ♦ పాశంబులందుల
జలములందు నెందు ♦ బొలయకుండ
గాచుఁగాక నన్ను ♦ ఘనుఁడొక్కఁడైనట్టి
మత్స్యమూర్తి విద్య ♦ మానకీర్తి॥ ష॥ ప 301

157 క॥ వటుఁడు సమాశ్రితమాయ
చటుఁడు బలిప్రబలశోభ ♦ నప్రతిఘటనో
ద్భటుఁడు త్రివిక్రమదేవుఁడు
చటుల [3]స్థలమందు నన్ను ♦ సంరక్షించున్॥ ష॥ ప [illegible]

(1) భూరివివేకతాపహావిభూత్య (2) మకర జలనిధికూపపాశంబులందు (3) స్థలివలన

168 మ॥ మునుఁ గల్పాంతమునందుఁ గుక్షి నఖిలం•బుఞ్ దాచి యేకాకివై
జన లోకోపరిలోకవాసులును యు•ష్మత్తత్త్వమార్గంబు చిం
తనముం జేయఁ బయోధియందు నహిరా•ట్తల్పంబునఞ్ బవ్వళిం
చిన నీరూపము [1] నేడుజూపితివి ల•క్ష్మీనాథ! దేవోత్తమా॥
చ॥ ప 199

169 మత్త॥ కంటిఁ గంటి భవాబ్ధి దాటఁగఁ•గంటి నాశ్రితరక్షకు
న్గంటి యోగిజనంబు డెందము • గంటి జొట్టముఁగంటి ము
క్కంటికిం గనరాని యెక్కటిఁ • గంటి దామరకంటిఁ జే
కొంటిముక్తినిధానముం దల•కొంటి సౌఖ్యములందఁగఞ్॥
తృ॥ ప 147

170 సీ॥ దండంబు యోగీంద్ర•మండల నుతునకు
దండంబు శార్ఙ్గకో•దండునకును
దండంబు మండిత • కుండల ద్వయునకు
దండంబు నిష్ఠుర • భండనునకు
దండంబు మత్తవే•దండ రక్షకునకు
దండంబు రాక్షస • ఖండనునకు
దండంబు పూర్ణేందు • మండల ముఖునకు
దండంబు తేజఃప్ర•చండునకును

తే॥ గీ॥ దండమద్భుతపుణ్య ప్ర • ధానునకును
దండ ముత్తమ వైకుంఠ • ధామునకును
దండ మాశ్రిత రక్షణ • తత్పరునకు
దండ మురుభోగినాయక • తల్పునకును॥ ష॥ ప 336

171 ఆ॥ వె॥ వాసుదేవ కృష్ణ • వరదస్వతంత్ర వి
జ్ఞానమయమహాత్మ • సర్వపూజ్య
పురుషనిఖిలబీజ • భూతాత్మకబ్రహ్మ
నీకు వందనంబు • నిష్కళంక॥ ద॥ ప 343

---

(1) జూడఁగంటి మిది రాతినాథ విశ్వాత్మకా

162 ఉ॥ రామగుణాభిరాము దిన • రాజకులాంబుధిసోమ తోయద
శ్యామ దశానన ప్రబల • సైన్యవిరామ సురారిగోత్రసు
త్రామ సుబాహుబాహు బల • దర్పతమః పటుతీవ్రధామ ని
ష్కామసు భూల్లలామ గర • కంఠసతీసుత నామ రాఘవా!
ద్వి॥ ప 288

163 క॥ అమరేంద్ర సుతవిదారణ
కమలాప్తతనూజ రాజ్య • కారణభవ సం
తమసదినేశ్వర రాజో
త్తమ దైవత సార్వభౌమ • దశరథరామా॥ ద్వి॥ ప 289

164 క॥ రామ సమంచితముక్తా
దామ యశఃకామ ఘనసు • ధాధామ రుచి
స్తోమ జయసీమ జగదభి
రామ గుణోద్ధామ నిఖిల • రాజలలామా॥ ద॥ ప 589

165 క॥ సర్వము నీవయి యుండుదు
సర్వవిలోకనుఁడవీవ • జగదధిపతివిఁక
సర్వాపరాధి నను నో
సర్వేశ యనుగ్రహించు • చనియెద నింకన్॥ ద॥ ప 579

166 క॥ నీదిక్కు గాని వారికి
నేదిక్కును వెదుకనుండ • దిహాపరములకు
న్మోదింపఁ దలఁచు వారికి
నీదిక్కే దిక్కు సుమ్మి • నీరజనాభా॥ ష॥ ప 340

167 ఉ॥ ఆకలిగొన్న క్రేవులు ర • యంబున నీకలురాని పక్షులు
న్డీకొని తల్లికి న్మఱవి • దేశగతుండగు భర్త కంగజ
వ్యాకులచిత్తయైన జవ • రాలును దత్తరమందుభంగి నో
శ్రీకర పంకజాక్ష నినుఁ • జేరఁగ నామది గోరెడుంగదే!
ష॥ [illegible]301